



# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక






ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక: 131 మంగళవారం 30 డిసెంబర్ 2025:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు24:- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్


## తిరుమలలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు

ఉత్తర ద్వార దర్శనానికి భారీగా ఏర్పాట్లు

క్యూలైన్లలో భక్తులకు అన్నప్రసాదాలు

టోకెన్లు ఉన్నవారికే దర్శన భాగ్యం




**తిరుమల :** శ్రీవారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనానికి భారీగా ఏర్పాట్లు చేశారు. డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేది వరకు నిర్వహించనున్న ప్రతిష్టాత్మక వైకుంఠ ద్వార దర్శనాలకు విచ్చేసే భక్తులకు స్వామివారి దర్శనాన్ని దివ్య అనుభూతిగా మార్చేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి అన్నారు. ఈసారి వైకుంఠ ద్వార దర్శనాలకు టోకెన్ల కేటాయింపులో విధానాత్మక మార్పులు తీసుకొచ్చినట్లు చెప్పారు. వైకుంఠ ద్వార దర్శన విధులకు వచ్చిన సిబ్బంది వ్యవస్థను పూర్తిగా అర్థం చేసుకుని సమన్వయంతో

మిగతా 2 లో

## తిరుమలలో భారీగా ఏర్పాట్లు

మరోమారు పరిశీలించిన చైర్మన్



2



# ఏపీ @ 28 జిల్లాలు

## జిల్లాల పునర్విభజనకు కేబినేట్ ఆమోదం

## కొత్తగా మదనపల్లె, మార్కాపురం, రంపచోడవరం జిల్లాలు

- రాష్ట్రంలో 28కి పెరగనున్న జిల్లాల సంఖ్య
- మదనప్లలె కొత్త జిల్లాలో రాయచోటి విలీనం
- రాజంపేటను కడప జిల్లాకు కేటాయింపు
- రైల్వే కోడూరును తిరుపతి జిల్లాకు కేటాయింపు
- గూడూరును తిరుపతి నుంచి నెల్లూరులో విలీనం
- రాయచోటి మార్పుపై కన్నీరు పెట్టుకున్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**అమరావతి :** జిల్లాల ఏర్పాటు, పునర్విభజనలపై ఏపీ క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లాల పునర్విభజన ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మంత్రివర్గ నిర్ణయంతో కొత్తగా మదనపల్లె, మార్కాపురం, రంపచోడవరం జిల్లాలు ఏర్పాటు కానున్నాయి. దీంతో రాష్ట్రంలోని

మిగతా 2 లో

## అన్ని ఆలయాల్లో 'శ్రీవారి సేవకులు' తరహా విధానం

- పాలనపై సీఎం చంద్రబాబు సమీక్ష
- వివిధ శాఖలకు కీలక సూచనలు, ఆదేశాలు
- ప్రజలకు రెవెన్యూ సేవలు సులభంగా అందాలి, సర్వేల్లో తప్పులు జరగొద్దని స్పష్టీకరణ
- ధాన్యం కొనుగోళ్లలో ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- అగ్నిమాపక శాఖ పనితీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసలు




2

## ప్రజాభీష్టం మేరకే జిల్లాల్లో మార్పులు, చేర్పులు

- 17 జిల్లాల్లో కొన్ని మార్పులు చేసినట్లు వెల్లడి
- సాంఘిక సంక్షేమ శాఖలో రుణ గ్రహీతలకు ఉపశమనం
- ప్రభుత్వ కార్యాలయాల్లో స్మార్ట్ మీటర్ల ఏర్పాటు
- రాజముద్రతో 21.8 లక్షల పాస్‌బుక్‌లు పంపిణీ
- కేబినేట్ నిర్ణయాలను వెల్లడించిన మంత్రులు

## మరో ముగ్గురు సలహాదారుల నియామకం

### మంతెన, కార్టూనిస్ట్ శ్రీధర్, సీతారామాంజనేయప్రసాద్

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముగ్గురిని సలహాదారులుగా నియమించింది. ప్రముఖ ప్రకృతి వైద్య రంగ నిపుణులు డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజును ఏపీ ప్రభుత్వానికి ప్రకృతి వైద్య సలహాదారుగా నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం జీవోను జారీ చేసింది. డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు దశాబ్దాలుగా ప్రకృతి వైద్యం ద్వారా ఎంతో మందికి సేవలు అందించారు. ఉండవల్లి కరకట్టపై ప్రకృతి చికిత్సాలయం పేరుతో ఆసుపత్రి ఏర్పాటు చేశారు. విజయవాడ, నరసాపురంలోనూ ఆరోగ్యాలయం



మిగతా 3 లో



ఉన్నావ్ అత్యాచార కేసులో

## సుప్రీం జోక్యం

కుల్దీప్ సింగ్ సెంగార్‌కు బెయిల్ రద్దు చేస్తూ ఉత్తర్వులు

.. వివరాలు 3లో

## కొండగట్టుకు పవన్‌కళ్యాణ్

### 3న డిప్యూటీ సీఎం షెడ్యూల్ ఖరారు

### పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టును సందర్శించనున్నారు. జనవరి మూడో తేదీన డిప్యూటీ సీఎం కొండగట్టుకు రానున్నారు. ఈ సందర్భంగా ఆయన కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ పర్యటన షెడ్యూల్ ఖరారైంది. తన పర్యటనలో భాగంగా కొండగట్టులో ఆలయ అభివృద్ధికి సంబంధించి కీలక కార్యక్రమాలను ఆయన చేపట్టనున్నారు. టీటీడీ నిధులతో సుమారు రూ.35 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేయనున్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలు ఆలయ మౌలిక వసతులు, భక్తుల సౌకర్యాలను మరింత మెరుగుపరచే దిశగా ఉండనున్నాయి. కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయానికి పవన్ కల్యాణ్‌కు ప్రత్యేక అనుబంధం



మిగతా 3 లో

## ఆర్యవైశ్యులకు రక్షణ ఏదీ

### మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ ఆవేదన



అమరావతి : ఆర్యవైశ్యులపై ఈ ప్రభుత్వంలో వేధింపులు పెరిగిపోయాయని మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. పొదిలిలో అవినాష్ అనే యువకుడుపై ఎస్ఐ రక్తం వచ్చేలా కొట్టాడని, ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందితే ఆయన తండ్రి కోటేశ్వర రావును కొట్టారని మండిపడ్డారు. పొదిలి ఎస్ఐపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్

మిగతా 3 లో




కొత్తకమిటీతో ఆరావాళిపై

## అధ్యయనం

ఆరావళిపై ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రం స్టే

.. వివరాలు 3లో




## రాష్ట్రంలో తగ్గిన క్రైమ్ రేటు

### మహిళలకు రక్షణకు పెద్దపీట

- మత్తు పదార్థాల రవాణా, సెల్‌ఫోన్లు రికవరీలో పురోగతి
- సాంకేతిక పరిజ్ఞానంతో నేరాల అదుపునకు కృషి
- వార్షిక నేర నివేదిక విడుదలలో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా

అమరావతి : గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ఏపీలో క్రైం రేటు బాగా తగ్గిందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. పోలీస్ శాఖ తీసుకున్న నిర్ణయాల వల్ల నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిందన్నారు. 2025 సంవత్సరానికి గాను వార్షిక నేర నివేదికను సోమవారం ఏపీ డీజీపీ విడుదల చేశారు. ఈ సందర్భంగా

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

# ఏపీ@ 28 జిల్లాలు



మొదటి పేజీ తరువాయి

జిల్లాల సంఖ్య 28కి పెరగనుంది. దీనికి సంబంధించి తుది గెజిట్ నోటిఫికేషన్ విడుదల కానుంది. అన్నమయ్య జిల్లాలోని రాయచోటిని మదనపల్లె కొత్త జిల్లాకు, రాజంపేటను కడప జిల్లాకు, రైల్వే కోడూరును తిరుపతి జిల్లాకు, గూడూరును తిరుపతి జిల్లా నుంచి నెల్లూరులో కలిపే ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మరోవైపు కొత్తగా 5 రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఏపీ క్యాబినెట్ సమావేశంలో మంత్రి రాంప్రసాద్‌రెడ్డి (ఖీజీపూసజీబజీట ఖీ।టటా) కన్నీటి పర్యంతమయ్యారు. అన్నమయ్య జిల్లా కేంద్రంగా ఉన్న రాయచోటి మార్పుపై ప్రతిపాదనలు ఉన్న నేపథ్యంలో ఆయన కన్నీరు పెట్టుకున్నారు. మంత్రి రాంప్రసాద్‌ను సీఎం చంద్రబాబు ఓదార్చారు. జిల్లా కేంద్రం మార్చుకుంటే తలెత్తే సాంకేతికపరమైన ఇబ్బందులను మంత్రికి ఆయన వివరించారు. రాయచోటి అభివృద్ధి విషయాన్ని తాను చూసుకుంటానని చంద్రబాబు ఇచ్చారు. రాంప్రసాద్‌రెడ్డి ప్రస్తుతం రాయచోటి నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గతంలో సాంకేతిక అంశాలను పక్కన పెట్టి జిల్లాల పునర్విభజనను గత వైసీపీ ప్రభుత్వం చేపట్టడం వల్ల పలు సమస్యలు తలెత్తుతున్నాయి. వీటిని పరిష్కరించేందుకు చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటి మార్పుపై స్థానికలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కేంద్రంగా రాయచోటినే ఉంచాలంటూ ఆందోళనలు, నిరసనలకు దిగారు. ముఖ్యంగా ఈ అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటి మార్పుపై మంత్రి రాం ప్రసాద్ రెడ్డి తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. దాంతో ఈ సమావేశంలో కొద్ది సేపు నిశబ్దం ఆవరించింది. జిల్లా కేంద్రం మార్చుకుంటే ఎదురయ్యే సాంకేతిక ఇబ్బందులను మంత్రి రాం ప్రసాద్‌కు సీఎం చంద్రబాబు సోదాహరణగా వివరించారు. రాయచోటి అభివృద్ధిని తాను చూసుకుంటానంటూ మంత్రి రాం ప్రసాద్ రెడ్డికి సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. అనంతరం అన్నమయ్య జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డితోపాటు రాం ప్రసాద్ రెడ్డి కేబినెట్ నుంచి బయటకు వచ్చారు. కానీ మీడియా ప్రతినిధులతో మాట్లాడకుండానే రాం ప్రసాద్ రెడ్డి బయటకు వెళ్లిపోయారు.

## తిరుమలలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు



మొదటి పేజీ తరువాయి

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని అధికారులతో అన్నారు. భక్తుల భద్రత, రద్దీ నిర్వహణకు ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా అత్యాధునిక ఏఐ సాంకేతికత వినియోగిస్తున్నట్లు చెప్పారు. ఈ సాంకేతికత ద్వార భక్తులు, వాహనాల రద్దీపై ప్రత్యక్ష పర్యవేక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు. టీటీడీ, పోలీస్, విజిలెన్స్ విభాగాల నుండి ఐటీ నిపుణులు సమన్వయంతో పని చేస్తూ ఎప్పటికప్పుడు భక్తుల సమాచారాన్ని అప్డేట్ చేస్తూ వైకుంఠం క్యూ కాంప్లెక్స్-1 లోని ఇంటిగ్రేటెడ్ ఏఐ కమాండ్ కంట్రోల సెంటర్ లో ప్రదర్శించాలని చెప్పారు. భవిష్యత్తులో తిరుమలకు వచ్చే భక్తుల కోసం సమస్య రహిత వ్యవస్థను నిర్మించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని తెలియజేశారు. వైకుంఠ ద్వార దర్శనాలకు విచ్చేసే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విస్తృత ఏర్పాట్లు చేసినట్లు టీటీడీ అదనపు ఈవో శ్రీ సి. హెచ్.వెంకయ్య చౌదరి తెలిపారు. క్యూలైన్లలో ఏర్పాటు చేసిన తాగునీటి కొళాయిలు, అన్న ప్రసాదం పంపిణీ, మరుగుదొడ్ల సౌకర్యాలను పరిశీలించి భక్తులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. వైకుంఠ ద్వార దర్శనాలు పురస్కరించుకుని చాలా వరకు ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేశామని చెప్పారు. భక్తుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని క్యూలైన్లలో పలు మార్పులు చేపట్టామని తెలిపారు. క్యూలైన్లలో భక్తులు కూర్చునేవిధంగా ఏర్పాట్లు చేయడంతో పాటు, తాగునీటి సౌకర్యం, క్యూలైన్లకు అనుసంధానంగా అదనపు మరుగుదొడ్లు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. చలికాలం కావడంతో క్యూలైన్లలోని అన్న ప్రసాదాల పంపిణీ కేంద్రాల్లో అన్న ప్రసాదాలు చల్లబడకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకునే ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా భక్తులకు తాగునీరు అందించేందుకు అదనంగా మొబైల్ వాటర్ డ్రమ్స్, మూడు మొబైల్ ఫుడ్ వ్యాన్లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. భక్తుల కోసం టీటీడీ అందుబాటులో ఉంచిన సదుపాయాలను వినియోగించు కునేందుకు వివిధ భాషల్లో సూచిక బోర్డులను కూడా క్యూలైన్లలో మరియు ముఖ్యమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేశామన్నారు. భక్తులందరూ టీటీడీ క్యూలైన్లలో కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుని సంయమనంతో స్వామివారిని దర్శంచుకోవాలని తెలియజేశారు. తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలను పురస్కరించుకుని విచ్చేసే భక్తుల రద్దీ దృష్ట్యా డిసెంబర్ 28 నుండి జనవరి 7వ తేది వరకు తిరుపతిలోని భూదేవి కాంప్లెక్స్ లో భక్తులకు ఇచ్చే ÷ూఆ టోకెన్ల జారీని రద్దు చేయడం జరిగింది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని సహకరించవలసిందిగా భక్తులకు టీటీడీ విజ్ఞప్తి చేయడమైనది. తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలు. తొలి మూడు రోజులు అనగా, డిసెంబర్ 30, 31 మరియు జనవరి 01వ తేదీల్లో ఈ-డిప్ ద్వారా టోకెన్లు పొందిన భక్తులకు మాత్రమే వైకుంఠ ద్వార దర్శనం. టోకెన్ పొందిన భక్తులు తమకు కేటాయించిన తేదీలలో నిర్దేశిరచిన సమయానికి మాత్రమే తిరుమలలోని దర్శన ప్రవేశ మార్గాలకు చేరుకోవాల్సి ఉంటుంది. వైకుంఠ ఏకాదశి నుంచి పదిరోజుల పాటు తిరుమలలో భక్తులకు ఏ ఇబ్బందులూ రాకుండా పక్కాగా ఏర్పాట్లు చేసినట్లు తితిదే అదనపు ఈఓ వెంకయ్య చౌదరి వెల్లడించారు. తొలిరోజు ప్రొటోకాల్ దర్శనాలు ముగిసిన వెంటనే స్లాటెడ్ సర్వదర్శనం మొదలవుతుంది. సోమవారం అర్ధరాత్రి తర్వాత 1:30 నుంచి మంగళవారం రాత్రి 11:45 గంటల మధ్య.. 20 గంటల పాటు సామాన్యులకే అవకాశం కల్పిస్తాం. సుమారు 70వేల మందికి దర్శనం చేయించాలన్నది లక్ష్యం. ఏ రోజు టోకెన్ పొందితే, అదేరోజు దర్శనం చేయించేలా గంటలవారీగా లెక్కలు కట్టి అమలుచేస్తాం. ఇందుకోసం ఏఐ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను వినియోగించనున్నాం. భక్తులు టోకెన్‌పై నిర్దేశిరచిన సమయానికి, సూచించిన ప్రదేశానికి రావాలి. వేచి ఉండే భక్తులకు పులిహోర, చక్కెర పొంగలి, దద్దోజనం తదితర 16 రకాల ఆహార పదార్థాలు సిద్ధం చేస్తున్నాం. మొదటి మూడు రోజులు 24 గంటలూ అన్నప్రసాదాలు, వేడి పానీయాలు కాఫీ, టీ, బాదం పాలు, చిన్నపిల్లలకు పాలు సిద్ధంగా ఉంటాయి. నిత్యం 4.30 లక్షల లడ్డూలు అందుబాటులో ఉంచుతున్నాం. లడ్డూ కౌంటర్ల వద్ద రద్దీ తగ్గించేందుకు డిజిటల్ పేమెంట్ కియోస్కులు ఏర్పాటుచేశాం. నగదురహితంగా స్లిప్పులు పొంది నేరుగా లడ్డూలు తీసుకోవచ్చు. పూర్తిగా ఆటోమేటెడ్ సిస్టమ్‌లో గదులు కేటాయిస్తున్నాం. కొత్తగా అందుబాటులోకి వచ్చిన వెంకటాద్రి నిలయం (పీఏసీ -5)లో అద్భుత వసతులున్నాయి. భక్తులు గదుల కోసం వేచిచూడకుండా, ఇక్కడ స్నానాదులు ముగించుకుని తమ స్లాట్ ప్రకారం దర్శనానికి వెళ్తే మంచిదని సూచించారు.

### తిరుమలలో భారీగా ఏర్పాట్లు

**తిరుమల :** వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని తిరుమలలో ఉత్తర ద్వార దర్శనానికి తితిదే విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. వేకువజామునే వివిఐపిల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. నేటి నుంచి శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలు కల్పించనున్నారు. తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా తిరుమలకు రానున్నారు. ఈ నేపథ్యంలో తితిదే చైర్మన్ బీఆర్ నాయుడు అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. తితిదే సీవీఎస్వో, జిల్లా ఎస్పీ, చీఫ్ ఇంజినీర్, పలు విభాగాల అధికారులు బీఆర్ నాయుడు వెంట ఉన్నారు. శిలాతోరణం, కృష్ణతేజ, ఏటీజీహెచ్ క్యూలైన్ ఎంట్రీ పాయింట్స్ వద్ద క్షేత్రస్థాయిలో సదు-పాయాలను వారు పరిశీలించారు. వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి డిసెంబర్ 30, 31, జనవరి 1 తేదీల్లో 1.89 లక్షల టోకెన్లను ఈ-డిప్ ద్వారా తితిదే కేటాయించింది. టోకెన్లు ఉన్న భక్తులకే ఆ మూడు రోజుల్లో దర్శనం కల్పించనున్నారు. ఎంట్రీ పాయింట్స్ వద్ద టోకెన్ స్కానింగ్ పక్రియను ఛైర్మన్‌కు అధికారులు వివరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందీ తలెత్తకుండా క్యూలైన్ నిర్వహించాలని బీఆర్ నాయుడు అధికారులకు సూచించారు.

## మందుబాబులకు శుభవార్త

### రాత్రి 12 గంటల వరకు మద్యం విక్రయాలు

**అమరావతి :** నూతన సంవత్సరం వేడుకల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మద్యం విక్రయాలు, సేవల సమయాలను పొడిగించేందుకు ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి అనుమతి మంజూరు చేశారు. ఎక్సైజ్, ప్రొహిబిషన్ డైరెక్టర్ సమర్పించిన నివేదిక ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ ప్రత్యేక అనుమతుల ప్రకారం.. డిసెంబర్ 31 మరియు జనవరి 1 రాత్రుల్లో మద్యం దుకాణాలు అర్ధరాత్రి 12 గంటల వరకు విక్రయించవచ్చు. అలాగే బార్లు, (ఇన్-హౌస్) లైసెన్సులు కలిగిన ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సంస్థలకు రాత్రి 1 గంట వరకు మద్యం విక్రయాలు, సర్వీస్‌కు అనుమతి ఇచ్చారు. గత ఏడాది నూతన సంవత్సరం సందర్భంగా అమలు చేసిన విధానాన్నే ఈ ఏడాదీ కొనసాగిస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. అయితే నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం, అక్రమ మద్యం విక్రయాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల అమలుకు ఎక్సైజ్, ప్రొహిబిషన్ డైరెక్టర్, ఏపీ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్లు అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం పేర్కొంది.

## అన్ని ఆలయాల్లో 'శ్రీవారి సేవకులు' తరహా విధానం

**అమరావతి :** రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో తిరుమల శ్రీవారి సేవకుల తరహాలో స్వచ్ఛంద సేవలను ప్రవేశపెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారు లను ఆదేశించారు. రెవెన్యూ సేవలను ప్రజలకు మరింత సులభంగా అందించాలని, భూ సర్వేల్లో ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం ఇవ్వరాదని స్పష్టం చేశారు. సోమవారం నాడు అమరావతిలోని ఆర్టీజీఎస్ నుంచి రెవెన్యూ, వ్యవసాయం, వైద్యారోగ్యం, దేవదాయ సహా పలు కీలక శాఖల పనితీరుపై ఆయన సమీక్ష నిర్వహించారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సేవలు ప్రజలకు ఎలా అందుతున్నాయనే దానిపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో స్థానిక భక్తులతో వాలంటీర్లను నియమించుకోవాలి. భగవంతుడి సేవ చేసేందుకు చాలామంది ముందుకొస్తారు. అలాంటి వారిని ప్రోత్సహించి, వారి సేవలను వినియోగించుకోవాలి. ఇప్పటికే శ్రీశైలంలో ఈ విధానం కొనసాగుతోంది. ఇదే స్ఫూర్తితో అన్ని ఆలయాల్లో అమలు చేయాలి" అని దేవదాయ శాఖ అధికారులకు సూచించారు. ప్రజలకు నిత్యం అవసరమయ్యే రెవెన్యూ, వైద్యారోగ్య శాఖల పనితీరుపై సీఎం ప్రత్యేకంగా దృష్టి సారించారు. "ప్రజలకు రెవెన్యూ సేవలు సులభంగా, వేగంగా అందాలి. భూ సర్వేలు చేపట్టేటప్పుడు ప్రజలు ఇబ్బందులు పడకూడదు. ఈ విషయంలో రెవెన్యూ యంత్రాంగంపై ఉన్న చెడ్డపేరును తొలగించుకునేలా పనిచేయాలి" అని ఆయన దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా పీహెచ్‌సీల నుంచి జిల్లా ఆసుపత్రుల వరకు అన్నిచోట్లా పరిశుభ్రత పాటిస్తూ, మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. వైద్యులందరూ ప్రజలకు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. మెరుగైన ప్రజారోగ్యం కోసం వ్యవసాయ, వైద్యారోగ్య శాఖలు సమన్వయంతో పనిచేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. "భూసార పరీక్షలు నిర్వహించి, ఎరువుల వాడకాన్ని తగ్గించేలా రైతులకు అవగాహన కల్పించాలి. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఏ పంటలు పండించాలో తెలియజేయాలి. దీనికోసం క్షేత్రస్థాయిలో రైతు సేవా కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కలిసి పనిచేయాలి" అని సూచించారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకూడదని, మిల్లర్లు ప్రభుత్వానికి చెడ్డపేరు తేవాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్టింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని రవాణా శాఖను ఆదేశించారు. అగ్నిమాపక శాఖ పనితీరు బాగుందని అభినందించారు. ఈ సమీక్షలో వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రజాభీష్టం మేరకే జిల్లాల్లో మార్పులు, చేర్పులు

**17 జిల్లాల్లో కొన్ని మార్పులు చేసినట్లు వెల్లడి**

**సాంఘిక సంక్షేమ శాఖలో రుణ గ్రహీతలకు ఉపశమనం**

**ప్రభుత్వ కార్యాలయాల్లో స్మార్ట్ మీటర్ల ఏర్పాటు**

**రాజముద్రతో 21.8 లక్షల పాస్‌బుక్‌లు పంపిణీ**

**కేబినేట్ నిర్ణయాలను వెల్లడించిన మంత్రులు**



**అమరావతి :** ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు జిల్లాల ఏర్పాటులో మార్పులు, చేర్పులు చేసినట్లు మంత్రులు తెలిపారు. క్యాబినెట్‌లో 24 అంశాలను చర్చించి ఆమోదం తెలిపినట్లు ఆంధ్రప్రదేశ్ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయాలను మంత్రులు నాదెండ్ల మనోహర్, సత్యకుమార్‌తో కలిసి అనగాని వెల్లడించారు. సాంఘిక సంక్షేమ శాఖలో రుణాలు తీసుకున్న వారికి ఉపశమనం కల్పించామన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఆమోదించామన్నారు. 9 జిల్లాల్లో మాత్రం ఎలాంటి మార్పులు చేయలేదని.. 17 జిల్లాల్లో కొన్ని మార్పులు చేసినట్లు వెల్లడించారు. ప్రజల కోరిక మేరకు డివిజన్లు, మండలాలు మార్చామన్నారు. గత ప్రభుత్వం సరిగా ఆలోచించకుండా జిల్లాల విభజన చేసిందని విమర్శించారు. గతంలో పారదర్శకంగా చేసుంటే ఈ సమస్యలు వచ్చేవి కావని మంత్రులు నాదెండ్ల, సత్యకుమార్ వ్యాఖ్యానించారు. గ్రేటర్ విజయవాడ, గ్రేటర్ తిరుపతి ప్రతిపాదనలు ఉన్నాయి. గ్రేటర్ సిటీలుగా అభివృద్ధి చేస్తామని సీఎం అన్నారు. రాజముద్రతో 21.8 లక్షల పాస్‌బుక్‌లు పంపిణీ చేస్తున్నాం. జవనరి 9లోగా పాస్‌బుక్‌ల పంపిణీ పూర్తి చేస్తాం. తప్పులు సరిచేశాకే పాస్‌బుక్‌లు ఇవ్వాలని ఆదేశించాం. పాస్‌బుక్‌లపై గత పాలకుల ఫొటోలు తొలగించాం. పోలవరం పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు. రాయచోటిని మరింత అభివృద్ధి చేసేందుకు సీఎం హామీ ఇచ్చారు. మంత్రి మండిపల్లిని పిలిచి సీఎం చంద్రబాబు ఓదార్చారు. పరిపాలనా సౌలభ్యం కోసం నిర్ణయాలు తీసుకున్నాం అని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటి మార్పుపై మంత్రి రాంప్రసాద్ రెడ్డి తీవ్ర భావోద్వేగానికి గురవడం చర్చనీయాంశంగా మారింది. వెంటనే రంగంలోకి దిగిన సీఎం చంద్రబాబు మంత్రితో మాట్లాడారు. అలాగే రాయచోటి నియోజకవర్గాన్ని జిల్లా స్థాయి అభివృద్ధికి కేంద్రంగా తీర్చిదిద్దుతామని హామీ ఇవ్వడం జరిగింది. రాయచోటి మార్పు వ్యహారంపై మంత్రి రాంప్రసాద్ రెడ్డి చాలా బాధపడుతున్నారని తెలిపారు. అందుకే ముఖ్యమంత్రి స్వయంగా రంగంలోకి దిగి మంత్రిమండలి తరవాత కూడా రాంప్రసాద్ రెడ్డిని పిలిచారన్నారు. ఆయన్ను ఓదార్చినట్లు తెలిపారు. రాయచోటిని అన్నివిధాలా అభివృద్ధి చేస్తామని సీఎం చెప్పారని అన్నారు. ఆయనకు మెడికల్ కాలేజీ కావాలా?.. ఇంకేం ఏమన్నా కావాలా అన్న విషయాన్ని ప్రభుత్వం చూస్తుందని తెలిపారు. అలాగే రాంప్రసాద్ రెడ్డి రాజీనామా లాంటి హెస్టీ డెసిషన్‌లాంటివి తీసుకోరన్నారు. ఆయనకు కూడా తమ ప్రాంత అభివృద్ధి ముఖ్యం అని భావిస్తారని మంత్రి స్పష్టం చేశారు. అన్నమయ్య ఎక్కడ జన్మించినా శ్రీవారి సేవలో ఉన్నారని తెలిపారు. అన్నమయ్యకు ప్రాంతాలు ఉండవని... గతంలో కూడా కృష్ణా జిల్లాలో ఎన్టీఆర్ జన్మిస్తే ఎన్టీఆర్ జిల్లా ఏర్పాటు చేసి పెట్టారని మంత్రి అనగాని గుర్తుచేశారు. పరిపాలనా సౌలభ్యం కోసమే రాయచోటి నుంచి మదనపల్లికి మార్చారని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కూటమి కేంద్రం సహకారంతో ప్రభుత్వంలో చేస్తున్న అనేక కార్యక్రమాలను కేబినెట్ చివరన సీఎం తెలిపారన్నారు. అభివృద్ధి, సంక్షమం కింద రాష్ట్ర ప్రజలకు అండగా నిలిచామని....

రూ.50 వేల కోట్లు పెన్షన్ల కింద పంపిణీ చేశామని అన్నారు. సూపర్ సిక్స్ చాలా బాగా సక్సెస్ చేయగలిగామని.... ఆర్థిక ఇబ్బందులున్నా దీన్ని అధిగమించగలిగామని తెలిపారు. ప్రతి గ్రామంలో పల్లె పండుగ తెచ్చి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పంచాయితీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేశారన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద పెట్టుబడి గూగుల్ విశాఖకు రావడం ఏపీకి గర్వకారణమన్నారు. గంజాయిపై తాము చేసిన యుద్ధం గురించి కూడా సీఎం కేబినెట్‌లో ప్రస్తావించారని తెలిపారు. రాయలసీమలో తిరుపతిని ఇండస్ట్రియల్ హబ్‌గా, నెల్లూరు పోర్టును ఉపయోగించుకొని 2026లో ముందుకు వెళితే స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా ముందుకు వెళ్తామన్నారు. పట్టుదలతో , అంకిత భావంతో బాధ్యతగా పనిచేద్దామని ముఖ్యమంత్రి చెప్పారని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఈ ఏడాదిలో ప్రభుత్వపరంగా చాలా కార్యక్రమాలను అమలు చేశాం. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహకారంతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కలిసి దిగ్విజయంగా చేసిన పనులు గురించి చర్చించాం. గతంలో ఎన్నడూ లేని విధంగా రూ. 50 వేల కోట్ల వరకూ ఎన్టీఆర్ భరోసా పేరిట పింఛన్లు అందించాం. సచివాలయాల విషయంలోనూ చాలా మార్పులు చేశాం. ఇప్పటి వరకు రూ. 1200 కోట్లు వెచ్చించి రోడ్లను వేశాం. రూ. 2,500 కోట్లు మంజూరు చేసి రోడ్లను మ-రమ్మతు చేయిస్తున్నాం. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రతి గ్రామంలో ప్లలె పండుగ కార్యక్రమం తీసుకొచ్చారు. విశాఖలో పెద్ద ఎత్తున పెట్టుబడులను సీఎం చంద్రబాబు నాయకత్వంలో తీసుకొచ్చాం. ఐటీ సేవలను మరింత విస్తృతం చేసి అభివృద్ధి చేసేందుకు ప్రయత్నాలను ముమ్మరం చేశాం. పోలీసు శాఖను బలోపేతం చేశాం. గ్రామ, వార్డు సచివాలయాలను స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డుగా మారుస్తున్నాం' అని మనోహర్ తెలిపారు. ఆర్థిక సమస్యలు ఉన్నా ఇచ్చిన మాట ప్రకారం ముందుకెళుతున్నాం. గతంలో జరిగిన విధ్వంసకర చర్యలను సరి చేస్తున్నాం. మహిళలకు ఆర్థిక స్వేచ్ఛ కల్పించే దిశగా అనేక కార్యక్రమాలు చేపట్టాం. మౌలిక వసతుల కోసం దాదాపు రూ. 3 లక్షల కోట్లను ఖర్చు చేస్తున్నాం. కొప్పర్తి, ఓర్వకల్లుకు పెట్టుబడులు భారీగా వస్తున్నాయి. మచిలీపట్నం నుంచి హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ వరకు రోడ్డు వెళ్తుంది. కేంద్రం నుంచి సంపూర్ణ సహకారం అందుతోంది. గత ప్రభుత్వం మాదిరిగా పథకాలకు తమ పేర్లను కాకుండా.. మహనీయుల పేర్లను పెడుతున్నాం. దీనిపైనా మంత్రివర్గం లో చర్చ జరిగిందని మంత్రి సత్యకుమార్ తెలిపారు. ప్రధానంగా విశాఖలో ఆసుపత్రి నిర్మాణానికి భూమి కేటాయింపు, పెనుగొండను వాసవీ పెనుగొండగా మార్చేందుకు ఆమోదం లభించింది. మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, యర్రగొండపాలెం కలిపి జిల్లా ఏర్పాటు చేయనున్నారు. బనగానపల్లె, అద్దరోడ్డును డివిజన్లగా ఏర్పాటు చేస్తారు. చేర్పులు, మార్పులన్నీ జనవరి 1 నుంచి అమల్లోకి వస్తాయి. అన్నమయ్య జిల్లా పేరు అలాగే ఉంటుంది.. జిల్లా కేంద్రం మాత్రం మదనపల్లెకు మారుతుంది. అద్దంకి నియోజకవర్గం బాపట్ల జిల్లా నుంచి ప్రకాశం జిల్లాకు మార్పు చేశారు. ప్రకాశం జిల్లాలో అద్దంకి సబ్‌డివిజన్‌లోనే దర్శి నియోజకవర్గం ఉంటుంది. రాజంపేటను కడప జిల్లాలో, రైల్వేకోడూరును తిరుపతి జిల్లాలోకి, కడపలోకి సిద్ధవటం, ఒంటిమిట్ట మార్పు చేయగా, ప్రత్యేక రెవెన్యూ డివిజన్‌గా మడకశిరను ఏర్పాటు చేయనున్నారు.

# కొండగట్టుకు పవన్ కళ్యాణ్

మొదటి పేజీ తరువాయి



ఉంది. గతంలో ఏపీ రాజకీయాలకు సంబంధించి ఎన్డీఏ కూటమి పార్టీలతో పొత్తు పెట్టుకుంటున్నట్లు పవన్ కళ్యాణ్ ఇదే ఆలయం నుంచి ప్రకటన చేశారు. ఇప్పుడు పవన్ కళ్యాణ్ కొండగట్టు అంజన్న ఆలయానికి వస్తుండటంతో రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఎపీలో సార్వత్రిక ఎన్నికల్లో కూటమి భారీ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కొండగట్టుకు వచ్చి అంజన్న స్వామిని దర్శించుకోవడం పవన్ కళ్యాణ్ విశేషంగా భావిస్తున్నారు. ఈ పర్యటన రాజకీయంగా, ఆధ్యాత్మికంగా కూడా ఎంతో ప్రాధాన్యం సంతరించుకుంది. పవన్ కళ్యాణ్ రాకతో కొండగట్టు ప్రాంతంలో భక్తులు, ఆయన అభిమానుల భారీగా తరలి వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# రాష్ట్రంలో తగ్గిన క్రైమ్ రేటు

మొదటి పేజీ తరువాయి



మీడియాతో మాట్లాడుతూ.. మహిళలకు రక్షణ, మత్తు పదార్థాల రవాణా, సెల్‌ఫోన్ల రికవరీ వంటి అనేక వాటిలో మంచి పురోగతి సాధించామని చెప్పుకొచ్చారు. నిరంతరం సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఈ నేరాలను మరింత తగ్గించేలా నూతన ఏడాదిలో పోలీసులు పని చేస్తారన్నారు. వచ్చే పదేళ్లల్లో పోలీసింగ్ ఎలా ఉంటుందనే దానిపై వర్క్‌షాపు నిర్వహిస్తున్నామని అన్నారు. పోలీసు విధుల్లో వచ్చిన మార్పులు, సాంకేతిక పరిజ్ఞానం, ఎలా అందిపుచ్చుకోవాలో వివరిస్తామని తెలిపారు. సంక్రాంతి పండుగ తర్వాత ఈ వర్క్‌షాపు ఉంటుందని వెల్లడించారు. అలాగే ఇటీవల కీలక కేసులను కూడా ప్రస్తావిస్తూ.. ఎలా చేధించారో వివరిస్తామని తెలిపారు. సరికొత్త పోలీసింగ్ కనిపించేలా ఈ వర్క్‌షాపు ద్వారా అందరికీ తెలియచేస్తామన్నారు. అప్పా ఒక్కటే మనకు పెండింగ్‌లో ఉందని.. దానిపై త్వరలోనే ప్రకటన వస్తుందని తెలిపారు. చట్టానికి అందరూ సమానమే అని.. వ్యతిరేకంగా వెళ్లేవారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇందులో విజయం, అపజయం ఉండదని.. చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్న వారిపై చర్యలు తీసుకోవమే తమ విధి అని స్పష్టం చేశారు. సేఫ్ ఏరియా అనుకుని కొంతమంది నక్సలైట్లు ఏపీలోకి వచ్చారని.. కానీ ఎప్పటికప్పుడు తాము నిఘా ఉంచి వారందరినీ పట్టుకున్నామన్నారు. సైబర్ నేరాలకు సంబంధించి చైనాలో పెద్ద గ్యాంగ్స్ ఉన్నాయని తెలిపారు. మోసం జరిగిన వెంటనే ఆ దేశానికి నగదు వెళ్లిపోతుందని చెప్పారు. అందుకే ఇటువంటి కేసులలో నగదు వాపస్ అనేది చాలా కష్టమైన పని అని తెలియజేశారు. ఇటువంటి మోసాల పట్ల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కేంద్రం ఇచ్చిన నివేదిక ప్రకారం 36వ స్థానంలో ఏపీ ఉందనే వార్తలు వాస్తవం కాదని తేల్చిచెప్పారు. అది పాత సిస్టమ్ అని.. మన డేటాకు, వారి డేటాకు మధ్య ఉన్న తేడా వల్ల అలా వచ్చిందన్నారు. అప్పుడు వారి డ్యాష్ బోర్డులో తప్పు ఉందని తాము వారికి లేఖ రాశామని అన్నారు. ఇప్పుడు చూడండి.. డ్యాష్ బోర్డులో ఏపీ ఎక్కడ ఉందో తెలుస్తుందని తెలిపారు.

# మరో ముగ్గురు సలహాదారుల నియామకం

మొదటి పేజీ తరువాయి

కేంద్రాలున్నాయి. పోచంపల్లి శ్రీధర్‌రావును ప్రభుత్వం సలహాదారుగా నియమించింది. కార్టూనిస్ట్ శ్రీధర్‌గా సుపరిచితులైన ఆయన మాస్ కమ్యూనికేషన్స్‌లో సేవలు అందిస్తారు. దేవదాయశాఖ సలహాదారుగా చుండూరి సీతారామాంజనేయ ప్రసాద్ నియమితులయ్యారు. మంతెన, శ్రీధర్, సీతారామాంజనేయ ప్రసాద్ తమ పదవుల్లో రెండేళ్ల పాటు కొనసాగనున్నారు. మాస్ కమ్యూనికేషన్ ప్రభుత్వ సలహాదారు నియామకంపై జీవో తొలుత తప్పుగా జారీ అయింది. గంటల వ్యవధిలో తప్పును సరి చేసిన జీఏడీ మరో జీవోను జారీ చేసింది. సరిచేసిన జీవోలో దేవదాయ శాఖ సలహాదారులుగా చుండూరి సీతారామాంజనేయ ప్రసాద్ నియమితులయ్యారు. తొలుత జారీ చేసిన జీవోలో ఆయన్ను మాస్ కమ్యూనికేషన్స్‌కు సలహాదారుగా పేర్కొనడం గమనార్హం.

# ఆర్యవైశ్యులకు రక్షణ ఏదీ

మొదటి పేజీ తరువాయి

చేశారు. వైశ్యులపై కక్ష్య సాధింపు, పోలీసుల వేధింపులు పెరిగిపోయాయన్నారు. ఈ ప్రభుత్వంలో ఆర్యవైశ్యులకు రక్షణ లేదని వెల్లంపల్లి శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'పొదిలి ఎస్ఐపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆర్యవైశ్యులు అంతా ఒక కార్యాచరణతో ముందుకు వెళ్తాం. పిడుగురాళ్ళలో జ్యోతి అనే మహిళపై పోలీస్ స్టేషన్లో బలవంతంగా సంతకాలు తీసుకుని వేధించారు. వైశ్యులపై పోలీస్ వేధింపులు పెరిగిపోయాయి. వ్యాపారస్తులకు, ఆర్యవైశ్యలకు భద్రత కల్పించండి. తిరుమలలో పరిపాలన గాడి తప్పింది. తిరుమలలో టీడీపీ నేతలు టికెట్లకే పరిమితం అవుతున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రామా అంటే కూడా తప్పుడు కేసులు పెడుతున్నారు, వేధింపులకు గురి చేస్తున్నారు. తప్పు చేస్తే శిక్షించండి. తప్పుడు కేసులు పెడితే మా నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చెప్పినట్లు 2.నీ చర్యలు తప్పవు' అని మాజీ మంత్రి వెల్లంపల్లి హెచ్చరించారు.

# ఎర్నాకులం ఎక్స్‌ప్రెస్ ప్రమాదం

## సజీవదహనం అయిన చంద్రశేఖర్


## బ్యాగులో నోట్లకట్టలు, బంగారం లభ్యం



**విశాఖపట్నం :** అనకాపల్లి జిల్లా ఎలమంచిలి వద్ద ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్ రైలులో మంటలు చెలరేగి, ప్రమాదంలో రెండు బోగీలు దగ్ధమయ్యాయి. ఈ ఘటనలో విజయవాడకు చెందిన చంద్రశేఖర్ సుందర్ (70) అనే వ్యక్తి సజీవ దహనమయ్యారు. మృతుడికి చెందిన బ్యాగులో భారీగా నగదు, బంగారం ఉన్నట్లు రైల్వే పోలీసులు గుర్తించారు. చంద్రశేఖర్ కుటుంబసభ్యుల సమక్షంలో బ్యాగును తెరిచి చూడగా రూ.5.80లక్షల నగదు, బంగారం ఉన్నట్లు నిర్ధరించారు. చాలా వరకు నోట్లకట్టలు కాలిపోయి ఉన్నాయి.

# కొత్తకమిటీతో ఆరావళిపై అధ్యయనం

**న్యూఢిల్లీ :** ఆరావళి పర్వత శ్రేణుల్లో మైనింగ్ వివాదంపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత నేతృత్వంలో సోమ వారం విచారణ సందర్భంగా కీలక నిర్ణయం ప్రకటించింది. గతంలో ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కు తీసుకుంది. ఇటీవల ఆరావళి కొండలకు ఆమోదించిన నిర్వచనాలకు సంబంధించిన కొన్ని వివరణలు అవసరమని సుప్రీం కోర్టు సోమవారం పేర్కొంది, అదే సమయంలో ఈ అంశంపై గత నెలలో జారీ చేసిన తీర్పుపై స్టే విధించింది. గతంలో అధికారులతో కూడిన కమిటీ చేసిన సిఫార్సుల పర్యావరణ ప్రభావాన్ని అధ్యయనం చేయడానికి నిపుణుల కమిటీ ఏర్పాటు చేస్తామని కోర్టు పేర్కొంది. ఆరావళి కొండల నిర్వచనంపై దాఖలైన సమస్యపై సుమోటో కేసులో కోర్టు ఈ ఉత్తర్వులు జారీ చేసింది. 100మీటర్లలోపు ఎత్తు ఉన్న ఆరావళి పర్వతాల వద్ద మైనింగ్‌కు గతంలో అనుమతులు ఇచ్చింది సుప్రీంకోర్టు. తాజాగా గతంలో ఇచ్చిన ఆదేశాలపై స్టే విధిస్తూ నేడు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. పర్యావరణపరంగా పలు రాష్ట్రాలకు రక్షణ కవచంగా ఉన్న ఆరావళి పర్వతాలపై కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిర్వచనానికి సుప్రీంకోర్టు ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. అయితే ఈ కొత్త నిర్వచనం జాతీయస్థాయిలో దుమారం రేపుతోంది. ఈ క్రమంలో తాజాగా సుప్రీంకోర్టు స్పందించింది. గత నెల తాను ఇచ్చిన ఆదేశాలను సోమవారం నిలిపివేసింది. 'కోర్టు ఆదేశాలు, కమిటీ సిఫార్సులు నిలిపి వేయడం అవసరమని మేం భావిస్తున్నాం. కొత్త కమిటీ ఏర్పాటయ్యేవరకు ఈ స్టే అమల్లో ఉంటుంది' అని ధర్మాసనం పేర్కొంది. కొత్త నిపుణుల బృందాన్ని




ఏర్పాటుచేయాలని ఆదేశించడంతో పాటు కేంద్ర ప్రభుత్వం, సంబంధిత రాష్ట్రాలకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జనవరి 21కి వాయిదా వేసింది.దేశంలోనే అతిపురాతన పర్వతశ్రేణి ఆరావళి. ఇక్కడ అక్రమంగా పొందిన అనుమతులతో అడ్డగోలుగా మైనింగ్ జరుగుతోందని ఎప్పటినుంచో ఆందోళన ఉంది. ఇలాంటి సమయంలో 100 మీటర్లు... అంటే 328 అడుగుల కంటే ఎక్కువ ఎత్తున్నవి మాత్రమే పర్వతాలంటూ కేంద్రం కొత్త నిర్వచనం చెప్పింది. 100 మీటర్ల కంటే తక్కువ ఎత్తులో ఉన్న కొండల్లో మైనింగ్‌కు అనుమతించింది. దీనివల్ల హరియాణా, రాజస్థాన్, గుజరాత్, ఢిల్లీకి ముప్పు తప్పదని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆరావళి పర్వత శ్రేణులు ఉన్న రాష్ట్రాలు కొత్తగా మైనింగ్ లీజులేవీ ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిషేధం విధించింది. గుజరాత్ నుంచి జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్) వరకూ విస్తరించి ఉన్న ఆరావళి పర్వత శ్రేణుల సమగ్రతను పరిరక్షించేందుకు, గనుల అక్రమ తవ్వకాలను అడ్డుకునేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్న సంగతి తెలిసిందే. విచారణ సందర్భంగా తాత్కాలిక దరఖాస్తుదారుల ప్రవర్తనపై సీజెఐ తీవ్ర అసంతృప్తి చెందారు. ఆరావళి పర్యతాలపై క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని, పర్యావరణ ముప్పునకు పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని కమిటీకి సూచించింది. ఈ కేసును జనవరి 21న వివరణాత్మకంగా విచారణ చేపట్టాలని కోర్టు ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు.

# ఉన్నావ్ అత్యాచార కేసులో సుప్రీం జోక్యం

## కుల్దీప్ సింగ్ సెంగార్‌కు బెయిల్ రద్దు చేస్తూ ఉత్తర్వులు

**న్యూఢిల్లీ :** ఉన్నావ్ అత్యాచార కేసులో సుప్రీమ్ ధర్మాసనం కీలక నిర్ణయం తీసుకుంది. 2017లో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ అత్యాచార కేసులో.. బీజేపీ బహిష్కృత నేత కుల్దీప్ సింగ్ సెంగార్‌కు ఢిల్లీ హైకోర్టు ఇటీవల బెయిల్ మంజూరు చేసింది. దీన్ని సవాల్ చేస్తూ ఇద్దరు న్యాయవాదులు సుప్రీం కోర్టులో దాఖలు చేశారు. మరోవైపు ఇదే విషయమై.. సీబీఐ కూడా సర్వోన్న న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తూ స్పెషల్ లీవ్ పిటిషన్లు వేసింది. కుల్దీప్ బయటకు వస్తే కేసుపై ప్రభావం పడే అవకాశముందని సీబీఐ పేర్కొంది.ఈ వ్యాజ్యంపై సీజేఐ సూర్యకాంత్, న్యాయమూర్తులు జేకే.మహేశ్వరి, జస్టిస్ అగస్టీన్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం.. సోమవారం విచారణ చేపట్టింది.




బాధితురాలి భద్రతకు సంబంధించిన అంశాలతో సీబీఐ ప్రస్తావించిన అంశాలను ధర్మాసనం పరిశీలించింది. ఈ మేరకు ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పు ఉత్తర్వులను నిలిపివేయడంతో పాటు నిందితుడు కుల్దీప్ సెంగార్‌కు నోటీసులు జారీ చేసింది. బెయిల్ రద్దు పిటిషన్‌పై నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని సెంగార్‌ను ఆదేశించింది. ఉత్తర్ ప్రదేశ్‌లోని ఉన్నావ్ జిల్లాలో 2017లో 17ఏళ్ల ఓ బాలికపై సామూహిక అత్యాచారం జరిగింది. మాజీ ఎమ్మెల్యే, నాటి బీజేపీ నేత కుల్దీప్ సెంగార్ ఈ కేసులో ప్రధాన నిందితుడిగా తేలాడు. అయితే.. ఈ కేసు విచారణలో నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. 2018లో ఈ కేసును సీబీఐ విచారణ చేపట్టింది. ఆ తర్వాత యూపీ ట్రయల్ కోర్టు, ఢిల్లీ కోర్టులకు మారింది. 2019 డిసెంబర్‌లో కుల్దీప్ దోషిగా తేలడంతో అతనిపై జీవితఖైదు విధించింది న్యాయస్థానం. అయితే.. తాజాగా ఈ కేసులో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. సెంగార్‌కు పోక్సో చట్టం వర్తించదని.. ఢిల్లీ హైకోర్టు ఇటీవల షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.

# హెచ్-1 వీసాలపై కక్ష సాధింపు ధోరణి

## అధికాంలోకి వచ్చిన ఏడాదిగా బెదిరింపులు

## ట్రంప్ తీరుపై ఇంటాబయటా విమర్శలు

**న్యూఢిల్లీ :** వీసా కష్టాలు ఇప్పట్లో తీరేలా లేవు. భారత విదేశాంగశాఖ అమెరికాతో సంప్రదింపులు జరిపినట్లు విదేశాంగశాఖ ప్రతినిధి తెలిపారు. అయితే ఇదంతా కేవలం భారత్ పట్ల ట్రంప్ అనుసరిస్తున్న వ్యతిరేక వైఖరిగానే గుర్తించాలి. ప్రజలు ఇబ్బంది పడుతున్నా, టెక్ కంపెనీలు సూచించినా ట్రంప్ వైఖరిలో మార్పు రాలేదు. డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత భారత్‌కు భారీ స్థాయిలో నష్టం వాటిల్లింది. ఇప్పటి వరకు ఆయన తీసుకున్న నిర్ణయాలు అన్ని రకాలుగా భారత్‌ను కష్టాల్లో పడేశాయి. హెచ్ 1 బీ వీసాల పీజు భారీగా పెంచేశారు. హెచ్ 1బీ వీసా ఫీజులను ఏడాదికి 1,00,000 డాలర్లు వరకు పెంచారు. హెచ్ 1బీ వీసాల రుసుము పెంచిన కొన్ని రోజులకు మరో దారుణమైన నిర్ణయం తీసుకున్నారు. విదేశీ చిత్రాలపై ఏకంగా 100 శాతం టారీఫ్‌లు విధించారు. అమెరికాలో భారతీయ సినిమాలకు మంచి ఆదరణ ఉంటుంది. అమెరికా తీసుకున్న ఈ నిర్ణయంతో భారత చిత్ర పరిశ్రమపై తీవ్ర ప్రభావం పడింది. ఇంతటితో ట్రంప్ కక్ష సాధింపు చర్యలు ఆగలేదు. భారత్‌నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే బియ్యంపై 50 శాతం టారీఫ్‌లు విధించారు. ఒకరకంగా చెప్పాలంటే 2025లో భారత్, అమెరికాల మధ్య సంబంధం టారీఫ్‌ల వివాదంతోటే గడిచిపోయింది. అవకాశం ఉన్న ప్రతీ దానిపై ట్రంప్ టారీఫ్‌లు వేసేశారు. తమ దేశంతో వాణిజ్య ఒప్పందాలు చేసుకోలేదన్న కోపంతో ఈ నిర్ణయాలు తీసుకున్నారు. వాణిజ్య ఒప్పందాలు చేసుకోలేదన్న కారణంతో ఆగస్టు నెలలో భారత్‌పై ఏకంగా 50 శాతం టారీఫ్‌లు వేశారు. రెండు దేశాల మధ్య చర్చలు జరిగినా ఫలితం లేకుండా పోయింది. రష్యాతో ఇండియా ఆయిల్ కొనుగోలు చేయటం ఇష్టం లేని ట్రంప్ బెదిరింపులకు దిగారు. రష్యాతో వ్యాపారం మానుకోకపోతే మరిన్ని టారీఫ్‌లు వేస్తామని హెచ్చరిరంరు. ఇలాంటి సమయంలో గత ఆగస్టు నెలలో ప్రధాని మోదీ చైనా పర్యటనకు వెళ్లారు. అక్కడ మోదీ, పుతిన్, జిన్ పింగ్ కలిశారు. పలు ఒప్పందాలు చేసుకున్నారు. ఈ ముగ్గురూ కలవటంపై ట్రంప్ తన సోషల్ మీడియా ఖాతాలో సెప్టెంబర్ 5వ తేదీన క్రిప్టిక్ మెసేజ్ పెట్టారు. డిసెంబర్ 8వ తేదీన అధ్యక్షుడు ట్రంప్ వైట్ హౌస్‌లో మాట్లాడుతూ అమెరికాలోని రైతులకోసం మల్టీ బిలియన్ డాలర్ రిలీఫ్ ప్యాకేజ్‌ను ప్రకటించారు. ఈ సందర్భంగా భారత్, ఇతర ఆసియా దేశాలనుంచి అమెరికాకు ఎగుమతి అవుతున్న వ్యవసాయ ఉత్పత్తులపై విమర్శలు సైతం గుప్పించారు. ఇతర దేశాలనుంచి వస్తువుల్ని అమెరికాలోకి దిగుమతి చేసుకోవటం స్థానిక ఉత్పత్తిదారులకు సవాలుగా మారిందని అన్నారు. స్థానిక ఉత్పత్తిదారులను రక్షించటం కోసం, దిగుమతులకు అడ్డుకట్ట వేయటం కోసం భారీ మొత్తంలో టారిఫ్‌లు వేస్తామని స్పష్టం చేశారు. ఆయన మాట్లాడుతూ.. 'రైతులు ఎంతో అవసరమైన జాతీయ ఆస్థి. అమెరికాకు వెన్నెముక లాంటి వారని అన్నారు. రష్యా, చైనాలను తమ దారిలోకి తెచ్చుకోవడానికి భారత్‌ను అమెరికా పావుగా వాడుకుంటోందని అమెరికాకు చెందిన రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ట్రంప్ తీసుకునే నిర్ణయాల వల్ల అమెరికాకు లాభం కంటే నష్టమే ఎక్కువగా ఉందని అంటున్నారు. ఇది ఇలాగే కొనసాగితే రాబోయే సంబంధాలు మరింత దారుణంగా దెబ్బతింటాయని హెచ్చరిస్తున్నారు. అయితే, రెండు దేశాల మధ్య భవిష్యత్ వాషింగ్టన్, ఢిల్లీ తీసుకునే నిర్ణయాలపైనే ఆధారపడి ఉంటుందని చెబుతున్నారు. 2026లో అయినా రెండు దేశాల మధ్య సంబంధాలు మెరుగుపడతాయని అమెరికన్లు కూడా ఆశగా ఉన్నారు. ముఖ్యంగా వీసా వ్యవహారాలపై సరైన నిర్యం తీసుకోకుంటే తక్షణ ఇబ్బందులు తప్పేలా లేవు.

# పోర్టు అథారిటీ డిప్యూటీ చైర్ పర్సన్‌గా రోష్ని అపరాంజి

**విశాఖపట్టణం :** విశాఖపట్నం పోర్టు అథారిటీ డిప్యూటీ ఛైర్ పర్సన్‌గా మహిళా ఐఏఎస్ అధికారి రోష్ని అపరాంజి కోరాటి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. విశాఖ పోర్టులో ఈ పదవిని చేపట్టిన తొలి మహిళా ఐఏఎస్ అధికారి కావడం విశేషం. విశాఖ పోర్టు అథారిటీకి డిప్యూటీ ఛైర్‌పర్సన్‌గా నియమితులవడానికి ముందు డిప్యుటేషన్‌పై విశాఖ స్పెషల్ ఎకనామిక్ జోన్ లో జాయింట్ డెవలప్‌మెంట్ కమిషనర్‌గా విధులు నిర్వర్తించారు. 2018లో ప్రజా పరిపాలనలో విశిష్ట సేవలకుగాను ప్రధాని అవార్డు సహా అనేక పురస్కారాలు అందుకున్నారు. అస్సాం-మేఘాలయ కేడర్‌కు చెందిన ఆమె తన విద్యాభ్యాసమంతా విశాఖలోనే పూర్తి చేశారు. ఆమె తండ్రి విశాఖపట్నం పోర్టు హై స్కూల్‌లో ప్రధానోపాధ్యాయుడిగా సేవలందించారు. తండ్రి సేవలు అందించిన సంస్థకు కుమార్తె డిప్యూటీ ఛైర్ పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించడం గమనార్హం. ఏప్రిల్ 3, 1984లో జన్మించిన రోష్ని.. ఆంధ్రా విశ్వవిద్యాలయం నుంచి జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్స్‌లో మాస్టర్స్‌లో గోల్డ్ మెడల్ సాధించారు. జిల్లా, రాష్ట్ర, కేంద్ర స్థాయిల్లో ఆమెకు విస్తృత పరిపాలనా అనుభవం ఉంది. అస్సాంలోని జోర్హాట్ జిల్లాకు అదనపు ఉప కమిషనర్‌గా, అదే జిల్లాకు కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్‌గా సేవలందించారు.

# ప్రేమ విఫలం కావడంతో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

**అనకాపల్లి :** అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలానికి చెందిన ఇంటర్ విద్యార్థిని బలవన్మరణానికి పాల్పడింది. తాను ఓ యువకుడిని ప్రేమిస్తున్నానని, అతను లేకుండా జీవించలేనని సూసైడ్ నోట్ రాసి ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. తాను మరో యువకుడిని ప్రేమిస్తున్నానని అనుకొని మొదట ప్రేమించిన వ్యక్తి మాట్లాడటం లేదని, తన తల్లిదండ్రులకు చెడ్డ పేరు రాకూడదనే ఆత్మహత్య చేసుకుంటున్నట్లు లేఖలో ఆమె పేర్కొంది. ఇదిలా ఉంటే పుస్తకాలు కొనుక్కోవడానికి వెళ్లిన తన కుమార్తె ఓ యువకుడితో గొడవ పడటం గమనించామని, ఈ కారణంతోనే ఆత్మహత్య చేసుకుందని ఆమె తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతదేహాన్ని పంచనామా చేసి, కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై రమేష్ తెలిపారు.

# పట్టుబడ్డ మావోల రిమాండ్ పొడిగింపు

**విజయవాడ :** ఇటీవల పట్టుడబడ్డ మావోయిస్టులకు రిమాండ్ పొడిగించారు. పటమట, పెనమలూరు పోలీసులకు చిక్కిన మావోయిస్టు నిందితుల రిమాండ్ సోమవారంముగియాల్సి ఉంది. అయితే, మావోయిస్టులను మరింత సమగ్రంగా విచారించాలని పోలీసులు భావించారు. ఈక్రమంలో మావోల రిమాండ్ పొడిగింపు నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో వీరిని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా న్యాయాధికారి ఎదుట పోలీసులు హాజరు పరిచారు . ఈ నేపథ్యంలో మావోయిస్టులకు 12వ తేదీ వరకు రిమాండ్ పొడిగించారు న్యాయాధికారి. ప్రస్తుతం నెల్లూరులోని కేంద్ర కారాగారంలో, రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీలుగా మావోయిస్టులు ఉన్నారు.



సంపాదకీయం

# కేసీఆర్ మాటలకు చింతకాయలు రాలేనా?

మాటలకు చింతకాయలు రాలుతాయా అంటే.. రాలుతయానే అంటారు మాజీ సీఎం కేసీఆర్. ఎందుకంటే ఆయన మాటలతోనే పదేళ్లపాటు ఓట్లు రాల్చుకున్నారు. ఇప్పుడు మళ్లీ అదే ప్రయోగానికి సిద్ధం అవుతు న్నారు. రెండేళ్లుగా ఫాంహౌజ్‌కే పరిమితమైన కేసీఆర్ ఇకపై తోలు తీయడానికి తానే స్వయంగా రంగం లోకి దిగబోతున్నట్టు ప్రకటించడం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. ఇంతకాలం విపక్షనేతగా ఆయన విఫలం అయ్యారు. తోలు తీయడానికి ముందు గత 9 ఏళ్ల పాపాల గురించి ప్రశ్నిస్తున్న వారికి సమాధానం చెప్పివుంటే హుందాగా ఉండేది. ధరణి,ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం అక్రమాలు, ఈ–కార్ రేసింగ్ తదిరఅ వినతి కేసులు చాలానే ఉన్నాయి. వీటికి సమాధానం చెప్పడం లేదు. పైగా కేసీఆర్ కొడుకు లొట్టపీసు కేసులని బెదిరింపులకు దిగారు. ఏతావాతా రాజకీయ నేతల భాష జుగప్సాకరంగా మారింది. ఉన్నట్టుండి తెలంగాణ రాజకీయాలలో తెలంగాణ సెంటిమెంటును రగిలించడానికి కేసీఆర్ ప్రయత్నించడం కేవలం రాజకీయంగా మళ్లీ పట్టు సాధించేందుకే తప్ప మరోటి కాదు. మళ్లీ నీళ్లు,నిధులు, నియామకాలు అంటూ నినదిస్తానని ప్రకటించినట్లు సమాచారం. తెలంగాణ ఏర్పడి పన్నెండేళ్ల తరవాత ఇంకా తెలంగాణ సెంటిమెంట్‌తో ఆడుకునే వారికి ప్రజలు గుణపాఠం చెప్పాలి. తెలంగాణపై బీఆర్ఎస్‌కు మాత్రమే పెటెంట్ ఉన్నట్లుగా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారు. తమ హయాంలో పదేళ్ల మోసాలపై మాత్రం మాట్లాడడం లేదు. ఇదంతా కేవలం రాజకీయ డ్రామా అని మాత్రం ప్రజలకు కూడా తెలుసు. వరుస ఓటములతో బీఆర్ఎస్ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో ఓటమితో పాటు, పంచాయితీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ఆధిక్యం చాటింది. దీంతో ఇక కెటిఆర్‌తో లాభం లేదనుకున్నాడేమో.. కేసీఆర్ స్వయంగా రంగంలోకి దిగుతానని ప్రకటించారు. గతకొంతకాలంగా బీఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావులు ఇదే ప్రకటిస్తూ వస్తున్నారు. మరోవైపు కూతురు కవిత జనంజాగృతి బాటతో బీఆర్ఎస్ నాటి పాలనా వైఫల్యాలను తూర్పారాబడుతున్నారు. ఆనాడు జరిగిన తప్పిదాలకు క్షమాపణలు కోరుతున్నారు. అభివృద్ధి, బంగారు తెలంగాణ పేరుతో జరిగిన ప్రచారమంతా డొల్ల అని ఆమె కళ్లముందే కనిపిస్తుంటే.. వలపోస్తున్నారు. ఇప్పటి వరకు ఎన్నికలు ఎప్పుడు జరిగినా తాము అధికారంలోకి వచ్చినట్టేనని భారత రాష్ట్ర సమితి నాయకులు కలలుకంటూ వచ్చారు. గత ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు కూడా రాలేదు. అధికార కోల్పోయాక జరిగిన తర్వాత వచ్చిన కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడం, సర్పంచ్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలు సాధించడంతో సిఎం రేవంత్ రెడ్డి రెట్టించిన ఉత్సాహంతో కేసీఆర్‌పై విరుచుకు పడుతున్నారు. అసెంబ్లీకి రా తేల్చుకుందామని, చర్చిద్దామని సవాళ్లు విసరుతున్నారు. ఇప్పుడు కూడా మౌనంగా ఉంటే బాగండ దనో ఏమో కేసీఆర్ ..సై అంటూ సవాళ్లు విసిరారు. అందుకే కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను రేవంత్‌రెడ్డి వదులుకోవడానికి సిద్ధపడడం ద్వారా మహబూబ్‌నగర్ జిల్లాకు అన్యాయం చేస్తున్నారని సరికొత్త వివాదాన్ని తెర మీదకు తెచ్చారు. చంద్రబాబుతో కుమ్మక్కయి రేవంత్‌రెడ్డి మహబూబ్‌నగర్ జిల్లాకు ద్రోహం చేస్తున్నారని కేసీఆర్ వాదన మొదలు పెట్టారు. తెలంగాణలో బీఆర్ఎస్‌కు రాజకీయంగా అవసరం వచ్చినప్పుడల్లా చంద్రబాబు బూచి చూపడం కేసీఆర్‌కు అలవాటుగా మారింది. 2018లో చంద్రబాబును బూచిగా చూపించి బొడ్లో కత్తిపెటుటుకుని తిరుగుతున్నాడని ప్రచారం చేశారు. కేసీఆర్ ప్రచారం ఫలించి రెండవ పర్యాయం అధికారంలోకి వచ్చారు. 2023 ఎన్నికల్లో అది పనిచేయలేదు. దీంతో ఇప్పుడు నీళ్ల విషయంలో చంద్రబాబు, రేవంత్‌రెడ్డి కలిసి తెలంగాణకు, ముఖ్యంగా మహబూబ్‌నగర్ జిల్లాకు అన్యాయం చేస్తున్నారని కొత్త పల్లవితో సభలు పెట్టేందుకు సిద్ధం అయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ వాసి అయినందున ఆయన తన సొంత జిల్లాకు అన్యాయం చేసుకుంటారని ఎవ్వరు కూడా అనుకోరు. చంద్రబాబు తో కుమ్మక్కు అవుతారనడానికి ఆధారాలు లేవు. ఏ రాజకీయ నాయ కుడైనా సొంత ప్రాంత ప్రయోజనాలను పణంగా పెట్టి రాజకీయాలు చేస్తారని అనుకోవడానికి లేదు. అందులోనూ కేసీఆర్‌ను ఇక అధికారంలోకి రానివ్వనని శపథం కూడా చేశారు. పాలమూరు రంగారెడ్డిపై చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. అందుకేనేమో కేసీఆ ర్ కూడా ప్రస్తుతానికి ఈ అంశాన్ని రాజకీయంగా వాడుకోవాలని చూస్తున్నారు. నీటి అంశాలపై ప్రజలు వెంటన స్పందిస్తారి అనుకుని ఉంటారు. ప్రజల్లో సెంటిమెంటును రగిలించడానికి ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో బహిరంగ సభలు పెట్టాలని కేసీఆర్ నిర్ణయించుకున్నట్టుగా కనిపిస్తోంది. ఉంది. తెలంగాణలో పెట్టుబడు లను ఆకర్షించడానికి ఫ్యూచర్ సిటీలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైజింగ్ సమ్మిట్ నిర్వహించడాన్ని ఎగతాళి చేసారు. నిజానికి తాను ద్వేషించే రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడాన్ని జీర్ణించుకోలేకనే రెండేళ్లుగా ఫామ్‌హౌజ్‌కు పరిమితం అయ్యారు. అసెంబ్లీకి కూడా రాకుండా పోయారు. తన దృష్టిలో అల్పుడైన రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం కేసీఆర్ సహా బీఆర్ఎస్ శ్రేణులకు ఇప్పటికీ మింగుడు పడడం లేదు. దీనికితోడు సొంతంగా వ్యూహాలతో కాంగ్రెస్‌కు బలం చేకూరుస్తున్నారు. రాజకీయం గా తాను చేసిన పొరపాట్లను సరిదిద్దుకోవడానికి కేసీఆర్ ఏనాడూ ప్రయత్నించ లేదు. పొరపాట్లను గుర్తించి సరిదిద్దుకుంటారని అనుకుంటే అలా జరగడం లేదు. అందుకే ప్రజలను మోసం చేసి రేవంత్‌రెడ్డి అధికారం లోకి వచ్చారని ప్రచారం చేస్తున్నారు. ఉద్యమ సమయంలో ప్రజల్లో ఉండే భావోద్వేగాలు ఎల్లకాలం ఉంటాయని ఇంకా కేసీఆర్ నమ్ముతున్నారు.



**కంచర్ల అచ్యుత్ రావు**
ఎడిటర్

# సాంకేతికత ద్వారా తక్కువ ఖర్చుతో సమర్థవంతమైన పరిష్కారాలు

**నీటి సమస్యలకు వినూత్న పరిష్కారాలే జల శక్తి హాక్ థాన్ లక్ష్యం**

**ఎంపికైన ఉత్తమ ఆలోచనలకు రూ. 1 లక్ష నుంచి రూ.1 కోటి వరకు ఆర్థిక సాయం**

**ప్రతి నీటి బిందువును సంరక్షిద్దాం**

**నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హైడ్రాలజీ డైరెక్టర్ డాక్టర్ వైఆర్ఎస్ రావు**



**విజయవాడ:** జల సమస్యలకు పరిష్కారాలు కనుగొని నూతన సాంకేతికతతో నీటి నిర్వహణను మెరుగుపర్చడమే జల శక్తి హాక్ థాన్ – 2025 ముఖ్య ఉద్దేశ్యమని నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హైడ్రాలజీ డైరెక్టర్ డాక్టర్ వైఆర్ఎస్ రావు తెలిపారు. జలశక్తి మంత్రిత్వ శాఖ, డిపార్ట్మెంట్ ఆఫ్ వాటర్ రిసోర్సెస్, రివర్ డెవలప్మెంట్ మరియు రెజువనేషన్ ఆధ్వర్యంలో జల్ శక్తి హ్యాక్ థాన్ – 2025పై ప్రాంతీయ అవగాహన కార్యక్రమాన్ని సోమవారం కానూరు వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీ ఆడిటోరియం లో నిర్వచించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హైడ్రాలజీ డైరెక్టర్ డాక్టర్ వైఆర్ఎస్ రావు హాజరై మాట్లాడుతూ.. మీరు నివసిస్తున్న ప్రాంతం లేదా మీ గ్రామంలో నీటి సమస్యలు ఏమైనా ఉంటే గుర్తించి సాధ్యమైన పరిష్కారాన్ని 10 లైన్లలో జల శక్తి మంత్రిత్వ శాఖ పోర్టల్ లో అప్ లోడ్ చేయాలని తెలిపారు. నీరు అనేది కేవలం శాస్త్రవేత్తలకు మాత్రమే పరిమితమైన అంశం కాదని, సామాన్య రైతు నుండి మేధావుల వరకు ప్రతి ఒక్కరికీ సంబంధించిన అంశంగా పేర్కొన్నారు. కోవిడ్ అనంతరం నీటి నాణ్యతలో వచ్చిన మార్పులు, మందుల వ్యర్థాలు మైక్రో ప్లాస్టిక్స్ వల్ల కలుగుతున్న కాలుష్యంపై అవగాహన పెంచుకోవాలన్నారు. సమాజ అవసరాలతో నేరుగా సంబంధం ఉన్న సివిల్ ఇంజనీర్లు సామాన్య ప్రజల సమస్యలను అర్థం చేసుకోవడంలో ముందుండాలన్నారు. తప్పు అయినా పర్వాలేదని విద్యార్థులు ఆలోచనలను పంచుకోవడం అలవాటు చేసుకోవాలన్నారు. సిగ్గు పడటం వల్ల అవకాశాలను కోల్పోతామని ఆయన తన సొంత అనుభవాన్ని గుర్తు చేసుకున్నారు. ఎంపికైన ఉత్తమ ఆలోచనలకు జల శక్తి మంత్రిత్వ శాఖ రూ. 1 లక్ష నుండి రూ. 1 కోటి వరకు ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. వచ్చే ఐదేళ్ల పాటు నిరంతరంగా ఈ కార్యక్రమం కొనసాగుతుందని డైరెక్టర్ డాక్టర్ వైఆర్ఎఎస్ రావు తెలియజేశారు. రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ సీఈవో ప్రఖర్ జైన్ మాట్లాడుతూ, అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే మన దేశంలో వనరులు, బడ్జెట్ పరిమితంగా ఉన్నప్పటికీ, సాంకేతికతతో ఆ లోటును భర్తీ చేయవచ్చన్నారు. తక్కువ ఖర్చుతో, పరిమిత మానవ వనరులతో కూడా ఖచ్చితమైన పరిష్కారాలను టెక్నాలజీ ద్వారా సాధించవచ్చని పేర్కొన్నారు. విద్యార్థి దశలో చేసే ప్రాజెక్టులు కేవలం డిగ్రీలకే పరిమితం కాకుండా, సమాజంలోని వాస్తవ సమస్యలకు పరిష్కారాలుగా మారాలని ఆయన సూచించారు. అందుబాటులో ఉన్న భూగర్భ జలాలు, వర్షపాతం, రిజర్వాయర్ డేటాను ఉపయోగించి శాస్త్రీయ నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. నగరాల్లో సంభవించే వరదలు, అటవీ సంరక్షణ, విజయవాడ కనకదుర్గమ్మ గుడిలో రద్దీ నిర్వహణ, అలాగే శ్రీకాకుళం, చిత్తూరు జిల్లాల్లో మానవ జంతు సంఘర్షణ వంటి సమస్యలకు డ్రోన్లు, కెమెరాల వంటి ఆధునిక సాంకేతికతతో పరిష్కరించుకుని అభివృద్ధితో ముందుకెళ్ల వచ్చున్నారు. ఆర్టీజీఎస్ వెబ్‌సైట్‌లో ప్రస్తుతం దాదాపు 38 హ్యాక్ థాన్లు అందుబాటులో ఉన్నాయని, వరదలు, అటవీ సంరక్షణ, డేటా ఆధారిత నిర్ణయాల కోసం కొత్త ఆలోచనలు దేశానికి అవసరమన్నారు. రాష్ట్రం ఎదుర్కొం టున్న వివిధ నీటి సమస్యలకు యువత వినూత్నమైన పరిష్కారాలు చూపాలని ప్రఖర్ జైన్ ఆశాభావం వ్యక్తం చేశారు. సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు రీజనల్ డైరెక్టర్ ఎన్. జ్యోతి కుమార్ మాట్లాడుతూ మన దేశాన్ని ఆకలి నుండి హరిత విప్లవం వైపు తీసుకెళ్లిన సివిల్ ఇంజనీర్లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఒకప్పుడు మనం నీటి వనరులను అభివృద్ధి చేసే పనిలో ఉండేవారమని, కానీ నేడు నీటిని మేనేజ్ చేయడం చాలా ముఖ్యం అన్నారు. ఎంపికైన ఉత్తమ ఆలోచనలకు ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. నేషనల్ ఎక్స్ పర్ట్ ఆన్ వాటర్, శానిటేషన్ అండ్ హైజీన్ (మినిస్ట్రీ ఆఫ్ జలశక్తి) ఎ. వరప్రసాద రావు మాట్లాడుతూ జాతి వికాసానికి నీరు ఎంత ముఖ్యమో మనిషి వికాసానికి విజ్ఞానం అంత అవసరమన్నారు. స్థానిక జలవనరులపై అవగాహనతో డేటా ఆధారిత ప్రణాళికలు రూపొందించాలని విద్యార్థులకు సూచించారు. సైంటిస్ట్ డా. ఎస్వీ విజయ్ కుమార్ స్వాగతోపన్యాసం చేస్తూ వికసిత్ భారత్–2047 లక్ష్యంగా దేశం ఎదుర్కొంటున్న వరదలు, కరువు, భూగర్భ జలాల తగ్గుదల, నీటి నాణ్యత వంటి సమస్యలకు యువత నుంచి వినూత్న సాంకేతిక పరిష్కారాలను కనుగొనడమే హ్యాక్ థాన్ – 2025 ప్రధాన ఉద్దేశ్యమన్నారు. వరదల నిర్వహణ, కరువు నివారణ, భూగర్భ జలాల పెంపు, నీటి నాణ్యత మెరుగుదల అంశాలపై విద్యార్థులు తమ ఆలోచనలను వెబ్ సైట్ ద్వారా సమర్పించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిద్ధార్థ అకడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ ఛాన్సలర్ పి. వెంకటేశ్వరరావు, భూగర్భవనరుల శాఖ అధికారులు, కళాశాల విద్యార్థులు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన అధికారులు, ఇంజనీర్లు, విద్యావేత్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎలమంచిలి వద్ద టాటా-ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్‌లో అగ్నిప్రమాదం

**ఫైర్, పోలీసు, రైల్వే శాఖల తక్షణ చర్యలతో ప్రమాద తీవ్రత తగ్గింపు**

**సంఘటన స్థలాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా**






ఎలమంచిలి: టాటా–ఎర్నాకుళం వెళ్లే టాటా–ఎర్నాకుళం (18189) ఎక్స్‌ప్రెస్ రైలులో ఆదివారం అర్ధరాత్రి 12.45 గంటల సమయంలో అగ్నిప్రమాదం సంభవించింది. నర్సింగబల్లి సమీపంలో బీ1 ఏసీ బోగీలో మంటలు చెలరేగి, పక్కనే ఉన్న ఎం2 బోగీకి వ్యాపించాయి.మంటలను గుర్తించిన లోకో పైలట్లు వెంటనే రైలును ఎలమంచిలి సమీపంలో నిలిపివేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. సమాచారం అందగానే జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు పోలీసు బృందాలు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకున్నారు. అనకాపల్లి, ఎలమంచిలి, నక్కపల్లి నుంచి వచ్చిన ఫైర్ సిబ్బంది సుమారు రెండు గంటల పాటు శ్రమించి మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో బీ1 బోగీలో ప్రయాణిస్తున్న విజయవాడకు చెందిన చంద్రశేఖర్ సుందర్ (70) మంటల్లో చిక్కుకుని మృతి చెందారు. మిగిలిన ప్రయాణికులందరూ సురక్షితంగా బయటపడ్డారని పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం సంఘటన స్థలాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ, ప్రమాద సమాచారం అందగానే పోలీసు, అగ్నిమాపక సిబ్బంది వేగంగా స్పందించడంతో మంటలు ఇతర బోగీలకు వ్యాపించకుండా అడ్డుకోగలిగామన్నారు. ఒకరు మృతి చెందడం బాధాకరమని మిగిలిన ప్రయాణికులు సురక్షితంగా ఉన్నారని తెలిపారు. ప్రమాద కారణాలపై ఎఫ్ఎస్ఎల్ బృందాలు, రైల్వే సేఫ్టీ అధికారులు దర్యాప్తు చేస్తున్నారని అన్నారు. ప్రయాణికులకు అవసరమైన అన్ని సహాయక చర్యలను జిల్లా యంత్రాంగం, రైల్వే శాఖ సమన్వయంతో చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు.

# రబీ సీజన్ కోసం 48 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరాకు చర్యలు

**వ్యవసాయాధికారి ఎం.వి.సోమశేఖర్**



**కె.కోటపాడు:** రైతులు అన్నిరకాల పంటలకు వినియోగించుకోవడానికి వీలుగా యూరియాను సరఫరా చేయడానికి ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేసిందని మండల వ్యవసాయ అధికారి ఎం.వి.సోమశేఖర్ తెలిపారు.ఈమేరకు ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. రబీ సీజన్ కు సరిపడినంత యూరియాను అందుబాటులో తెస్తున్నామని తెలిపారు. ఇప్పటిదాకా మండలానికి 990 మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేశామన్నారు. ఒకటిరెండు రోజుల్లో కె.కోటపాడు, చౌడువాడ కో–ఆపరేటివ్ సొసైటీలకు మరో 48 మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేస్తున్నామన్నారు. యూరియా కొరత లేదన్న విషయాన్ని రైతులు గమనించాలని కోరారు. ఈ ఏడాది ఖరీఫ్ లో వేసిన వరిపంట దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయన్నారు. సరాసరి ఎకరానికి 27నుంచి 28 బస్తాలు వరకూ ధాన్యం దిగుబడి వచ్చినట్టు పంటకోత ప్రయోగాల ద్వారా గమనించామని పేర్కొన్నారు. మంచి దిగుబడులకుతోడు ధాన్యం కొనుగోలు కూడా ముందుగానే ప్రారంభం కావడంతో ఇప్పటి వరకు 1,125 మంది రైతుల నుంచి 2,950 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలుచేసిన 24గంటలలోపే రైతుల బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ అవుతుందన్నారు. అలాగే రబీ రెండో పంటకాలానికి కూడా ఈ–పంట (డిజిటల్ క్రాప్ సర్వే)ను మరలా ప్రారంభించామన్నారు.పంట వేసిన ప్రతిరైతు 'ఈ–పంట'నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రకృతివైపరీత్యాలవల్ల పంటనష్టంవస్తే ఈ–పంట నమోదువలన రైతులకు ప్రభుత్వ రాయితీకి తగిన అర్హత లభిస్తుందన్నారు. ఈ పంట నమోదుకు రైతులు ఆయాగ్రామాల్లో రైతు సేవా కేంద్రాలలో అధికార్లను సంప్రదించాలన్నారు. వరి పంట పొలాలను ఖాళీగా ఉంచకుండా అవసరం మేరకు విత్తనాల లభ్యతను బట్టి పంట వేసుకోవాలని సూచించారు. దీనివల్ల భూసారం పెరుగుతుందని, రైతులందరు గమనించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి సోమశేఖర్ సూచించారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
మంగళవారం 30 డిసెంబర్ 2025


# ఘనంగా ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వాన నాటిక పోటీలు ప్రారంభం

**అనకాపల్లి, డిసెంబర్ 29 (మనసు లో మాట):** అనకాపల్లి కొణతాల వెంకట నారాయణమ్మ కళా ప్రాంగణంలో జార్జ్ క్లబ్ అధ్వర్యంలో హైదరాబాద్ మహతి క్రియేషన్స్ వారి సౌజన్యం తో సోమవారం ఘనంగా ప్రారంభమ య్యాయి. ముఖ్యఅతిథిలుగా హజరైన అనకాపల్లి పార్లమెంటు ఇంచార్జి విజయ్, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీశ్వరరావు జ్యోతి ప్రజ్వాలు చేసి నాటక పోటీలను ప్రారంభించారు. మొదటగా హైదరాబాద్ స్వర్ణ సూర్య డ్రామా లవర్స్ వారిచే "స్త్రీ మాత్రే నమః " అను నాటకం ప్రదర్శించారు. మూల కథ పూర్ణిమ పెమ్మరాజు, నాటకీకరణ, రచన,దర్శకత్వం ఉదయ్ భాగవతులు, రెండవది కాకినాడ బి వి కే క్రియేషన్ వారిచే "కన్నీటికి విలువెంత" నాటికలు, మూల కథ డి కామేశ్వరి, డి ఉమాశంకర్,దర్శకత్వం డి వినయ్ నాటిక ప్రదర్శనలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అంతకుముందు జార్జ్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బుద్ధ కాశీ విశ్వేశ్వరరావు



అధ్యక్షతన జరిగిన సభలో అనకాపల్లి జార్జ్ క్లబ్ అధ్యక్షులు బి.ఎస్.ఎం. కె జోగినాయుడు, కోశాధికారి విల్లూరి చంద్రశేఖర్, సహాయ కార్యదర్శి కాంద్రేగుల శ్రీనివాసరావు, కువైట్ స్వామి, కార్యవర్గ సభ్యులు కొణతాల నర్సింగరావు, పగడాల వీరభద్రరావు, నాటకోత్సవాల కన్వీనర్ కే యం నాయుడు, విల్లూరి సత్యనారాయణ, క్లబ్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఎర్నాకుళం ఎక్స్ ప్రెస్ అగ్నిప్రమాదం

## రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత సహాయక చర్యలకై అగ్నిమాపక శాఖ అధికారులకు ఆదేశాలు

**అనకాపల్లి, డిసెంబర్ 29 (మనసు లో మాట):** ఎర్నాకుళం ఎక్స్ ప్రెస్ ఆగ్నిప్రమాదం పై ఎప్పటికప్పుడు పూర్తి వివరాలు రాష్ట్ర హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత వెంటనే స్పందించి అదికారులతో ఫోన్లో అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యలకు ఆగ్నిమాపకశాఖ ఆదికారులకు అదేశించారు. అలాగే గాయాలైన వారికి మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఈ ప్రమాదంలో ఒకరు చనిపోవడం బాధాకరమని, మృతుడు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. రైళ్ల రాకపోకలకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి అనిత అధికారులను అదేశించారు.

**అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ సంఘటన స్థలం పరిశీలన**

అనకాపల్లి జిల్లా ఎలమంచిలి వద్ద రైలు నెంబరు 18189 టాటానగర్ నుంచి దువ్వాడ మీదుగా ఎర్నాకుళం వెళ్లే ఎర్నాకుళం ఎక్స్ ప్రెస్ ట్రైన్ లో సంబంవించిన అగ్నిప్రమాదంలో ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా కావలసిన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. సోమవారం ఉదయం సంఘటన స్థలాన్ని జిల్లా కలెక్టరు పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బ్రేక్ వేసినప్పుడు ప్రెజర్ లో తేడాలు వస్తున్నాయని లోకోపైలట్ తెలపడం, మరియు పొగలు రావడం రైల్వే సిబ్బంది గుర్తించి రైలు ఆపుచేయడం జరిగిందని తెలిపారు. ఈ సంఘటనలో ఎం2, బి1 రెండు బోగీలు మంటలలో కాలిపోయాయని, మంటలు రావడానికి గల కారణాలను రైల్వే ఫోరెన్సిక్ నిపుణులు బృందం తనిఖీచేస్తుందన్నారు. ఈ సంఘటనలో విజయవాడకు చెందిన 75 సంవత్సరాల వ్యక్తి మరణించినట్లు గుర్తించడం జరిగిందని, వారి కుమార్తెకు సమాచారం అందించగా వెంటనే వారు సంఘటన స్థలానికి చేరుకున్నారని, వారి కుటుంబానికి ప్రగాఢసానుభూతిని తెలియజేస్తున్నామన్నారు. ప్రయాణీకులంతా క్షేమంగా ఉన్నారని, రైలు ప్రయాణీకులకు జిల్లా యంత్రాంగం ద్వారా బిస్కెట్లు, టీ, మంచీనీరు అందించడం జరిగిందని, ప్రమాదానికి గురైన రెండుబోగీలలో 142 మంది ప్రయాణీకులు ఉన్నారని, వారందరికీ ధైర్యం చెప్పడం జరిగిందని వారిని సామర్లకోటవరకు బస్సులలో తీసుకువెళ్లటం జరిగిందని, అక్కడ నుండి వివిధ రైళ్ల ద్వారా వారి గమ్యస్థానాలకు చేర్చుటకు రైల్వేశాఖ ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

- రెండేళ్లు క్రితం తల్లి..ఇప్పుడు తండ్రి మృతి
- అనాధగా మారిన రెండేళ్ళు బాలుడు
- విషాదంలో సీతంపేట గ్రామం

దేవరాపల్లి, డిసెంబర్ 29, (మనసుల మాట) : రెండేళ్ల వయసులోనే తల్లిదండ్రులను కోల్పోయి ఒంటరిగా మిగిలిన యశ్వంత్ ను చూసి గ్రామం మొత్తం కన్నీటి పర్యంతమయింది. ఈ బాలుడు పుట్టి తొమ్మిది రోజుల్లోనే తల్లి మరణించింది. తల్లి లేదని తెలియక తండ్రి సంరక్షణలో ఉన్న యశ్వంత్ కు తండ్రి కూడా రోడ్డు ప్రమాదంలో మరణించి దూరమయ్యాడు. ఈ హృదయ విదరాకరమైన సంఘటన మండలంలోని సీతంపేట గ్రామంలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని సీతంపేట గ్రామానికి చెందిన జంజూరు అర్జున్(35) ఆదివారం రాత్రి జమ్మాదేవి పేట వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ముషిడిపల్లి సమీపంలో ఉన్న ఎం ఎస్ ఎం వైన్ షాప్ ప్రక్కన ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో పనిచేస్తున్న అర్జున్ తన వంట పని ముగించుకుని ఇంటికి బయలుదేరి వస్తున్న సమయంలో రోడ్డు ప్రక్కన ఉన్న రాయిని ఢీకొట్టడంతో పక్కనే ఉన్న గోతిలో పడి మృత్యువాత పడ్డాడు. ఈ ఘటనపై తమ్ముడు జుంజూరు అప్పారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వి. సత్యనారాయణ తెలిపారు.

# కశింకోట లో ప్రజాదర్బార్ కు విశేష స్పందన

- చట్టపరమైన ఇబ్బంది లేని సమస్యలు నూటికి నూరు శాతం పరిష్కారం కావాలి
- మాజీ మంత్రి, అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ



**కశింకోట, డిసెంబర్ 29 (మనసు లో మాట):** కశింకోట లో సోమవారం నిర్వహించిన ప్రజాదర్బార్ కు విశేష స్పందన లభించింది. కశింకోట ప్రజాదర్బార్‌లో 185 మంది సమస్యలను వివరించడమే కాకుండా వివిధ రంగాలకు చెందినవారు కూడా తమ సమస్యలను వివరించేందుకు ఉదయాన్నే తరలి వచ్చారు. ప్రజల సమస్యలు వింటూనే వాటి పరిష్కారానికి తీసుకునే చర్యలపై ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ సత్వర చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణ మాట్లాడుతూ చట్టపరమైన ఇబ్బంది లేని సమస్యలు నూటికి నూరు శాతం పరిష్కారం కావాలన్నారు. ప్రజా దర్బార్ లో 60 శాతం రెవెన్యూ సమస్యలు రావడం జరిగిందన్నారు.గ్రామాలలో విఆర్ఓలు ఉండి దరఖాస్తుదారుల సమస్యలు పరిష్కారానికి అధికారులు కృషి చేయాలన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో పాలకులు ప్రజా సమస్యలను పూర్తిగా నిర్లక్ష్యపరిచారని విమర్శించారు. అన్ని గ్రామాల్లో మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అర్హత ఉన్న వారికి కొత్త పెన్షన్లు, నివాస గృహాలు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం లో మండల తహసిల్దార్ తిరుమలరావు, ఎంపీడీవో చంద్రశేఖర్ రావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు అనకాపల్లి దేమునిగుమ్మం వేంకటేశ్వరస్వామి ఆలయంలో

# వైకుంఠ ఏకాదశి వేడుకలు

- అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఏర్పాట్లు పరిశీలన



**అనకాపల్లి, డిసెంబర్ 29 (మనసు లో మాట):** ప్రసిద్ధి చెందిన అనకాపల్లి దేమునిగుమ్మం శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 30 న వైకుంఠ ఏకాదశి వేడుకలు నిర్వహించడానికి ఘనంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. సోమవారం మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ భక్తులు రద్దీకి సరపడా ఏర్పాట్లు ను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని సూచనలు చేశారు. ప్రత్యేకంగా సప్త ద్వారాల క్యూలైన్లు పరిశీలించారు. అలాగే ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని ట్రాఫిక్ సిఐ వెంకటనారాయణ కి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఉత్సవ కమిటీ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, ఈవో మురళీకృష్ణ, అనకాపల్లి నూకాంబిక దేవస్థాన ఛైర్మెన్ పీలా నాగశ్రీను, జగన్నాథస్వామి దేవస్థాన చైర్మన్ దాడి బుజ్జి, మాజీ చైర్మన్ సకల గోవిందరావు, ధర్మకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ బాక్సర్ కృష్ణవేణిని అభినందించిన స్పీకర్



**నర్సీపట్నం, డిసెంబర్ 29 (మనసులో మాట)..** నేషనల్ బాక్సర్ కే.కృష్ణవేణి బాక్సింగ్ కోచ్ గా ఉద్యోగం సాధించిన నేపథ్యంలో సోమవారం స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అభినందించారు. సోమవారం కృష్ణవేణిని స్పీకర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. కృష్ణవేణి నర్సీపట్నం ప్రభుత్వ బాలికల పాఠశాల, కళాశాలలో చదువుకని ఇక్కడే బాక్సింగ్ ను ప్రారంభించి ఎన్నో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గని పతకాలు సాధించి ఖేలో ఇండియా బాక్సింగ్ కోచ్గా ఉద్యోగం సాధించినందుకు గాను స్పీకర్ ప్రత్యేకంగా అభినందించారు. అలాగే బాక్సింగ్ కోచ్గా విద్యార్థులకు మంచి శిక్షణ ఇచ్చి నేషనల్ స్థాయికి తీసుకువెళ్లాలని సూచించారు. స్పోర్ట్స్ అథారిటీ అఫ్ ఆంధ్రప్రదేశ్ లో మొదటి మహిళా బాక్సింగ్ కోచ్గా ఖేలో ఇండియా బాక్సింగ్ కోచ్గా నియమించడం పట్ల మహిళా బాక్సర్స్ కూడా ఎంతో ఆనందిస్తున్నారు. ఇకపై ఇతర ప్రాంతాలకు టోర్నమెంట్స్కు వెళితే మహిళా కోచ్ ఉండటం వలన మహిళా బాక్సర్స్ తల్లిదండ్రులు కూడా ధైర్యంగా ఉంటుందని తెలిపారు. అదే విధంగా కృష్ణవేణిని మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ గొలుసు నరసింహమూర్తి, టీడీపీ నాయకులు గుడిబండ నాగేశ్వరరావు(జీఎన్ఆర్)లు కూడా అభినందించారు. అనంతరం గొలుసు నరసింహమూర్తి మాట్లాడుతూ కృష్ణవేణి కాపు వీధిలో నుండి శిక్షణకు వెళుతుంటే ఆడ పిల్లకు బాక్సింగ్ స్పోర్ట్స్ ఏంటని కొందరు హేళనగా మాట్లాడేవారని, అయినా కృష్ణవేణి తండ్రి శ్రీను ఇవేవి పట్టించుకోకుండా శిక్షణకు టోర్నమెంట్స్కు దూర ప్రాంతాలకు పంపించేవారని, దీంతో కృష్ణవేణి నేషనల్స్ లో బాగా రాణించి బాక్సింగ్ కోచ్గా సెలక్టు అయిందని చెప్పారు.

# అనకాపల్లిలో ఉజ్వల పథకం కోసం మహిళలు అగచాట్లు

## అనకాపల్లిలో దరఖాస్తులు తీసుకోని గ్యాస్ ఏజెన్సీలు - పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు




**అనకాపలి రూరల్, డిసెంబర్ 29 (మనసులో మాట):** అనకాపల్లి కేంద్రంగా పట్టణంలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన (పి ఎం యు ఐ) గ్యాస్ కనెక్షన్లు కోసం మహిళలు నరకం చవిచూస్తున్నారు. అనకాపల్లిలో ఇండెన్ అపన గ్యాస్ ఏజెన్సీ, మూర్తి గ్యాస్ ఏజెన్సీ, కృప భారత్ గ్యాస్ ఏజెన్సీ, సుభద్ర గ్యాస్ ఏజెన్సీలు వినియోదాలకు సేవలు అందిస్తున్నాయి. ఈ గ్యాస్ ఏజెన్సీలలో ఒకటి మాత్రమే ఉజ్వల గ్యాస్ పథకం కోసం దరఖాస్తులు ప్రజల నుంచి స్వీకరిస్తున్నారు. మిగిలిన వారు కారణాలు సాకుగా చూపించి దరఖాస్తులు స్వీకరించలేదు. దీంతో ప్రజలు దరఖాస్తులు పట్టుకొని ఆ ఒక్క గ్యాస్ ఏజెన్సీ వద్దకు పోటెత్తుతున్నారు. దరఖాస్తులతో పసిపిల్లలను పట్టుకొని గ్యాస్ ఏజెన్సీ వద్ద పడికాపులు కాయాల్సిన దుస్థితి ఏర్పడింది. అలాగేనా గ్యాస్ కనెక్షన్ పొందాలని ఉద్దేశంతో ఉదయం నుంచి చీకటి పడే వరకు పట్టణ, చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు వేచి ఉంటున్నారు. గత కొన్ని రోజులుగా మహిళలు వృద్ధులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. 2016లో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. పేద ప్రజలు ముఖ్యంగా గ్రామీణ మహిళలు గ్యాస్ కనెక్షన్ లేకపోవడంతో కట్టెలు, కిరోసిన్, ఇతర పద్ధతులు ద్వారా వంటలు చేసుకుంటున్నారు. దీంతో కాలుష్యం బారిన పడి రోగాల పాలవుతున్నారు. దశాబ్దాలుగా మహిళలు ఎదుర్కొంటున్న ఈ ప్రధాన సమస్యను పరిష్కరించాలని ఉద్దేశంతో మోడీ సర్కార్ ఉచిత ఎల్పీజీ కనెక్షన్, సిలిండర్, గ్యాస్ స్టవ్ ఉచితంగా అందిస్తుంది. కొన్నింటికి నామమాత్రపు రుసుము పెట్టారు. గత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో గ్యాస్ సిలిండర్ వ్యవస్థ బ్లాక్ మార్కెట్ చేయడంతో కొన్ని కుటుంబాలు సమయానికి గ్యాస్ దొరక్క పస్తులు ఉండాల్సిన పరిస్థితి నాడు ఏర్పడింది. పేద ప్రజలకు మేలు జరగడంతో ప్రస్తుతం 2.0 గా భారీగా విస్తరించి కేంద్రం అమలు చేస్తోంది. దేశవ్యాప్తంగా మార్చి 24 వరకు 10 కోట్ల 33 లక్షలు కనెక్షన్లు, అలాగే రాష్ట్రంలో 9,73,377 కనెక్షన్లు అందించినట్లు గణాంకాలు చెబుతున్నాయి. మోదీ సర్కార్ ఆశించినట్టు దేశవ్యాప్తంగా వినియోగ -అధారిత శతశాతం అమలు జరగాలని, ఆ విధంగా స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని వినియోగదారులు కోరుతున్నారు. సి ఎస్ డి టి లీలా కుమారి దృష్టికి తీసుకు వెళ్ళగా గతంలో ఏజెన్సీలకు వినియోగదారులు ఇచ్చిన దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, ఆ దరఖాస్తులను ఈ కేవైసీ చేయాలని ఏజెన్సీలకు చెప్పడం జరిగిందన్నారు. వినియోగదారులు తీసుకొచ్చిన దరఖాస్తులను ఏజెన్సీలు తప్పనిసరిగా తీసుకొని నమోదు చేసుకోవాలన్నారు. దరఖాస్తులు ఎందుకు తీసుకోలేదు విచారించి దరఖాస్తులు తీసుకునేలా చేస్తానన్నారు. పైనుంచి అనుమతులు రాగానే అందరికీ ఉజ్వల పథకం లో ఎల్పిజి గ్యాస్ కనెక్షన్లు అందిస్తామని లీలా కుమారి పేర్కొన్నారు.



# ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ నూతన కమిటీ ఎన్నిక

**అనకాపల్లి టౌన్, డిసెంబర్ 29 (మనసులో మాట):** అనకాపల్లిలో సచ్చిదానంద వజ్ర వేదికలో సోమవారం జరిగిన అనకాపల్లి జిల్లా ఏపీటీఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఏపీటీఎఫ్ అనకాపల్లి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా కె.కె.ఎల్.ఎన్.ధర్మారావు, అధ్యక్షునిగా వై. శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా ఎస్. దుర్గాప్రసాద్ ఎన్నికయ్యారు. ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ అనకాపల్లి జిల్లా శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా ధర్మారావు, అధ్యక్షుడిగా వై శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా పడాల అప్పారావు, మహాలక్ష్మి నాయుడు, జయలక్ష్మి, గోవిందరావు, గణపతి, ప్రధాన కార్యదర్శిగా దుర్గాప్రసాద్, ఇతర కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా ఏపీటీఎఫ్ రాష్ట్ర పూర్వపు కార్యదర్శి బి. వెంకటపతిరాజు, పరిశీలకునిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు తమరాన త్రినాధ్ వ్యవహరించారు.

## మాదకద్రవ్యాలకు విద్యార్థులు

# దూరంగా ఉండాలి

- కె. కోటపాడు సిఐ పైడం నాయుడు
- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన



**దేవరాపల్లి, డిసెంబర్ 29, (మనసులో మాట) :** విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండడంతో పాటు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని కె.కోటపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. పైడపు నాయుడు అన్నారు. సోమవారం దేవరాపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మత్తు పదార్థాల నివారణ, సైబర్ క్రైమ్, శక్తి యాప్, 112 కాల్స్ గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి, చక్కగా చదువుకొని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. 18 ఏళ్లలోపు విద్యార్థులు వాహనాల నడిపి జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కె. కోటపాడు,ఏ. కోడూరు, దేవరాపల్లి ఎస్ఐలు ఆర్. ధనుంజయ్, డి. లక్ష్మీనారాయణ, వి. సత్యనారాయణ, కళాశాల లెక్చరర్లు ఎస్ నిర్మల, ప్రభాకర్, మహిళ సంరక్షణ కార్యదర్శి, సచివాలయం -1 ఎం. సంధ్యారాణి పాల్గొన్నారు.

## రూ. 3.30 కోట్ల అభివృద్ధి పనులకు

# ఎమ్మెల్యే శంకుస్థాపన



**గాజువాక (మనసులో మాట) డిసెంబర్ 29..** గాజువాక:-ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. ఈమేరకు జీవీఎంసీ 71 వ వార్డు,సుందరయ్య కాలనీ,దత్తసాయి నగర్ లలో సుమారు రూ. 3.30 కోట్లతో చేపట్టనున్న డ్రైనేజీ పనులకు స్థానిక కార్పొరేటర్ రాజాన రామారావుతో కలిసి సోమవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గాజువాక నియోజకవర్గ పరిధిలో 223 కోట్ల రూపాయల పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు.డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా ఆధునీకరిస్తున్నట్లు తెలిపారు.భవిష్యత్ తరాలు చెప్పుకునేలా అన్ని వార్డుల్లోనూ పనులు చేపడుతున్నట్లు వివరించారు.కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు,నాయకులు వెన్నెల ఈశ్వరరావు,పప్పు రాజారావు,కరణం కనకారావు, పప్పు శంకర్రావు,రొంగలి లక్ష్మీనాయుడు,వార్డు అధ్యక్షుడు బొడ్డేడ నాయుడు,కార్యదర్శి చందర్రావు,నక్కా రాజారావు,క్లస్టర్ ఇంచార్జ్ శ్రీనివాసరావు,రమణ,శంకరమ్మ, కుంచుమాంబ కాలనీ అధ్యక్షుడు మోహన్,దత్తసాయి నగర్ అధ్యక్షుడు ధనరాజు,నారాయణ, రామరాజు,శేషు,ఆచారి,కుంచ నాయుడు,బ్యాంకు ప్రసాద్,రాము,ఈశ్వరరావు,జోనల్ కమిషనర్ శేషాద్రి,డీఈ అప్పారావు,ఏఈ,వర్క్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## డిసెంబర్ 31, న్యూ ఇయర్ సెలబ్రేషన్లు జాగ్రత్తగా జరుపుకోవాలి

### - అరకు సీఐ ఎల్ హిమగిరి

**అరకులోయ, డిసెంబర్ 29 (మనసులో మాట):** అరకులోయ సర్కిల్ పరిధిలో గల అరకులోయ డోమ్రిగూడ అనంతగిరి మండలాలకు చెందిన ప్రజలతో పాటు అరకులోకి సందర్శిస్తున్న పర్యాటకులు డిసెంబర్ 31 న్యూ ఇయర్ సెలబ్రేషన్లు జాగ్రత్త పాటిస్తూ ఆనందంగా జరుపుకోవాలని అరకులోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్ హిమగిరి అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అరకులోయ సర్కిల్ పరిధిగల ప్రజలందరకు ముందుగా 2026 నూతన సంవత్సరశుభాకాంక్షలు తెలియజేశారు.అరకులోయ సర్కిల్ పరిధిలో గల అరకు లోయ,డుంబ్రిగూడ,అనంతగిరి మండల ప్రజలకులాడ్జి, రిసార్ట్స్,.హెూటల్స్ మరియు అరకులోయ కు వచ్చే పర్యాటకులకు పోలీసు లు విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ 31 నా న్యూ ఇయర్ సెలబ్రేషన్ చేసుకుంటున్నా ప్రజలు మరియు పర్యాటకులు సర్కిల్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు అసాంఘిక కార్యక్రమాలు మరియు అశ్లీల కార్యక్రమాలు జరగకుండా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా అలాగే ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ ఉండాలని లాడ్జిస్. రిసార్ట్స్. మరియు గెస్ట్ హౌస్ లో బహిరంగ ప్రదేశాలలో ఎటువంటి పోలీస్ శాఖ అనుమతి లేకుండా డీజేసౌండ్స్ గాని ఫైర్ క్యాంప్స్ గాని నిర్వహిస్తే వారిపై శాఖపరమైన కఠిన చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా మద్యం సేవించి రోడ్లమీద రేస్ డ్రైవింగ్ అలాగే ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే అలాంటి వారిపైపోలీస్ కేసులు నమోదుచేయడం జరుగుతుందన్నారు. దీని దృష్ట్యా ప్రతి ఒక్కరు కుటుంబ సభ్యులతో కలిసి మీ ఇళ్లల్లోనే డిసెంబర్ 31,న్యూయార్ సెలబ్రేషన్స్ జరుపుకోవాలని అరకులోయ సీఐ హిమగిరి కోరారు.

### ఉపాధ్యాయుడు రాజగోపాల్ కు

## సివి రామన్, మేడం క్యూరీ ప్రతిభా పురస్కారం

### అభినందించిన పలువురు ప్రముఖులు



**నర్సీపట్నం రూరల్, డిసెంబర్ 29, ( మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా నర్సీపట్నంకు చెందిన ఉపాధ్యాయుడు ఏ వి రాజగోపాల్ తన ప్రతిభతో సివి రామన్- మేడం క్యూరీ ప్రతిభా పురస్కారం అందుకున్నారు. కెవిఆర్ అండ్ జయలక్ష్మి ఎడ్యుకేషనల్ ట్రస్ట్, జన జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు, మాజీ శాసనమండల సభ్యులు కేఎస్ లక్ష్మణరావు సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలలో ఉత్తమ సేవలందించిన 30 మంది భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు, అధ్యాపకులకు గుంటూరులో సివి రామన్ మేడమ్ క్యూరీ ప్రతిభా పురస్కారాలు ప్రధానం చేశారు. ఈ పురస్కారం అందుకున్న రాజగోపాల్ మండలంలోని చెట్టుపల్లి జడ్పీ హైస్కూల్ లో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. రాజగోపాల్ గడచిన రెండు దశాబ్దాలుగా అనేక స్థాయిలలో జరిగిన వివిధ రకాల సైన్స్ పోటీలకు విద్యార్థులకు శిక్షణ నిచ్చి ఉన్నత స్థానాలలో నిలిపి మార్గదర్శకంగా నిలిచారు. ఈయన తన కృషితో రాష్ట్ర స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు గుర్తింపు సాధించినందుకు గాను, ఈ ప్రతిభా పురస్కారం అందజేశారు . ఈ సందర్భంగా పలువురు పట్టణ ప్రముఖులు ఆయనకు అభినందనలు తెలిపారు. తమ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయునికి అవార్డు రావడం పట్ల పాఠశాల కమిటీ చైర్మన్ పి ఈశ్వరరావు, ప్రధానోపాధ్యాయిని సరోజినీ, సహచర ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ, ఈ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచిందని, రాబోయే రోజుల్లో కూడా విజ్ఞాన శాస్త్ర అభివృద్ధికి నిర్విరామ కృషి చేస్తానని తెలిపారు.

### టి అర్జాపురంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో

## లేగదూడల ప్రదర్శన



**రావికమతం మనసులో మాట, డిసెంబర్ 29..** అనకాపల్లి జిల్లా రావికమతం మండలం టి. అర్జాపురం గ్రామంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం ఘనంగా ?0??. ఈ సందర్భంగా స్థానిక రైతులు పెద్ద ఎత్తున పాల్గొని స్వదేశీ జాతి పశువుల సంరక్షణ, అభివృద్ధిపై అవగాహన సంపాదించారు. కార్యక్రమం వివరాలు కేంద్ర ప్రభుత్వ రాష్ట్రీయ గోకుల్ మిషన్ లో భాగంగా ఈ దూడల ప్రదర్శనను పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్వదేశీ పశువుల ఉత్పాదకత పెంపు, మంచి జాతి దూడల పెంపకాన్ని ప్రోత్సహించడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు, మేడివాడ కోఆపరేటివ్ చైర్మన్ గుటాల చిన్న పాల్గొని రైతులకు ఉద్దేశించి మాట్లాడారు. టి. అర్జాపురం వైస్ ప్రెసిడెంట్ సీతిన రాము, బిజెపి రావికమతం మండలం ప్రధాన కార్యదర్శి దంట్ల సత్యనారాయణ, రోలుగుంట తట్ట బంధ, కొత్తకోట పశు వైద్యాధికారులు, ఏడి పర్యవేక్షణలో కార్యక్రమ ఏర్పాట్లు జరిగాయి. కార్యక్రమం ఉదయం నుంచే దూడలతో రైతులు వచ్చి ఆరోగ్యం, జాతి గుణాత్మక తో, సంరక్షణ పద్ధతుల ఆధారంగా నిపుణులు పరిశీలించారు. ప్రదర్శనలో పాల్గొన్న పశుసంవర్ధక అధికారులు మంచి దూడల ఎంపిక, ఆహార నిర్వహణ, టీకాల ప్రాముఖ్యత పై రైతులకు సూచనలు అందించారు. ఈ కార్యక్రమం ద్వారా స్వదేశీ జాతుల సంరక్షణ తోపాటు పాడి పరిశ్రమను లాభదాయకంగా మార్చుకోవచ్చని అధికారులు వివరించారు. ఎంపికైన ఉత్తమ దూడలకు పురస్కారాలు, ప్రోత్సాహక బహుమతులు ఇవ్వడం ద్వారా మరింత మంది రైతులు ఈ మిషన్లో భాగస్వాములు కావాలని పశుసంవర్ధక శాఖ పిలుపునిచ్చింది.

### జనసేన పార్టీ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు

## ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ

### - కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ సీఐ, ఎంఈఓ



**నర్సీపట్నంరూరల్ , డిసెంబర్ 29, ( మనసులో మాట) :** జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర నేతృత్వంలో సోమవారం నర్సీపట్నం జెడ్ పి హై స్కూల్ (మెయిన్)లో 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పట్టణ సీఐ షేక్ గఫూర్ మాట్లాడుతూ, పదో తరగతి విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్ అందజేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో చదువుపట్ల ఆసక్తిని పెంచడంతో పాటు మంచి ఫలితాలు సాధించేందుకు దోహదపడతాయని తెలిపారు. ఎంఈఓ1 తలుపులు మాట్లాడుతూ, విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంచే విధంగా ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని, సామాజిక బాధ్యతతో ముందుకు రావడం శుభపరిణామమన్నారు. జనసేన ఇన్చార్జ్ సూర్యచంద్ర మాట్లాడుతూ, విద్యే సమాజాన్ని ముందుకు నడిపించే ప్రధాన ఆయుధమని అన్నారు. పదో తరగతి విద్యార్థుల జీవితంలో అత్యంత కీలక దశ అని, ఈ సమయంలో సరైన మార్గదర్శకత్వం, అవసరమైన స్టడీ మెటీరియల్ అందితే ఉన్నత ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. జనసేన పార్టీ చేపడుతున్న విద్యా కార్యక్రమాల్లో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు చదువులో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సహకరించడమే పార్టీ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా సెక్రటరీలు అల్లాడ సురేష్, పంచాద హరినాథ్, గొలుగొండ మండల జనసేన పార్టీ అధ్యక్షులు గండెం దొరబాబు, లీగల్ సెల్ అలివేలు మంగ, పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## బంద్ పై పోలీసులు నిర్బంధం-సిపిఎం



**ఎస్. రాయవరం, డిశంబర్ 29 (మనసులో మాట):** సిపిఎం నాయకుడు ఎం అప్పలరాజుపై పిడి యాక్ట్ పెట్టి అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ సోమవారం ఎస్ రాయవరం, నక్కపల్లి మండలాల్లో బంద్ పిలుపులో భాగంగా పాల్గొన్న సిపిఎం శ్రేణులను, సాధారణ ప్రజలను తీవ్రమైన నిర్బంధాన్ని ప్రయోగించి అక్రమ అరెస్ట్ లకు పూనుకున్నారని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు కె. లోకనాధం అన్నారు. సోమవారం తెల్లవారుజాము నుంచి పోలీసులు బంద్ ను విఫలం చేయడానికి తీవ్రమైన ప్రయత్నాలు చేసారని,అప్పలరాజు స్వగ్రామం ధర్మవరం లో ప్రజలును బయటకు రాకుండా పోలీసులు భయభ్రాంతులకు గురి చేసారని లోకనాథం తెలిపారు.రాజయ్యపేట గ్రామంలో సిపిఎం నాయకుడు మహేష్ తదితరులను గృహ నిర్బంధం చేయడంతో పాటు మహిళలను, ఇతర ప్రజలను కూడా బంద్ లో పాల్గొంటే వారిపై కేసులు పెడతామని పోలీసులు హెచ్చరించారనితెలిపారు. దారి పొడువునా పోలీస్ పహారాల ఏర్పాటు చేసారని,అడ్డరోడ్డు, నక్కపల్లి ప్రాంతంలో 30 యాక్ట్ అమల్లో ఉందనే పేరుతో ఎవరైనా ర్యాలీలు, నిరసనలు చేస్తే అరెస్టులు చేస్తామని ప్రకటించారన్నారు. బంద్ కు ఎవరూ సహకరించొద్దని ప్రతి షాప్ కు పోలీసులు తిరిగి షాపులు తెరవాలని షాపు యజమాలను బెదిరించారని, విద్యాసంస్థలు నడపాలని డీఈవో, ఎంఈఓ లతో మెసేజ్ పెట్టి ఒత్తిడి చేసారని ఆరోపించారు. నక్కపల్లి ఆఫీస్ వద్ద పోలీస్ పహారానీ పెట్టి అక్కడ కు చేరిన కార్యకర్తలను అక్కడకక్కడే అరెస్టులు చేసారు. వివిధ గ్రామాల నుంచి అ పాల్గొనడం కోసం వస్తున్న మహిళలు సైతం ఎక్కడకక్కడ అరెస్టులు చేసినట్లు పేర్కొన్నారు.. గ్రామాల్లో మైకు ద్వారా ప్రచారం చేసి బంద్ కు ఎవరూ కూడా వెళ్లొద్దని వెళ్లిన వారిపై కేసులు పెడతామని హెచ్చరించారనిచెప్పారు. అడ్డరోడ్డు జంక్షన్లో బంద్ నిర్వహిస్తున్న సిపిఎం శ్రేణులను పోలీసులు తీవ్ర నిర్బంధం ఉపయోగించారన్నారు. అరెస్ట్ అయిన వారిలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కే లోకనాథం, జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న, ఆర్ శంకర్రావు, గంటా శ్రీరామ్, గనిశెట్టి సత్యనారాయణ, వివి శ్రీనివాసరావు, డి సత్తిబాబు, కే రాజేష్, ఆర్ రాము, జి దేముడు నాయుడు, రామకృష్ణ, డిడి వరలక్ష్మి, డి మాణిక్యంలను అక్రమ అరెస్ట్ లకు పూనుకోవడాన్ని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె. లోకనాథం తీవ్రంగా ఖండించారు.ఇదిలా ఉండగా సిపిఎంనేత అప్పలరాజు పై పెట్టిన పిడియాక్టు రద్దు చేయాలని సిపిఎం నేతలు, రైతుసంఘాలప్రతి నిధులు డిమాండ్ చేసారు.

## జిల్లా వీ ఆర్ ఓల సంఘం అధ్యక్షునిగా శశిధర్

### - అసోసియేట్ అధ్యక్షుడుగా నర్సీపట్నం వీఆర్వో చిన్నం నాయుడు



**నర్సీపట్నం రూరల్, డిసెంబర్ 29, ( మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా వి ఆర్ ఓ ల సంఘం అధ్యక్షునిగా అమిరపు శశిధర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా దేవాడ చిన్నం నాయుడు, ప్రధాన కార్యదర్శిగా ఈరెళ్ళ శివశంకర్, కోశాధికారిగా ఆశ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘం అధ్యక్ష, కార్యదర్శుల పదవీ కాలం ముగియడంతో కొత్త కమిటీ ఏర్పాటయింది. ప్రస్తుత జిల్లా అధ్యక్షుని కోరిక మేరకు రాష్ట్ర కమిటీ ఆదివారం అనకాపల్లి జిల్లాలో జిల్లా మరియు డివిజన్ స్థాయి ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల అధికారులు నోటిఫికేషన్ జారీ చేసారు. శనివారం అనకాపల్లి జిల్లా మండల ప్రజా పరిషత్ కార్యాలయం మీటింగ్ హాలులో నామినేషన్ల ప్రక్రియ కొనసాగింది. నామినేషన్ ప్రక్రియలో ఒక్కో పదవికి ఒక్కో నామినేషన్ మాత్రమే రావడంతో రాష్ట్ర కమిటీచే నియమించబడిన జిల్లా ఎన్నికల అధికారి డి.రాజేష్ కుమార్ నామినేషన్లు దరఖాస్తు చేసినవారందరినీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల అధికారులు డి రాజేష్ కుమార్, బి రాంజీలు ఎన్నికైన వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ, వీఆర్వోల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. నూతన కమిటీలో నర్సీపట్నంకు మంచి స్థానం లభించడంతో పలువురు వీఆర్వోలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత రాష్ట్ర ఉపాధ్యక్షులు పి శంకర్, బి శ్రీనివాసరావు పలివెల వెంకట్రావు, జిల్లా నలుమూల నుండి గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## రతన్ టాటా జయంతి సందర్భంగా ఆడారి దానకర్ణ పేదలకు బియ్యం పంపిణీ

**మునగపాక, డిసెంబర్ 29, మనసులో మాట..** మునగపాక మండలంలోని మునగపాక గ్రామానికి చెందిన ఆడారి దానకర్ణ తన అభిమాన దానకర్ణుడు రతన్ టాటా జయంతి సందర్భంగా పేదలకు బియ్యం పంపిణీ చేశారు. సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా అనునిత్యం పేదల సేవలో పరితపించే ఆడారి దానకర్ణ పేదల ఆకలి తీర్చేందుకు చేస్తున్న ప్రయత్నం ఎంతో అభినందనీయమని మండల జనసేన పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరశురాం కొనియాడారు. ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల అభిమానం పొందుతున్న ఆడారి దానకర్ణ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి పేద ప్రజలకు చేయూతగా ఉండాలని ఆ భగవంతుడు ఆయనకు నిండు ఆశీస్సులు అందించాలని టెక్కలి పరశురాం ఆశాభవాన్ని వ్యక్తం చేశారు.






### సిపిఎం బంద్ పిలుపు తో అడ్డురోడ్డులో

## భారీగా పోలీసులు మోహరింపు

- బంద్ నిర్వహకులు ను అడ్డుకున్న పోలీసులు
- పోలీసులు, సిపిఎం నేతలు మధ్య తోపులాట
- మహిళలనుఅరెస్టు చేసేందుకు పోలీసులు విఫలయత్నం
- పోలీసులుకువ్యతిరేకంగా నినాదాలు

**ఎస్. రాయవరం, డిశంబర్ 29,(మనసులో మాట):** సిపిఎం నాయుకుడు ఎంఅప్పలరాజుపై పిడియాక్టు ప్రయెగించి అరెస్టు చేయాడాన్ని నిరసిస్తూ సిపిఎం ఇచ్చిన బంద్ పిలుపుతోఎస్. రాయవరం మండంలోని అడ్డరోడ్డు జంక్షన్ లో తీవ్ర ఉద్రికత్త చోటుచేసుకుంది. బంద్ లోభాగంగా సిపిఎం నాయుకులు తోపాటు ధర్మవరం గ్రామానికిచెందిన మహిళలు అడ్డరోడ్డుకువచ్చి ర్యాలీ నిర్వహించడం కు ప్రయత్నించారు. అప్పటికే అడ్డరోడ్డు జంక్షన్ లో మెహరించిన పోలీసులు ర్యాలీ నిఅడ్డగించారు.దీనితో పోలీసు జులం నశించాలి అంటూ మహిళలునినాదాలు చేయటంతో వారిని అడ్డగించే యత్నంలోభాగంగా ఇరువురుమధ్య తీవ్రపెనుగులాట నెలకొంది. సిపిఎంనేతలుతోపాటు మహిళలను అరెస్టుచెసేందుకు పోలీసు యత్నించగా మహిళలుతీవ్రంగా ప్రతి ఘటించారు.ఇరువర్గాల మధ్యజరిగిన పెనుగులాట ఒకమహిళ స్వల్పంగా గాయపడింది. అనంతరం సిపిఎం నేతలునుఅరెస్టు చేయటంతోపోలీసులుకు వ్యతిరేకంగా నినాదాలు చేసారు.

### స్మశానంలో ఉన్న డంపింగ్ యార్డ్ ను

## బయటకు తరలించాలి

### - తోటాడ గ్రామస్తులు కలెక్టర్ కు ఫిర్యాదు

అనకాపల్లి రూరల్, డిసెంబర్ 29 (మనసులో మాట): తోటాడ స్మశాన వాటిక లో ఉన్న డంపింగ్ యార్డ్ ను బయటకు తరలించాలని గ్రామస్తులు సోమవారం కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. తోటాడ గ్రామంలో ఉన్న స్మశాన వాటికలో 23 కులాలు శతాబ్దాలుగా ఉపయోగించుకుంటున్నాయి. గత పది సంవత్సరాలుగా రుద్ర భూమిలో తోటాడ, గవర్ల అనకాపల్లి గ్రామాలలో ఉన్న చెత్తను ఇక్కడే వేయడం ప్రారంభించారు. నేడు అది భారీ ఎత్తున డంపింగ్ యార్డ్ లాగా మారిపోయింది. అక్కడే సంపద కేంద్రం నిర్మించడం అధికారులు చేశారని కలెక్టర్ దృష్టికి గ్రామస్తులు తీసుకొచ్చారు. ప్రజలు అలవాట్లలో భారీ మార్పులు చోటు చేసుకోవడంతో క స్మశాన వాటికను క్రమంగా ఆక్రమించడం, చెత్తతో నిండిపోవడం జరుగుతుంది. చెత్తను రీసైక్లింగ్ చేసే ప్రాసెస్ లేకపోవడంతో చెత్త పెద్దపెద్ద కుప్పలుగా ఏర్పడింది. వివిధ కులాలు వారు నిర్వహించే అంతిమయాత్ర, దహన సంస్కారం, పూజలు నిర్వహించు క్రతు క్రతువు నిర్వహించేటప్పుడు దుర్వాసన వెదజల్లడంతో కార్యక్రమాలకు ఆటంకం ఏర్పడుతుందని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే డంపింగ్ యార్డ ను వేరే చోటికి తరలించి ఆదుకోవాలని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆడారి ప్రసాద్, పొలమరశెట్టి నాగేశ్వరరావు (మాజీ సర్పంచ్), కోయిలాడ జగదీష్, సూరిశెట్టి సూరిబాబు, అనకాపల్లి లోవరాజు, దేశెట్టి నానాజీ, నాగాల అప్పారావు, కల్లు అప్పారావు కలెక్టర్ కు ఫిర్యాదు ను అందజేశారు.

### విద్యుత్ బిల్లుల భారం తగ్గించుకునేందుకు

## సోలార్ ఎనర్జీ వినియోగం తప్పనిసరి

### - ఎ ఈ రామకృష్ణ స్పష్టం



**సబ్బవరం, డిసెంబర్ 29, మనసులో మాట:** విద్యుత్ బిల్లుల భారం తగ్గించుకునేందుకు సోలార్ ఎనర్జీ వినియోగం తప్పనిసరి అని ఏపీఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎస్.రామకృష్ణ అన్నారు. సబ్బవరం పంచాయతీ ఆఫీసు ఆవరణలో ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యుత్ వినియోగదారులు తమ విద్యుత్ బిల్లుల భారం తగ్గించుకునేం దుకు సోలార్ఎనర్జీ ప్రత్యామ్నాయమని భావించాలన్నారు. గృహ వినియోగదారులకు మాత్రమే వర్తించే ఇటువంటి పథకాన్ని విని యోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఈపీడీసీఎల్ సబ్బవరం సెక్షన్ కార్యాలయం ఏడీఈ సురేష్, ఏఈలు దుర్గాప్రసాద్, నాయుడు, సర్పంచ్ దేద్దం ప్రసాదరావు, ఉపసర్పంచ్ మండల లక్ష్మణరావు మరియు వార్డు సభ్యులు పల్లా తాతారావు , కొల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆన్లైన్ లో శిక్షణ తరగతులు



**అరకులోయ, డిసెంబర్ 29 (మనసులో మాట):** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండల పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ కానిస్టేబుల్, సబ్ ఇన్స్పెక్టర్ మరియు డీఎస్సీ పరీక్షలకు సిద్ధమవుతున్నగిరిజనఅభ్యర్థులకు ఉచితంగా ఆన్లైన్ కోచింగ్ అందించేందుకు అరకులోయ పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా అరకులోయ మండలం నుండి దరఖాస్తులు స్వీకరించి, సుమారు 150 మంది అభ్యర్థులకు అరకులోయ పోలీస్ స్టేషన్ గ్రౌండ్లో ఎంపిక పరీక్షను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని అరకులోయ పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి. గోపాలరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంపిక కోసం ముందస్తుగా కాకినాడకు చెందిన శ్యామ్ ఇన్స్టిట్యూట్ వారితో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం, ఎంపికైన అభ్యర్థులకు త్వరలోనే ఉచిత ఆన్లైన్ కోచింగ్ అందించనున్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు. సోమవారం జరిగిన పరీక్షకు హాజరైన అభ్యర్థులుఅరకులోయ పోలీస్ శాఖ కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ లక్ష్య సాధనకు కృషి చేస్తామని పేర్కొన్నారు. పోలీస్ శాఖ చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమం వల్ల గ్రామీణప్రాంత నిరుద్యోగ యువతకు ఎంతో మేలు చేకూరుతుందని శిక్షణకు ఎంపికైన అభ్యర్థులు అభిప్రాయపడ్డారు.



## తోటాడ పంచాయతీ పరిధిలో చురుగ్గా వీధి దీపాల ఏర్పాటు

- సంక్రాంతి నాటికి గ్రామాల్లో పూర్తిస్థాయి విద్యుత్ వెలుగులు
- తోటాడు సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు పర్యవేక్షణలో

**మునగపాక, డిసెంబర్ 29, మనసులో మాట..** మండలంలోని తోటాడ పంచాయతీ గ్రామాల్లో సంక్రాంతి నాటికి పూర్తి స్థాయిలో వీధి దీపాల ఏర్పాటు ప్రక్రియ పూర్తి చేస్తున్నట్లు సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు గవర్ల అనకాపల్లి గ్రామంలో వీధి దీపాల ఏర్పాటును దగ్గరుండి పరిశీలించారు. సంక్రాంతి ప%శీ%డుగతో పాటు తీర్థాలు(పరస) జరుగుతున్న నేపథ్యంలో అన్ని స్తంభాలను దీపాలను అమర్చుతున్నట్లు తెలిపారు. రెండు గ్రామాల్లో సీసీ రోడ్లు,కాలువల నిర్మాణం దాదాపుగా పూర్తయ్యాయని తెలిపారు. గడిచిన నాలుగేళ్ళలో ఎనలేని అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని ఇందుకు సహకరించిన పంచాయతీ గ్రామాల ప్రజలందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కాండ్రేగుల వెంకటలక్ష్మి,వార్డు సభ్యుడు రాపేటి పరమేష్,గౌరీ సంఘం అధ్యక్షుడు పొలమరశెట్టి ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## రతన్ టాటా జయంతి సందర్భంగా ఆడారి దానకర్ణ పేదలకు బియ్యం పంపిణీ



**మునగపాక, డిసెంబర్ 29, మనసులో మాట..** మునగపాక మండలంలోని మునగపాక గ్రామానికి చెందిన ఆడారి దానకర్ణ తన అభిమాన దానకర్ణుడు రతన్ టాటా జయంతి సందర్భంగా పేదలకు బియ్యం పంపిణీ చేశారు. సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా అనునిత్యం పేదల సేవలో పరితపించే ఆడారి దానకర్ణ పేదల ఆకలి తీర్చేందుకు చేస్తున్న ప్రయత్నం ఎంతో అభినందనీయమని మండల జనసేన పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరశురాం కొనియాడారు. ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల అభిమానం పొందుతున్న ఆడారి దానకర్ణ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి పేద ప్రజలకు చేయూతగా ఉండాలని ఆ భగవంతుడు ఆయనకు నిండు ఆశీస్సులు అందించాలని టెక్కలి పరశురాం ఆశాభవాన్ని వ్యక్తం చేశారు.

## సాంకేతిక లోపాలు ఉంటే తెలియజేయండి

సిపిడివో మంగతాయారు



**రోలుగుంట మనసులో మాట, డిసెంబర్ 29..** అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం ఐసిడిఎస్ రావికమతం ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడీ టీచర్లకు పంపిణీ చేసిన ఫైజీ వర్షన్ మొబైల్ ఫోన్లలో సాంకేతిక లోపాలు ఉంటే మంగళవారం సాయంత్రం లోపల తెలియజేయాలని సిడిపిఓ మంగతాయారు ప్రకటించారు. రోలుగుంట, బుచ్చయ్యపేట, చోడవరం మండలాల్లోని అన్ని అంగన్వాడి సెంటర్లకు ఎమ్మెల్యే రావికమతం, కేఎస్ఎన్ రాజు ఇటీవల ఈ మొబైల్ ఫోన్లు పంపిణీ చేసిన విషయం తెలిసినదే. వీటి పనితీరు పై ఇప్పటివరకు ఎటువంటి ఫిర్యాదులు అందలేదని, అయినప్పటికీ ఏమైనా లోపాలు ఉంటే తెలియజేయాలని ఉన్నతాధికారులు సోమవారం ఆదేశాలు జారీ చేశారని సిడిపిఓ వివరించారు. ఈ మేరకు రావికమతం ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి కార్యకర్తలు లోపాలు ఉంటే మంగళవారం సాయంత్రం లోపల తెలియజేయాలని రోలుగుంట, బుచ్చయ్య పేట సెక్టారు సూపర్వైజర్లు ఎస్కే బేగం, హైమలత స్పష్టం చేశారు.

# కిలో కాఫీ 600 రూపాయలుగా కొనుగోలు చెయ్యాలి

### బెర్రీబొర్రర్ కాఫీరైతులకునష్టపరిహారం తక్షణమే చెల్లించాలి: ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్




**అరకులోయ, డిసెంబర్ 29 (మనసులో మాట):** అంతర్జాతీయ మార్కెట్ లో అరకు కాఫీకి మంచి గిరాకి ఉందని గొప్పగా ప్రకటిస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్గానిక్ కాఫీ పండిస్తున్న ఆదివాసి కాఫీ రైతులకు గిట్టుబాటు ధర రావడంలేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాడేరు ఐటీడీఏ ఆదివాసీ రైతులు పండిస్తున్న ఆర్గానిక్ పార్చ్ మెంట్ కాఫీ 600 రూపాయలు చెర్రీ కాపీ 300 రూపాయలు పండు కాఫీ 150 రూపాయలు కొనుగోలు చేయాలని బెర్రీ బొర్రర్ వ్యాధి సోకి నష్టపోయిన ఆదివాసీ కాఫీ రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలనిఅరకులోయ లో గల ఆదివాసీ గిరిజన సంఘం కార్యాలయంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్, మండల అధ్యక్ష కార్యదర్శులు చిన్నబాబు, బుజ్జిబాబు లు మాట్లాడుతూ అల్లూరి జిల్లా ఆదివాసీ ప్రాంతంలో పండిస్తున్న అరకు ఆర్గానిక్ కాఫీ కు అంతర్జాతీయ మార్కెట్ లో మంచి గుర్తింపు ఉందని కాఫీ పంట పండిస్తున్న ఆదివాసీ రైతులకు మాత్రం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాడేరు ఐటీడీఏ ,కాఫీ బోర్డు నుండి గిట్టుబాటు ధర చెల్లించడం లేదని వారు ఆరోపించారు. అరకు ఆర్గానిక్కాఫీకి అంతర్జాతీయంగామంచి గుర్తింపు ధర పలుకుతున్నప్పటికీ అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ పార్చ్ మెంట్ కాఫీ 450 రూపాయలుచెర్రీ కాఫీ 270 రూపాయలు పండు కాఫీ 70 రూపాయలు మాత్రమే ప్రకటించారన్నారు. ఆదివాసి కాఫీ రైతులకు ప్రభుత్వం ప్రకటించిన ధర గిట్టుబాటు కావడం లేదని తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాడేరు ఐటీడీఏ పార్చ్ మెంట్ కాఫీ 600 రూపాయలుచెర్రీ కాఫీ 300 రూపాయలు పండు కాఫీ 150 రూపాయలు ప్రకటించి కొనుగోలు చేయాలని అల్లూరి జిల్లా కలెక్టర్ ను వారు కోరారు. అరకులోయ మండలం చినలబుడు, చొంపి, పెదలబుడు, కొత్తబల్లుగుడ దుంబ్రిగుడ మండలంలో 2 వేల మంది ఆదివాసీ కాఫీ రైతులు సుమారు 3 వేల ఎకరాలు బెర్రీ బొర్రర్ వ్యాధి సోకి నష్టపోయారని ఆదివాసీ కాఫీ రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని అలాగే ప్రభుత్వం ఎకరానికి 5 వేల రూపాయలు మాత్రమే నష్ట పరిహారం చెల్లిస్తానని ప్రకటించి నేటికీచెల్లించలేదన్నారు. నష్టపరిహారం ఎకరానికి 50 వేలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం పాడేరు ఐటిడిఏ ద్వారా అందిస్తున్న ప్రోత్సహకాలు ఆదివాసీ కాఫీ రైతులకు అందటం లేదని 2023 సంవత్సరంలో కొత్తగా కాఫీ సాగు చేసిన ఆదివాసీ రైతులు మొత్తం 10 వేల మంది 10వేల ఎకరాలు, 2024 సంవత్సరంలో అనుసంధానంగా ఆదివాసీ రైతులు 12 వేల ఎకరాలు 12 వేల మంది రైతులు, 2025 సంవత్సరంలో 8 వేల ఎకరాలు అనుసంధానంగా పనులు చేశారని వీటికి సంబందించిన ప్రోత్సహక నిధులుకూడా నేటికీ రైతుల ఖాతాలో జమకాలేదన్నారు. ఒక్కొక్క రైతుకు ఎకరాకు అనుసంధానం పనులు గాను ఎకరాకు 9,000రూపాయలు మూడు సంవత్సరల ప్రోత్సహక నిధులు సుమారు 2 వేల కోట్ల వరకుచెల్లించాల్సిఉండగాగతంలో 67 కోట్లు బాయిలు కోసం రైతులు ఐ టీ డి ఏ లో ఆందోళన చేస్తే రైతుల ఖాతాలో లో జమ చేస్తామని చెప్పిన అధికారులు నేటి వరకు జమ చేయలేదని ప్రతిఏటా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తున్నప్పటికీ రైతుల ఖాతాలో జమ కావడం లేదని తక్షణమే ఆదివాసి కాఫీ రైతుల ఖాతాలో జమ చేయాలనివారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆదివాసి కాఫీ రైతులతో కలిసి ఆందోళన ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని వారుహెచ్చరించారు.

# గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనకు నిధులు మంజూరు చేయాలి

### - మండల సమావేశంలో సర్పంచులు ఆందోళన




**మునగపాక, డిసెంబర్ 29, మనసులో మాట** మునగపాక మండలం పరిషత్తు సర్వసభ్య సమావేశం సమావేశం మందిరంలో ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు సర్పంచులు మాట్లాడుతూ వీధిలైట్లు వేయడానికి, పారిశుధ్య నిర్వహణకు, పారిశుద్ధ్య కార్మికుల జీతాలు చెల్లింపునకు పంచాయితీల్లో నిధులు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని సర్పంచులు ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక జడ్పిటిసి సభ్యులు పెంటకోట స్వామి సత్యనారాయణ మాట్లాడుతూ అధికారుల అలసత్వం వల్ల ఎంపీటీసీలకు సర్పంచులకు పనులు జరగట్లేదని, కూటమి నేతలు చెప్పిన వారికే పనులు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇటీవల రైతులకు ఎరువులు పంపిణీ చేయడంలో కూటమినేతలు చెప్పిన వారికే వ్యవసాయ అధికారులు వత్తాసు పలుకుతున్నారని ఆయన ఆరోపించారు. అలాగే మండలంలో మునగపాక పశు వైద్యాధికారి పనులు ఒత్తిడి వలన ఆయన లాంగ్ లీవ్ పెట్టి వెళ్లిపోయారని, ఆయన ఉన్నప్పుడు రైతులందరికి అందుబాటులో ఉంటూ ఎన్నో మంచి పనులు చేసే వారిని, ప్రస్తుతం ఒక అసిస్టెంట్ ను నియమించారని ఆమె వలన రైతులకు ఎటువంటి పనులు జరగట్లేదని, తక్షణమే ప్రభుత్వం స్పందించి పశువైద్యాధికారిని రప్పించి రైతులకు జరిగే ఇబ్బందులు తొలగించాలని ఈ మేరకు సమావేశంలో తీర్మానించాలని ఆయన సూచించారు. టి సిరసపల్లి ఎంపీటీసీ సభ్యులు మద్దాల వీరు నాయుడు మాట్లాడుతూ ఎంపీటీసీలకు కనీస గౌరవం దక్కకుండా కూటమి కార్యకర్తలు చెప్పే పనులకే అధికారులు తలలోపడం దురదృష్టకరమని, ఇంకా కేవలం ఆరు నెలల్లో మాత్రమే ఉంటామని ఈ ఆరు నెలలు మాకు గౌరవం దక్కేల వ్యవహరించాలని సభలో సూచించారు. బెల్టు షాపులు ఎక్కడపడితే అక్కడే విచ్చలవిడిగా దర్శనమిస్తున్నాయని, ఫలితంగా మద్యం తాగి రాత్రి 12:00 వరకు యువత వీధుల్లో విరంగం చేస్తున్నారని, దీనిని కట్టడి చేయడంలో పోలీసులు విఫలం అవుతున్నారని వీరు నాయుడు ఆరోపించారు. తోటాడ పంచాయతీలు ఇనుప కొలువు దొంగలు దొంగలించి పోయిన కనీసం పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని వీరినాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. గవర్ల అనకాపల్లి ఎంపీటీసీ కాండ్రేగుల వెంకటలక్ష్మి మాట్లాడుతూ తోటాడలో సీసీ రోడ్డుకు అడ్డుగా ట్రాన్స్ఫర్ ఉందని దానిని పక్కన తొలగించి మరొక చోట ఏర్పాటు చేయాలని సూచించారు. మునగపాక ఎంపీటీసీ సూరిశెట్టి రాము మాట్లాడుతూ తల్లికి వందనం ఎంతమందికి ఇచ్చారు ఎంతమందికి ఇవ్వలేదు స్పష్టమైన సమాచారం విద్యాశాఖ అధికారులు ఇవ్వకపోవడంపై రాము ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎంపీడీవో ఉషారాణి, వెంకటాపురం సర్పంచ్ సుందరపు తాతాజీ, అరబుపాలెం సర్పంచ్ బొడ్డేడ శ్రీనివాసరావు, మునగపాక సర్పంచ్ దిమ్మల అప్పారావు, మూలపేట సర్పంచ్ బి శెట్టిగంగప్పల నాయుడు, ఉమ్మలాడ ఎంపీటీసీ మొల్లేటి కృష్ణవేణి, తిమ్మరాజుపేట ఎంపీటీసీ సెరగడం అప్పల నరసమ్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడు లేక రెండు నెలలుగా తాళాలేసిన ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల

### - పలకపై అక్షరాలు దిద్దుకుంటూ, ఆటలకే పరిమితమైన గుమ్మడిగుంట విద్యార్థులు



**హుకుంపేట డిసెంబర్ 29 (మనసులు మాట)..** మండలంలోని చికుమద్దుల పంచాయతీ గుమ్మడిగుంట గ్రామంలో ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ జీటిడబ్ల్యూ (జిపిఎస్) పాఠశాల గత రెండు నెలలుగా ఉపాధ్యాయుడు లేక తాళాలేసి ఉంది. ఉపాధ్యాయుల గైర్హాజరు కారణంగా విద్యార్థులు రోజూ బడికి వచ్చి ఆటపాటలతో కాలం గడిపి తిరిగి ఇంటికి వెళ్లాల్సిన దయనీయ పరిస్థితి నెలకొంది.

పాఠశాలలో పనిచేస్తున్న ఏకైక ఉపాధ్యాయుడు స్టడీ లీవ్‌లో వెళ్లడంతో ఈ సమస్య తలెత్తింది. ఆయన రెండేళ్ల వరకు తిరిగి విధులకు రాలేనని ఇటీవల జరిగిన పేరెంట్స్ మీటింగ్‌లో వెల్లడించడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు. ఉపాధ్యాయుల నియామకంపై చర్చించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో సమస్య ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

ఈ విషయమై హుకుంపేట మండల విద్యాశాఖ అధికారులను సంప్రదించగా, గతంలో ఉపాధ్యాయుల కొరత కారణంగా నాగేశ్వరరావు, రాజబాబు అనే ఉపాధ్యాయులను కొంతకాలం పాఠశాలకు పంపించినట్లు తెలిపారు. డిప్యూటీ డీఈఓ, ఎంఈఓ చెల్లయ్య కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తూ, మండల పరిధిలోనే ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉండటంతో కొత్తగా పోస్టులు భర్తీ చేయలేని పరిస్థితి ఉందని పేర్కొన్నారు.

అయితే గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఉపాధ్యాయుడు లేక విద్య ఎలా ముందుకు సాగుతుందని, గిరిజన విద్యార్థుల భవిష్యత్తుకు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నిస్తున్నారు. రెండు నెలలుగా చదువులు పూర్తిగా నిలిచిపోయాయని, కేవలం స్కూలుకు వచ్చి ఆడుకుని వెళ్లడం తప్ప విద్యాభ్యాసం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ట్రైబల్ వెల్ఫేర్ డీడీ, ఏ టి డబ్ల్యూ ఓ ఐటీడీఏ అధికారుల నిర్లక్ష్యమే ఇలాంటి పరిస్థితులకు కారణమని ఆరోపించిన గ్రామస్తులు, వెంటనే ఉపాధ్యాయుని నియమించకపోతే ఐటీడీఏ కార్యాలయం ఎదుట తీవ్ర ఆందోళన చేపడతామని మీడియా ద్వారా హెచ్చరించారు.

# సిపిఎం నాయకుల అక్రమ అరెస్టులపై నిరసన




**నర్సీపట్నం ,డిసెంబర్ 29 (మనసులో మాట)..** సీపీఎం నాయకులు అక్రమ అరెస్టులను ఖండిస్తూ నర్సీపట్నం కృష్ణాబజారులో సీపీఎం ఆధ్వర్యంలో నల్ల రిబ్బన్లతో సోమవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు మాట్లాడుతూ సిపిఎం నాయకులు అప్పలరాజుపై పెట్టిన పిడి యాక్టును రద్దు చేయాలని ఎస్.రాయవరం, నక్కపల్లి మండలాల్లో శాంతియుతంగా తలపెట్టిన బంద్ ను పోలీసులు అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నక్కపల్లి పరిసర ప్రాంతంలో రైతులు, కార్మికుల పక్షాన పోరాడుతున్న అప్పలరాజుపై తప్పుడు కేసులు బనాయించడం దుర్మార్గమన్నారు.

ప్రజల యొక్క డిమాండ్లను పరిష్కరించడం చేతకాకే నిరంకుశంగా వ్యవహరిస్తుందన్నారు.

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజాస్వామ్యం కోసం మాట్లాడిన చంద్రబాబునాయుడు, అధికారం చేపట్టే ప్రజాస్వామ్యాన్ని మర్చిపోయారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో రాజ్యాంగానికి బదులు రెడ్ బుక్కు అమలు చేస్తున్నారని విమర్శించారు. ఇటువంటి చర్యలకు పాల్పడితే ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నానాజీ, రమణ, గంగ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ తో సమావేశమైన బంగారమ్మపాలెం గ్రామస్తులు

**ఎస్. రాయవరం, డిశంబర్ 28,(మనసులో మాట):** ఎస్. రాయవరం మండలం బంగారమ్మపాలెం మత్స్య కారులు సమస్యలు పరిష్కారం కోరతూ జిల్లాకలెక్టర్ విజయకృష్ణన్ తో సోమవారం సమావేశమయ్యారు. బంగారమ్మపాలెం గ్రామం వద్ద ఎన్ ఎఓబి నిర్మాణం తో ఆగ్రామస్తులుకు చేపలవేటకు ఇబ్బందులు ఎదురయ్యాయి. ఎన్ ఎఓబి పరిధిలో చేపలువేట పైనిషేదం ఉడటంతో ఆగ్రామస్తులుజెట్టి నిర్మాణంచేపట్టాలని కొన్నిఏళ్ళు డిమాండ్ చేస్తున్నారు. ఎన్ఎఓబి నిర్మాణంలోభాగంగా నిర్మిస్తున్న గోడ నిర్మాణం నిలుపుచేయాలని కోరారు. గ్రామంలోని పలుసమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. మండల టిడిపి అధ్యక్షుడు అమలకంటి అబద్దం అధ్వర్యం గ్రామపెద్దలు ఆ సమావేశంలో పాల్గొన్నారు.

## విశాఖ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ నూతనంగా నియమితులు అయిన అధ్యక్షులుప్రధాన కార్యదర్శి కలిసిన స్టీల్ టిఎన్‌టియుసి నాయుకులు



**గాజువాక (మనసులోమాట)డిసెంబర్ 29..** ఇటీవలే జాతీయ తెలుగుదేశం పార్టీ నూతనంగా నియమించిన విశాఖ పార్లమెంటరీ కమిటీ అధ్యక్షులు చోడే పట్టాభి ని మరియు ప్రధాన కార్యదర్శి లొడగల కృష్ణ ని మర్యాదగపూర్వకంగా కలిసి శుభాకాంక్షులు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా ఇరువురు మాటలు ఆడుతూ కార్యకర్తలకు తగిన గుర్తంపు ఇచ్చే పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు రాబోయే ఎన్నికల్లో కార్యకర్తలు చురుకుగా పని చేయాలి అని అన్నారు ఈ కార్యక్రమం లో స్టీల్ టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి నమ్మి సింహాద్రి ఉపాధ్యక్షులు నాగుబిల్లి లక్ష్మణరావు ఎస్ వి అప్పలరాజు యూనియన్ సీనియర్ నాయుకులు నంబారు పెద్ద దేముడు నంబారు చిన్న దేముడు గాజువాక తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వియ్యపు నరేష్ కుమార్ 73 వార్డు నాయుకులు బి సి సెల్ అధ్యక్షులు దొడ్డి వెంకట అప్పారావు వార్డు సీనియర్ నాయుకులు గుంటుపల్లి ప్రసాద్ కొయ్య సింహాద్రి పాల్గొన్నారు.

## స్నేహితుడికి పూర్వ విద్యార్థులు చేయూత



కోటవురట్ల (మనసులో మాట) డిసెంబర్ 29:కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న స్నేహితుడికి పూర్వ విద్యార్థులు చేయూతనందించారు. కోటవురట్ల ప్రభుత్వ హైస్కూల్లో 1997-98లో పదవ తరగతి చదువుకున్న చల్లపల్లి లక్ష్మీనారాయణ (వాసు) కిడ్నీ వ్యాధితో బాధపడుతూ డయాలసిస్ చేయించుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు మూడు రోజుల కిందట సమావేశం అయ్యారు. వాసు ఆరోగ్య పరిస్థితి పై చర్చించారు. ఆర్థిక సహాయం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అందరూ కలిసి ముందుకు వచ్చి రూ.46,300 విరాళాలు సేకరించారు. సోమవారం వాసుకి ఆ మొత్తాన్ని అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటామని పూర్వ విద్యార్థి నాగం ఏసు అన్నారు. ఆరోగ్యం చెక్కబడి పూర్వ పరిస్థితికి రావాలని అందరం ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఆలయాల్లో పూజలు కూడా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించాలని కోరారు.

## సీపీఫ్ ఆధ్వర్యంలో ఆదివాసి సాంస్కృతిక ఆహార ఉత్సవం



**దుంబ్రిగుడ, డిసెంబర్ 29, (మనసులో మాట):** మండలంలోని లక్క గ్రామంలో సిపీఫ్ ఆధ్వర్యంలో ఆదివాసి సాంస్కృతిక ఆహార ఉత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంట గన్నెల, లైగండ మరియు కుజబంగి గ్రామ పంచాయతీల నుండి మొత్తం 40 మంది లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుస్థిర జీవనోపాధి పద్ధతులను ప్రోత్సహించడానికి సి పి ఎఫ్ సంస్థ వర్మీకంపోస్ట్ షెడ్ల నిర్వహణ కోసం ఆకుపచ్చ వస్త్రాన్ని మరియు వర్మీకంపోస్ట్ సంచులను పంపిణీ చేసింది. ఈ కార్యక్రమంలో అసంస్థ పాడేరు ఆఫీసర్ పి లక్ష్మణరావు, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కమల, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎం శశికుమార్, కమ్యూనిటీ కోఆర్డినేటర్ శ్రీమతి బి లక్ష్మి , కోఆర్డినేటర్ మాలతి పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## అడ్డురోడ్డు కేంద్రంగా రెవెన్యూ డివిజన్‌కు మంత్రివర్గం ఆమోదం

**ఎస్. రాయవరం, డిశంబర్ 29,(మనసులో మాట):** ఎస్. రాయవరం మండలం అడ్డురోడ్డు కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడానికి సోమవారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఆమోదం లభించింది. పారిశ్రామికంగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పాయకరావుపేట నియోజకవర్గానికి ఇది కీలక నిర్ణయంగా నిలవనుంది. అడ్డురోడ్డు కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కావడం వల్ల పరిసర ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందుతాయని హోం మంత్రి వంగలపూడి అనిత ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హోం మంత్రి వంగలపూడి అనిత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. హోం మంత్రి అనిత సారధ్యంలో పాయకరావుపేట నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తోందని స్థానిక ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు. రెవెన్యూ డివిజన్ ఏర్పాటు నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తూ, మంత్రి అనిత కు నియోజకవర్గ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణలో గవర క్యాస్ట్ తొలగింపు పై పోరాటం

### ఆర్ కృష్ణయ్య కు వినతి పత్రం అందజేస్తున్న కాండ్రేగుల చందు



**మునగపాక, డిసెంబర్ 29, మనసులో మాట..** తెలంగాణలో 26 కులాల్లో మన గవర కులాన్ని కూడా తొలగించడం వల్ల వాళ్ల పిల్లలు ఏ విధంగా ముఖ్యంగా విద్యారంగంలో ఎన్ని ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నామని రాతపూర్వకంగా ఇటు గౌరీ సేవా సంఘం హైదరాబాద్ తరపున వరల్డ్ వైడ్ గవర హెల్పింగ్ నీడ్స్ జేఏసీ తరపున కిషోర్ కుమార్ కర్రి, జనరల్ సెక్రెటరీ శ్రీ గౌరీ సేవా సంఘం హైదరాబాద్ మరియు ఫౌండర్ ఆఫ్ వరల్డ్ వైడ్ గవర హెల్ప్ నీడ్ జేఏసీ తరుపున కాండ్రేగుల చందు కి%ళి% వర్కింగ్ ప్రెసిడెంట్ నేషనల్ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్%రి% సోమవారం రిప్రెజెంటేషన్ ఇవ్వగా ఈ లెటర్స్ ని నేషనల్ ఓబీసీ ప్రెసిడెంట్ ఆర్ కృష్ణయ్య కి కాండ్రేగుల చందు ఈ యొక్క సమస్యలను వివరిస్తూ రిప్రెజెంటేషన్ ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా దీనిపై బలంగా పోరాటం కూడా చేద్దాం అని చెప్పేసి ఆయన మనకు హామీ ఇవ్వడం జరిగింది. రాను రోజుల్లో దీన్ని ముందుకు తీసుకుపోవడానికి ఆయన ప్రణాళికను కూడా సిద్ధం చేస్తానని చెప్పారు. పోరాటయోధుడు మా ఆర్ కృష్ణయ్య కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతున్నట్టు వర్కింగ్ ప్రెసిడెంట్ నేషనల్ బిసి వెల్ఫేర్ అసోసియేషన్ కాండ్రేగుల చందు తెలిపారు.

## అడవిఅగ్రహారంలో జనసేనపార్టీ ఆత్మీయ సమావేశం



**చీడికాడ, డిసెంబర్ 29, (మనసులో మాట)..** మండలంలోని అడవిఅగ్రహారం గ్రామంలో మాడుగుల నియోజవర్గం జనసేనపార్టీ ఆత్మీయ సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు జి వి మూర్తి ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఎర్పాటు చేశారు ఈ సమావేశంలో అగ్రహారం జనసేన పార్టీ తీర్మానంతో గ్రామ అధ్యక్షుడిగా పడాల కొండలరావు ప్రధాన కార్యదర్శిగా గంటా రాము కార్యదర్శులుగా ధారబోయిన గణేష్ దాలిబోయిన మారయ్య నాగులపల్లి మణికంఠ మైచర్ల చిన్న లను నియమించారు ఈ కార్యక్రమంలో అగ్రహారం గ్రామ జనసేన నాయకులు మరియు బైలపూడి ఉపసర్పంచ్ గుమ్మడి సంతోష్ తదితరులు పాల్గొన్నారు

### సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఉత్తమ కార్యకర్తలకు

## అవార్డులు గ్రహీతలను అభినందించిన దొన్నుదొర



**హుకుంపేట డిసెంబర్ 29 (మనసులో మాట)..** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, సుపరిపాలన తొలి అడుగు వంటి కార్యక్రమాలను ప్రజల్లోకి చైతన్యవంతంగా తీసుకెళ్లేందుకు కృషి చేసిన కార్యకర్తలకు ఉత్తమ కార్యకర్తలుగా అవార్డులు అందజేశారు. ఐదుగురు కార్యకర్తలను ఉత్తములుగా ఎంపిక చేసి సోమవారం అరకు టీడీపీ ఇన్‌చార్జి, విజయనగరం జోనల్ ఆర్టీసీ రీజనల్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర చేతుల మీదుగా అవార్డులు అందించారు.

ఈ సందర్భంగా మండల కేంద్రంలోని టీడీపీ స్థానిక కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. మండల టీడీపీ అధ్యక్షులు శతక బొంజు బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దొన్నుదొర హాజరయ్యారు. ముందుగా టీడీపీ సీనియర్ నాయకులు, బాకూరు సర్పంచ్ వెంకటరమణ మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ పాలనలోనే కార్యకర్తల సంక్షేమం, సభ్యత్వం, అభివృద్ధి జరిగాయని గుర్తు చేశారు. కార్యకర్తల పనితీరును బట్టి వారికి ప్రభుత్వం గుర్తింపు ఇచ్చి పదవులు కట్టబెట్టడం టీడీపీ ప్రభుత్వ ప్రత్యేకత అని తెలిపారు.

అనంతరం దొన్నుదొర మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సైనికుల్లా పనిచేసిన కార్యకర్తలకు ఈ అవార్డులు లభించాయని అన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఉత్తమ అవార్డులు పొందిన ఐదుగురు కార్యకర్తలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమంతో పాటు కార్యకర్తల సంక్షేమాన్ని కూడా ముఖ్యంగా పరిగణనలోకి తీసుకుని వారి యోగక్షేమాల కోసం నిధులు కేటాయిస్తోందని తెలిపారు.

తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీ అని, దివంగత నేత ఎన్.టి. రామారావు కాలం నుంచే కార్యకర్తలే పార్టీకి సైనికులుగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. పనితీరును బట్టి పదవులు లభిస్తాయని, అందుకే కార్యకర్తలంతా సమన్వయంతో, నిబద్ధతతో పనిచేయాలని సూచించారు.

రాబోయే ఎన్నికల్లో ప్రతి పంచాయతీ స్థాయిలో వార్డు మెంబర్ నుంచి సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ స్థాయిల వరకు తెలుగుదేశం పార్టీ పచ్చ జెండా ఎగరవేసేలా కార్యకర్తలంతా ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధి సాధ్యమవ్వాలంటే గ్రామస్థాయిలో టీడీపీ ప్రతినిధులు గెలవడం అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ కొమ్మరమ్మ, హుకుంపేట మండల ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు మజ్జి, ప్రధాన కార్యదర్శి బొడ్డ శ్యామ్, నియోజకవర్గ రైతు అధ్యక్షుడు గొల్లూరి సుబ్బారావు, పీసీఎస్ చైర్మన్ అరకు వెల్లి పి. రాము, పార్లమెంట్ కమిటీ సభ్యుడు పాంగి రవీంద్ర, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సూర్యకాంతం, మాజీ మండల అధ్యక్షుడు తులసిరావు, సర్పంచులు, కార్యకర్తలు, పార్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అప్పలరాజుపై పిడి యాక్ట్ కేసు వెంటనే రద్దు చేయాలి

### - దేవరాపల్లిలో సిపిఎం నిరసన




**దేవరాపల్లి, డిసెంబర్ 29, (మనసులో మాట) :** నక్కపల్లి మండలంలోని రాజయ్య పేట లో నిర్మిస్తున్న బల్క్ డ్రగ్ పార్క్ పెట్టడం వల్ల నష్టం జరుగుతుందని, వ్యతిరేకంగా జరిగే పోరాటంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం అప్పలరాజు పై 'పి డి యాక్ట్' కేసు ఎత్తివేయాలి సిపిఎం మండల కార్యదర్శి బి టి దొర డిమాండ్ సోమవారం దేవరాపల్లిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం దొర మాట్లాడుతూ అప్పలరాజు పై అక్రమ కేసులు పెట్టడాన్ని నిరసిస్తూ నక్కపల్లి మండలంలో ప్రశాంతంగా బంద్ నిర్వహిస్తున్న సిపిఎం నాయకులను పోలీసులు అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు.అరెస్టు చేసిన నాయకులందరినీ వెంటనే విడుదల చేయాలని, అప్పలరాజు పై పీడీ యాక్ట్ కేసు తొలగించాలన్నారు. రాజయ్యపేటలో మత్స్యకారులు జీవితాలతో ఆటలాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ విధానాలు ప్రజలని ఇబ్బంది పెట్టే రకంగా ఉన్నాయన్నారు.

ప్రజల వద్ద నుండి ప్రభుత్వం భూసేకరణ చేసినప్పుడు ప్రజల మెజారిటీ అభిప్రాయాన్ని ప్రభుత్వం అంగీకరించాలని లేని యెడల ప్రజలు ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో బలిజ నాగేశ్వరరావు, కాదల రాము, పంది మహాలక్ష్మి నాయుడు, పంది రాజు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా స్థాయి రాంబో కిక్ బాక్సింగ్‌లో

## రెండు జిల్లాల విద్యార్థుల మెరుపులు

### - చోడవరం, పాడేరు విద్యార్థులు 11 పతకాలతో ఛాంపియన్‌షిప్‌లో విజయం




**హుకుంపేట డిసెంబర్ 29 (మనసులో మాట)..** విశాఖపట్నం పూర్ణ మార్కెట్ సమీపంలోని ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి రాంబో కిక్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్లో అనకాపల్లి జిల్లా చోడవరం, అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ప్రాంతాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబర్చి మెరిశారు. ఈ పోటీల్లో చోడవరం నుంచి 11 మంది, అల్లూరి జిల్లా నుంచి 4 మంది విద్యార్థులు పాల్గొని మొత్తం 11 పతకాలు సాధించారు.ఈ టోర్నమెంట్‌లో అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి నాలుగు గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులు వీరే: వి. బాలేష్ (హుకుంపేట మండలం, కొండచీదడిపుట్టు) - 60 కేజీల విభాగం, ఎన్. గంగాధర్ (పెద్దబయలు మండలం, పర్రెడ) - 50 కేజీల విభాగం, టీ. రామ్ సాయి (హుకుంపేట మండలం, రుడి) - 48 కేజీల విభాగం యు. చరణ్ (పెద్దబయలు మండలం, చీమ ఉకుర్భా) - 55 కేజీల విభాగం ఈ రాంబో కిక్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌ను ఆర్గనైజర్ కనకరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. పోటీలను విశాఖ సౌత్ జోన్ ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ మరియు జీవీఎంసీ చైర్మన్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ మౌలానా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ రాంబో కిక్ బాక్సింగ్ మేనేజ్‌మెంట్ విద్యార్థులను అభినందిస్తూ, జిల్లా స్థాయిలో సాధించిన ఈ విజయాలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో కూడా మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల కృషి, పట్టుదల, క్రీడా స్ఫూర్తిని వారు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో చోడవరం కోచ్ షేక్ హుసేన్, అల్లూరి జిల్లా కోచ్ ఎన్. రామారావు తదితరులు పాల్గొన్నారు.

### జనసేన పార్టీ ఆధ్వర్యంలో పదో తరగతి

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ




**నర్సీపట్నం, డిసెంబర్ 29 మనసులో మాట)** జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర నేతృత్వంలో పదో తరగతి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సోమవారం నర్సీపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(మెయిన్)లో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నర్సీపట్నం టౌన్ సీఐ షేక్ గఫూర్ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్ అందజేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో చదువుపట్ల ఆసక్తిని పెంచడంతో పాటు మంచి ఫలితాలు సాధించేందుకు దోహదపడతాయని తెలిపారు. ఎంఈఓ తలుపులు మాట్లాడుతూ విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంచే విధంగా ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని, సామాజిక బాధ్యతతో ముందుకు రావడం శుభపరిణామమన్నారు. ఈ సందర్భంగా జనసేన ఇన్చార్జ్ సూర్యచంద్ర మాట్లాడుతూ విద్యే సమాజాన్ని ముందుకు నడిపించే ప్రధాన ఆయుధమని అన్నారు. పదో తరగతి విద్యార్థుల జీవితంలో అత్యంత కీలక దశ అని, ఈ సమయంలో సరైన మార్గదర్శకత్వం, అవసరమైన స్టడీ మెటీరియల్ అందితే ఉన్నత ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. జనసేన పార్టీ చేపడుతున్న విద్యా కార్యక్రమాల్లో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు చదువులో ఎలాంటి అడ్డంకులు లేకుండా సహకరించడమే పార్టీ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా సెక్రటరీలు అల్లాడ సురేష్, పంచాడ హరినాథ్, గొలుగొండ మండల జనసేన పార్టీ అధ్యక్షులు గండెం దొరబాబు, లీగల్ సెల్ అలివేలు మంగ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వీర్ బాల్ దివస్

**గాజువాక (మనసులో మాట)డిసెంబర్ 29..** 64వ వార్డు గొడ్డువానిపాలెం ప్రాథమిక పాఠశాలలో వీర్ బాల్ దివస్ కార్యక్రమం మండల అధ్యక్షులు పేర్ల అప్పారావు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జోగారావు బిజేపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ డా.కేఎన్ఆర్ పాల్గొని విధ్యార్ధులకు వీర్ బాల్ దివస్ కోసం వివరించారు. అనంతరం పుస్తకాలు బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేసారు. కార్యక్రమంలో 80 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు , బిజేపి నాయకులు పాల్గొన్నారు.





## ఎం.అలమండలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్

**దేవరాపల్లి, డిసెంబర్ 29 (మనసులో మాట) :** గ్రామం పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రజలు ఆరోగ్యవంతంగా ఉంటారని ఎం.అలమండ సర్పంచ్ దాడి జగన్నాథరావు (జగన్) అన్నారు. సోమవారం గ్రామంలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహించి డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తను పరిశుద్ధ్య సిబ్బంది, ప్రైవేట్ వర్కర్లతో తొలగించారు. మురుగునీరు నిల్వలు లేకుండా చర్యలు తీసుకున్నారు. గ్రామం అంతటా వీధులను శుభ్రపరిచే పనులతో పాటు రోడ్లకు ఇరువైపులా ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించారు. చెత్త రహిత గ్రామంగా తీర్చిదిద్దడానికి గ్రామస్తులు సహకరించాలని సర్పంచ్ జగన్ కోరారు.

### మడక పాలెం అంగన్వాడీ కేంద్రంలో

## వీర్ బాల్ దివాస్ కార్యక్రమం



**మునగపాక, డిసెంబర్ 29, మనసులో మాట..** ఎలమంచిలి ప్రాజెక్టులోని మునగపాక సెక్టార్ లోని మడక పాలెం అంగన్వాడి కేంద్రంలో సోమవారం కేంద్ర ప్రభుత్వం రూపొందించిన వీర్ బాల్ దివాస్ అనే కార్యక్రమాన్ని బాలలతో అంగన్వాడి కేంద్రంలో నిర్వహించారు. అంగన్వాడి కార్యకర్త కె ఎం ఎస్ జయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బాల బాలికలు ఉత్సాహంగా పాల్గొని డ్రాయింగ్ వేయడంతో పాటు వివిధ రకాల ఆటలను ఆడించారు. బాల బాలికలు ఆరోగ్యవంతంగా ఉండే విధంగా ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థులకు ఆట పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

### మునగపాక ఎంపీపీ స్కూల్లో

## వీర్ బాల్ దివాస్ కార్యక్రమం



**మునగపాక, డిసెంబర్ 29, మనసులో మాట..** ఎలమంచిలి ప్రాజెక్టు పరిధిలోని మునగపాక సెక్టర్ లోని మునగపాక ఎంపీ యూపీ అంగన్వాడి కేంద్ర పరిధిలో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన వీర్ బాల్ దివస్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బాల బాలికలకు కోకో, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించడానికి, విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుండి ఆరోగ్యవంతంగా ఉండి ఈ దేశానికి సేవ చేయడానికి అవసరమైన యువతను తయారు చేయడానికి కేంద్ర ప్రభుత్వం రూపొందించిన వీర్ బాల్ దివాస్ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని అంగన్వాడీ కార్యకర్తలు అన్నారు.

## పెదగంట్యాడ సమస్యల పరిష్కారానికి ఎమ్ ఎల్ ఏ కు వినతి



**గాజువాక (మనసులో మాట) డిసెంబర్ 29..** పెదగంట్యాడ ఉక్కు నిర్వశిత కాలనిలో గల సమస్యల పరిష్కరానికి కృషి చేయాలనీ నెల్లిముక్కు గ్రామ పంచాయతీ పెద్దలు, శ్రీ పెంటమాంబ ఆలయ కమిటీ సభ్యులు సోమవారం గాజువాక శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావుకు వినతి పత్రం సమర్పించారు. ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజిలు త్వరితగతిన పూర్తి చేయాలనీ, ఉక్కు నిర్వశిత నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని, పెంటమాంబ ఆలయ అభివృద్ధికి కృషి చేయాలనీ, కాలుష్య నివారణకు పరిస్కారం చూపాలని గ్రామ పంచాయతీ పెద్దలు ఏమ్మెల్యే కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో గోందేశీ మహేశ్వర రెడ్డి, పులి వెంకట రమణారెడ్డి, అప్పలరెడ్డి, యేల్లేటి శ్రీనివాస రావు, మొల్లి రమణ, పిట్ట కుంచ రావు, పాల అప్పా రావు కాకినాడ సింహాచలం డి రామునాయుడు గోందేశీ పెంటయ్య రెడ్డి, వై అప్పన్న రెడ్డి పి కన్నయ్య తదితరులు ఉన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
| తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా |
|---|---|---|
| గుంటూరు | ప్రకాశం | నెల్లూరు |

మంగళవారం 30 డిసెంబర్ 2025



# విభిన్న ప్రతిభావంతులకు ఉపకరణాలు పంపిణీ చేసిన కలెక్టర్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 29:** ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు చేపడుతున్న నేపథ్యంలో సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల, వృద్ధుల, ట్రాన్స్‌జెండర్స్ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అర్హులైన విభిన్న ప్రతిభావంతులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి లబ్ధిదారులతో మాట్లాడి దివ్యాంగుల స్వావలంబన, జీవనోపాధి మెరుగుదలే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అర్హుడైన ప్రతి దివ్యాంగుని జీవనానికి తోడ్పడే ఉపకరణాలను ప్రభుత్వం అందజేస్తోందని, వీటిని సమర్థవంతంగా వినియోగించుకుని జీవితంలో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో సుమారు లక్ష రూపాయలు విలువైన కృత్రిమ అవయవాలు, వినికిడి పరికరాలు, చక్రాల కుర్చీలను కలెక్టర్ కీర్తి చేకూరి, జిల్లా సంయుక్త కలెక్టర్లు లబ్ధిదారులకు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకుడు ఏవై శ్రీనివాస్ పాల్గొని ఉపకరణాల పంపిణీ వివరాలను తెలియజేశారు. అలాగే జిల్లా పునరావాస కేంద్రం, రాజమహేంద్రవరానికి చెందిన సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో 8 మందికి కృత్రిమ అవయవాలు,10 మందికి వినికిడి పరికరాలు అందజేశారు. ఇద్దరికి రెండు చక్రాల కుర్చీలు అందజేశారు.రి

# సోలార్



- ▶▶ పీఎం సూర్య ఘర్ కి అంతంతమాత్రం స్పందన
- ▶▶ ప్రజలకి అవగాహన కల్పించని అధికారులు

**ముమ్మిడివరం (మనసులో మాట) డిసెంబరు 28:** ఏపీఈపీడీసీఎల్ పరిధిలో పీఎం సూర్యఘర్‌కు స్పందన అంతంత మాత్రంగానే ఉంది. సబ్సిడీ, రుణ సదుపాయంతో ప్రతి ఇంటికి సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అవకాశం ఉన్నా, వినియోగదారులు ఆసక్తి చూపించడం లేదు. ఫలితంగా సోలార్ ప్లాంట్ల ఏర్పాటులో ఏపీఈపీడీసీఎల్ ఆశించిన ప్రగతిని సాధించలేకపోతోంది. మరోవైపు.. ఏదో సాధించేశామని చెప్పుకునేందుకు ప్రభుత్వం సోలార్ రూఫ్‌టాప్‌లని వీలైనంత ఎక్కువగా ఏర్పాటు చేయించాలంటూ డిస్కమ్‌లపై పదే పదే ఒత్తిడి తీసుకొస్తోంది. దీంతో అధికారులు, ఉద్యోగులు తమ విధులను పక్కన పెట్టి.. సోలార్‌పైనే దృష్టిసారించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ముమ్మిడివరం ఈపీడీసీఎల్ పరిధిలో 200 యూనిట్ల కంటే ఎక్కువ విద్యుత్ వినియోగిస్తున్న వారు 20,200 మంది వరకు ఉండగా.. సోలార్ ప్లాంట్లను కేవలం 170 మంది మాత్రమే ఇప్పటి వరకూ అమర్చుకున్నారు. కనీసం 1 శాతం కూడా లక్ష్యాన్ని సాధించలేకపోవడంతో ఉన్నతాధికారులు ఉద్యోగులపై ఒత్తిళ్లు తీసుకొస్తున్నారు. ఈ పథకం ప్రకారం ఏపీఈపీడీసీఎల్ పరిధిలో మొత్తం 170 గృహాలకు రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేశారు. కోనసీమ జిల్లా లో కూడా దాదాపు ఇదే పరిస్థితి. దీంతో అనుకున్న స్పందన లేకపోవడంతో కచ్చితంగా పరిధిలోకి వచ్చే వారందరినీ.. పీఎం సూర్యఘర్ పథకం లోకి మార్చాలంటూ ఒత్తిడి తీసుకొస్తున్నారు. దీంతో ఈపీడీసీఎల్ ఉద్యోగులు బేజారవుతున్నారు. విద్యుత్ సరఫరాకు సంబంధించిన అంశాల కంటే సూర్యఘర్ ఒత్తిడే ఎక్కువగా ఉంటోందని ఉద్యోగులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామనీ.. ఎక్కువగా ఆసక్తి చూపించడం లేదని చెబుతున్నారు. సోలార్ ప్యానెల్స్ అమర్చిన తర్వాత.. పాడైతే.. దాన్ని బాగుచేసేందుకు అధిక భారం పడుతుందనీ.. అందుకే ఎవరూ పట్టించుకోవడంలేదనీ.. అయినా ప్రభుత్వం ఒత్తిడి తీసుకొస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోలార్ రూఫ్‌టాప్ పెట్టుకుంటే బిల్లు కట్టకపోవడంతో పాటు కరెంటు అమ్ముకొని లాభాల్ని పొందొచ్చంటూ ప్రజలకి అవగాహన కల్పిస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. కిలోవాట్లు ఏర్పాటు చేసుకున్న ఇంటికి నెలకు 360 నుంచి 450 యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ఇంటి అవసరాలకు వినియోగించుకోగా.. మిగిలిన విద్యుత్‌ను ఏపీఈపీడీసీఎల్‌కు విక్రయించుకోవచ్చనే విషయాన్ని ప్రజలకు వివరించాలంటూ ఉద్యోగుల్ని ఆదేశించారు. అయినా ప్రజలు స్పందించకపోవడంతో అధికారులపై ఒత్తిడి తీసుకొస్తున్నారు. ఈపీడీసీఎల్ పరిధిలో సర్కిళ్లలోని జోన్లవారీగా టార్గెట్స్ విధించారు. నిర్దేశించిన సమయంలోగా టార్గెట్ పూర్తి చేయాలని ఆదేశిస్తుండటంతో.. పీఎం సూర్యఘర్ అధికారుల మెడపై కత్తిగా మారింది. టార్గెట్ పూర్తి చేయలేదని కింది స్థాయి ఉద్యోగులపై అధికారులు చిర్రుబుర్రులాడడం తో విద్యుత్ శాఖ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



ఎమ్మెల్యే ఆదిరెడ్డిని కలిసిన

# ఏపీపీసీ సభ్యులు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 29:**ఆంధ్రప్రదేశ్ ఫార్మశీ కౌన్సిల్ సభ్యులు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు)ని సోమవారం స్థానిక తిలక్ రోడ్డులోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన కౌన్సిల్ ఎన్నికల్లో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మద్దతు ఇచ్చిన ఆరుగురు అభ్యర్థులు ఘన విజయం సాధించారు. ఈ నేపథ్యంలో ఆరుగురు సభ్యులు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. వారందరినీ ఆయన సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ 15 ఏళ్ల తరువాత జరిగిన ఏపీ ఫార్మశీ కౌన్సిల్ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్ అసోసియేషన్ బలపరిచిన ఆరుగురు విజయం సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కొత్తగా ఎన్నికైన సభ్యులు ఫార్మసీ రంగం అభివృద్ధికి, ఫార్మసిస్టుల హక్కుల కోసం కృషి చేయాలని సూచించారు. ఈ ఎన్నికల్లో 44 మంది పోటీపడ్డారని సభ్యులు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుకి ఏపీపీసీ సభ్యులు వివరించారు. అత్యధిక ఓట్లు సాధించిన ఆరుగురు సభ్యులు 2025-29 కాలానికి ఏపీ ఫార్మశీ సభ్యులుగా ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా గెలిచిన సభ్యులు డాక్టర్ డీ నరేంద్ర, వీఎస్ కల్యాణ చక్రవర్తి, వీజేఎస్ కాలేజీ ఆఫ్ ఫార్మసీ సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ డాక్టర్ ఎన్వీవీ జగన్ మోహన్ రెడ్డి, తూర్పు గోదావరి డ్రగ్ ట్రేడ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రవీణ్ శ్రీనివాస్, సెక్రటరీ పీ గణపతి, ట్రెజరర్ కే శ్రీనివాస్, జిల్లా అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ కృష్ణ చైతన్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ జే రామకృష్ణ, పీ నాగేశ్వరరావు, టీవీజే మోహనరావు, శ్రీరామప్రసాద్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ని కలిసిన వారిలో ఉన్నారు.

# కోటిపల్లి రేవు పునః ప్రారంభం

**అమలాపురం (మనసులోమాట) డిశంబరు 29..** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముక్తేశ్వరం- కోటిపల్లి రేవు ఎట్టకేలకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చొరవతో పునః ప్రారంభమైంది. సోమవారం కోటిపల్లి రేవు పంటును కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం రేవు నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు. గోదావరి ఉధృతి, ఇతర సాంకేతిక కారణాలవల్ల 7 నెలలుగా రేవు రాకపోకలు నిలిచిపోయిన సంగతి తెలిసిందే. కోనసీమ ప్రాంతం నుండి కాకినాడ వెళ్ళే ప్రయాణికులకు కోటిపల్లి రేవు మీదుగా ఎక్కవ మంది వెళ్తారు. కారణం ఈ మార్గం చాలా దగ్గరగా ఉంటుంది.ఈ విషయమై రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సంబంధిత అధికారులతో చర్చించి రేవు పునః ప్రారంభం



అయ్యేలా చర్యలు తీసుకున్నారు. దీంతో పూజలు నిర్వహించి కోటిపల్లి రేవును వాసంశెట్టి సత్యం ప్రారంభించారు. రేవు పున: ప్రారంభంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కు వెళ్లే వారు తక్కువ సమయంలోనే చేరుకోవచ్చు. ఈ కార్యక్రమంలో రేవు నిర్వాహకులు రేవు శ్రీను, కర్రి చిట్టిబాబు, కంచుమర్తి బాబురావు, పెమ్మాడి సత్తిబాబు, రవ్వా భూషణం, వెంకటేష్ తడాల లోవరాజు తదితరులు పాల్గొన్నారు.



మండపేట తూర్పుగోదావరి జిల్లాలో

# విలీనం పట్ల హర్షం

- చంద్రబాబు, పవన్ లకు కృతజ్ఞతలు

**కపిలేశ్వరపురం (మనసులో మాట) డిసెంబర్ 29..** మండపేట నియోజకవర్గాన్ని రాజమహేంద్రవరం కేంద్రంగా ఉన్న తూర్పుగోదావరి జిల్లాలో విలీనం చేయడం పట్ల రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ వేగుళ్ళ లీలాకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో కొత్త జిల్లాల ఏర్పాటు అంశంలో మండపేట నియోజకవర్గాన్ని తూర్పుగోదావరి జిల్లాలో విలీనం చేస్తూ క్యాబినెట్ ఆమోద ముద్ర వేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ అంశంలో ఎవరూ ఎన్ని అడ్డంకులు సృష్టించిన దేనిని లెక్కచేయకుండా అన్ని తానై సారథ్యం వహించిన రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు కృషి ఎంతో ఉందని లీలాకృష్ణ కొనియాడారు. మండపేట నియోజకవర్గ ప్రజల చిరకాల వాంచను నెరవేర్చిన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ సబ్ కమిటీ సభ్యులైన మంత్రులకు, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు కు అధికారులు అందరికీ జనసేన పార్టీ తరుపున వేగుళ్ళ లీలాకృష్ణ తన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. మండపేట నియోజకవర్గాన్ని తూర్పుగోదావరి జిల్లాలో వీలినం చేసినందుకు నియోజకవర్గ ప్రజలు అందరూ ఋణపడి ఉంటారని ఆయన పేర్కొన్నారు.

# రేపు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ

- ఇంటి వద్దకే అందజేత ఏర్పాట్లు పూర్తి
- పీజీఆర్ఎస్, రెవెన్యూ, స్వామిత్వ సర్వే, యూరియా లభ్యతపై జిల్లా స్థాయి సమీక్షలో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి




**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 29:** బొమ్మూరు కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సోమవారం సాయంత్రం జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి అధికారులతో పీజీఆర్ఎస్, రెవెన్యూ సమస్యలు, స్వామిత్వ సర్వే, యూరియా లభ్యత, ఈపీటీఎస్ లీగల్ కేసులు, గృహ నిర్మాణం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సమీక్షించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జనవరి నెలకు సంబంధించిన పింఛన్లను ఈ నెల 31వ తేదీననే పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు డిసెంబరు 30వ తేదీన పింఛన్ డిస్బర్సింగ్ అధికారులకు అవసరమైన నగదు అందేలా సంబంధిత ఎంపీడీవోలు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పింఛన్ల పంపిణీ సమయంలో లబ్ధిదారులతో అధికారులు మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని, అలాగే లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు అందించాల్సిందిగా స్పష్టం చేశారు. గ్రీవెన్స్ పరిష్కారం, భూ సమస్యలు, యూరియా సరఫరాపై స్పష్టమైన ఆదేశాలు

గ్రీవెన్స్ ద్వారా అందే అర్జీలను 24 గంటలలోపు ఓపెన్ చేసి పరిశీలించాలని, నిర్దేశిత ఎస్ఎల్ఏ గడువు లోపే నాణ్యతతో పరిష్కరించాలని ఆదేశించారు. ఫిర్యాదులు మళ్లీ రీ-ఓపెన్ అయ్యే పరిస్థితి తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భూ సంబంధిత సమస్యలను క్షేత్ర స్థాయిలో సమగ్రంగా పరిశీలించి, సీసీఎల్ఏ మార్గదర్శకాల ప్రకారం నిషేధిత జాబితాలో ఉన్న భూములను తొలగించే దిశగా అవసరమైన చర్యలు చేపట్టాలని తహసీల్దార్లకు సూచించారు. జిల్లాలో ఫేజ్-2 కింద 102 గ్రామాల్లో స్వామిత్వ సర్వే జరుగుతోందని, గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియ 100 శాతం పూర్తైందని, 95 గ్రామాల్లో వెక్టరైజేషన్ పనులు కూడా పూర్తయ్యాయని తెలిపారు. సర్వే, పంచాయతీ అధికారులు సమన్వయంతో పనిచేసి స్వామిత్వ సర్వేను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. జిల్లాలో తగినంత యూరియా నిల్వలు ఉన్నాయని, ఏవైనా మండలాల్లో కొరత ఏర్పడితే అధిక నిల్వలు ఉన్న మండలాల నుంచి వెంటనే తరలించేలా ముందస్తు చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రానున్న మూడు రోజుల అవసరాన్ని అంచనా వేసి ప్రతి రోజు సాయంత్రం ఇండెంట్ సమర్పించాలని సూచించారు. అలాగే జిల్లాలో వివిధ న్యాయ స్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కాంటెంప్ట్ కేసులపై ఎలాంటి ఆలస్యం లేకుండా కౌంటర్లు దాఖలు చేయాలని, కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిక పథకాల కింద విడుదలయ్యే నిధులను వినియోగించి అభివృద్ధి పనులు చేపట్టాలని తెలిపారు. పుష్కరాలకు సంబంధించి శాఖల వారీగా చేపట్టనున్న పనుల అంచనా వ్యయ వివరాలను త్వరితగతిన సమర్పించాలని సూచించారు. సాధారణంగా జనవరి 1న పంపిణీ చేయాల్సిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్లను ప్రజలకు సౌకర్యంగా ఉండేలా ఒక రోజు ముందుగానే డిసెంబరు 31న ఇంటి వద్దనే పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో వివిధ వర్గాలకు చెందిన మొత్తం 2,34,076 మంది లబ్ధిదారులకు పెన్షన్లు విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఇందుకు గాను రూ.102.82 కోట్ల నగదును వినియోగించనున్నట్లు ఆమె వివరించారు. వృద్ధులు, వికలాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు తదితర బలహీన వర్గాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇంటి వద్దనే పెన్షన్ అందేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వై మేఘ స్వరూప్, జిల్లా రెవెన్యూ అధికారి టీ సీతారామ మూర్తి, కేఆర్ఆర్‌సీ డిప్యూటీ కలెక్టర్ భాస్కర్ రెడ్డి, కొవ్వూరు, రాజమహేంద్రవరం ఆర్డీఓలు రాణి సుస్మిత, నాయక్, డీఆర్‌డీఏ పీడీ మూర్తి, జిల్లా అధికారులు, తహసీల్దారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలసిన గుత్తుల సాయి



**ముమ్మిడివరం (మనసులో మాట) డిసెంబరు 28:** డా. బీ. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా టీడీపీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా నియమితులైన గుత్తులసాయి, గంధం పల్లంరాజు లు అమరావతిలోని సీఎం కార్యాలయం నందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపినట్లు గుత్తుల సాయి తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని నేతలు ముఖ్యమంత్రికి తో అన్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖామంత్రి వాసంశెట్టి సుభాష్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, అమలాపురం మున్సిపల్ మాజీ చైర్మన్ చిక్కాల గణేష్,టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు తాడి నరసింహారావు తదితరులు వున్నారు.

ఫిర్యాదులు పరిష్కారంలో

# అర్జీదారులు సంతృప్తి చెందాలి



**ఏలూరు, డిసెంబరు 29 (మనసులో మాట)..** జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి ప్రజాసమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లాస్థాయి అధికారులతో జిల్లా జాయింట్ కలెక్టరు డా. ఎం. జె.అభిషేక్ గౌడ నిర్వహించారు. జాయింట్ కలెక్టరుతో పాటు జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, కెఆర్ సిసి డిప్యూటీ కలెక్టరు యల్.దేవకిదేవి, డిఆర్డిఏ పీడీ ఆర్. విజయరాజు, ఏలూరు నగరపాలక సంస్థ కమిషనర్ ఏ భాను ప్రతాప్ లు స్వీకరించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టరు అభిషేక్ గౌడ మాట్లాడుతూ పిజిఆర్ యస్ దరఖాస్తుల పరిష్కారంపై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి పెట్టి వారం వారం ప్రత్యేక రివ్యూ చేస్తున్నారని తెలిపారు. పిజిఆర్ఎస్ ఫిర్యాదులను నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించాలన్నారు. మండల స్థాయిలో జరిగే పిజిఆర్ యస్ కార్యక్రమానికి వచ్చే ఫిర్యాదుదారులతో చిరునవ్వుతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కార చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆన్లైన్ ద్వారా వచ్చే ఫిర్యాదులను నమోదు చేసుకుని, విచారించి చక్కని పరిష్కారం చూపాలని అన్నారు. ఫిర్యాదులు పరిష్కారంలో ఫిర్యాదుదారులు సంతృప్తి పడేవిధంగా సమస్యలు పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పనిచేసి మంచి ఫలితాలు తీసుకురావాలని అన్నారు.



## ముక్కోటి ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

**పెద్దాపురం (మనసులో మాట) డిసెంబర్ 29..** సామర్లకోట లోని స్వయంభు మాండవ్య నారాయణస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేపట్టినట్లు ఆలయ ఈవో బిక్కిన వెంకటరాయ చౌదరి, అర్చకులు రఘురామాచార్యులు తెలిపారు. శ్రీలక్ష్మీ సమేత మాండగ్య నారాయణస్వామి ఉత్తర ద్వార దర్శనాలకు తరలివచ్చే భక్తుల కోసం దర్శన, ప్రసాద్ పంపిణీ ఏర్పాట్లు చేసినట్లు ఈవో చౌదరి తెలిపారు. శ్రీ లక్ష్మీ సమేత మాండవ్య నారాయణ స్వామికి విశేష పూజలు అభిషేకాలు నిర్వహిస్తామని, స్వామివారిని అమ్మవార్లను ఉత్తర ద్వారం ద్వారా దర్శించి ముక్కోటి ఏకాదశి పుణ్య ఫలాలను భక్తులు పొందాలని అర్చకులు రఘురామాచార్యులు కోరారు.

## ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికే ప్రథమ ప్రాధాన్యత జిల్లా ఎస్పీ రాహుల్ మీనా



**అమలాపురం (మనసులో మాట) డిసెంబర్ 29:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాహుల్ మీనా పాల్గొని బాధితుల నుండి వినతులను స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎస్పీ స్వయంగా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను విచారించి చట్టపరంగా వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ పేర్కొన్నారు ఈ ప్రజా పరిష్కార వేదికలో 25 ఫిర్యాదులు అందాయని ఆయన తెలిపారు. ఫిర్యాదుదారుల సమస్యల విని తక్షణమే స్పందించి సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఆయా సమస్యలపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని ఆదేశించారు. ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా, నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పీజీఆర్ఎస్ అర్జీలపై నిర్లక్ష్యం వహించే వారిపై మరియు బాధితులను ఇబ్బందులకు గురిచేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్పీ హెచ్చరించారు. పోలీస్ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగేలా, పారదర్శకంగా సేవలు అందించడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది మరియు ఫిర్యాదుదారులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు టీవీసీ ట్రస్టు తరపున సాయం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 29:** ఆపదలో ఆదుకోవడాన్ని మించిన ఆత్మ సంతృప్తి మరొకటి లేదని టీవీసీ ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్ తాడాల విష్ణు చక్రవర్తి అన్నారు. రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం కడియం మండలం దోసలమ్మ కాలనీలో ఆదివారం సంభవించిన అగ్ని ప్రమాదంలో యాల్లంశెట్టి సముద్రుడు, లక్ష్మి లకు చెందిన ఇల్లు పూర్తిగా కాలిపోయి కట్టుబట్టలతో మిగిలారు. విషయం తెలుసుకున్న టీవీసీ ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్ తాడాల విష్ణు చక్రవర్తి సోమవారం ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. బాధితులకు 25 కేజీల బియ్యం, దుప్పట్లు, కొత్త బట్టలు, పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో తాడాల కృష్ణ కుమార్, కొత్తపల్లి శివాజీ, సాపిరెడ్డి కామేష్, చిరుకూరి రామకృష్ణ, గణేశుల చక్రవర్తి, మార్గాని బలరాం, తూపాటి వరాలు, తూపాటి దుర్గాజీ, గాడి శ్రీను, బత్తుల రవి, బత్తిన శ్రీధర్, చలపరెడ్డి మహేష్, వజ్రపు రామరాజు, కరణం లోవరాజు, పచ్చిపులుసు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యం దిశగా పాత్రికేయ జేఏసీ అడుగులు

- ▶▶ కలెక్టర్, ఎస్పీ, జేసీలను కలిసి 'ప్రెస్ క్లబ్' సమస్య వివరించిన ఉద్యమ పాత్రికేయులు
- ▶▶ ఎమ్మెల్యే వాసు తదితర ప్రజాప్రతినిధుల మద్దతు కోరిన జేఏసీ
- ▶▶ ఉద్యమ ఉధృతి దిశగా కార్యాచరణ
- ▶▶ రిలే నిరాహార దీక్షకు సన్నద్ధమవుతున్న పాత్రికేయులు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 29:** రాజమహేంద్రవరం వర్కింగ్ జర్నలిస్టుల జేఏసీ ఆధ్వర్యంలో చేపడుతున్న ఉద్యమం ఉధృత రూపం దాల్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. సోమవారం జిల్లా ఎస్పీ డీ నరసింహ కిశోర్ ను కలిసి తమ ఆందోళనకు సహకరించాలని కోరడాన్ని చూస్తుంటే జేఏసీ ఉద్యమ కార్యాచరణకు పక్కా ప్రణాళిక రూపొందించుకున్నట్లు నిర్ధారణ అవుతోంది. ఇప్పటి వరకూ జేఏసీ సమావేశాలు, చర్చలు అంతా శాంతియుతంగానే జరిగాయి. అయితే వర్కింగ్ జర్నలిస్టుల జేఏసీని రెచ్చగొట్టే విధంగా ప్రత్యర్థులు కొందరు పనిగట్టుకుని విమర్శలు చేయడంతో జేఏసీ ఉద్యమ ఉధృతికి శ్రీకారం చుట్టినట్లే సోమవారం నాటి పరిస్థితులు కనిపించాయి. ఉద్యమ జర్నలిస్టులు దొంగలు, దోపిడీదారులు, బ్లాక్ మెయిలర్స్ గా చిత్రీకరిస్తూ విష ప్రచారానికి దిగడంతో..జేఏసీ ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగానే జిల్లా ఎస్పీని కలిసి సహకారాన్ని కోరటం, అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని తెలుస్తోంది. ఇప్పటికే వర్కింగ్ జర్నలిస్టుల జేఏసీ బృందం.. అధికార అనధికార ప్రముఖులు, సీనియర్ పాత్రికేయులను, పలువురు న్యాయవాదులను కలిసి మద్దతు కోరింది. ఇక ఉద్యమం చివరి అంకానికి సమాయత్తమవుతోంది. చావో రేవో తేల్చుకోవడానికి సన్నద్ధమవుతోంది. జేఏసీ డిమాండ్లలో ప్రధానంగా..ప్రెస్ క్లబ్ సీజ్ చేయాలని, ప్రత్యేక అధికారిని నియమించి సభ్యత్వ పునరుద్ధరణ, కొత్త సభ్యత్వాల నమోదు ప్రక్రియ ప్రారంభించాలని..ఏటా ఎన్నికలు నిర్వహించాలే చర్యలు తీసుకోవాలని..వీటితో పాటుగా గత ఏడేళ్ళుగా ప్రెస్ క్లబ్ లో జరిగిన ఆర్థిక లావాదేవీల (ఆడిట్)పై దర్యాప్తు చేయాలని జేఏసీ డిమాండు చేస్తోంది. ఇవే డిమాండ్లతో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఎస్పీ.. అలాగే సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, మాజీ ప్రజాప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు, వివిధ రంగాలలో ప్రముఖులు, న్యాయవాదులను కలిసి వివరించి మద్దతు కోరింది. జిల్లా అధికార, అనధికార ప్రముఖుల నుంచి సంపూర్ణ మద్దతు లభించిందని జేఏసీ ప్రతినిధులు తెలిపారు. రాజమండ్రి ప్రెస్ క్లబ్ కేంద్రంగా చేసుకుని పలువురు సాగిస్తున్న దందాలు, మాఫియాలతో చేతులు కలిపి కొనసాగిస్తున్న అక్రమార్జనలకు తెరపడాలనేదే మా లక్ష్యమని చెబుతున్నారు. ఇప్పుడున్న ప్రెస్ క్లబ్ ప్రభుత్వ నిధులతో కమ్యూనిటీ హాల్ గా నిర్మించి ప్రెస్ క్లబ్ కార్యకలాపాలకు ఇచ్చారు. అయితే ప్రస్తుతం ఈ ప్రెస్ క్లబ్ జర్నలిస్టులందరికీ కాదు.. కొందరికే ప్రవేశం అన్నట్టుగా వ్యవహరిస్తుండటాన్ని జేఏసీ నిరసిస్తోంది. ఆరేడేళ్ళ కిందట బలాన్ని కూడగొట్టి ఎన్నికలలో విజయం సాధించేందుకు నిబంధనలకు విరుద్ధంగా 240 మందిని సమీకరించి..అటు తరువాత 90 మందే జర్నలిస్టులని, మిగిలిన వారు జర్నలిస్టులు కాదన్నట్టు ప్రచారం చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 2009 ప్రెస్ క్లబ్ స్థాపించే సమయంలో సీనియర్ జర్నలిస్టులు ఎంతో ముందు చూపుతో రూపొందించిన బైలాలోని నిబంధనలన్నీ తుంగలోకి తొక్కి..నేనే రాజు నేనే మంత్రిగా వ్యవహరించడాన్ని జేఏసీ తప్పుపడుతోంది. ఇన్నాళ్ళుగా లేని వర్గ విభేదాలకు ఆజ్యం పోసి కొంతమంది తమ పబ్బం గడుపుకోవడం దారుణమని అంటున్నారు. ఏటా ఎన్నికలు నిర్వహించకుండా ఆరేడేళ్ళ పాటు కుర్చీలకు అతుక్కుపోయి పెత్తనం సాగించడమేమిటని ప్రశ్నిస్తున్నారు. నిబంధనల మేరకు రాజ్యాధికారం లేకుండా అధికారం చెలాయించడమంటే 'మోసం' కిందకే వస్తుందని, పదవీ కాలం ముగిసినా కుర్చీ దిగకపోవడం అందర్నీ మోసం చేయడమేనని జేఏసీ అంటోంది. ప్రెస్ క్లబ్ పేరుతో, క్లబ్ ప్రతినిధులమని చెబుతూ దందాలకు పాల్పడుతున్న వైనాన్ని, కొన్ని సమావేశాలు కార్యక్రమాలకు ఈవెంట్ మేనేజర్లుగా కూడా అవతారం ఎత్తి గుత్తంగా బేరాలు పెట్టుకున్న తీరును కలెక్టర్, జేసీ, ఎస్పీలకు జేఏసీ ప్రతినిధులు వివరించారు.

**రిలే నిరాహార దీక్షలతో...**

గత రెండు మూడు వారాలుగా ఉద్యమ పాత్రికేయులు దఫ దఫాలుగా సమావేశాలు, ప్రముఖులతో భేటీ అనంతరం ఇక 'రిలే నిరాహార దీక్షలు' చేయాలనే నిర్ణయానికి జేఏసీ వచ్చింది. ప్రస్తుతం ఉద్యమ పాత్రికేయుల తరపున 40 మందికి పైనే ఉన్నారు. ఇక ప్రెస్ క్లబ్ జాబితాలో అసలు జర్నలిస్టులు 90 మంది ఉన్నట్టు చూపిస్తున్నారు. ఈ జాబితాలో చాలామంది జర్నలిస్టులు కాని వారు ఉన్నారనేది జేఏసీ వాదన. మొత్తం ప్రెస్ క్లబ్ సభ్యత్వాలైతే 240 మంది. క్లబ్ నుంచి 150 మంది పేర్లను తొలగించారు. వీరంతా ప్రత్యక్షంగాను పరోక్షంగాను ఉద్యమ పాత్రికేయులకు మద్దతిస్తున్నారు. తమకు వర్గ విభేదాలు లేవని, తమతో కలిసి నడచివచ్చే ప్రతీ ఒక్కరూ 'రాజమండ్రి ప్రెస్ క్లబ్' ప్రక్షాళన కోసమేనని భావిస్తామని జేఏసీ చెబుతోంది. గతమెంతో ఘన కీర్తిని సంపాదించుకున్న 'రాజమండ్రి ప్రెస్ క్లబ్' ప్రస్తుతం అపవాదులను మూటగట్టుకుంటోంది. అన్నదమ్ముల్లా ఎంతో అన్యోన్యంగా ఉండే పాత్రికేయ సోదరులను తమ అవసరాలకు వర్గాలుగా చీల్చి కొందరు పబ్బం గడుపుకోవడాన్ని నగరంలోని మెజార్టీ పాత్రికేయులు నిరసిస్తున్నారు. గత పది సంవత్సరాలుగా ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ల ద్వారా అద్దెలు ద్వారా, ఇతర డొనేషన్స్ ద్వారా సమకూరిన నిధులకు నేటికి సరైన సమాధానం లేదని, జర్నలిస్టుల సంక్షేమం, భద్రతకు సంబంధించిన నిధులు పూర్తి స్థాయిలో దుర్వినియోగం అవుతున్నాయనేది పాత్రికేయ జేఏసీ ఆరోపణ. జమా, ఖర్చులకు సంబంధించి ఏ విధమైన అకౌంట్స్ చూపటం లేదని, ప్రశ్నిస్తున్న సహచర జర్నలిస్టులను వేధింపులకు గురిచేస్తున్నారని, ప్రెస్ క్లబ్ లో సభ్యత్వం రద్దు చేస్తున్నారని, జర్నలిస్టుల పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఏళ్ల తరబడి జర్నలిజంలోనే బ్రతుకుతున్న వారి సభ్యత్వాలను అకారణంగా తొలగిస్తున్నారని, ప్రెస్ క్లబ్ లో జరిగే ప్రెస్ మీట్లలో అనవసరమైన వాగ్వివాదాలకు దిగుతూ తోటి జర్నలిస్టులను మానసిక వేదనకు గురించేస్తున్నారని కలెక్టర్, ఎస్పీలకు ఇచ్చిన ఫిర్యాదులో జేఏసీ పేర్కొంది. అక్రమ కేసులు బనాయిస్తామని బెదిరిస్తున్నారని, ప్రత్యేక దర్యాప్తు ద్వారా తగు చర్యలకు ఆదేశించి వర్కింగ్ జర్నలిస్టులు కోరిన విధంగా ఎన్నికలు నిర్వహించి, అర్హత గల అందరి జర్నలిస్టులకు సభ్యత్వం కల్పించాలని, నిధులు దుర్వినియోగంపై విచారణ జరిపి సంబంధిత శాఖకు చట్ట పరమైన చర్యలకు ఆదేశించాలని ఆ వినతి పత్రంలో కోరారు.

**ఎస్పీని కలిసిన జేఏసీ బృందం..**

కాగా సోమవారం పాత్రికేయ జేఏసీ బృందం ఎస్పీ డీ నరసింహ కిశోర్ ను కలిసింది. రాజమండ్రి ప్రెస్ క్లబ్ ను అడ్డుపెట్టుకుని కొందరు వ్యవహరిస్తున్న దుందుడుకు చర్యలను, అవినీతి అక్రమాలను ఎస్పీకి వివరించారు. ఉద్యమంలో భాగంగా తాము శాంతియుతంగా చేపట్టబోయే ఆందోళనా కార్యక్రమాలకు శాఖాపరంగా సహకరించాలని ఎస్పీని కోరారు. ఎన్నికల నిర్వహణకు పోలీసుల సహకారాన్ని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎస్పీ జేఏసీ బృందానికి పలు సూచనలు, సలహాలూ ఇచ్చారు. ఇంత జరుగుతున్నప్పుడు యూనియన్ దృష్టికి తీసుకువెళ్ళి సమస్య పరిష్కారానికి కృషి చేయవచ్చు కదా అని ప్రశ్నించారు. ఈ సమస్య నగరంలో పాత్రికేయుల మధ్య నెలకొన్న సమస్య అని, యూనియన్లు పరిష్కరించేది కాదని జేఏసీ నేతలు ఎస్పీకి వివరించారు. ప్రెస్ క్లబ్ బైలా ప్రకారం ఏటా ఎన్నికలు నిర్వహించాలని, గత ఆరేడేళ్ళుగా ఎన్నికలు జరపకుండా ఏదో ఒక నెపం చూపుతున్నారని చెప్పారు. అధికారులపై రాజకీయ నేతలతో వత్తిడి తీసుకొచ్చి విచారణ ముందుకు జరగకుండా, ఎన్నికలు జరగకుండా ఇప్పటి వరకూ కాలయాపన చేశారని ఎస్పీకి వివరించారు. తమ కార్యాచరణలో భాగంగా త్వరలో పెద్ద ఎత్తున చేపట్టబోయే ఆందోళనలకు తమకు శాఖాపరంగా సహకరించాల్సిందిగా ఎస్పీకి జేఏసీ బృందం కోరింది. అందుకు ఎస్పీ డీ నరసింహ కిశోర్ సానుకూలంగా స్పందించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మీ ఆందోళన వ్యక్తం చేసుకోవచ్చునని, అందుకు తమ పూర్తి సహకారం అందిస్తామని ఎస్పీ నరసింహ కిశోర్ హామీ ఇచ్చారు.

### వాజ్ పేయి లేదా పొట్టి శ్రీరాములు

# పోలవరానికి ఎవరి పేరు..?



**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 29..** ఆంధ్రప్రదేశ్ జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టుకు పొట్టి శ్రీరాములు పేరు పెట్టాలని జనసేన డిమాండ్ చేస్తోంది. ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొద్ది రోజుల కిందట ఈ వ్యాఖ్యలు చేశారు. తాజాగా ఆయన సోదరుడు నాగబాబు కూడా ఇవే వ్యాఖ్యలు చేశారు. ఆంధ్ర రాష్ట్రం కోసం తన ప్రాణాలనే అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములుకు తగిన గుర్తింపు లభించలేదని పవన్ అభిప్రాయపడ్డారు. కేవలం జిల్లాకు లేదా చిన్న చిన్న సంస్థలకు ఆయన పేరు పెట్టడం కాకుండా రాష్ట్రానికి వెన్నెముక వంటి పోలవరం ప్రాజెక్టుకు ఆయన పేరు పెడితే ఆ మహనీయుడి కీర్తి చిరస్థాయిగా నిలిచి పోతుందని పవన్ కళ్యాణ్ భావిస్తున్నారు. నాగబాబు కూడా అదే చెబుతున్నారు. ఆర్యవైశ్యులు పార్టీలో చేరే కార్యక్రమంలో ఆయనీ వ్యాఖ్యలు చేశారు.

**పోలవరం ప్రాజెక్టుకు వైఎస్ఆర్ పేరు పెట్టిన జగన్**

పోలవరం ప్రాజెక్టుకు వై.ఎస్. రాజశేఖర రెడ్డి పేరు పెట్టాలని జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం గతంలో నిర్ణయం తీసుకుంది. దీనికి 2019 సంవత్సరంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోలవరం ప్రాజెక్టుకు వైఎస్సార్ పోలవరం ప్రాజెక్ట్ అని పేరు మారుస్తూ రాష్ట్ర మంత్రిమండలి తీర్మానం చేసింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో కూడా జారీ చేసింది. కానీ ఎవరూ ఆ పేరుతో పిలవడం లేదు. అంతకుముందు కాంగ్రెస్ హయాంలో దీనికి ఇందిరా సాగర్ అని పేరు ఉండేది. వైఎస్సార్ హయాంలో కూడా అదే పేరు కొనసాగింది. కానీ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక ఇందిరా గాంధీ పేరు స్థానంలో తన తండ్రి పేరును చేర్చారు. జగన్ ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ ద్వారా పేరు మార్చినప్పటికీ కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ రికార్డులలో ఇది ఇప్పటికీ పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ గానే ఉంది.

**వాజపేయి పేరుపై గతంలో టీడీపీ సానుకూలత**

పోలవరం ప్రాజెక్టుకు వాజ్ పేయి పేరు పెట్టాలనే ప్రతిపాదన ప్రధానంగా బీజేపీ నాయకుల నుండి అలాగే కొంతమంది మేధావుల నుండి వచ్చింది. దేశంలో నదుల అనుసంధానానికి బీజం వేసింది వాజ్ పేయి. పోలవరం ప్రాజెక్టు ద్వారానే కృష్ణా-గోదావరి నదుల అనుసంధానం సాధ్యమైంది. కాబట్టి నదుల అనుసంధాన పితామహుడిగా ఆయన పేరు పెట్టడం సముచితమని బీజేపీ నేతలు వాదించారు. విభజన చట్టంలో పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించి దానికి పూర్తి నిధులు అందించే బాధ్యతను కేంద్రం తీసుకోవడంలో బీజేపీ కీలక పాత్ర పోషించింది. 2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టుకు ఎన్టీఆర్ సాగర్ అని పేరు పెట్టాలని ప్రాథమికంగా భావించారు. వాజ్ పేయి మరణించిన సమయంలో ఆయనకు నివాళిగా రాష్ట్రంలోని ఏదైనా ఒక భారీ ప్రాజెక్టుకు ఆయన పేరు పెట్టాలనే చర్చ టీడీపీలో జరిగింది. అప్పట్లో బీజేపీతో మిత్రపక్షంగా ఉన్నందున పోలవరానికి వాజ్ పేయి పేరు పెట్టే ప్రతిపాదన వస్తే టీడీపీ వ్యతిరేకించే అవకాశం లేదు. వివాదాలు లేకుండా పోలవరం ప్రాజెక్టు గానే పిలవాలని నిర్ణయించి అప్పటి వరకు ఉన్న ఇందిరా సాగర్ పేరును తొలగిస్తూ 2015లో జీవో ఇచ్చారు.

**పొట్టి శ్రీరాములు పేరును ప్రతిపాదిస్తున్న జనసేన**

అయితే ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో పవన్ కల్యాణ్ పొట్టి శ్రీరాములు పేరును ప్రతిపాదించడంతో వాజ్ పేయి లేదా ఎన్టీఆర్ పేర్లు రేసులో వెనుకడినట్లేనని అనుకోవచ్చు. బీజేపీ ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నప్పటికీ ఒకవేళ పొట్టి శ్రీరాములు పేరుపై ఏకాభిప్రాయం కుదిరితే వాజ్ పేయి పేరు కోసం పట్టుబట్టే అవకాశం తక్కువగా ఉండవచ్చు. బీజేపీ వాజ్ పేయి పేరు పెట్టాల్సిందేనని పై స్థాయిలో ఒత్తిడి చేస్తే అదే పేరు ఉంటుంది. ఎందుకంటే నిధులన్నీ కేంద్రానివే. లేకపోతే పవన్ కల్యాణ్ అభిప్రాయం మేరకు పొట్టి శ్రీరాములు పేరు ఖరారు చేసే అవకాశం ఉంది. పోలవరానికి ఎవరి పేరు పెట్టాలనేది కేవలం గుర్తింపు సమస్య మాత్రమే కాదు అది రాబోయే రోజుల్లో ఆయా పార్టీల సిద్ధాంతాలకు ప్రాంతీయ సెంటిమెంట్లకు ప్రతీకగా మారనుంది.

## రైల్వే ప్రయాణికులకు సామర్లకోటలో విశ్రాంతి... ఆపై తరలింపు



**పెద్దాపురం (మనసులో మాట) డిసెంబర్ 30..** అనకాపల్లి జిల్లా ఎలమంచిలి రైల్వే స్టేషన్ లో ప్రమాదానికి గురైన టాటానగర్ ఎక్స్ప్రెస్ ప్రయాణికులను ఆర్టీసీ బస్సుల్లో సామర్లకోట రైల్వే స్టేషన్ కు తీసుకువచ్చి వారికి కొద్దిసేపు విశ్రాంతి కల్పించారు. అనంతరం ఆయా ప్రయాణికులను మళ్లీ యధావిధిగా టాటా నగర్ ఎక్స్ప్రెస్ కు ప్రత్యేక బోగీలను ఏర్పాటు చేసి గమ్యస్థానాలకు తరలించారు. ఆదివారం రాత్రి ఎలమంచిలి రైల్వే స్టేషన్ వద్ద టాటా నగర్ ఎర్నాకులం ఎక్స్ప్రెస్ ప్రమాదానికి గురికాగా బి 1, ఎం 2 భోగిల్లోని ప్రయాణికులను ఆర్టీసీ బస్సుల్లో సామర్లకోటకు తీసుకువచ్చారు. రైల్వే స్టేషన్ సూపర్డెంట్ రమేష్ ఆధ్వర్యంలో ఆయా ప్రయాణికులకు కొద్దిసేపు విశ్రాంతి కల్పించారు. ఇంతలో విజయవాడ నుండి ప్రత్యేక బోగీలు తరలి వచ్చాయి. ఎలమంచిలి నుండి టాటానగర్ ఎక్స్ప్రెస్ సామర్లకోటకు చేరుకున్న తరువాత ప్రత్యేక భోగిల్లో సామర్లకోటలో ఉన్న ప్రయాణికులను ఆయా ప్రయాణికుల గమ్యస్థానాలకు తరలించారు. సామర్లకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ భగవాన్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గరగారావు, రైల్వే అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

### కన్నుల పండుగగా త్యాగరాజ

# ఆరాధనోత్సవం

- 500 మంది కళాకారులతో పంచరత్న సేవ
- వేడుకగా సాగిన సరస్వతి గాన సభ 122 వ సంతాల మహోజ్వల ప్రస్థానం
- ఆకట్టుకున్న చాగంటి వారి ప్రవచనం.



**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 29..** అంతర్జాతీయ స్థాయి సంగీత నృత్య నాటక ఆనందభారతి ప్రాంగణం పులకించి పోయింది. దాదాపు 500 మందికి పైగా కళాకారులు ఒకే వేదికపై నుంచి చేసిన అద్భుత ప్రదర్శన ఆహూతులను కట్టిపడేసింది. సంగీత నృత్య నాటక రంగంలో విశిష్ట సేవలందిస్తున్న సరస్వతీ గానసభ 122 వసంతాల మహోజ్వల ప్రస్థానాన్ని పురస్కరించుకొని త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాన్ని అత్యంత భక్తిప్రపత్తులతో వేడుకగా ఆదివారం సాయంత్రం నిర్వహించారు. ఇందుకు ఆనందభారతి గ్రౌండ్స్ వేదికైంది. ఆంధ్ర తెలంగాణ, కర్ణాటక సహా వివిధ రాష్ట్రాల నుంచి 500 మందికి పైగా లబ్ద ప్రతిష్టులైన కళాకారుల ప్రదర్శన ఆద్యంతం ఆకట్టుకుంది. గాత్రం వయోలిన్ వీణ వేణునాదం మాండొలిన్ మృదంగం ఘటం కంజీర మోర్సింగ్ వంటి వాయిద్యాలతో త్యాగరాజ పంచరత్న సేవను అత్యంత వేడుకగా నిర్వహించారు. ప్రఖ్యాత మృదంగ విద్వాంసుడు పద్మశ్రీ డాక్టర్ ఎల్లా వెంకటేశ్వరరావు శిష్య బృందం చేసిన కచేరి ఆహుతులను కట్టిపడేసింది. పద్మశ్రీ ఎల్లా బృందం వెంకటేశ్వరరావు బృందం చేసిన మృదంగం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుగుంది. చక్రవర్తి బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు త్యాగరాజ ఆరోధనోత్సవానికి విచ్చేసి త్యాగరాజ స్వామిపై చేసిన ప్రవచనం విశేషంగా చూపరులను ఆకట్టుకుంది. కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు తోపాటు కాకినాడ నగరానికి చెందిన అనేకమంది ప్రముఖులు ఈ కార్యక్రమానికి విచ్చేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమం ఆద్యంతం కన్నుల పండుగ కొనసాగింది. రాష్ట్రంలోనే తొలిసారిగా వివిధ ప్రాంతాల నుంచి ఒకే వేదికపై 500 మంది ఇటువంటి అద్భుత ప్రదర్శననివ్వడం తొలిసారి అని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన కళాకారులంతా సాంప్రదాయ దుస్తులతో హాజరై ఆకట్టుకున్నారు. సరస్వతి గానసభ జీవితకాల చైర్మన్ కొమ్మిరెడ్డి శ్రీరామ నరసింగరావు గౌరవాధ్యక్షులు పెద్దాడ సూర్య కుమారి అధ్యక్షులు డాక్టర్ ముళ్లపూడి నాగేశ్వరరావు ఉపాధ్యక్షుడు లక్కరాజు సత్యనారాయన్ కార్యదర్శి పేపకాయల రామకృష్ణ సహాయ కార్యదర్శి చెరుకువాడ సత్యనారాయణ వంటి ప్రముఖులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. డాక్టర్ ఐవీ రావు, ఎస్సీఎస్ మురళితో పాటు అనేకమంది నగర ప్రముఖులు ఈ కార్యక్రమాన్ని తిలకించారు. కాకినాడ పరిసర ప్రాంతాలకు చెందిన సంగీత ప్రియులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని వీక్షించారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## రంపచోడవరం ఎమ్మెల్యేకూ అనంతబాబు బెదిరింపులు !

### మళ్ళీ తెర మీదకి అనంతబాబు....

**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 29..** అల్లూరి జిల్లా రంపచోడవరం నియోజకవర్గ టి డి పి ఎమ్మెల్యే అయిన మిరియాల శిరీష దేవి పై కూడా అనంత బాబు కక్ష సాధింపు చర్యల్లో భాగంగా ఆమెపై కూడా హత్య చేయడానికి వెనుకాడను అన్నట్టుగా ఒక వీడియో ఏజెన్సీ ప్రాంతమంతా వైరల్ అవ్వడాన్ని ఎమ్మెల్యే శిరీష తీవ్రంగా స్పందించారు.గిరిజనుల్ని బెదిరించి ఇంత కాలం రాజకీయాలు చేసిన వైసీపీ ఎమ్మెల్సీ అనంత బాబు ఇప్పుడు అంతా తన చేతుల్లో నుంచి జారి పోతూండటంతో గెలిచిన టీడీపీ ఎమ్మెల్యేను బెదిరించడానికి ఏ మాత్రం వెనుకాడటం లేదు. కనుసైగ చేస్తే ఆమె చంపేస్తారన్నట్లుగా ఆయన చేస్తున్న బెదిరింపుల వీడియో వైరల్ అవుతోంది. ఈ బెదిరింపుల పై మహిళా ఎమ్మెల్యే శిరిషాదేవి కూడా స్పందించారు.నేనేమైనా గాలిలో కొట్టుకుపోయే దూదినా అంటూ మీ కనుసైగలకు భయపడటానికి నేను సిద్ధంగా లేనని అవినీతి అక్రమాలన్నీ బయట పెడతానని స్పష్టం చేశారు.

గతంలో తన కారు డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని చంపి మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసిన చరిత్ర కలిగిన అనంతబాబు దేనని ఆమె ఈ సందర్భంగా ఎద్దేవా చేశారు. అటువంటి నేరచరిత్ర ఉన్న వ్యక్తి ఇప్పుడు ఒక ఎమ్మెల్యే ప్రజల చేత ఎన్నుకోబడి అధికారి పార్టీ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న తనపైనే పై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఏమిటని ఆమె విమర్శించారు . కుందేళ్ళ తాటేకు చప్పుళ్ళకు తాను ఏమి భయపడదంటూ వ్యాఖ్యానించారు. ఏజెన్సీ ప్రాంతంలో అనంతబాబు అరాచకాలు పెరిగి పోతున్నాయని అధికారులు కూడా దీనిపై దృష్టి సారించాల్సి ఉందన్నారు.తాను సామాన్య అంగన్వాడీ కార్యకర్తగా ప్రస్థానాన్ని ప్రారంభించి ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని శిరీషా దేవి గుర్తు చేశారు. ప్రజల కోసం పనిచేసే తనను ఇలాంటి బెదిరింపులు ఏమీ చేయలేవని చట్టం తన పని తాను చేసుకు పోతుందన్నారు. ఏజెన్సీలో వైసీపీ నాయకుల దౌర్జన్యాలకు కాలం చెల్లిందని కార్యకర్తలకు తాము అండగా ఉంటామని ఆమె స్పష్టం చేశారు. అనంతబాబు డోర్ డెలివరీ కేసులో పునర్విచారణ చేయడానికి సిట్ ను నియమిచారు కానీ ఆ సిట్ ఆయన మాత్రం మళ్లీ బెదిరింపులకు దిగుతున్నారు.

## నేడు విద్యుత్ సరఫరా కి అంతరాయం

**ముమ్మిడివరం(మనసులో మాట) డిసెంబరు 29:** మంగళవారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలో ఆర్.డి. ఎస్.ఎస్ పనులు నిమిత్తం 11 కేవీ ముమ్మిడివరం ఫీడర్ ను రెండు ఫీడర్లు చెయ్యటానికి కొత్త పోల్స్,లైన్ వేయటానికి విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రాంబాబు తెలిపారు. విద్యుత్ సరఫరా నిలిపివేయు ప్రాంతాలు ముమ్మిడివరం, కొత్తలంక, కర్రివానిరేవు, గాడిలంక, అన్నంపల్లి, చింతపల్లి లంక, చిన్న కొత్తలంక, గేదెలంక, కోమనపల్లి, వరగల్లంక వడ్డిగూడెం, గోదాసీవారిపాలెం, కావున విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గ్రహించి డిపార్ట్మెంట్ కి సహకరించవలసినదిగా కోరారు


## ఇన్సూరెన్స్ చెక్ అందజేత



**ముమ్మిడివరం(మనసులో మాట) డిసెంబరు 29:** రోడ్డు ప్రమాదంలో మరణించిన వ్యక్తికి ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం కింద మంజూరైన రెండు లక్షల చెక్కును సోమవారం భీమా దారుని కుటుంబానికి అందజేశారు. లంకాఫ్ ఠాణేలంక గ్రామానికి చెందిన కొప్పిశెట్టి గంగరాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఆయనకి ముమ్మిడివరం ఎస్బిఐ మెయిన్ బ్రాంచ్ లో అకౌంట్ కలదు. అతను ఆ అకౌంటు నుండి పిఎంఎస్బివై ఇన్సూరెన్స్ చేసి ఉండడం తో ఆ కుటుంబానికి మంజూరైన రూ2 లక్షల చెక్కును సోమవారం బ్రాంచ్ మేనేజర్ వై. ఎల్. శ్రీధర్, అకౌంటెంట్ శేషగిరిరావు లు గంగరాజు భార్య రాజేశ్వరి కి అందజేశారు.

# ‘రప్పా రప్పా’.. అనే సంస్కృతి వైసిపికే చెల్లింది

- పిల్లలచేత కత్తులు పట్టిస్తారా .. మరి మీ ఇంట్లో పిల్లల చేత కూడా ఇలానే పట్టిస్తారా
- ప్రజలు బుద్ధి చెప్పినా తీరు మార్చుకోకపోతే ఎలా?
- నగరంలో పారదర్శకంగా పనులు - రూ. 7కోట్లు సీఎస్సార్ నిధులు తెచ్చి ఖర్చు చేస్తున్నాం
- మరి వైసీపీ హయాంలో సీఎస్సార్ నిధులు ఎవరి జేబుల్లోకి చేరాయి?
- సీఎం రిలీఫ్ ఫండ్ కింద 341 మందికి రూ.3.28 కోట్ల సాయం
- ఇంకా 74 దరఖాస్తులకు రూ.3 కోట్లు రావాలి - వైసీపీ హయాంలో ఒక్కరికైనా సీఎం రిలీఫ్ ఫండ్ ఎందుకు తేలేదు
- చట్టాన్ని ఉల్లగిస్తే చూస్తూ ఊరుకోను - మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు






**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 29:** ఇటీవల జగన్ పుట్టిన రోజు వేడుకల్లో జరిగిన పైశాచికత్వం చూసి షాక్ అయ్యానని, రాజకీయాలంటే ఏంటో తెలియని చిన్న పిల్లల చేత కత్తులు పట్టించి, నడిరోడ్డుపై మేకపోతులను బలిస్తూ, రక్తం చల్లుతూ ‘రప్పా రప్పా’ అంటూ తిరగడం ఏంటని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ప్రశ్నించారు. ఇది వారి విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. వారి ఇంట్లో పిల్లల చేత కూడా ఇలాగే కత్తులు పట్టిస్తారా అని ఆయన ప్రశ్నించారు. స్థానిక ఆర్యాపురం టింబర్ మర్చంట్ అసోసియేషన్ హాల్లో సోమవారం ఉదయం ఎమ్మెల్యే వాసు మీడియా సమావేశంలో మాట్లాడుతూ జగన్ తన పిల్లలను లండన్ ఇతర దేశాల్లో చదివిస్తున్నారని, వారి పిల్లలు బాగుండాలి, మిగిలిన వారి పిల్లలు కేసుల్లో ఇరుక్కుని జైళ్ల చుట్టూ తిరగాలనే రీతిలో జగన్ వ్యవహారం ఉందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ 18 నెలల్లో పారదర్శకంగా పాలన అందిస్తూ, ప్రజలు కోరుకున్న విధంగా ప్రజలకు ఉపయోగపడే పనులు చేస్తున్నామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. గత వైసీపీ హయాంలో అభివృద్ధిని గాలికి వదిలేసి ప్రజల సమస్యలను ఏ మాత్రం పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. గడచిన 18నెలల్లో ఇప్పటి వరకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద 341 మందికి రూ.3.28 కోట్ల సాయం అందించామని, రాజమండ్రి చరిత్రలోనే ఇది ఒక రికార్డు అని అన్నారు. ఇది మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి పారదర్శకతకు నిదర్శనమన్నారు. గతంలో సీఎం ఆర్ఎఫ్ చెక్కు కోసం ఏళ్ల తరబడి ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేది. కానీ ఈ రోజు అలాంటిదేమీ లేదన్నారు. గత వైసీపీ హయాంలో ఒక్కటంటే ఒక్క చెక్కు ఇచ్చిన దాఖలాలు లేవని ఆయన విమర్శించారు. ఈ రోజు మరో 49 చెక్కులు, 5 ఎల్ఓసీ ల ద్వారా రూ. 34.7 లక్షల సాయాన్ని అందించామని ఎమ్మెల్యే వాసు చెప్పారు. ఇంకా 74 దరఖాస్తులకు రూ3.12 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వారికి కూడా త్వరలో సాయం అందేలా చూస్తానని పేద కుటుంబాలకు భరోసా ఇస్తున్నట్లు ప్రకటించారు. ఇక కూటమి అధికారంలోకి వచ్చాక ఒక్క సిటీలోనే మొత్తం రూ.7 కోట్ల 39 లక్షల సీస్సార్ నిధులతో రాజమండ్రి రూపురేఖలు మారుస్తున్నామని ఆయన చెప్పారు. గత ఐదేళ్లలో పేపర్ మిల్లు, ఓఎన్జీసీ, గైల్ వంటి సంస్థలున్నాయి కదా మరి సీఎస్సార్ నిధులు ఎక్కడికి దారి మళ్లించారు, ఎవరి జేబుల్లోకి వెళ్లాయని ఎమ్మెల్యే వాసు ప్రశ్నించారు. ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. సీఎంఆర్ఎఫ్ విషయంలో పేర్ని నాని చేసిన వ్యాఖ్యలకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఘాటుగా స్పందించారు. వివరాలు తెలుసుకుని మాట్లాడాలని సమాధానం ఇచ్చారు. తాము తెచ్చిన ప్రతి రూపాయికి లెక్క ఉందని ఎమ్మెల్యే వాసు అన్నారు. ఎవరైనా వెళ్లి వెరిఫై చేసుకోవచ్చన్నారు. అలాగే హైదరాబాద్ లోని నా మిత్రుల సహకారంతో కూడా అభివృద్ధి పనులు తీసుకువస్తున్నానని ఆయన చెప్పారు. అనంతరం అర్హులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. కొత్త సంవత్సరం రాబోతోందని, వేడుకలు సంతోషంగా జరుపుకోవచ్చు గానీ, నిబంధనలు పాటించాలని ఎమ్మెల్యే వాసు సూచించారు. ఈ నెల 31వ తేదీ రాత్రి నగరంలో కట్టుదిట్టమైన భద్రత ఉంటుందని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు చాలా తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. మీ తల్లిదండ్రులు మీపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు, వారిని బాధపెట్టకండి, నిబంధనలు పాటించండి అని ఎమ్మెల్యే వాసు సూచించారు. మీడియా సమావేశంలో కూటమి నాయకులు మజ్జి రాంబాబు, కాశీ నవీన్ కుమార్, వై శ్రీను, వర్రే శ్రీనివాసరావు, రెడ్డి మణేశ్వరరావు, నక్కా చిట్టిబాబు, ఉప్పులూరి జానకి రామయ్య, బుడ్డిగ రవి, కంటిపూడి శ్రీనివాస్, కంటిపూడి రాజేంద్రప్రసాద్, నందివాడ దినేష్, తంగెళ్ల బాబీ, కొయ్యల రమణ, జవ్వాది మురళి, మొకమాటి సత్యనారాయణ, కేలం శ్రీనివాస్, మళ్ల వెంకట రాజు, దాస్యం ప్రసాద్, దుత్తరపు గంగాధర్, చాపల చిన్న రాజు, ద్వారా పార్వతి సుందరి, కోసూరి చండిప్రియ, కప్పల వెలుగు కుమారి, జవ్వాది విజయలక్ష్మి, రుంకాని విజయ్, సలాది ఆనంద్, చొప్పర్ల భద్రరావు, అస్లాం, భాషా లిమ్రు, అక్కిరెడ్డి ప్రసాద్, బొర్రా చిన్ని, కానేటి ప్రభుదాస్, కానేటి కృపామణి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ లో పేదలకు ఉచిత అన్నదానం



**జగ్గంపేట (మనసులో మాట) డిసెంబరు 29..** స్థానిక ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో గత నాలుగున్నర సంవత్సరాలుగా దాతల సహకారంతో నిర్వహిస్తున్న ఉచిత అన్న క్యాంటీన్ కు ఈ వారం జగ్గంపేట మండలం రాజపూడి గ్రామానికి చెందిన జామి రాంబాబు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల ఆర్థిక సాయంతో పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి రేఖా బుల్లి రాజు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా గొప్పదానం అన్నదానం అని ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నా క్యాంటీన్ ద్వారా నిర్వహిస్తుంటే జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రభుత్వం అన్న క్యాంటీన్ ఏర్పాటు అయ్యే వరకు దాతల సహకారంతో నాలుగున్నర సంవత్సరాలగా నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ అప్పలరాజు, జీనుమణి బాబు, కొత్త కొండబాబు, రేఖ బుల్లి రాజు, వేములకొండ జోగారావు, యల్లమిల్లి సీఎం, బద్ది సురేష్,గని శెట్టిసన్యాసిరావు, మమ్మన దుర్గాప్రసాద్, చందక వెంకటరమణ ,బత్తుల గణేష్, మంచాల హేమాద్రి, ప్రసాద్, గేద్దం అచ్చిరాజు,కందులసత్యనారాయణ ,తాండ్రంగి అచ్చారావు, బొడ్డు ప్రసాద్, బత్తుల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ ఫొటోగ్రాఫర్ అల్లూరి కృష్ణంరాజు సేవలు మరువ లేనివి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 29:** సీనియర్ ఫొటోగ్రాఫర్, రాజా ఫొటో స్టూడియో అధినేత అల్లూరి కృష్ణంరాజు సేవలు ఎవరూ మరువలేరని పలువురు నివాళు లర్పించారు. కుమారుడు పేర్రాజు ఫొటోగ్రఫీలోనే కొనసాగుతున్నారని అన్నారు. సోమవారం స్థానిక జాంపేట పోలీసు క్వార్టర్స్ ఎదురుగా గల బొప్పాక వారి వీధిలోని వారి ఇంటి వద్ద పెదకార్యం జరిగింది. ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కోట గుమ్మం సెంటర్ లో రాజా స్టూడియో అంటే ఉభయ గోదావరి జిల్లాల్లో తెలియనివారంటే ఉండరని అన్నారు. నలుపు తెలుపు కాలం నుంచి ఫీల్డ్ కెమెరా కార్డు నుంచి నేటితరం డిజిటల్ యుగం వరకు సుమారు ఐదు శతాబ్దాల ఫొటోగ్రఫీ చరిత్ర ఆయన సొంతం అన్నారు. 1978లో రాజమండ్రి ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడుగా, 1992లో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఫొటోగ్రాఫర్స్ అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడుగా సేవలందించారు. ఆయన మరణం బాధాకరమని రాజమండ్రి గోదావరి ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్స్ రిలేటెడ్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు అల్లు బాబి అన్నారు. అసోసియేషన్ వ్యవస్థాపకుడు రావ్ అండ్ రావ్, సభ్యులు కొని శ్రీను, అధ్యక్షుడు ఎస్ అండ్ శేఖర్ , సెక్రటరీ ప్రభాకర్ వానపల్లి బాబి, సీనియర్ ఫొటోగ్రాఫర్ లు సముద్రం, వరదప్ప, లక్ష్మీనారాయణ చౌదరి, గోకవరం బాలు, కోరుకొండ డేవిడ్ రాజ్, కృష్ణ, లీలా, నాగు, ధర్మవీర్, లక్ష్మణ్, రెడ్డి, శ్రీనివాస్ తదితరులు తీవ్ర సంతాపం తెలిపారు. కోరుకొండ, గోకవరం, రాజానగరం, కడియం, రంగంపేట, వివిధ మండలాల ఫొటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

## రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ కు ఘన సత్కారం



**జగ్గంపేట (మనసులో మాట) డిసెంబరు 29..** కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రాహ్మం చౌదరి కి సుబ్బయ్యమ్మ కమ్మ కల్యాణ మండపం లో కాకినాడ కాకినాడ జిల్లా కమ్మ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, కృష్ణాజిల్లా కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ సబ్జా అజయ్, కోనసీమ జిల్లా కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ సూర్య భాస్కర్ కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బ్రాహ్మం చౌదరిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మోహనరావు మాట్లాడుతూ క్రమశిక్షణ కు, నిబద్ధతకు, అంకితభావంతో పనిచేసే కార్యశీలతకు నిలువెత్తు నిదర్శనం బ్రాహ్మం చౌదరి అని రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహన రావు పేర్కొన్నారు. బ్రాహ్మం చౌదరి సారధ్యంలో రాష్ట్రంలోని ఆర్థికంగా వెనకబడి ఉన్న కమ్మ కులస్తులకు కూటమి ప్రభుత్వం ద్వారా అన్ని పథకాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామని వారి విద్యాభివృద్ధికి, అన్ని రకాల వైద్యశాలు అందించడానికి ఉపాధి అవకాశాలు కల్పించడానికి తమ కార్పోరేషన్ తరుపున పనిచేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు కందుల చిట్టిబాబు, ఏలేటి బాబి, గండేపల్లి సొసైటీ చైర్మన్ కంటిపూడి సత్యనారాయణ, యాప్పర్ల సురేష్, అక్కిన సుదర్శన్ రావు, బోళ్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## రైల్వే ప్రయాణికులకు అండగా అమలకంటి

**పెద్దాపురం (మనసులో మాట) డిసెంబర్ 29..** ఎలమంచిలి వద్ద ప్రమాదానికి గురైన టాటానగర్ ఎక్స్ప్రెస్ ప్రయాణికులను సామర్లకోట రైల్వే స్టేషన్ కు తరలించగా, ఇక్కడ భీమేశ్వరన్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు అమలకంటి శ్రీనివాసరావు రైల్వే ప్రయాణికులకు అండగా నిలిచారు. రైల్వే శాఖ టాటా నగర్ ఎక్స్ప్రెస్ బి 1, ఎం 2 భోగిల్లోని ప్రయాణికులను ఆర్టీసీ బస్సుల్లో సామర్లకోట రైల్వే స్టేషన్ కు తరలించారు. స్టేషన్ మేనేజర్ రమేష్ ద్వారా సమాచారం తెలుసుకున్న భీమేశ్వర లైన్స్ క్లబ్ అధ్యక్షులు అమలకంటి శ్రీనివాసరావు ఆయా రైల్వే ప్రయాణికులకు ఆహార ప్యాకెట్లను, వాటర్ బాటిల్ లను అందించారు. మానవత్వాన్ని చాటి చెబుతూ అమలకంటి శ్రీనివాసరావు రైల్వే ప్రయాణికులకు అండగా నిలవటం పట్ల ప్రయాణికులు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. భీమేశ్వర లైన్స్ క్లబ్ ప్రతినిధులు షేపెని సురేష్, బాబి, ఏలేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### భీమవరపుకోట జడ్పిహెచ్ స్కూల్లో విద్యార్థులకు

## ఎస్సై రామకృష్ణ అవగాహన



**కోటనందూరు (మనసులో మాట) డిసెంబర్ 29..** కాకినాడ జిల్లా ఎస్పీ బిందూ మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, పెద్దాపురం డిఎస్పీ శ్రీహరి రాజు మరియు తుని రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చెన్నకేశవరావు ఆదేశాల మేరకు, కోటనందూరు పోలీసు స్టేషన్ ఎస్.ఐ. శ్రీ టీ. రామకృష్ణ ఆధ్వర్యంలో భీమవరపుకోట గ్రామంలోని ZPHS పాఠశాలలో విద్యార్థిని - విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు క్రింది అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించబడింది: సైబర్ నేరాలు – సోషల్ మీడియా, మొబైల్ ఫోన్ వినియోగంలో జాగ్రత్తలు, ఆన్‌లైన్ మోసాలు, అనుమానాస్పద లింకులు, అపరిచితులకు వ్యక్తిగత సమాచారం ఇవ్వకూడదని సూచనలు ఇవ్వబడినవి.

POCSO చట్టం – పిల్లలపై లైంగిక నేరాల నుండి రక్షణకు సంబంధించిన చట్టం, మంచి–చెడు స్పర్శల గుర్తింపు, ఇబ్బంది కలిగించే ఘటనలు జరిగితే వెంటనే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు లేదా పోలీసులకు తెలియజేయాలని వివరించడమైనది. గంజాయి నివారణ – గంజాయి తాగకూడదు, అమ్మకూడదు, మత్తు పదార్థాల వల్ల ఆరోగ్యం, భవిష్యత్తు నాశనం అవుతుందని, చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని తెలియచేయడమైనది. రోడ్ సేఫ్టీ – రోడ్డు భద్రతా నియమాలు, హెల్మెట్/సీట్‌బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం గురించి అవగాహన కల్పించబడింది. బాల్యవివాహాల నిషేధం – బాల్యవివాహాలు చట్టవిరుద్ధమని, విద్య కొనసాగింపే పిల్లల భవిష్యత్తుకు ముఖ్యమని తెలియచేయడమైనది.

ఈ సందర్భంగా పోలీసు అధికారులు విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని, చట్టాలను గౌరవిస్తూ, మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. కార్యక్రమానికి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

### రోడ్డుప్రమాదాలపై ప్రజలకు

## వినూత్న రీతిలో అవగాహన



**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబరు 29..** కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలలో భాగంగా జగ్గంపేట సర్కిల్ పరిధి లోని ఎన్.హెచ్ 16 పై రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించడానికి జగ్గంపేట పోలీసులు వినూత్న పద్ధతిలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యమధర్మరాజు, చిత్రగుప్తుడు వేషధారణతో ఇద్దరు కళాకారులు రహదారులపై సంచరిస్తూ ద్విచక్ర వాహనదారులు రహదారులపై ప్రయాణాలు చేసే సమయంలో హెల్మెట్ ధరించాలని హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాలు కాపాడుకోగలుగుతారని, మద్యం సేవించి వాహనాలు నడుపరాదని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీఐ వై.అర్కే, జగ్గంపేట ఎస్.ఐ రఘునాథరావు, గండేపల్లి ఎస్.ఐ శివగణేష్, కిర్లంపూడి ఎస్.ఐ జి. సతీష్ పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

### వాడపల్లి వెంకటేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ ప్రమాణ స్వీకారానికి హాజరైన ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు



**ముమ్మిడివరం (మనసులో మాట) డిసెంబరు 29:** కోనసీమ కలియుగ వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేస్తున్న ముదునూరి వెంకటరాజు ప్రమాణ స్వీకారానికి హాజరైన ముమ్మిడివరం ఎమ్మెల్యే ప్రభుత్వ,విప్ దాట్ల సుబ్బరాజు.ఆయన వెంట తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుత్తుల సాయి, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు తాడి నరసింహారావు, టిడిపి పార్టీ సీనియర్ నాయకులు నాగిడి నాగేశ్వరావు,దాట్ల బాబు, తాడి జానకిరామ్ యాళ్ల ఉదయ్ కూటమి నాయకులు భారీ ఎత్తున తరలి వెళ్లి చైర్మన్ వెంకటరాజును అభినందించారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## టీడీపీ సీనియర్ నాయకులు సీతామరామరాజు మృతి

**ముమ్మిడివరం (మనసులో మాట) డిసెంబరు 29:** ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలో చిప్పల పాలెం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గాదిరాజు సీతారామరాజు ఆదివారం అనారోగ్యంతో మరణించారు. ఆయన తెలుగుదేశం పార్టీ నాయకులుగా 1983 నుండి అంకితభావంతో పనిచేశారు పార్టీ కార్యాలయం ఇన్చార్జిగాను జార్జ్ కార్నేషన్ సత్రం చైర్మన్ గాను మరియు వివిధ పదవులు చేశారు వారి మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ ముమ్మిడివరం టీడీపీ పార్టీ నివాళ్లు అర్పించారు.

## నాటు సారా తయారీ కేంద్రాల పై నడుం బిగించిన కోటనందూరు పోలీస్



**కాకినాడ( మనసులో మాట) డిసెంబర్ 29..** కాకినాడ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తుని రూరల్ సర్కిల్ పరిధిలో నాటుసారా నిర్మూలన కార్యక్రమంలో భాగంగా కోటనందూరు పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ నాటుసారా తయారీపై పోలీసులు దాడులు నిర్వహించారు. కోటనందూరు మండలం భీమవరపుకోట గ్రామ సోమవారం ఉదయం శివారులో నువ్వు కొండ సమీపంలో గల దండ అప్పారావు కి చెందిన కోళ్ల ఫారం పక్కన ఉన్న తాండవ పంట కాలువ ఒడ్డున అక్రమంగా నాటుసారా కాస్తున్నారన్న పక్కా సమాచారం మేరకు కోటనందూరు ఎస్సై టి. రామకృష్ణ తమ సిబ్బందితో కలిసి మధ్యవర్తుల సమక్షంలో దాడి నిర్వహించారు.

దాడిలో భాగంగా అక్కడ ఉన్న సుమారు 20 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని అందులో నుంచి 300 మిల్లీ లీటర్ల నమూనాను కెమికల్ అనాలిసిస్ నిమిత్తం తీసుకున్నారు. అలాగే సుమారు 100 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి అందులో నుంచి 300 మిల్లీ లీటర్ల నమూనాను పరీక్షల కోసం సీజ్ చేశారు. నాటుసారా తయారీకి ఉపయోగించిన రెండు పెద్ద తపాలాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడి స్వాధీనం చర్యలు అన్ని మధ్యవర్తుల సమక్షంలో నిర్వహించబడ్డాయి. అక్రమ నాటు సారా తయారు చేస్తున్న వ్యక్తి పై కేసు నమోదు చెయ్యడం జరిగింది. అక్రమ నాటుసారా తయారీ విక్రయాలపై కఠిన చర్యలు తప్పవని కోటనందూరు పోలీసులు హెచ్చరించారు.

## అక్షర పాత్ర ఫౌండేషన్ మార్నింగ్ న్యూట్రిషన్ ప్రోగ్రాం(ఎం.ఎన్.పీ) ప్రారంభించిన జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్..



**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 29..** కాకినాడ పట్టణ ప్రాంతంలో అక్షయపాత్ర ఫౌండేషన్ ద్వారా మధ్యాహ్నం భోజనం సదుపాయం కల్పిస్తున్న 71 మున్సిపల్ పాఠశాలలో చదువుతున్న సుమారుగా 16వేల మంది విద్యార్థులకు ఉదయం పూట పోషకాలతో కూడిన అల్పాహారాన్ని అందించే కార్యక్రమాన్ని సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ పాఠశాల విద్యార్థులకు అందించి లాంచనంగా ప్రారంభించారు. అక్షయపాత్ర ఫౌండేషన్ ద్వారా కాకినాడ పట్టణం మున్సిపల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉదయం పూట నాణ్యమైన, పోషకాలతో కూడిన అల్పాహారం అందించడం అభినందనీయమని జేసీ అపూర్వ భరత్ అన్నారు. రోజు ఉదయాన్నే పిల్లల ఆకలిని తీర్చడంతో పాటు తరగతులు ప్రారంభమయ్యే ముందు పోషకాహారాన్ని భుజించడం విద్యార్థులకు ఆరోగ్యపరంగా ఎంతో మేలు చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్, అక్షయపాత్ర ఫౌండేషన్ సభ్యులు వైకుటేశ్వర దాస తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా వాడపల్లి ఆలయ పాలకమండలి ప్రమాణ స్వీకారం

### సెల్ఫీ పాయింట్ గా అభివృద్ధి చేసిన స్వాతంత్ర సమరయోధుల స్తూపం, పలు అభివృద్ధి పనుల ప్రారంభం

### - కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**కొత్తపేట (మనసులో మాట )డిసెంబర్ 29..** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ వైభవం విశ్వవ్యాప్తం కాబోతుందని, తిరుమల తరువాత తిరుమలలా అభివృద్ధి సాధిస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. పాలకమండలి ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఎంపీ హరీష్ మాధుర్,ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు,ఏపీ బిల్డింగ్ అడ్వైసరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు,జనసేన ఇంచార్జి బండారు శ్రీనివాస్,జిల్లా బీజేపీ అధ్యక్షులు అడబాల సత్యనారాయణ,జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి,రాజోలు ఇంచార్జి గొల్లపల్లి అమూల్య,ఆకుల రామకృష్ణ, యువనాయకులు బండారు సంజీవ్ తదితరులు పాల్గొన్నారు. 19 మంది పాలకమండలి కార్యవర్గంలో చైర్మన్ గా ముదునూరి వెంకటరాజు, సభ్యులుగా చలుమూరి రాంబాబు (ఆచంట),గంగవరపు పద్మావతి(ఒంగోలు),కాసా చాముండేశ్వరి(కేతరాజుపల్లి), కొల్లుబోయిన శ్రీనివాసరావు(పెద్దాపురం),పెండెం కుమారి (ర్యాలి),పెండ్యాల భవాని(పాలకొల్లు),సలాది నాగేశ్వరరావు(పెదపళ్ల),సరళ సరిత(మోడేకుర్రు), ఏపుగంటి విజయ కుమారి(వాడపల్లి), చింతపల్లి సత్యనారాయణ(మోడుకుర్రు),తమ్మన సాయి ప్రసాద్(కొత్తపేట), యల్లమల్లి చంద్రకుమారి (కొత్తపేట),కొండపల్లి రామచంద్రరావు (తెలంగాణ),శిష్టా సూర్య కుటుంబరావు (ఆత్రేయపురం), దళపర్తి శ్రీ లక్ష్మి(కృష్ణా జిల్లా పామర్రు),గోసాల అప్పలనరస (పాయకరావుపేట)ఆలయ ఎక్సఆఫీసియో గా వాడపల్లి సుందర శేషవతారం (వాడపల్లి) ప్రత్యేక ఆహ్వానితులుగా మసకపల్లి త్రిమూర్తులు(వానపల్లి) చేత దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన పాలకమండలికి ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఒకప్పుడు కొత్తపేట నియోజకవర్గానికి పరిమితమైన వాడపల్లి పాలకవర్గం, రెండు తెలుగు రాష్ట్రాలకు విస్తరించింది. ఆలయ వైభవం ఏ స్థాయికి చేరిందో అర్థం చేసుకోవచ్చని ఈ సందర్భంగా అన్నారు. పాలకవర్గ చైర్మన్ గా ముదునూరి వెంకటరాజును నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కొత్తపేట నియోజకవర్గానికి చెందిన అగ్నికుల క్షత్రియ సామాజిక వర్గానికి ప్రాధాన్యం కల్పించాలని కోరిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఒప్పుకుని వానపల్లికి చెందిన మసకపల్లి త్రిమూర్తులును ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించారని, అందుకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే బండారు అన్నారు. అనంతరం సెల్ఫీ పాయింట్ గా అభివృద్ధి చేసిన స్వాతంత్ర సమరయోధుల స్థూపాన్ని ప్రారంభించారు. రూ. 80లక్షలతో నిర్మించనున్న వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఏపీఎస్ఆర్టీసీ రిజర్వేషన్ కౌంటర్ ను ప్రారంభించారు. రూ. 20 లక్షలతో నిర్మించిన జలప్రసాదం కౌంటర్ ను ప్రారంభించారు. రూ. 9.25 లక్షలతో నిర్మించిన ప్రసాదం కౌంటర్ ను ప్రారంభించారు. టెంపుల్ టూరిజంలో భాగంగా వాడపల్లి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు, అభిమానులు,పాలక మండల కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జగ్గంపేట లో బాల్య వివాహ ముక్త్ భారత్ పై అవగాహన సదస్సు



**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబరు 29..** బాల్య వివాహ్ ముక్త్ భారత్ 100 రోజుల కాంపెయిన్ లో భాగంగా స్థానిక గోకవరం రోడ్డులోని డాక్టర్. బిఆర్ అంబేద్కర్ గురుకులం నందు ప్రిన్సిపాల్ జి. వి. లలిత కుమారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి సీడీపీఓ పూర్ణిమ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బాల్య వివాహ ముక్త భారత్ అనే కాంపెయిన్ 27 నవంబర్ 2025 నుండి 8 మార్చి 2026 వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. దేశంలో బాల్య వివాహ రహిత దేశంగా భారత దేశాన్ని తీర్చి దిద్దాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాలను విద్యా రంగ సంస్థలలో నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. బాల్య వివాహ నిరోధ చట్టం 2006 ప్రకారం అమ్మాయికి 18 సంవత్సరాలు పూర్తి కాకుండా, అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండకుండా వివాహం చేయరాదని అన్నారు. బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం, నేరం అని తెలియజేసారు. బాల్య వివాహాలు నుండి బాలలను కాపాడాల్సిన బాధ్యత ప్రతీ పౌరుడు పై ఉందని అన్నారు. బాల్య వివాహం జరగడానికి చేసిన ఏ ప్రయత్నాన్నైనా పంచాయతీ, ప్రభుత్వ అధికారులకు తెలియ పరచాలని లేదా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. మహిళాభివృద్ధి ,శిశు సంక్షేమ శాఖ చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి శ్రీనివాసరావు బాల్య వివాహ ముక్త భారత్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి శ్రీనివాసరావు మాట్లాడుతూ బాల్య వివాహాలు నుండి బాలలను కాపాడాల్సిన బాధ్యత ప్రతీ పౌరుడు పై ఉందని అన్నారు. ప్రతీ ఒక్కరూ బాలలును స్నేహ పూరిత వాతావరణంలో తీర్చి దిద్దడంలో ప్రతీ ఒక్కరూ భాగ స్వామ్యం కావాలన్నారు. బాల్య వివాహాలు బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం మరియు అభివృద్ధికి ఆటంకమే కాకుండా వారి కలలను సాకారం చేసుకునే అవకాశాలను దూరం చేస్తుంది. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సాధ్యమైన ప్రతి ప్రయత్నం చేయాలన్నారు. బాల్య వివాహం జరగడానికి చేసిన ఏ ప్రయత్నాన్నైనా పంచాయతీ మరియు ప్రభుత్వ అధికారులకు తెలియపరచాలని లేదా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్యానెల్ లీగల్ అడ్వైజర్ అప్పలకొండ మాట్లాడుతూ హై కోర్టు ఉత్తర్వులు ప్రకారం మరియు 7వ అదనపు జిల్లా మేజిస్ట్రేట్ వారు ఆదేశాలు మేరకు 100 రోజులు కాంపెయిన్ లో బాల్య వివాహ రహిత దేశంగా తీర్చి దిద్దాలనే దృక్పథంతో ఈ అవగాహన కార్యక్రమాలును సంబంధిత శాఖలు మరియు మీరందరూ విజయవంతం చేయాలని అలాంటి కార్యక్రమాలు జరిగితే పోక్సో చట్టం ప్రకారం కూడా చర్యలు తీసుకుంటామని తెలియజేసారు. బాలల విద్య మరియు భద్రత కోసం ప్రతీ పౌరుడు గళాన్ని వినిపించాలని మరియు బాల్య వివాహ ఆంధ్రప్రదేశ్ సాకారానికి మద్దతు ఇవ్వాలని అన్నారు .అందులో బాగంగానే ఈరోజు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ మరియు మానవ హారం చేయడం జరిగిందని తెలియజేశారు . ఎక్కడైనా బాల్య వివాహాలు జరుతున్నట్లు సమాచారం తెలిసిన లేదా జరుగుతున్నట్లు చూసిన చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి ఉమెన్ హెల్ప్ లైన్ 181,పోలీస్ డయల్ 112 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తెలియజేసారు.

ఈ కార్యక్రమములో పారాలీగల్ వాలంటీర్లు తలపాటి అప్పలకొండ,యన్ శ్రీ హర్ష , ప్రిన్సిపాల్ జి. వి. లలిత కుమారి, సూపరవైజర్ సునీత, అమ్మాజీ ఉపాధ్యాయులు, విద్యార్థిని లు పాల్గొన్నారు.

## వీరవరంలో ఆంజనేయస్వామి విగ్రహాప్రతిష్ఠ లో పాల్గొన్న తోట శ్రీరాంజీ



**కిర్లంపూడి (మనసులోమాట) డిసెంబరు 29..** జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం వీరవరం గ్రామంలో ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. వేదపండితుల మంత్రోచ్చారణ మధ్య జై శ్రీరామ్,జై హనుమాన్ నినాదాలతో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మరియు ఉభయగోదావరి జిల్లాల విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ తోట శ్రీ రాంజీ హాజరయ్యారు. ముందుగా రాంజీ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నవితరణ గావించారు. ఈ కార్యక్రమంలో వీరవరం గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# జగ్గంపేట లో ఘనంగా పీఎంపీ డే వేడుక



**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబరు 29..** పీఎంపీలు పేదలకు ప్రాథమిక వైద్య సేవలతో మరవలేని సహాయం అందిస్తున్నారని,వీరి సేవలను మరింత విస్తృతం చేయాలంటే అధునాతన వైద్య విధానాలపై అవగాహన ముఖ్యమని రాష్ట్ర అధ్యక్షుడు తోరాటి ప్రభాకరరావు అన్నారు. సోమవారం కమ్యూనిటీ పారామెడికల్స్,ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ది పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) కాకినాడ జిల్లా జగ్గంపేట, గండేపల్లి మండలాల ఆధ్వర్యంలో పీఎంపీ అరవై మూడవ ఆవిర్భావ దినోత్సవం జగ్గంపేట షాదీఖానా హాల్ నందు మండల అధ్యక్షుడు షేక్ నూరుద్దీన్ బాషా అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన జాతీయ ఉపాధ్యక్షుడు,రాష్ట్ర అధ్యక్షుడు తోరాటి ప్రభాకరరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య సంరక్షణలో సొంత బందువుల కన్నా ఎక్కువగా సహకారాన్ని అందించేది పీఎంపీలేనని, పీఎంపీలు ఈ ఏడాది అంతా గ్రామాల్లోని ప్రజలకు అవయవదానం పై అవగాహన కల్పించాలని సూచించారు. సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుమళ్ళ రాంబాబు హాజరై మాట్లాడుతూ పీఎంపీలు గ్రామాల్లో ఎనలేని సేవలందిస్తున్నారని ప్రజలతో సత్సంబంధాలు ఉన్న పీఎంపీలకు ఎప్పుడూ గౌరవం గుర్తింపు ఉంటుందని అన్నారు. రాష్ట్ర మీడియా కన్వీనర్,తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు బళ్ళా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి పీఎంపీ రెడ్ క్రాస్ వారి ఫస్ట్ ఎయిడ్ శిక్షణ ను, బేసిక్ లైఫ్ సపోర్ట్ పై తప్పనిసరిగా పొంది ఉండాలని సూచించారు. కాకినాడ జిల్లా కార్యదర్శి ఏం డి తానీషా మాట్లాడుతూ జగ్గంపేట మండలం లో గత ఏడాది మంచి కార్యక్రమాలు నిర్వహించినందుకు అభినందిస్తూ ఈ ఏడాది కూడా అంతకు మించి కార్యక్రమాలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా సంఘ వ్యవస్థాపకుడు స్వర్గీయ ఆర్కే భరద్వాజ చిత్రపటానికి రాష్ట్ర, జిల్లా నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు లో రాజమండ్రికి చెందిన శ్రీకర మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ రోహిత్ కుమార్ కీళ్ళ వ్యాధుల గురించి, జాయింట్ రీప్లేస్మెంట్ సర్జరీ ల గురించి వివరించారు. న్యూరో సర్జన్ డాక్టర్ చంద్రకాంత్ మాట్లాడుతూ బ్రెయిన్ స్ట్రోక్ విషయంలో పీఎంపీలు చేయు ప్రాథమిక వైద్యం గురించి, వెన్నుపూస కు సంబంధించిన రుగ్మతలను వివరించారు. డాక్టర్ ఎన్జే పృధ్వీకృష్ణ మాట్లాడుతూ పల్లెల్లో ఎవరికి ఏ అనారోగ్యం వచ్చిన ముందుగా కలసేది పీఎంపీలనేనని అన్నారు. కాలానుగుణంగా వచ్చే జ్వరాల పట్ల అవగాహన కల్పించారు. హాజరైన వైద్య నిపుణుల చేతుల మీదుగా అవయవదాన అవగాహన పోస్టర్ ను ప్రదర్శించారు. జగ్గంపేట కార్యదర్శి జగతా బాబ్జీ, గౌరవ అధ్యక్షుడు టీఎస్ మూర్తి, కోశాధికారి ఏ రమణ,మారుతి జగన్నాధం, వీవీఎస్ మూర్తి, రాఘవ, కుమార్,శాంత కుమార్, రామమూర్తి, సుబ్బారావు లతో పాటు మండలాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వృద్ధులకు రగ్గులు వితరణ చేసారు. సభ్యులు వైద్యులను ఘనంగా సత్కరించటం జరిగింది.



# పంజా విసిరిన చలి పులి..

## వణుకుతున్న తెలుగు రాష్ట్రాలు..

**అమలాపురం (మనసులోమాట) డిశంబరు 29:** రోజురోజుకు చలి తీవ్రత అంతకంతకు పెరుగుతుండటంతో పట్టణ, గ్రామీణా ప్రాంతాలలో ప్రజలు ఇళ్ళకే పరిమితం అవుతున్నారు. డాక్టర్ బి అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఉదయం 10 గంటలైనా చలి తీవ్రత తగ్గకపోవడంతో ప్రజలు బయటికి వెళ్లే సాహసం చేయడం లేదు. సాయంత్రం ఐదు గంటలకు చలి తీవ్రత పెరగడంతో గ్రామాల్లో ప్రజలు బయట తిరిగే సాహసం చేయడంలేదు. తెలుగు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు కనిష్టస్థాయికి పడిపోతున్నాయి. మునుపెన్నడూ లేనివిధంగా అన్ని ప్రాంతాల్లో చలితీవ్రత పెరుగుతోంది. రానున్న రెండు మూడు రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం అధికారులు ఇప్పటికే వెల్లడించారు. ఈ రెండు రాష్ట్రాల్లో పగటిపూట ఎండలు కాస్తున్నప్పటికీ రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు అమాంతంగస పడిపోతున్నాయి. ఏపీని చలి గజగజ వణికిస్తోంది. ఎప్పుడు లేనంతగా చలి ఈ ఏడాది ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు. మరి ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. అల్లూరి సీతారామరాజు జిల్లాలో చలి తీవ్రత తీవ్రంగా ఉందని గత కొద్ది రోజులుగా అరకు, పాడేరు, చింతపల్లి, వై.రామవరం, ముంచింగిపుట్టు తదితర ప్రాంతాల్లో ఉష్ణాగ్రతలు కనిష్ఠానికి చేరాయి. గతంలో చలి ప్రభావం కారణంగాసముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు అధికంగా ఉండి చలి తక్కువగా ఉండేది. కానీ ఈ ఏడాది పరిస్థితులు దాదాపుగా తలకిందులయ్యాయి. పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన ఎల్‌నినో పరిస్థితుల వల్ల ఉత్తర భారతం నుంచి అతి శీతల గాలులు నేరుగా రాష్ట్రంలోని వీస్తున్నాయని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. హిమాలయాల్లో కురుస్తున్న భారీ మంచు ప్రభావంతో ఈ శీతల గాలులు ఆంధ్రప్రదేశ్‌పై ప్రభావం చూపుతున్నాయని వారు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఎప్పుడూ లేని విధంగా చలి గాలుల తీవ్రత ఈ ఏడాది అధికంగా ఉందని అధికారులు వెల్లడిస్తున్నారు. మరోవైపు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్న విషయం విదితమే. ఉష్ణోగత్రలు భారీగా పడిపోవడంతో.. రహదారులు మంచు దుప్పటిని కప్పుకున్న పరిస్థితి నెలకొంది. రాత్రి 8 గంటలు అయితే మంచు కమ్మేస్తోంది. ఉదయం పూట రహదారులపై మంచు కురుస్తుంది. దీంతో ప్రయాణం ఇబ్బందికర పరిస్థితిగా మారింది. ఇదే పరిస్థితి.. రాష్ట్రంలో రానున్న రోజుల్లో సైతం చలి తీవ్రత అధికంగా ఉంటుందని అధికారులు చెబుతున్నారు. చాలా జిల్లాల్లో స్వల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలున్నాయని రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీల మేర తగ్గే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ఈ నేపథ్యంలో బయటకు వెళ్లే ప్రజలు పలు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులతోపాటు వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఉన్ని దుస్తులు ధరించడం వల్ల శరీర వేడి బయటకు వెళ్లదని, మంకీ క్యాప్ లేదా స్కాఫ్ ధరించాలని వైద్యులు సూచిస్తున్నారు. చిన్నారుల్లో రోగ నిరోధక శక్తి చాలా తక్కువగా ఉంటుంది. కాబట్టి వారి విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలని అధికారులు స్పష్టం చేస్తున్నారు. చలికాలంలో దాహం తక్కువ వేసినప్పటికీ.. శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా ఉండేందుకు గోరువెచ్చని నీటిని తగినంత తీసుకోవాలని వైద్యాధికారులు చెబుతున్నారు. రోగనిరోధక శక్తిని పెంచే ఆహారం.. అల్లం, వెల్లులి, మిరియాలు తీసుకోవాలని సూచిస్తున్నారు. వేడి వేడి ఆహారం తీసుకోవడం వల్ల శరీర ఉష్ణోగ్రతలు సమతుల్యంగా ఉంటుందని అంటున్నారు. శ్వాసకోస సమస్యలు, అస్తమ ఉన్న వారు చాలా జాగ్రత్తగా ఉండాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు..


## వాసిరెడ్డి జమీల్ ను పరామర్శించిన మాజీ మంత్రులు




**రౌతులపూడి, (మనసులో మాట) డిసెంబర్ 29:** ఇటీవల కాలంలో పితృవియోగంతో బాధపడుతున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి జమీల్ను మాజీ మంత్రులు బూడి ముత్యాల నాయుడు, కురసాల కన్నబాబు పరామర్శించారు. ఈ సందర్భంగా సంఘటన వివరాలను జమీల్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బుడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ వాసిరెడ్డి దేవుళ్ళు మరణం నాకు చాలా దిగ్భ్రాంతి గురి చేసిందని ఆయన లేని లోటును ఆయన కుటుంబం ఓర్చుకునేలా మనోనిగ్రహం ప్రసాదించాలని ముత్యాల నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గొల్లు చిన్న దివానం, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ అధికార ప్రతినిధి గొల్లు వెంకటరమణ, తుని నియోజకవర్గ వైయస్సార్సీపి నాయకుడు లాలం బాబ్జి, సర్పం శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అతివేగం... అనర్థం

## - ఆకతాయిలకు పోలీసులు కౌన్సిలింగ్



**ముమ్మిడివరం (మనసులో మాట) డిసెంబరు 29:** ముమ్మిడివరం పట్టణంలో మోటారు వాహనాలపై అతివేగం గా వెళుతున్న యువకులను, ప్రధాన కూడళ్ళలో వేచి ఉండి పాఠశాల కళాశాలల విద్యార్థినిలు, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న కొంతమంది యువకులను ముమ్మిడివరం ఎస్సై జ్వాలా సాగర్ సోమవారం అదుపులోకి తీసుకుని స్థానిక స్టేషన్లో వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. మోటార్ సైకిల్ పై అతివేగంగా వెళితే కలిగే నష్టాలను వారికి వివరించారు. రేష్ డ్రైవింగ్ వల్ల రహదారిపై వెళ్లే అమాయకులకు ప్రాణ నష్టం జరుగుతోందని ఇలాంటి ప్రమాదాలు జరిగితే దానికి అతి వేగం గా వాహనాలు నడుపుతున్న వారితో పాటు వారి తల్లిదండ్రులు కూడా పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రధాన కూడళ్లలో విద్యార్థినిలు మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిని గుర్తించి కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పై నిఘా ఉంచి కట్టుదిట్టం చేసుకోవాలని సూచించారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## ప్రతీ భక్తుడికి సంతృప్తికరమైన దర్శనం కలిగేలా
# ఏర్పాట్లు చేయాలి

**ద్వారకా తిరుమల /ఏలూరు, డిసెంబర్, 29 (మనసులో మాట)..** ముక్కోటి ఏకాదశి రోజున ప్రతీ ఒక్క భక్తుడుకి సంతృప్తికరమైన దర్శనం కలిగేలా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు.ద్వారకా తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులకు దర్శన ఏర్పాట్లను సోమవారం జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిశోర్ , గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. అనంతరం దేవాలయ అతిథి గృహంలో అధికారులతో దర్శన ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ, ఎమ్మెల్యే లతో కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి రోజున శ్రీవారిని 35 వేల మందికి పైగా భక్తులు దర్శించుకునే అవకాశం ఉన్నందున, భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని అందుకు తగినవిధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. క్యూ లైన్లలో భక్తులు రద్దీ కారణంగా ఎలాంటి తోపులాటలు లేకుండా జరగకుండా చూడాలని, గర్భిణీలు, చిన్న పిల్లలు, వయోవృద్ధులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. ఏ భక్తుడుకైన అనారోగ్యం కారణంగా అత్యవసర పరిస్థితి ఏర్పడితే తక్షణమే తీసుకోవలసిన చర్యలపై విధులలో ఉన్న సిబ్బందికి అవగాహన కలిగించాలని, అంబులెన్స్, వైద్య సిబ్బంది ఉన్న ప్రదేశం గురించి విధి నిర్వహణలో ఉన్న సిబ్బందికి తెలిసేలా చూడాలన్నారు. క్యూ లైన్ లను సక్రమ నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఉచిత దర్శనం, 100, 200, 500 రూపాయల దర్శనాలకు ప్రత్యేక కౌంటర్లు, క్యూ లైన్లు ఏర్పాటుచేసి, క్యూ లైన్లలో రద్దీ లేకుండా చూడాలన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, భక్తుల సంఖ్యకు తగిన విధంగా త్రాగునీరు, టాయిలెట్లు ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు. భక్తులు దర్శనానికి వెళ్లే మార్గం, తిరిగి బయటకు వచ్చే మార్గాలు, కంపార్టుమెంట్లు, క్యూ లైన్ల వెంబడి తోపులాటలు జరగకుండా సిసి కెమెరాలతో పర్యవేక్షించాలని, ఎక్కడైనా తోపులాట జరిగితే వెంటనే భద్రతా సిబ్బంది పరిస్థితిని నియంత్రించి, సాధారణ స్థితికి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రసాదం తయారీ ప్రదేశంలో ఎటువంటి అపరిశుభ్రత లేకుండా చూడాలన్నారు.జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కె. ప్రతాప్ శివకిశోర్ మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశికి శ్రీవారిని దర్శించుకునే భక్తుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.భద్రతను పర్యవేక్షించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు.కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి సిసి కెమెరాల ద్వారా అన్ని ప్రదేశాలలో పరిస్థితిని పర్యవేక్షించాలని, ఎక్కడైనా అవాంఛనీయ సంఘటలను జరిగే అవకాశం ఉందన్న అనుమానం వచ్చిన వెంటనే భద్రతా సిబ్బంది తక్షణమే స్పందించి అందుకు నియంత్రణ చర్యలు తీసుకోవాలన్నారు. భక్తుల సంఖ్యకు తగిన విధంగా ప్రసాదాలు తయారీ ఉండాలని , అంతేకాక ప్రసాదం, సెల్ ఫోన్, లగేజి కౌంటర్లు పెంచాలన్నారు.

భక్తులను ముందుగా కంపార్ట్మెంట్ లలో ఉంచాలని, క్యూ లైన్లలో రద్దీ లేకుండా కంపార్ట్మెంట్ల నుండి భక్తులను దర్శనానికి అనుమతించాలన్నరు. గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ ఏ ఒక్క భక్తుడికి అసౌకర్యం కలగకుండా గత సంవత్సరం కన్నా మెరుగ్గా ఏర్పాట్లు చేయాలన్నారు.శ్రీవారిని దర్శించుకునేందుకు ఆధ్యాత్మిక భావనతో వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గత సంవత్సరం 35 వేల మంది భక్తులు విచ్చేశారని, ప్రస్తుత ముక్కోటి ఏకాదశికి అంతకుమించి అధిక సంఖ్యలో స్వామిని దర్శించుకునే అవకాశం ఉన్నందున అందుకు తగిన విధంగా ఏర్పాట్లను పరిశీలించవలసిందిగా కోరిన వెంటనే వచ్చి,ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ లకు ఎమ్మెల్యే కృత్ఞతలు తెలియజేసారు.



# దళితులకు కోర్టులు కూడా అన్యాయం చేస్తున్నాయి

- రాష్ట్రంలో పాలన మారిన వ్యవస్థ మారలేదు
- గత వైసిపి ఏం చేసిందో ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా అదే మార్గంలో పయనించింది...
- పేదవాడికి న్యాయం దొరకదా... - నేరస్తులకు కొమ్ముకాస్తున్న అధికార యంత్రాంగం..
- శిరోమండలం కేసు ఇంత తేలిగ్గా పరిష్కారం అవుతుందా...
- తోటకు 7 సంవత్సరాల పైబడి శిక్ష కావాల్సిందిగా కేవలం 18 నెలలా.
- దళిత ఐక్య పోరాట వేదిక కన్వీనర్ వెంటపల్లి భీమశంకర్.. ప్రశ్న




**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 29..** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ద్రాక్షారామ శిరోముండన ముద్దాయి తోట త్రిమూర్తులు బెయిల్ రద్దు చేయాలని శిరోముండన బాధితులకు తక్షణమే నష్టపరిహారం ఇవ్వాలి వెంకటాయపాలెం దళిత ఐక్య పోరాట వేదిక సోమవారం డిమాండ్ చేసింది.

అప్పట్లో ఈ కేసు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ప్రకంపనాలు సృష్టించండి.వెంకటాయ పాలెం శిరోముండన కేసు ఘోరానికి 29 ఏళ్ల నిండాయి. గత ఏడాది ఏప్రిల్ 16 తేదిన 2024 న విశాఖపట్నం ఎస్సీ ఎస్టీ స్పెషల్ కోర్టు ప్రధాన ముద్దాయి తోట త్రిమూర్తులు తో సహా 8 మందికి 18 నెలలు జైలు శిక్ష విధించింది. బాధితులు శిక్ష కాలాన్ని పెంచాలని హైకోర్టులో క్రాస్ అప్పీల్ కి వెళ్లారు. హైకోర్టు సి ఆర్ ఎల్ బి నెంబర్ 261/24 నెంబర్లు కేటాయించింది. కానీ నేటికీ బెంచ్ మీదకి రాకుండా ప్రధాన ముద్దాయి తోట త్రిమూర్తులు అన్ని విధాల అడ్డంకులు సృష్టిస్తున్నాడు. పాలన మారినా అగ్రకుల భూస్వామ్య పెత్తందారీ వర్గానికి నేటి కూటమి ప్రభుత్వం కూడా కొమ్ముకాస్తున్నది. వాస్తవానికి ముద్దాయిలకు ఏడు సంవత్సరాల పై బడి శిక్ష ఖరారు కావలసి ఉండగా కేవలం 18 నెలలు తీర్పుతో కోర్టు కూడా రాజకీయ ప్రలోభాలకు లోన్ అయిందని దళిత ఐక్య పోరాట వేదిక కన్వీనర్ వెంటపల్లి భీమశంకర్ ఆరోపించారు. నాటి జగన్ ప్రభుత్వం శిరోముండనం ముద్దాయిలు రక్షించడానికి ప్రభుత్వ వ్యవస్థల్ని నిర్వీర్యం చేసింది.1 1/2 సంవత్సరాలు కాలం కూటమి ప్రభుత్వ పాలనలో కూడా హైకోర్టు బెంచ్ లో ఈ కేసు కదలిక లేదు. వ్యవస్థల్ని ఘాటుగా పని చేయిస్తున్నాం అని ఊరేగుతున్న కూటమి ప్రభుత్వం కూడా శిరోముండనం కేసు విషయంలో జగన్ ప్రభుత్వం దారిలోనే నడుస్తున్నదని శిరోముండన ఐక్య వేదిక కో- కన్వీనర్ చీకట్ల వెంకటేశ్వరరావు తీవ్రంగా విమర్శించారు

**బాధితులకు నష్టరిహారం ఇవ్వలేదు....**

శిరోముండన ఘటన జరిగి 30 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ బాధితులకు ఎస్సీ, ఎస్టీ యాక్ట్ 1989 ప్రకారం 90 రోజుల్లో బాధితులకు నష్టపరిహారం ఇవ్వాలి. నేటి కూటమి ప్రభుత్వమైనా బాధితులకు నష్టపరిహారం ఇవ్వాలి. ఇచ్చేందుకు గాను చర్యలు తీసుకోవాలి.హైకోర్టు లో బాధితులు క్రాస్ అప్పీల్ చేసినా ఫైల్ ముందుకు కదిలేందుకు చర్యలు తీసుకోవాలి. ముద్దాయికి ఇచ్చిన తాత్కాలిక బెయిల్ ను తక్షణమే రద్దు చేయాలని వెంకటాయపాలెం దళిత ఐక్య పోరాట వేదిక డిమాండ్ చేసింది. మోడీ పాలనలో దేశంలో దళితులకు, మైనార్టీలకు రక్షణ కరువై దాడులు పెచ్చరిల్లుతున్నాయి. ప్రభుత్వ మద్దతు ఈ దాడులకు పురిగొల్పుతున్నదని అన్నారు. ఉన్నావ్ (ఉత్తరప్రదేశ్ లో) సంఘటన లో ప్రధాన ముద్దాయి కుల్దీప్ సింగ్ సెంగార్ కి బెయిల్ ఇవ్వడం, రాష్ట్రంలో 18 సంవత్సరాల క్రితం జరిగిన అయేషా మీరా హత్యచారం మరియు హత్యకు గురైన కేసుకు నేటికి ముద్దాయిల్ని పట్టుకోకపోవడం శిక్ష వేయకపోవడం వ్యవస్థ వర్గ స్వభావాన్ని తెలియజేస్తుంది అన్నారు. ఈ విషయం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రోజూ ఆడబిడ్డలపై మాట్లాడేటప్పుడు మీకు తెలిదా అని వారు ప్రశ్నించారు ? సుగాలి ప్రీతి హత్యాచారం కేసు అధికారం చేతికి వచ్చిన తర్వాత మర్చిపోయారా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో శిరోముండనం బాధితులు కోటి చినరాజు చల్లాపూడి పట్టాభి రామయ్య దళిత ఐక్య పోరాట వేదిక కన్వీనర్ వెంటపల్లి భీమశంకరం తో పాటు ఐక్య వేదిక నాయకులు గుబ్బల శ్రీను బి.సిద్ధూ వెంటపల్లి రామకృష్ణ చింతా రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు


## అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కల్యాణోత్సవాలకు
# అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి

- జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్



**అమలాపురం (మనసులో మాట) డిసెంబరు 29:** అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి కల్యాణోత్సవం ప్రధాన మతపరమైన ఉత్సవాలలో ఒకటి కావడంతో, అన్ని శాఖల సమన్వయంతో సమగ్ర ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లాస్థాయి అధికారులు ధర్మదాయ శాఖ అధికారు లతో మూడో దఫా సమావే శం నిర్వహించి అంతర్వేది కళ్యాణ ఉత్సవ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ అంతర్వేది శ్రీ లక్ష్మీనర సింహ స్వామివారి దివ్య కల్యా ణోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు పూర్తి సమన్వయం వహించాల న్నారు.కల్యాణోత్సవం సందర్భంగా అంచనా భక్తుల రద్దీకి అనుగుణంగా ట్రాఫిక్, పార్కింగ్, శానిటేషన్, తాగునీటి, విద్యుత్, వైద్య సేవలు, అగ్నిమాపక సౌకర్యాలపై శాఖల వారీగా స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలన్నారు. జనవరి 28 కళ్యాణోత్సవం 29 రజోత్సవం ఫిబ్రవరి 1 చక్రస్నానం ఫిబ్రవరి 2 తేపోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలన్నారు. పంచాయతీరాజ్ విభాగం లైటింగ్ ఏర్పాట్లు బార్కేటింగ్ ఏర్పాట్లు చేయాలని ఆర్డబ్ల్యూఎస్ తాత్కాలిక మరుగుదొడ్లు త్రాగునీరు సౌలభ్యం కల్పించాలని ఆర్ అండ్ బి బస్సులు అంతర్వేది వరకు చేరుకునేలా రహదారి నీ అభివృద్ధి చేయాలని ఆదే శించారు. రెండు ఎస్ డి ఆర్ ఎఫ్ టీములు భక్తుల భద్రత రక్షణ కొరకు బీచ్ నందు దేవాలయం వద్ద నియమించాలన్నారు మూడు క్యూ లైన్ లో వద్ద భద్రతా చర్యలు చేపట్టి భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా దేవుని దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు స్వీకరణ ప్రక్రియలు సజావుగా చేపట్టాలన్నారు. ఎక్సైజ్ శాఖ జనవరి 26నుండి ఐదు రోజులపాటు మద్యం షాపులకు సెలవులను ప్రకటించాలన్నారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే క్యూలైన్లు, కల్యాణ మంటపం, ప్రసాదం పంపిణీ కేంద్రాలవద్ద క్రమబద్ధమైన బారికేడింగ్, ఫైర్ సేఫ్టీ, 5 అత్య వసర వైద్య బృందలు సిద్ధంగా ఉండాలన్నారు. పోలీసు, రవాణా, ఆరోగ్య, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖలు పరస్పర సమన్వ యంతో భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా భద్రతా చర్యలు, శుభ్రత, లైటింగ్ ఏర్పాట్లు పర్యవేక్షించాలన్నారు.కల్యాణోత్సవం ఆధ్యాత్మిక మహత్తుకు అనుగుణంగా ఆలయ ప్రాంగణం, యాగశాల, గోశాల, నదీతీర ప్రాంతాల లో విశేష శుభ్రత, విద్యుత్ దీపాలంకరణకు సంబంధిత అధికార యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ప్రసంగిస్తూ ఈ ఉత్సవాలకు 1500 మంది పోలీస్ సిబ్బందిని నియమించడం జరుగుతుందని ఈ ఉత్సవాల అత్యతం ప్రశాంత వాతావరణంలో నిర్వహణకు అన్ని విధాల సహాయ సహకా రాలు అందిస్తారన్నారు. ఆర్డీవో కే మాధవి మాట్లా డుతూ ఈ కల్యాణోత్సవం ద్వారా జిల్లాకు, అంతర్వేది ఆలయానికి ఉన్న గొప్ప ఆధ్యాత్మిక సంప్రదాయాన్ని ప్రతిబింబించేలా అన్ని శాఖలు సమన్వయంతో అత్యుత్తమ నిర్వహణకు కృషి చేయాలన్నారు. పారిశుద్ధ్య ఏర్పాట్లు పట్ల ఎక్కువ శ్రద్ధ వహించాలని సూచించారు. దేవాలయం లో ప్రవేశం బయట మార్గాల వద్ద అసౌకర్యం లేకుండా చూడాలని. కళ్యాణం రోజు శ్రీ స్వామివారి కల్యాణోత్స వాలను కన్నుల పండుగగా నిర్వహించేందుకు భక్తుల తాకిడి ని బట్టి అవసరమైనన్ని ఎల్ఈడీ స్క్రీన్లు వసతులు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి ఆర్డీవోలు పి శ్రీకర్ టి అఖిల డిఎస్పి మురళీమోహన్ అధికారులు పాల్గొన్నారు.

# నూరు శాతం ఉత్తీర్ణతకు వంద రోజుల ప్రణాళిక



**కాజులూరు (మనసులో మాట) డిసెంబర్ 29..** పదవ తరగతి విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే కీలక దశ అని ఈ దశలో ఉత్తీర్ణత శాతం పెంపు కోసం సమర్థవంతమైన ప్రణాళిక అవసరం అని మండల పదవ తరగతి విద్యార్థుల దత్తత అధికారి , ఎంపీడీవో జే రాంబాబు అన్నారు. సోమవారం మండలంలోని కుయ్యేరు జిల్లా పరిషత్ పాఠశాలను ఎంపీడీవో , 10వ తరగతి విద్యార్థుల దత్తత అధికారి రాంబాబు వందరోజుల ప్రణాళిక వివరాలను తెలుసుకొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాంబాబు మాట్లాడుతూ, వంద రోజుల ప్రణాళికలను క్రమబద్ధంగా అమలు చేస్తే పదవ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధ్యమని తెలిపారు.

వంద రోజుల ప్రణాళికలో ముఖ్యంగా విద్యార్థుల సామర్థ్యాన్ని గుర్తించి, వారి అవసరాలకు అనుగుణంగా బోధన జరపడం ప్రధాన లక్ష్యంగా ఉండాలనీ. మొదటిగా విద్యార్థుల బలహీనతల, సగటు మరియు ప్రతిభావంతులుగా వర్గీకరించి, ప్రతి వర్గానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలనీ. బలహీన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి, రోజువారీ పునశ్చరణ తరగతులు, అదనపు బోధన కార్యక్రమాలు నిర్వహించాలనీ.

ఈ ప్రణాళికలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకం ఉన్నారు. ఉపాధ్యాయులు సమయపాలనతో పాఠ్యాంశాలను పూర్తిచేయడంతో పాటు, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపాలనీ. తరచూ యూనిట్ టెస్టులు, మోడల్ పరీక్షలు నిర్వహించి, విద్యార్థుల ప్రగతిని నిరంతరం పరిశీలించాలన్నారు. లోపాలను వెంటనే గుర్తించి సరిదిద్దే చర్యలు తీసుకోవడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చరు.

అలాగే తల్లిదండ్రుల భాగస్వామ్యం కూడా అవసరం అని పిల్లల చదువుపై తల్లిదండ్రులు పర్యవేక్షణ చేయాలనీ. రోజూ చదివే అలవాటు పెంపొందేలా ఇంట్లో అనుకూల వాతావరణం కల్పించాలనీ. మొబైల్ ఫోన్లు, టెలివిజన్ నుంచి పిల్లలను దూరంగా ఉంచడం అవసరం అన్నారు.

వంద రోజుల ప్రణాళిక కేవలం చదువుకే పరిమితం కాకుండా, విద్యార్థుల మానసిక ధైర్యాన్ని కూడా పెంపొందించాలనీ ప్రోత్సాహక మాటలు, మార్గనిర్దేశనం, కౌన్సెలింగ్ ద్వారా పరీక్ష భయాన్ని తొలగించవచ్చనీ తెలిపారు.ఈ విధంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు సమిష్టిగా పనిచేస్తే పదవ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించడం సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## తెలుగు నాడు విద్యుత్ కార్మిక సంఘం జగ్గంపేట డివిజన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబరు 29..** కాకినాడ జిల్లా జగ్గంపేటలో తెలుగు నాడు విద్యుత్ కార్మిక సంఘం జగ్గంపేట డివిజన్ నూతన కార్యవర్గం ఎన్నిక, సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించారు.జగ్గంపేట లోని బాలాజీ నగర్ లో కోన నారాయణమూర్తి అధ్యక్షతన తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం ( రిజిస్టర్ నెంబర్ బి.1245) సర్వసభ్య సమావేశం జరిగింది.ఈ సమావేశానికి అతిథులుగా ఈపీడీసీఎల్ కంపెనీ కార్యదర్శి బొబ్బ రవీంద్ర, కాకినాడ జిల్లా అధ్యక్షుడు ఎం గణేష్, కార్యదర్శి ఆర్ సత్యనారాయణ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు భారతి వెంకటేశ్వర్లు, కోనసీమ జిల్లా అడ్వైజర్ వై.సత్యనారాయణ తదితరులు హాజరయ్యారు.టిడిపి పార్టీకి చెందిన తెలుగు నాడు విద్యుత్ కార్మిక సంఘంలో 327 యూనియన్ నుంచి, మరియు 1104 యూనియన్ లో నుండి సుమారు వంద మంది సభ్యులు తెలుగు నాడు విద్యుత్ కార్మిక సంఘంలో జాయిన్ అయ్యారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ కార్మికుల సమస్యలు కూటమి ప్రభుత్వంతో పరిష్కారంఅవుతుందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గరనుంచి మా యొక్క సమస్యలు పరిష్కరించేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తుందని వారు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా జగ్గంపేట డివిజన్ నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది.డివిజన్ గౌరవ అధ్యక్షుడు గా డి. రామకృష్ణ,డివిజన్ అధ్యక్షుడు గా డి.శివప్రసాద్,డివిజన్ కార్యదర్శి గా టి.రామకృష్ణ, డివిజన్ కార్యనిర్వాహక అధ్యక్షుడు గా బి. వెంకటరమణ,డివిజన్ అదనపు కార్యదర్శి గా సి హెచ్ లక్ష్మణ్, కోశాధికారి గా కె.వీర బ్రహ్మం లను సభ్యులు ఏకాభిప్రాయంతో ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.


## అర్జీదారుల సంతృప్తికరమైన పరిష్కారాలు ఇచ్చేలా
# అధికారులు పీజీఆర్ఎస్ అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలి

అధికారులను ఆదేశించిన జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్



**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 29..**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక జిల్లాస్థాయి కార్యక్రమం సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద గ్రీవెన్స్ హాలు జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ ట్రైనీ కలెక్టర్ మానీషా జెడ్పీ సీఈవో లక్ష్మణరావు సీపీవో పీ త్రినాథ్ జీజీహెచ్ అడ్మినిస్ట్రేషన్ అధికారి ఎన్. శ్రీధర్ డీఎంహెచ్ఓ డా.జె.నరసింహనాయక్ కాకినాడ డివిజన్ అభివృద్ధి అధికారి పి. వాసుదేవరావు తదితర అధికారుల కాకినాడ జిల్లా చుట్టుపక్కల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులను అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన విచారాణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు కార్డు లలోని పేర్లు మార్పులు చేర్పులు పింఛన్లు ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఆక్రమణలు తొలగింపు డ్రైన్ కాలువల్లో పూడిక తొలగింపు పారిశుధ్యం వంటి అంశాలపై మొత్తం 400 అర్జీలు అందాయని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జేసీ అపూర్వ భరత్ ప్రజల నుంచి వివిధ సమస్యలపై అందిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలన్నారు. అర్జీదారుల సంతృప్తి స్థాయిని పెంచే దిశగా సంబంధిత శాఖల అధికారులు ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి అర్జీలకు నాణ్యమైన పరిష్కరం చూపాలన్నారు. అర్జీదార్లు తమ యొక్క అర్జీల స్థితిని తెలుసుకోవాడానికి 1100 నెంబరుకి నేరుగా ఫోన్ చేసి తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి హాజరు కాలేని అర్జిదారులు తమ యొక్క అర్జీలను వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని జేసీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# తేజస్వినిని అభినందించిన జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 29:** జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయిలో వ్యాసరచన పోటీలో ద్వితీయ బహుమతి సాధించిన సీతానగరం మండలం బొబ్బిలంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొమ్మిదవ తరగతి విద్యార్థిని సోడదాసి తేజస్వినిని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సోమవారం కలెక్టరేట్ లో అభినందించి సర్టిఫికెట్ అందజేశారు. కలెక్టరేట్ లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన తేజస్వినికి రూ.5 వేలు నగదు బహుమతి, సర్టిఫికెట్ అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రేష్మ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షులు గా బాధ్యతలు స్వీకరించిన బడేటి

**ఏలూరు: 29(మనసులో మాట)** ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా బడేటి చంటి సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు చంటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ బాబు, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు లకు ప్రత్యేకంగా జిల్లా అధ్యక్షులుగా నియమించి నందులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఏలూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీని పూర్తిస్థాయిలో బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. అని నియోజకవర్గాల్లోని సమస్యలను పరిష్కారం దిశగా ప్రతి కార్యక్రమం ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించేందుకు రుణాలకు బద్ధంగా ముందుకు సాగుతామన్నారు. కూటమి ప్రభుత్వంలో బిజెపి జనసేన పార్టీ నాయకులతో కలిసి పటిష్టంగా జిల్లాలో ప్రజా సమస్యల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆప్కాబ్ చైర్మన్ గని వీరాంజనేయులు,ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాసరావు, చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యలకు వేగవంతమైన పరిష్కారాలు అందించాలనే లక్ష్యంతో

# ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ...

### - శాసనసభ్యులు వనమాడి కొండబాబు



**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 29..** కాకినాడ నగర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు వేగవంతమైన పరిష్కారాలు అందించాలనే లక్ష్యంతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. కాకినాడ స్మార్ట్ సిటీ లోని సోమవారం ఉదయం 32 33,34,35 డివిజన్లకు సభందించి పాత మున్సిపల్ కార్యాలయం ప్రాంగాణంలో మధ్యాహ్నం 27,28,29,30,31, డివిజన్లకు సంబంధించి అన్నదాన సమాజంలోనూ ప్రజాధర్భర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ స్మార్ట్ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పాల్గొని ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి వాటికి పరిష్కారం మార్గాలు చేపట్టడమే కొరకు ప్రజాదర్బార్ నిర్వహించడం జరుగుతుందని నగర అభివృద్ధి మౌలిక వసతులు త్రాగునీరు పారిశుద్ధ్యం రహదారులు తదితర అంశాలపై ఫిర్యాదులు తగ్గు ముఖం పట్టాయని అన్నారు. ప్రస్తుతం వ్యక్తిగత పెన్షన్ ఇళ్ల స్థలాల కోసం పిర్యాదులు అధికంగా వస్తున్నాయని వాటిని పరిశీలించి సమస్యల పరిష్కారానికి సమయపాలనతో చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామని తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను అక్కడికక్కడే నమోదు చేసి త్వరితగతిన పరిష్కరించే విధంగా సంబంధిత శాఖల అధికారులకు బాధ్యతలు అప్పగించమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రజలకు ప్రభుత్వం మరింత చేరువయ్యేలా చేస్తాయని, ప్రజా సమస్యలపై నేరుగా స్పందించడానికి ఇవి దోహదపడతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమం కార్యక్రమంలో అదనపు కమిషనర్ కేటీ సుధాకర్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వి చరణ్ టిపిఆర్ఓ శైలజ డిసిపి కృష్ణారావు డి కనకారావు స్థానిక కూటమి శ్రేణులు మల్లిపూడి వీరు గదుల సాయిబాబా ఒంటిగంట ధర ఎస్ కే రహీం బాబు గుజ్జు దుర్గ లక్ష్మణరావు బంగారు సూర్యావతీ సత్యనారాయణ చింతలపూడి రవి రిక్క లక్ష్మి పొంగ బుజ్జి పసుపులేటి వెంకటేశ్వరరావు గోపిశెట్టి బూరయ్య కోడూరి పెద్ద రెడ్డనం సత్తిబాబు నేమాని సత్యనారాయణ చిట్టిబాబు మనోహర్ గుప్తా అమలకంటి బలరాం పొంగా సత్య గబ్బర్ సింగ్ బాక్సర్ తోట రెడ్డి కార్పొరేషన్ అధికారులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఇండియన్ లాయర్ అసోసియేషన్ క్యాలెండర్

### ఆవిష్కరించిన కాకినాడ భార్ అధ్యక్ష, కార్యదర్శిలు ఏలూరు సుబ్రహ్మణ్యం చెక్కపల్లి చంటి

**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 29..** ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ (ఐఎల్ఏ ) క్యాలెండర్ను సోమవారం కాకినాడ బార్ అసోసియేషన్ ఆవరణలో కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరు సుబ్రహ్మణ్యం కార్యదర్శి చెక్కపల్లి వీరభద్రరావు (చంటి ) సీనియర్ న్యాయవాదులు జీవి కృష్ణ ప్రకాష్ పి. ప్రసన్నకుమార్ ఏవి సిహెచ్ మూర్తి ఆల్తఫ్ మహమ్మద్ యనమల రామం బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ బండి నరేంద్ర ఐ ఎల్ ఏ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు టి ప్రుదురాజ్ ఉపాధ్యక్షులు కోలా శ్రీహరారావు జిల్లా నాయకులు మంగా శివరామకృష్ణ వడ్డీ శ్రీనివాస్ బాబు జీవి రమణ వారా రాజబాబు ప్రవల్లిక ప్రేమ్ నజీర్ మంగరాజు కుటుంబరావు ముఖేష్ అధిక సంఖ్యలో న్యాయవాదులు పాల్గొన్నారు

# ప్రైవేట్ బస్సు లపై కేసులు నమోదు




**ముమ్మిడివరం (మనసులో మాట ) డిసెంబరు 29:** ప్రయాణికులను సురక్షితంగా గమ్య స్థానాలకు చేర్చేందుకు డ్రైవర్లు భద్రతా నియమాలు పాటించాలని జిల్లా రవాణాధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు సూచించారు. అన్నంపల్లి, ఈతకోట టోల్ ప్లాజా ల వద్ద నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో 8 ప్రైవేట్ బస్సు లపై కేసు నమోదు చేసి రూ. 16,200 అపరాధ రుసుము విధించినట్లు శ్రీనివాస్ తెలిపారు. భద్రతా ప్రమాణాలు లోబడి డ్రైవర్లు బస్సులు నడపాలన్నారు. వెహికల్ ఇన్స్పెక్టర్లు రాజేంద్ర ప్రసాద్, ఒలేటి శ్రీనివాస్, షణ్ముఖ శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రదర్శనతో జిల్లాకు పేరు తేవాలి

### - జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి బురిడి త్రిమూర్తులు - జిల్లా మహిళల కబడ్డీ జట్టు ఎంపిక



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 29:** జనవరి 2 నుండి 5వ తేదీ వరకు భీమవరం జిల్లా వీరవాసరంలో నిర్వహించే అంతర్ జిల్లాల మహిళా కబడ్డీ టోర్నమెంట్లో పాల్గొనే జిల్లా జట్టు ఉత్తమ ప్రదర్శన కనబరిచి జిల్లాకు పేరు తేవాలని జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి బురిడి త్రిమూర్తులు కోరారు. అంతర్ జిల్లాల మహిళా కబడ్డీ టోర్నమెంట్కు హాజరయ్యే జిల్లా జట్టును సోమవారం ఎంపిక చేశారు. స్థానిక ఎస్కేవీటీ కళాశాలలో ఎంపిక కార్యక్రమం జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి బురిడి త్రిమూర్తులు ఆధ్వర్యంలో జరిగింది. జిల్లాలోని 19 మండలాల నుండి కబడ్డీ క్రీడాకారిణులు హాజరై తమ ప్రతిభను ప్రదర్శించారు. అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారిణులను జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి బురిడి త్రిమూర్తులు మాట్లాడుతూ భీమవరంలో జనవరి 2 నుండి 5వ తేదీ వరకు జరిగే 72వ మహిళల అంతర్ జిల్లాల కబడ్డీ టోర్నమెంట్లో జిల్లా నుండి పాల్గొనే జట్టును ఎంపిక చేశామన్నారు. ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా జరిగిందన్నారు. వ్యాయమ ఉపాధ్యాయులు హాజరై జట్టును ఎంపిక చేశారన్నారు. ఈ నెల 2న జరిగే టోర్నమెంట్కు హాజరయ్యే మహిళా జట్టుకు అవసరమైన కిట్లను అందజేసి టోర్నమెంట్కు పంపుతామని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తిరుపాంద్య హాజరై జిల్లా జట్టును అభినందించారు. ఎస్కేవీటీ పీడీ కిషోర్బాబు, అసోసియేషన్ కోశాధికారి ఎస్వీ కుమార్, ఫిజికల్ డైరెక్టర్లు వీ శ్రీనివాస్, ఎస్ వీరబాబు, కే గంగాధర్, సీహెచ్ సువర్ణ, ఎస్ ధనలక్ష్మి, పీవీ దుర్గ, మేఘేంద్రలు పాల్గొన్నారు.

**రాష్ట్ర కబడ్డీ జట్టుకు దుర్గారావు ఎంపిక..**

జాతీయ కబడ్డీ టోర్నమెంట్లో రాష్ట్ర జట్టు తరపున ఆడేందుకు రాజమహేంద్రవరానికి చెందిన పీవీ దుర్గారావు ఎంపికయ్యారు. అంతర్ జిల్లాల కబడ్డీ టోర్నమెంట్లో మంచి ప్రతిభను కనబరిచిన దుర్గారావు రాష్ట్ర కబడ్డీ జట్టుకు ఎంపికయ్యారు. దుర్గారావును జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి బురిడి త్రిమూర్తులు సోమవారం అభినందించారు. అంతర్ రాష్ట్ర కబడ్డీ పోటీలలో మంచి ప్రదర్శన ఇవ్వడం ద్వారా జాతీయ జట్టుకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు.

### ఏలేశ్వరం న్యాయవాది

# బాధ జాన్ బాబు ఆకస్మిక మృతి

### ప్రత్తిపాడు న్యాయమూర్తి ఎల్. గోపీనాథ్ సంతాపం



**ఏలేశ్వరం (మనసులో మాట) డిసెంబర్ 29..** ఏలేశ్వరం కి చెందిన ప్రముఖ న్యాయవాది బాధా జాన్ బాబు (45) మృతికి ప్రత్తిపాడు న్యాయమూర్తి ఎల్. గోపీనాథ్ న్యాయవాదులు చేరుకుని సంతాపం తెలిపారు. ఏలేశ్వరం లో నివాసం ఉంటూన్నా న్యాయవాది బాధ జానుబాబు సోమవారం అకస్మాత్తుగా మృతి చెందారు. ఈయన గత కొంత కాలంగా శ్వాసకోసవ్యాధితో బాధపడుతూ సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న న్యాయమూర్తి ఎల్. గోపీనాథ్, ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ న్యాయవాదులు జాన్ బాబు ఇంటికి చేరుకుని నివాళులర్పించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ జాన్ బాబు ప్రతిభ గల న్యాయవాదే కాక మృదుస్వభావి అని కొనియాడారు. ఆయన వెంట ప్రతిపాడు బార్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కొల్లా వీర్రాజు అధ్యక్షుడు రాజాల చిట్టిబాబు పూర్వపు అధ్యక్షులు చలంకూరి రామకృష్ణ బొగతా శివ న్యాయవాదులు పిల్లి బలరాముడు కాశీ ప్రసాదరావు బొంగుళూరి మధుబాబు పలివెల నాగేంద్ర పలువురు న్యాయవాదులు సిబ్బంది పాల్గొన్నారు.

# రెవెన్యూ క్లినిక్స్ ద్వారా రియల్ టైమ్ లో అర్జీలకు పరిష్కారాలు

### -ప్రజల రెవెన్యూ సమస్యలకు సింగిల్ విండో వేదిక గా రెవిన్యూ క్లినిక్ - జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి





**రాజమహేద్రవరం (మనసులో మాట), డిసెంబరు 29:** రాజమహేంద్రవరం కలెక్టరేట్లో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ సమావేశంతో పాటు రెవెన్యూ క్లినిక్లో ప్రజల రెవెన్యూ సమస్యలను తనతోపాటు ఇతర అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించి రియల్ టైమ్లో పరిష్కరించామని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు అనుసరించి రెవెన్యూ విభాగానికి చెందిన సమస్య పరిష్కార వేదిక తొలి సారిగా నిర్వహించామన్నారు. ఇందులో భాగంగా ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడం జరిగిందన్నారు. స్వీకరించిన అర్జీలలో మూడు రెవెన్యూ ఫిర్యాదులను అక్కడికక్కడే పరిష్కరించామని, మిగిలిన వాటికి సంబంధించి సమస్య ఏ స్థాయిలో ఉందో గుర్తించి తగిన ఎండార్స్మెంట్ జారీ చేసే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రజలకు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఒకే వేదికపై సమస్యల పరిష్కారమే రెవెన్యూ క్లినిక్స్ ప్రధాన ఉద్దేశమన్నారు.

ఎండోమెంట్ భూములకు సంబంధించి ప్రాపర్టీ రిజిస్టర్లో ఉన్న భూములకు తప్పని సరిగా 1-బీ రికార్డులు వచ్చేలా తహసీల్దారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. రెవెన్యూ రికార్డులలో స్పష్టత లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడకూడదని, ప్రతి కేసును సమగ్రంగా పరిశీలించి అర్హులైన వారికి న్యాయం జరిగేలా చూడాలన్నారు. రెవెన్యూ అధికారులు బాధ్యతగా వ్యవహరించి రికార్డుల సవరణలు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు.

జనవరి 2 నుంచి 9వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించి పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తారని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ఈ ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు లేకుండా ఆర్డీవోలు, తహసీల్దార్లు రెండవ తేదీన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. పంపిణీ చేసే విషయాన్ని ప్రజా ప్రతినిధులకు కూడా ముందుగానే తెలియజేయాలని స్పష్టం చేశారు. పట్టాదారు పాసు పుస్తకాలు పారదర్శకంగా పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

మండలాల వారీగా రెవెన్యూ ఫిర్యాదులపై తహసీల్దార్లకు అందిన అర్జీలను సమీక్షించిన కలెక్టర్, వాటిలో తహసిల్దార్ స్థాయిలో పరిష్కరించాల్సినవి, ఆర్డీవో, జాయింట్ కలెక్టర్ లేదా కలెక్టర్ స్థాయిలో పరిష్కరించాల్సిన సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజల అర్జీలు అనవసరంగా పెండింగ్లో ఉండకుండా ప్రతి దశలో స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని అధికారులకు సూచించారు. అదే సమయంలో వివిధ జిల్లా స్థాయి అధికారులతో ఆయా శాఖలకు చెందిన అర్జీలను స్వీకరించడం, సంబంధించిన శాఖల అధికారులకి ఎండార్స్ మెంట్ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ మాట్లాడుతూ రెవెన్యూ గ్రీవెన్స్కు సంబంధించిన అర్జీలను తహసీల్దార్లు ఎలాంటి పక్షపాతం లేకుండా రెండు పక్షాలను సమగ్రంగా విని, అన్ని ఆధారాలను పరిశీలించిన తరువాత మాత్రమే పరిష్కరించాలని స్పష్టం చేశారు. న్యాయ సమ్మతంగా తీసుకునే నిర్ణయాల వల్ల ప్రజలకు రెవెన్యూ వ్యవస్థపై నమ్మకం పెరుగుతుందని, ప్రభుత్వం ఆశించిన విధంగా సింగిల్ విండో విధానం ఫలప్రదంగా అవుతుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు.

**రెవెన్యూ క్లినిక్ అర్జీదారు మాటల్లో ..**

కొవ్వూరు ప్రాంతానికి చెందిన మద్దిపట్ల పూర్ణ రోజా మాట్లాడుతూ, తాను కొవ్వూరు ప్రాంతంలో భూమి కొనుగోలు చేయడం జరిగిందని, అయితే కొనుగోలు చేసిన భూమికి సంబంధించిన అండంగల్లో సర్వే నంబర్ కనిపించక పోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నానని తెలిపారు. భూ వివరాలు ఆన్లైన్ రికార్డుల్లో ప్రతిబింబించక పోవడంతో రెవెన్యూ క్లినిక్లో అర్జీ అందజేశానన్నారు. తన అర్జీపై తహసీల్దార్, రెవెన్యూ డివిజన్ అధికారి తక్షణమే స్పందించి సమస్యను పరిశీలించి, సంబంధిత వివరాల ఆన్ లైన్ మార్పు కోసం అక్కడికక్కడే ప్రతిపాదనలు సిద్ధం చేసి జాయింట్ కలెక్టర్ లాగిన్కు సిఫార్సు చేశారని తెలిపారు.

తదనంతరం శాఖాపరమైన విధానంలో సీసీఎల్ఏకు ప్రతిపాదనలు పంపి, తన భూమికి సంబంధించిన వివరాలను ఆన్లైన్లో మార్పు చేయడం జరిగిందని అధికారులు తెలియజేశారనన్నారు. ప్రస్తుతం రెవెన్యూ అడంగల్ రికార్డులో తన పేరు మీద భూ వివరాలు స్పష్టంగా కనబడుతున్నాయని, డిజిటల్ సైన్తో కూడిన సంబంధిత పత్రం కూడా తనకు అందించారని తెలిపారు. రెవెన్యూ క్లినిక్ ద్వారా తక్షణ పరిష్కారం లభించడంపై రాష్ట్ర ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరికి, జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ కి, సంబంధిత రెవెన్యూ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ అర్జీలు స్వీకరణ కార్యక్రమం లో జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, డీఆర్వో టీ సీతారామ మూర్తి, ఆర్డీవోలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు, సర్వే అధికారులు, జిల్లా అధికారులు, 19 మండలాల తహశీల్దార్లు, కలెక్టరేట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియాను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

### జిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకులు ఎన్. విజయ్ కుమార్



**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబరు 29..** జగ్గంపేట సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయం నందు జగ్గంపేట మరియు గండేపల్లి మండలాల గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు గ్రామ ఉద్యాన సహాయకులు మరియు జగ్గంపేట మరియు గండేపల్లి డీలర్లకు జిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకుల ఎన్ విజయ్ కుమార్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ యూరియాను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రైవేట్ డీలర్లుకు హెచ్చరికలు జారీ చేశారు. అంతేకాక రైతు సేవ కేంద్రాలు మరియు సొసైటీలో అందుబాటులో ఉన్న యూరియాను యూరియా కార్డుల ద్వారా పంపిణీ చేయాలని దీనిని అతిక్రమిస్తే తగు చర్యలకు బాధ్యత వహిస్తారని హెచ్చరించారు అంతేకాక ఇప్పుటి వరకు వేసిన నాట్లకు మరియు పంటలకు యూరియా అందుబాటులో ఉందని రైతులందరికీ తెలియజేయాలని వి ఏ ఏ లకు వి హెచ్ ఏ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్ రాగంపేట సొసైటీ అధ్యక్షుడు కందుల కొండయ్య చౌదరి మరియు రెండు మండలాల వ్యవసాయ అధికారులు మరియు డీలర్లు సిబ్బంది పాల్గొన్నారు



## ఒక రోజు ముందుగానే 2026 జనవరి నెల ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ..

- లబ్ధిదారులకు ఈ నెల 31న ఇంటి వద్దే పింఛను సొమ్ము పంపిణీ..
- జిల్లాలో 2.70 లక్షల మందికి రూ.117.94 కోట్ల పింఛను సొమ్ము పంపిణీకి పటిష్ట ఏర్పాట్లు..
- జిల్లాలో 2026, జనవరి నెలలో కొత్తగా 448 స్పౌజ్ పింఛన్లు మంజూరు..
- తొలిరోజే నూరు శాతం పింఛన్ల పంపిణీకి అధికారులు కృషి చేయాలి.
- కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి.

కాకినాడ (మనసులో మాట) డిసెంబరు 29.. 2026 జనవరి నెల ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణి కార్యక్రమాన్ని ఒకరోజు ముందుగానే డిసెంబర్ 31న నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు సామాజిక భద్రత కింద జిల్లాలో ఎన్టీఆర్ భరోసా 2026 జనవరి నెల 1వ తేదీ ఆంగ్ల నూతన సంవత్సరం కారణంగా అవ్వ తాతలకు, దివ్యాంగులకు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఇతర పింఛనుదారులకు ఒకరోజు ముందుగానే డిసెంబర్ 31న సొమ్ము పంపిణీ చేసేందుకు ప్రతిష్ట ఏర్పాట్లు చేసినట్టు ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో 2026 జనవరి నెలకు సంబంధించి కాకినాడ జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కింద 2,70,550 మందికి రూ.117.94 కోట్లు పంపిణీకి సర్వం సిద్ధం చేశామన్నారు. ఇందుకు క్షేత్రస్థాయి సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసామన్నారు. అదేవిధంగా జిల్లాలో 2026 జనవరి నెలలో కొత్తగా 448 స్పౌజ్ పింఛన్లు మంజూరు అయ్యాయని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు బుధవారం ఉదయం 6.30 గంటల నుంచే సచివాలయం సిబ్బంది పింఛను దారులకు తమ ఇంటి వద్దనే సొమ్ము అందజేయడం జరుగుతుందన్నారు. తొలి రోజే నూరు శాతం పింఛన్ల పంపిణీ పూర్తి చేసేలా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

జిల్లాలో మండలాల వారీగా పింఛను దారులు వివరాలు..

గండేపల్లి మండలం 8341 పింఛనుదారులకు రూ. 3.66 కోట్లు, గొల్లప్రోలు మండలం 7586 ఫింఛనుదారులకు రూ.3.32 కోట్లు, గొల్లప్రోలు అర్బన్ 2836 ఫింఛనుదారులకు రూ.1.18 కోట్లు, జగ్గంపేట మండలం 11,931 పింఛనుదారులకు రూ.5.29 కోట్లు

కాజులూరు మండలం 9823 పింఛనుదారులకు రూ. 4.26 కోట్లు,కాకినాడ రూరల్ 18166 పింఛను దారులకు రూ. 7.84 కోట్లు, కాకినాడ అర్బన్ 29243 పింఛను దారులకు రూ. 12.75 కోట్లు, కరప మండలం 11210 పింఛను దారులకు రూ. 4.87 కోట్లు, కిర్లంపూడి మండలం 11014 ఫింఛనుదారులకు రూ. 4.93 కోట్లు, కోటనందూరు 7655 పింఛను దారులకు రూ. 3.35 కోట్లు, కొత్తపల్లి 12 399 పింఛను దారులకు రూ. 5.27 కోట్లు, పెదపూడి మండలం 10 328 పింఛనుదారులకు రూ. 4.40 కోట్లు, పెద్దాపురం 11513 పింఛను దారులకు రూ.4.97 కోట్లు, పెద్దాపురం అర్బన్ 5995 పింఛను దారులకు రూ .2.62 కోట్లు, పిఠాపురం 10935 పింఛను దారులకు రూ. 4.69 కోట్లు, పిఠాపురం అర్బన్ 5596 ఫింఛనుదారులకు రూ. 2.62 కోట్లు, ప్రత్తిపాడు 11436 పింఛను దారులకు రూ. 5.05 కోట్లు, రౌతులపూడి 7884 పింఛను దారులకు రూ.3.47 కోట్లు సామర్లకోట మండలం 11524 పింఛను దారులకు రూ.4.97 కోట్లు, సామర్లకోట అర్బన్ 6227 పింఛను దారులకు రూ.2.72 కోట్లు, శంఖవరం 7489 పింఛను దారులకు రూ.3.25 కోట్లు, తాళ్ళరేవు 11383 పింఛను దారులకు రూ.4.94 కోట్లు, తొండంగి మండలం 12339 ఫింఛను దారులకు రూ.5.47 కోట్లు, తుని మండలం 12166 పింఛను దారులకు రూ. 5.35 కోట్లు, తుని అర్బన్ 5275 పింఛను దారులకు రూ.2.34 కోట్లు, ఏలేశ్వరం మండలం 6601 పింఛను దారులకు రూ.2.94 కోట్లు, ఏలేశ్వరం అర్బన్ 3655 పింఛను దారులకు రూ. 1.60 కోట్లు

జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ సకాలంలో పంపిణీ పూర్తి చేసేలా అధికారులు.. కింది స్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుని పింఛన్ల పంపిణీ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులకు సూచించారు.

### కాబోయే విశ్వగురు భారత్... - గీత నేర్చుకుంటే రాత మారుతోంది
### హరినామ కీర్తనలతో మారు మ్రోగిన ప్రాంగణం

# ఘనంగా హిందూ సమ్మేళనం



యానాం (మనసులో మాట), డిసెంబరు 29: యానాం కనకాలపేట, సుంకరపాలెం శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి ఆలయంలో సోమవారం హిందూ సమ్మేళనం ఘనంగా జరిగింది. యానాం ఆర్ ఎస్ ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈకార్యక్రమానికి ఆంధ్ర తెలంగాణ విశ్వహిందూ పరిషత్ క్షేత్ర కార్యదర్శి తనికెళ్ళ సత్య రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆర్ ఎస్ ఎస్ వందేళ్ల చరిత్రను, హిందూ ధర్మ పరిరక్షణకు చేసిన కృషిని వివరించారు. హిందువులను జాగృతం చేయడమే ప్రధాన లక్ష్యమన్నారు. భరత భూమి రత్నగర్భ అన్నారు. వెయ్యేళ్ళ బానిసత్వం తర్వాత కూడా బలంగా నిలబడిన దేశం హిందూ దేశం అని అన్నారు. భవిష్యత్తులో మరోసారి బానిసత్వంలో పడకుండా హిందూ బంధువులు అప్రమత్తంగా ఉండాలన్నారు. దేవాలయాలు సెక్యులర్ కేంద్రాలు కాదని, హిందువుల ఆధ్యాత్మిక కేంద్రాలు అన్నారు. అన్యమత ప్రచారాలను అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. 2037 నాటికి మన దేశం జగద్గురుగా మారాలన్నారు. గాడిమొగ శ్రీ రాధాకృష్ణ మందిర అధ్యక్షులు డాక్టర్ సంగాడి పూసలయ్య ప్రభుజి ముఖ్య అతిథులుగా హాజరై హిందూ ధర్మ ప్రాముఖ్యతను, భగవద్గీత గొప్పతనాన్ని వివరించారు. భగవద్గీత ప్రతి ఇంట్లో ఉండాలని, ప్రతి ఒక్కరూ భగవద్గీత చదివి ఆచరించాలి అన్నారు. ప్రతీ తల్లీ తమ బిడ్డలను శ%శీ%బాజీ ఛత్రపతి శివాజీలాగా పెంచాలన్నారు. భగవద్గీతలో పలు శ్లోకాలను చదివి అర్థాన్ని వివరించారు. అనంతరం భక్తులచే హరి నామ సంకీర్తనలు చేస్తూ నృత్యాలు చేయించారు. ఈ సందర్భంగా కళాకారులు, చేతి వృత్తుల వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు మోపురి శ్రీనివాస్ కిరణ్, అధ్యక్షులు నల్ల వెంకన్న, స్థానిక సర్పంచ్ టిల్లపూడి నాగేశ్వరరావు, సమితి ప్రతినిధులు హంసాని రామలక్ష్మణుడు, గూటం శివ గణేష్, ఇంజరం సర్పంచ్ ముద్దన వెంకట శివరామ ప్రసాద్, శాఖ శంకరుడు, ముత్యాల జయలక్ష్మి, సలాది శ్రీనివాస్, ఉంగరాల వెంకటేశ్వరరావు, పోలిశెట్టి దుర్గా కుమారి, తుపాకుల ప్రసాదరావు, కోన కొండబాబు, చిక్కాల నరసింహమూర్తి, తోట రాజు, అరవింద్, వివిధ గ్రామాల ప్రతినిధులు, హిందూ బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రి ఆగడాలపై వర్మ ఫైర్

- రసీదులు ఇవ్వకుండా రోగుల వద్ద అదనంగా డబ్బులు వసూలు చేశారంటూ భారీ స్కాం బయటపెట్టిన వర్మ..
- అచ్చంపేట జంక్షన్ సమీపంలో గల ప్రైవేట్ ఆస్పత్రి పై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్.



పిఠాపురం మనసులో మాట డిసెంబరు 29: ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచిత వైద్యం అందజేయాల్సి ఉండగా, రోగుల నుండి అదనపు వసూళ్లకు పాల్పడుతున్న ప్రైవేటు ఆసుపత్రుల తీరుపై మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఒక వైపు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఎంతో పారదర్శకంగా వ్యవహరిస్తూ, ప్రతి నెల ఆరోగ్యశ్రీ బిల్లులను సకాలంలో చెల్లిస్తున్నారని వర్మ గుర్తుచేశారు. ప్రభుత్వం నుండి పూర్తి స్థాయిలో నిధులు అందుకుంటూ కూడా, సదరు ప్రైవేటు ఆసుపత్రి యాజమాన్యం నిరుపేద రోగుల వద్ద నుండి అదనంగా డబ్బులు వసూలు చేయడం అత్యంత దారుణమని మండిపడ్డారు.

రసీదులు ఇవ్వకుండా అక్రమ వసూళ్లు:

ప్రైవేటు ఆసుపత్రులు రోగుల వద్ద నుండి అదనపు సొమ్ము తీసుకుంటూ, కనీసం వాటికి సంబంధించిన రసీదులు కూడా ఇవ్వడం లేదని వర్మ ఆరోపించారు. ఇటువంటి చర్యల వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేదల ఆరోగ్యంతో చెలగాటమాడితే ఊరుకునేది లేదని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఇకనైనా ఆసుపత్రి యాజమాన్యాలు తమ పద్ధతి మార్చుకోవాలని, లేనిపక్షంలో బాధితుల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని వర్మ హెచ్చరించారు. బాధితురాలు దక్కుమల్ల బేబీ రత్నం కథనం మేరకు పిఠాపురం మండలం చందుర్తి గ్రామానికి చెందిన దక్కుమల్ల గంగరాజు ప్రమాదవశాత్తు గాయపడి ఆసుపత్రిలో వైద్య నిమిత్తం చేరరు. ఆరోగ్యశ్రీ లో వైద్యం పూర్తవుతుందని చెప్పి తర్వాత శస్త్ర చికిత్స మధ్యలో మరొక లోపం గుర్తించామంటూ దానికోసం అదనంగా 1,50,000రూపాయలు

చెల్లించాలని డిమాండ్ చేశారు. వైద్య ఖర్చులు నిమిత్తం మరొక లక్ష రూపాయలు మొత్తం మీద ఆరోగ్యశ్రీ కాకుండా 2,50,000 సొమ్మును తీసుకుని కూడా తన భర్త రికవరీ అవ్వకుండా మరణించినట్లు బాధితురాలు తన ఆవేదనను వ్యక్తం చేసింది.


కొత్త సింహాద్రిపురం గ్రామానికి చెందిన గొల్ల కుమారి కాలేయ వ్యాధితో సదరు ఆసుపత్రిలో చేరగా ఆరోగ్యశ్రీలో కాకుండా అదనంగా మరొక లక్ష 50 వేల రూపాయలు వసూలు చేసినట్లు బాధితులు వర్మ సమక్షంలో మీడియా ఎదుటి తెలిపారు. తక్షణమే సదరు ప్రైవేట్ ఆసుపత్రి యొక్క నెట్వర్క్ ఆసుపత్రులు అన్నింటి పైన ఆరోగ్యశ్రీ కి సంబంధించి పూర్తిస్థాయి ఎంక్వయిరీ చేయాలని బాధితులకు అదనంగా చెల్లించిన సొమ్మును తక్షణమే చెల్లించాలని వర్మ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

### యుద్ధ ప్రాతిపదికన కొండయ్య సర్ ప్లస్

# కాలువ గేట్ల మరమ్మత్తు..

### వృథాగా పోతున్న సాగునీటిని అరికట్టిన కూటమి నాయకులు..





కపిలేశ్వరపురం (మనసులో మాట) డిసెంబర్ 29.. కపిలేశ్వరపురం పెద్ద వంతెన వద్ద సాగునీటి వృథాకు కూటమి నాయకులు అడ్డుకట్ట వేశారు. కొండయ్య సర్ ప్లస్ కాలువ గేట్లు తుప్పు పట్టి ఊడిపోవడంతో గత ఏడు రోజులుగా నీరు వృథాగా పోతోంది. ఈ విషయాన్ని గమనించిన స్థానిక సర్పంచ్, సొసైటీ చైర్మన్ మరియు కూటమి నాయకులు వెంటనే స్పందించి, ఇరిగేషన్ అధికారులతో కలిసి సోమవారం మరమ్మత్తు పనులు చేపట్టారు. బ్రిటిష్ కాలం నాటి ఈ కట్టడాల పట్ల గత వైసిపి ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి నెలకొందని కూటమి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగర సొసైటీ చైర్మన్ పుచ్చల శ్రీనివాస్, సర్పంచ్ శాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇరిగేషన్ ఏఈలు సుందర్ సింగ్, కృష్ణ త్రిమూర్తులు తమ సిబ్బందితో కలిసి యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించారు. ముందుగా ఇసుక బస్తాలతో నీటి ప్రవాహాన్ని అడ్డుకుని, అనంతరం శాశ్వత ప్రాతిపదికన కొత్త గేట్లను బిగించేందుకు ఏర్పాట్లను చేస్తున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ శాక శ్రీనివాస్ మాట్లాడుతూ.. గత వైసీపీ పాలనలో సాగునీటి సంఘాలను నిర్వీర్యం చేసి రైతుల కష్టాలను గాలికి వదిలేశారని విమర్శించారు.

# సత్తా చాటిన ముమ్మిడివరం బాలికల పాఠశాల విద్యార్థినిలు

ముమ్మిడివరం(మనసులో మాట) డిసెంబరు 29: ముమ్మిడివరం జెడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల విద్యార్థులు మద్రాస్ ఐఐటీతో డాటా ఎనాలసిస్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాథమిక భావనల కోర్సు పూర్తి చేసుకుని సర్టిఫికెట్లు పొందారని ప్రధానోపాధ్యాయరాలు సి. హె చ్ పరిమళ సోమవారం తెలిపారు.

వీరిలో శిరిగినీడి రిషి అమృత 100 కి 100 మార్కులతో,ఇళ్ల మహా విద్య శ్రీ, రాచకొండ చంద్రిక లు 100 కి 80 మార్కులతో తమ ప్రతిభ ను చాటుకున్నారు. విద్యార్థులను ప్రోత్సహించిన స్పాక్ పర్సన్ గా ఆంగ్ల ఉపాధ్యాయులగా డా. సురేఖ వాణి ఐఐటీ మద్రాస్ కి పాఠశాల కు మధ్య వారధి గా నిలిచి పాఠశాల ప్రతిభ కి అండగా నిలిచారన్నారు. ఈ కోర్స్ లో ప్రతిభ చాటిన విద్యార్థి లను పాఠశాల ప్రధానోపాధ్యాయునీ సి హెచ్. పరిమళ, డా. సురేఖ వాణి, మంగాదేవి, సత్య వేణి లతో పాటు పలువురు అభినందించారు



## అనపర్తి లో నూతనంగా ఏర్పాటు చేసిన టిడిపి కార్యాలయం

అనపర్తి (మనసులో మాట) డిసెంబర్ 29 : అనపర్తి మండలం అనపర్తి గ్రామంలో నూతనంగా టిడిపి కార్యాలయం ప్రారంభించిన యువ నాయకుడు టిడిపి ఇన్చార్జి నల్లమిల్లి మనోజ్ రెడ్డి, కార్యాలయంను సోమవారం సాయంత్రం ప్రారంభించారు. అనపర్తి శ్రీనగర్ కాలనీలో ప్రారంభించిన ఈ కార్యాలయానికి అధిక సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు,విచ్చేశారు. ఈ కార్యక్రమంలో బాసి, తమలంపూడి సుధాకర్ రెడ్డి, వెంకన్నబాబు, ఎన్. బాబురావు, మామిడి శెట్టి శ్రీను, సూర్య, దత్తుడు శ్రీను, చిన్న బుజ్జి, శ్రీనివాస్, వైజాగ్ శ్రీను, సతీషు తదితరులు పాల్గొన్నారు.

## మెగా క్రిస్టమస్ వేడుకలు ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి



అనపర్తి (మనసులో మాట) డిసెంబర్ 29: రంగంపేట మండలం మర్రిపూడి గ్రామం, అగాపే చర్చ్ ప్రాంగణంలో వైయస్ఆర్సీపీ క్రిస్టియన్ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రెవ. మోర్త శ్రవణ్ కుమార్ నేతృత్వములో, జరిగిన మెగా క్రిస్మస్ వేడుకలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి. ఈ సందర్భంగా పాస్టర్లు అందరూ డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి గారిని గజమాలతో ఘనంగా సత్కరించి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రిమ్మలపూడి శ్రీదేవి వెంకటేశ్వరరావు(అబ్బు), గ్రామ సర్పంచ్ వేము మాధవి, చిరంజీవి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పుట్టినరోజు వేడుకలు



ముమ్మిడివరం (మనసులో మాట) డిసెంబరు 29: ముమ్మిడివరం వ్యవసాయ మార్కెటింగ్ చైర్ పర్సన్ ఓగూరి భాగ్య శ్రీ పుట్టినరోజు వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. అభిమానుల సమక్షంలో భాగ్య శ్రీ కేక్ కట్ చేశారు. వారి జన్మదినం సందర్భంగా వృద్ధులకు, అనాథాశ్రమానికి అవసరమైన నిత్యావసర వస్తువులను అందజేసి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా భాగ్య శ్రీ మాట్లాడుతూ.. నాకు మార్కెటింగ్ కమిటీ పదవి ఇచ్చిన జన సేనాని పవన్ కళ్యాణ్ కి నేను ఋణపడి ఉంటానని తన పదవి ద్వారా అభివృద్ధి చేసేందుకు అవకాశం ఇచ్చిన ప్రజల రుణం తీర్చుకునేందుకు అహర్నిశలు కృషి చేస్తానన్నారు. అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. పుట్టినరోజు సందర్భంగా ప్రజలు తనపై చూపించిన అభిమానానికి ఎల్లప్పుడు రుణపడి ఉంటానన్నారు. తన పుట్టినరోజున సేవా కార్యక్రమాలు నిర్వహించిన అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో గుద్దటి జమ్మి, దూడల స్వామి నాయుడు, బద్రి రమా లతో పాటు జనసేన కార్యకర్తలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మద్యం బాటిల్ వీడు బతుకును చూడు

- డిసెంబరు 31 జనవరి ఒకటో తేదీన మద్యం షాపులను పూర్తిగా బంద్ చేయాలి
- యువత మేలుకో! మద్యం వద్దు మార్పు ముద్దు..



పిఠాపురం మనసులో మాట డిసెంబరు 29: మద్యం మత్తులో నూతన సంవత్సర వేడుకలు జరుపుకుని ఆరోగ్యాన్ని చిత్తు చేసుకోవద్దంటూ గోకివాడలో ర్యాలీ కార్యక్రమం జరిగింది. పిఠాపురం మండలం గోకివాడ గ్రామంలో సోమవారం నాడు మాదకద్రవ్యాల వ్యతిరేక పోరాట సమితి జిల్లా నాయకుడు వేమగిరి తలుపులయ్య గోకివాడ గ్రామ మహిళలతో కలిసి మద్యపానానికి వ్యతిరేకంగా అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేమగిరి తలుపులయ్య మాట్లాడుతూ డిసెంబర్ 31 నాడు యువకులు మద్యపానంతో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని అయితే అది దుష్పరిణామాలకు దారితీస్తుందని దానిని మానుకోవాలని సూచిస్తున్నట్లు తెలిపారు. మద్యం మత్తులో బైకులు అతి వేగంగా నడుపుతూ ప్రమాదాలకు గురై ప్రతి సంవత్సరం నూతన సంవత్సర వేడుకల్లో అనేక మంది యువకులు ప్రాణాలను కోల్పోయి కుటుంబాలకు కడుపు కోత మిగులుతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్క తల్లిదండ్రి తమ పిల్లలు జనవరి 31 వేడుకల్లో మద్యం సేవించకుండా ఉండేందుకు జాగ్రత్త పడాలన్నారు. డిసెంబర్ 31వ తేదీ నుండి జనవరి ఒకటో తేదీ వరకు రెండు రోజులు పాటు ప్రభుత్వం పూర్తిగా మద్యం దుకాణాలను నిలిపివేసేలా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో లోడా సూరిబాబు, వేమగిరి పాప, మోర్త లోవ, ముప్పిడి నానాజీ, చెల్లూరి కొండమ్మ, వేమగిరి చిన్నారి, వేమగిరి భవాని, వేమగిరి మరియమ్మ, వేమగిరి ప్రేమలత, ముప్పిడి బేబీ,శేషారత్నం, చెల్లూరి సూర్యకుమారి,వేమగిరి మహాలక్ష్మి, వేమగిరి మరిడమ్మ, వేమగిరి శ్రీలత, గ్రామ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
మంగళవారం 30 డిసెంబర్ 2025


# తిరుమలలో తెలంగాణ భవన్, అసెంబ్లీలో మాజీ మంత్రి కీలక డిమాండ్

కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో తెలంగాణకు ప్రాధాన్యత తగ్గుతుందా? రాష్ట్రం విడిపోయిన తర్వాత తెలంగాణకు చెందిన ప్రజా ప్రతినిధులు తమ సిఫార్సు లేఖలను కూడా అసెంబ్లీలో తీర్మానం చేసి, ఏపీ సీఎం చంద్రబాబుకు విజ్ఞప్తి చేసుకుని మరీ వీఐపీ దర్శనాలు పొందారు. దర్శనాల సంగతి కొలిక్కి వచ్చినా.. వసతి గదులు ఇబ్బంది ఉన్నాయంటూ తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో కీలక డిమాండ్ తెరపైకి వచ్చింది.

**తిరుమలకు వెళ్తే ఇబ్బందులు..!**

రాష్ట్రం విడిపోయిన తర్వాత తెలంగాణకు చెందిన వారు తిరుమల శ్రీవారిని దర్శించుకోవడం ఇబ్బందిగా మారిందని గత కొంతకాలంగా పలువులు ప్రజాప్రతినిధులు మీడియా ముందే తమ గోడు వెళ్లబోసుకున్నారు. ప్రోటోకాల్ ఉన్న ప్రజాప్రతినిధులు మినహాఇస్తే వారికి అత్యంత ముఖ్యమైన వారికి ఇచ్చే సిఫార్సు లేఖల విషయంలో చాలా గందరగోళం నెలకొన్న తర్వాత టీటీడీ తెలంగాణ నేతల విజ్ఞప్తిని కూడా పరిగణలోకి తీసుకుని వారికి కూడా సిఫార్సు లేఖలకు అవకాశం కల్పించింది. అయితే నిన్న అసెంబ్లీ సమావేశాలలో మాజీ మంత్రి గంగుల కమలాకర్ తన ఆవేదనను సభకు తెలియజేశారు. తెలంగాణా నుంచి తిరుమలకు వెళ్ళిన ప్రజా ప్రతినిధులకు అయితే ఇబ్బందులే ఎదురవుతున్నాయని బాధను వ్యక్తం చేశారు.

**శబరిమలలో 5 ఎకరాల్లో..**

ఆయన మాట్లాడుతూ.. తిరుమలలో తెలంగాణ భవన్ నిర్మించాలని సభకు విజ్ఞప్తి చేశారు. కర్ణాటక వాళ్లకు అద్భుతమైన కర్ణాటక భవన్ ఉందని, తమిళనాడు వాళ్లకు కూడా భవన్ ఉందని.. తద్వారా వారికి ప్రాధాన్యత కల్పిస్తున్నారన తెలిపారు. తెలంగాణ భవన్ కూడా నిర్మిస్తే వసతి సౌకర్యాలు మెరుగవుతాయని అన్నారు. అలాగే బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో శబరిమలలో తెలంగాణ భవన్ నిర్మాణానికి 5 ఎకరాల స్థలం కేటాయించడం జరిగిందన, సీఎం రేవంత రెడ్డి చొరవ తీసుకుని వెంటనే శబరిమలలో కూడా తెలంగాణ భవన్ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు.



ఈనెల 31వ తేదీన

## కౌన్సిల్ అత్యవసర సమావేశం..

### మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణ

ధర్మవరం డిసెంబర్ 29 (మనసులో మాట) పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయం లోని కౌన్సిల్ హాలు నందు ఈనెల 31వ తేదీ బుధవారం ఉదయం 11 గంటలకు కౌన్సిల్ అత్యవసర సమావేశమును నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ సమావేశంలో 2026-27 బడ్జెట్ చర్చించే అంశము ఉంటుందని తెలిపారు. తదుపరి పట్టణంలోని పలు సమస్య లపై చర్చించడం జరుగుతుందన్నారు. కావున కౌన్సిలర్లు సకాలంలో హాజరుకావాలని వారు తెలిపారు.

### పాక్సో కేసులో ముద్దాయికి

## 5 సంవత్సరాలు జైలు శిక్ష

## రూ. 6000 జరిమానా

### బాధిత బాలికకు ప్రభుత్వం తరపున 75 వేల రూపాయలు నగదు.

### డి.ఎస్.పి హేమంత్ కుమార్.



ధర్మవరం డిసెంబర్ 29 (మనసులో మాట) సుమారు 6 నెలల క్రితం అనగా 5/5202 5వ తేదీ ధర్మవరం మండలంలోని గుడ్లూరు గ్రామ శివారులో బాధిత బాలిక ప్రైవేట్ పార్ట్స్ను తన మొబైల్ లో ఫోటోలు తీసి అసభ్యంగా ప్రవర్తించాడన్న ఫిర్యాదు మేరకు అప్పట్లో రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు కావడం జరిగింది. దీంతో కోర్టులో విచారణ జరగగా గరుడంపల్లి నరసింహులు ఫోక్ షో కేసులో ముద్దాయికి ఐదు సంవత్సరాలు జైలు శిక్ష తోపాటు 6000 రూపాయల జరిమానా విధించడం జరిగిందని, అదేవిధంగా బాధిత బాలికకు ప్రభుత్వం తరఫున 75 వేల రూపాయలు నగదును ఇవ్వడం జరిగిందని డిఎస్పి హేమంత్ కుమార్ తెలిపారు. తదుపరి వారు మాట్లాడుతూ అనంతపురం స్పెషల్ ఫోక్సో కోర్టు మేజిస్ట్రేట్ ఈ తీర్పులు ఇవ్వడం జరిగిందన్నారు.

ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ప్రభాకర్ ఆధ్వర్యం లో అనంతపురం పి పి లక్ష్మీనారాయణ, లైజనింగ్ ఆఫీసర్ శ్రీనివాసులు, సకాలంలో సాక్షులని హాజరు పరిచి శిక్ష పడేలా చేసిన ధర్మవరం రూరల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు , కోర్టు హెడ్ కానిస్టేబుల్ రామాంజనేయులు, అధికారులని సిబ్బందిని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ అభినందించారు.

# ఎస్సీ నాయకులపై వివక్షాత్మక వ్యవహారం

# పోలీస్ అధికారుల అహంకారానికి నిదర్శనం

### బత్తలపల్లి ఎస్సై సోమశేఖర్ ప్రవర్తనను ఖండించిన జిల్లా వ్యాప్తంగా దళిత సంఘాలు




**పుట్టపర్తి డిసెంబర్ 29 (మనసులో మాట)..** శ్రీ సత్యసాయి జిల్లా బత్తలపల్లి పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ఎస్సై సోమశేఖర్ వివక్షాత్మకంగా, అవమానకరంగా వ్యవహరించారని ఆరోపిస్తూ జిల్లా వ్యాప్తంగా ఉన్న దళిత సంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు జిల్లా అడిషనల్ ఎస్పీకి అధికారికంగా ఫిర్యాదు అందజేశారు. ఈ ఫిర్యాదుకు ఎమ్మార్పీఎస్, ఏపీఎంఆర్పీఎస్, డిహెచ్పిఎస్, బహుజన్ సమాజ్ పార్టీ తదితర దళిత సంఘాలు సంయుక్తంగా మద్దతు ప్రకటించాయి. ఫిర్యాదు స్వీకరించిన అడిషనల్ ఎస్పీ స్పందిస్తూ, ఈ అంశంపై న్యాయబద్ధమైన విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు దళిత సంఘాల నాయకులు తెలిపారు. ఘటన నేపథ్యం ప్రజాస్వామ్య విలువలకు భంగం ఈ నెల 26వ తేదీన ఎమ్మార్వో కార్యాలయంలో నిర్వహించిన ఒక స్థల వివాద సామరస్య పరిష్కార సమావేశంలో, బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన సాకే వినయ్ పట్ల ఎస్సై సోమశేఖర్ అహంకారపూరితంగా వ్యవహరించారని నాయకులు ఆరోపించారు. "నువ్వు బయటికి వెళ్లిపో నీకు ఇది సంబంధం లేని పని" అంటూ బహిరంగంగా అవమానించడం రాజ్యాంగం కల్పించిన సమానత్వ హక్కును కాలరాయడమేనని వారు విమర్శించారు. ఎస్సైపై ప్రధాన ఆరోపణలు కుల వివక్ష: ప్రభుత్వ కార్యాలయాల్లో ఎస్సీ నాయకులు, దళిత సంఘాల ప్రతినిధుల పట్ల వివక్ష చూపడం బాధ్యతారాహిత్యం: పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల ఫిర్యాదులకు సరైన స్పందన ఇవ్వకపోవడం అధికార దుర్వినియోగం: పీజీఆర్ఎస్ ఫిర్యాదులను విచారణ లేకుండానే క్లోజ్ చేయడం, బాధితులను అక్రమ కేసులతో బెదిరించడం ఇది వ్యక్తిగత అవమానం కాదు – ఎస్సీ సమాజంపై దాడి. ఈ ఘటన ఒక వ్యక్తికి మాత్రమే సంబంధించినది కాదని, మొత్తం ఎస్సీ సమాజాన్ని అవమానించే చర్యగా దళిత సంఘాలు పేర్కొన్నాయి. ఇలాంటి అధికారుల ప్రవర్తన ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తోందని ఆందోళన వ్యక్తం చేశాయి. హెచ్చరిక – ఉద్యమానికి సిద్ధం అడిషనల్ ఎస్పీ హామీ ఇచ్చినప్పటికీ, తక్షణమే స్పష్టమైన శాఖాపరమైన చర్యలు చేపట్టకపోతే బత్తలపల్లి పోలీస్ స్టేషన్ ఎదుట జిల్లా వ్యాప్త దళిత సంఘాలతో కలిసి శాంతియుత ధర్నా నిర్వహిస్తామని నాయకులు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బి. నరసింహులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు మడకశిర స్వామి, డివిజన్ అధ్యక్షులు సాకే నారాయణస్వామి, పెనుగొండ ఓబులేసు తదితరులు పాల్గొని సంఘీభావం ప్రకటించారు.

# పురపాలక సంఘంలో కనీస

### వసతులు లేని మస్టర్ డివిజన్లు.. శ్రీ సత్య సాయి జిల్లా సిఐటియు ఉపాధ్యక్షుడు అయూబ్ ఖాన్



**ధర్మవరం డిసెంబర్ 29 (మనసులో మాట)..** పురపాలక సంఘములో మాస్టర్ డివిజన్లు వసతులు లేనివిధంగా ఉన్నాయని, అదేవిధంగా మస్టర్ పాయింట్ మూడవ డివిజన్లో లేదు అని శ్రీ సత్యసాయి జిల్లా సిఐటియు ఉపాధ్యక్షుడు అయూబ్ ఖాన్, మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్. వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకార్మికులకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ధర్మవరం పురపాలక సంఘంలో పారిశుద్ధ్య విభాగము నందు 250 మంది పారిశుధ్య కార్మికులు విధులు నిర్వర్తిస్తున్నారని, పారిశుద్ధ్య కార్మికులకు వార్డుల వారిగా పని విభజించడంలో భాగంగా, ధర్మవరం మున్సిపాలిటీ నందు నాలుగు మస్టర్ డివిజన్లుగా ఏర్పాటుచేసుకోవడం జరిగింది అన్నారు. 1వ, డివిజన్ శివానగర్లోని దిమ్మిల సెంటర్ వద్ద, 2వ, డివిజన్ పాత మున్సిపల్ ఆఫీస్ వద్దగల కోట స్కూల్ వెనకాల, 3వ, డివిజన్ కొత్తపేట ఉషోదయ స్కూల్ వద్ద, 4వ,డివిజన్ ఇందిరా నగర్ లోని వాటర్ ట్యాంక్ వద్ద కలవు అని తెలిపారు.అయితే మూడవ డివిజన్ లో పనిచేస్తున్న కార్మికులకు మస్టర్ ఆఫీసు లేదు, ఎండకాలమైన, వర్షాకాల మైన, చలికాలం అయినా, రోడ్లోనే కార్మికులకు మస్టర్ వేస్తూ పనులకు పంపించడం ఎంతవరకు సమంజసమని వారు అధికారులను ప్రశ్నించారు.మిగతా మూడు డివిజన్లలో మస్టర్ ఆఫీసులు ఉన్న టాయిలెట్ సదుపాయంలేదు అని, కనిసం మంచినీటి సౌకర్యం కూడాలేదని, ఎటువంటి సదుపాయాలు లేకపోవడం వల్ల ఉదయం 5:20.గం. మస్టర్ వేయడానికి వచ్చే మహిళా కార్మికులు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది అని మండిపడ్డారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి కనీస వసతులు ఏర్పాటు చేయాలని, పట్టణ జనాభా ప్రాతిపదికన కార్మికుల సంఖ్యను పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా మూడవ డివిజన్ నందు మస్టర్ఆఫీస్ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా కరోనా అడిషనల్ కార్మికులకు నెలనెలా ఐదవ తారీకు లోపు జీతాలు చెల్లించాలి అని, కౌన్సిల్ తీర్మానం చేసిన ప్రకారంగా వారికి జీతాలు పెంచాలి అని తెలిపారు. అలాగే కార్మికులకు రక్షణ పరికరాలు ఎప్పటికప్పుడు ఇవ్వాలని,సిఐటియు నాయకులు, కార్మికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# మదర్ తెరిసా విద్యార్థుల ప్రభంజనం




పలమనేరు డిసెంబర్29( మనసులో మాట) : 28వ తేదీ విడుదలైన ఎస్ వి యూనివర్సిటీ మొదటి సంవత్సరం రెండవ సెమిస్టర్ ఫలితాలలో మదర్ తెరిసా కళాశాల విద్యార్థులు బీసీఏ నందు ఎన్.బి సుహిత శ్రీ( 9.13)టి. నసీరాబాను( 9.08) పి. శృతి (9.05) ఆర్. మేఘన(9.03) కె.సత్య(8.95) బీకాం నందు ఆర్.అక్షయ( 9.40) ఎస్. పావని( 8.94)బీ. బీ. ఏ నందు ఎస్. సారా ఫాతిమా(9.19) బీ. ఏం జ్ఞాన ప్రసన్న(8.91) బీఎస్సీ నందుఏ. నందిని(8.89) జిఎస్ జిపిఏ సాధించి కళాశాల స్థాయిలో టాపర్స్ గా నిలిచారు.బీ సి. ఏ,బీ బీ ఏ, బీఎస్సీ మొదటి సంవత్సరం రెండవ సెమిస్టర్ నందు220 డిక్షన్ లో 128 ప్రథమ శ్రేణి నందు ఉత్తీర్ణులైనరని కళాశాల ప్రిన్సిపల్ ఎస్. మధుసూదనరావు తెలిపారు. ఈ విజయానికి కారకులైన విద్యార్థిని విద్యార్థులను అధ్యాపకులను కరస్పాండెంట్ డాక్టర్ ఎం. రవీంద్రబాబు, చైర్మన్ ఎం.ఆర్ సునీల్, అడ్వైజర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, వారిని అభినందించారు.



శ్రీ వాణి, శ్రీ పద్మావతి డిగ్రీ కాలేజ్

# విద్యార్థుల ప్రభంజనం

**పలమనేరు డిసెంబర్ 29 (మనసులో మాట) :** 2025 జూన్ లో జరిగిన డిగ్రీ ప్రథమ సంవత్సరం రెండోవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో శ్రీవాణి, శ్రీ పద్మావతి డిగ్రీ విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో అత్యధిక మార్కులతో పాటు అత్యధిక ఉత్తీర్ణత శాతాన్ని సాధించారని కళాశాల కరస్పాండెంట్ కె .కృష్ణమూర్తి రెడ్డి తెలిపారు.ఈ ఫలితాలలో బిఎస్సి కంప్యూటర్ అప్లికేషన్స్ గ్రూప్ నుండి వర్షిత (97 )శాతం బీసీఏ గ్రూపు నుండి ఆఫ్రా (91 )శాతం హాసిని( 90 )శాతం బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ నుండి సమీనా (96) శాతం నందిని( 93) శాతం.హర్షిత (92 )శాతం నీరోష( 90) శాతం బిఎస్సి హార్టికల్చర్ నుండి భావన( 96 )శాతం శిరీష( 96) శాతంమేరీ మృదుల( 93) శాతంస్ఫూర్తి( 93 )శాతం ధనలక్ష్మి (93 )శాతం సాధించారని ఆయన తెలిపారు. అదేవిధంగా ఈ ఫలితాలలో మా కళాశాల నుండి డిస్టెన్స్ 79 మందికి ప్రథమ శ్రేణిలో 87మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. ఇంతటి విజయానికి కారకలైనటు వంటి అధ్యాపక బృందంను విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ సి.పి.శ్రీవాణి అభినందించారు.

# యుటిఎఫ్ జిల్లా కమిటీలో ధర్మవరం డివిజన్ కు సముచిత స్థానం



**ధర్మవరం డిసెంబర్ 29 (మనసులో మాట)** డిసెంబర్ 28వ తేదీ మడకశిరలో జరిగిన ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ నాలుగవ జిల్లా కౌన్సిల్ నందు జిల్లా నూతన కమిటీని ఎన్నికల అధికారులు ఎస్ఎస్ నాయుడు , శెట్టిపి జయ చంద్రా రెడ్డి ప్రకటించారు.ఇందులో పట్టణానికి చెందిన ఆర్. రామకృష్ణ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, పి. అమర్ నారాయణరెడ్డి జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితోపాటు మహిళా జిల్లా కార్యదర్శిగా సి. నాగేంద్రమ్మ ,రాష్ట్ర కౌన్సిలర్ గా మేరీ వర కుమారి, జిల్లా అడిట్ కమిటీ సభ్యులుగా ఎం. ఆదినారాయణ ,జింక హరికృష్ణ , జిల్లా సిపిఎస్ సబ్ కమిటీ కన్వీనర్ గా బిల్లే రామాంజనేయులు, జిల్లా సాంస్కృతిక సబ్ కమిటీ కో కన్వీనర్ గా ఎం.ఆదిశేషు , జిల్లా మున్సిపల్ సబ్ కమిటీ కో కన్వీనర్ గా హెచ్. రామాంజనేయులు, జిల్లా క్రీడా కమిటీ కో కన్వీనర్ గా వై. అమర్నాథ్ రెడ్డి, ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. రామకృష్ణ నాయక్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పట్ల యుటిఎఫ్ పక్షాన రాజీ లేని పోరాటాలు కొనసాగిస్తామని కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి 12వ పి.ఆర్.సి కమిటీని నియమించాలని కమిటీ నియామకం ఆలస్యమైతే 30 శాతముతో మధ్యంతర భృతి ప్రకటిం.చాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తన ఎన్నికకు సహకరించిన యుటిఎఫ్ జిల్లా ,రాష్ట్ర , కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# అనాధ ఆశ్రమంలో అన్నదానం



**ధర్మవరం డిసెంబర్ 29 (మనసులో మాట)..** మండల పరిధిలోని గొట్లూరు అనాధాశ్రమంలో రెవెన్యూ డివిజన్ పరిధిలోని చెన్నై కొత్తపల్లి డిప్యూటీ ఎ ం వీ డీ ఓ సుబ్రహ్మణ్యం తమ మామ శ్రీరాములు జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమాన్ని వారు నిర్వహించారు. అనంతరం శ్రీరాములకు ఘనంగా నివాళులర్పించారు. తదుపరి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మా మామ జ్ఞాపకార్థం ఇటువంటి సేవా కార్యక్రమం చేయడం నాకెంతో సంతోషాలు ఇచ్చిందని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు ప్రతి ఒక్కరూ చేయాలని దీనితో మానవతా విలువలు పెరిగే అవకాశం ఉందని తెలిపారు. అనంతరం ఆశ్రమ నిర్వాహకులు ప్రఫుల్ల చంద్ర దాతకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం భార్య సంధ్యారాణి, నరేంద్ర, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

తెలంగాణ

హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం

మంగళవారం 30 డిసెంబర్ 2025



# కొండగట్టుకు రానున్న పవన్

### 3న డిప్యూటీ సీఎం షెడ్యూల్ ఖరారు

### అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం



**జగిత్యాల, డిసెంబర్ 29:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టును సందర్శించనున్నారు. జనవరి మూడో తేదీన డిప్యూటీ సీఎం కొండగట్టుకు రానున్నారు. ఈ సందర్భంగా ఆయన కొండగట్టు ఆంజనేయస్వా మిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నా రు. ఈ మేరకు పవన్ కల్యాణ్ పర్యటన షెడ్యూల్ ఖరారైంది. తన పర్యటనలో భాగంగా కొండగట్టులో ఆలయ అభివృద్ధికి సంబంధించి కీలక కార్యక్రమాలను ఆయన చేపట్టనున్నారు. టీటీడీ నిధులతో సుమారు రూ.35 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేయనున్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలు ఆలయ మౌలిక వసతులు, భక్తుల సౌకర్యాలను మరింత మెరుగుపరచే దిశగా ఉండనున్నాయి. కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయానికి పవన్ కల్యాణ్‌కు ప్రత్యేక అనుబంధం ఉంది. గతంలో ఏపీ రాజకీయాలకు సంబంధించి ఎన్డీఏ కూటమి పార్టీలతో పొత్తు పెట్టుకుంటున్నట్లు పవన్ కల్యాణ్ ఇదే ఆలయం నుంచి ప్రకటన చేశారు. ఇప్పుడు పవన్ కల్యాణ్ కొండగట్టు అంజన్న ఆలయానికి వస్తుండటంతో రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఏపీలో సార్వత్రిక ఎన్నికల్లో కూటమి భారీ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కొండగట్టుకు వచ్చి అంజన్న స్వామిని దర్శించుకోవడం పవన్ కల్యాణ్ విశేషంగా భావిస్తున్నారు. ఈ పర్యటన రాజకీయంగా, ఆధ్యాత్మికంగా కూడా ఎంతో ప్రాధాన్యం సంతరించుకుంది. పవన్ కల్యాణ్ రాకతో కొండగట్టు ప్రాంతంలో భక్తులు, ఆయన అభిమానుల భారీగా తరలి వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.



# కేసీఆర్ ఎందుకు వెళ్లారో.. ఆయననే అడగండి

### వచ్చే సమావేశాల్లోపు మండలి భవనం పూర్తి

### పార్లమెంట్ సెంట్రల్‌హాల్ మాదిరిగా సెంట్రల్ హాల్

### చిట్‌చాట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబర్ 29:** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ నుంచి ఎందుకు వెళ్లిపోయారో తెలీదని.. ఈ ప్రశ్న ఆయననే అడగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ లాబీలో మీడియా ప్రతినిధులకు సీఎం ఎదురుపడ్డారు. ఈ సందర్భంగా అసెంబ్లీ నుంచి కేసీఆర్ వెళ్లిపోవడంపై ముఖ్యమంత్రిని జర్నలిస్టులు ప్రశ్నించారు. అలాగే ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో ఏం మాట్లాడారని వారు అడిగారు. దీనిపై సీఎం స్పందిస్తూ.. కేసీఆర్, తాను మాట్లాడుకున్నది మీకెందుకు చెబుతామని చమత్కరిస్తూ సమాధానం ఇచ్చారు. అంతేకాకుండా అసెంబ్లీకి వచ్చిన వెంటనే కేవలం 5 నిమిషాల్లోనే కేసీఆర్ ఎందుకు వెళ్లిపోయారో ఆయన్నే అడగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ప్రాంగణంలో శాసనమండలి భవనం పునర్నిర్మాణ పనులను వచ్చే బడ్జెట్ సమావేశాల్లోపు పూర్తిచేయాలను కుంటున్నామని చెప్పారు. పార్లమెంట్ సెంట్రల్ హాల్ మాదిరి సెంట్రల్ హాల్ ఉంటుంద న్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులతో ఇక్కడికి యాక్సెస్ ఉంటుందని, మాజీ ఎమ్మెల్యేలకు కూడా సెంట్రల్ హాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రతి సభ్యుడిని తాము గౌరవి స్తామని చెప్పారు. ఇక.. అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో మంత్రులు, ప్రభుత్వ విప్‌లతో సీఎం భేటీ అయ్యారు. అసెంబ్లీలో తమ స్టాటజ్రీపై నేతలకు ముఖ్యమంత్రి దిశానిర్దేశర చేయనున్నారు. బీఏసీ సమావేశంలో అసెంబ్లీ పనిదినాలను బీఏసీ ఖరారు చేయనుంది.

# ఉద్యోగుల పీఆర్సీ ఏమైంది?

### రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కూడా దక్కడం లేదు ● హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్,డిసెంబర్ 29:** బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ ఉద్యోగులకు ఇయ్యాల్సిన పీఆర్సీ గానీ, డీఏలు, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌కుసంబంధించిన ఒక్క రూపాయి కూడా పెండింగ్ పెట్టలేదని హరీష్ అసెంబ్లీ వేదికగా స్పష్టం చేశారు. కాంగ్రె స్ ప్రభుత్వంమాత్రం ఉద్యోగులకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఒక్క హామిని కూడా నెరవేర్చలేదని హరీష్ అన్నారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందక చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆరోగ్య బాగాలేక ఎంతో మంది చనిపోయారని మాజీ మంత్రి గుర్తు చేశారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇప్పించమని కోర్టుకు వెళ్లినా ఈ సర్కారు వారిపట్ల కనికరం చూపించలేదన్నారు. ఉద్యోగులు ప్రభుత్వానికి రథ చక్రాల్లాంటివారు, వారు సంతోషంగా ఉంటేనే ప్రభుత్వం నుంచి ప్రజలకు అందాల్సిన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్య క్రమాలు సజావుగా సాగే అవకాశముంటుందని హరీష్ అన్నారు. కానీ.. ఇవాళ ఈ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు వాళ్లకు రావలిసిన బెనిఫిట్స్ రాక నానా ఇబ్బందులు పడుతున్నారు. తీవ్రమైన మనోవేదనకు గురవుతున్నారు. ఇవాళ ఉద్యోగులకు దేశంలో ఎక్కడాలేని విధంగా 6 డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయినా ఉద్యోగుకలకు పీఆర్సీ ఇవ్వలేదు. గతంలో కేసీఆర్ హయాంలో ఒకసారి 39, మరోసారి 43 శాతం పీఆర్సీ ఇచ్చిన విషయాన్ని హరీష్‌రావు అసెంబ్లీ వేధికగా గుర్తుచేశారు. అదేవిధంగా ఉద్యోగులకు ఈహెచ్ఎస్ (ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్)ను కూడా అమలు చేయాలని, ఉద్యోగులకు జీపీఎఫ్ తదితర బకాయిలన్నీ కూడా తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు ఆయన అన్నారు. డబ్బులు లేక సరైన వైద్యం అందక దాదాపు 39 మంది రిటైర్డ్ ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయారని వెల్లడించారు. బీఆర్ఎస్ హయాంలో సుమారు 15వేల మంది ఉద్యోగులు రిటైరైతే వారందరికీ అందాల్సిన బెనిఫిట్స్ ఒక్క రూపాయి కూడా పెండింగ్ పెట్టకుండా ఇచ్చామని హరీష్ తెలిపారు. అదేవిధంగా సీపీఎస్ పెన్సన్ స్కీమ్‌ను ఓపీఎస్‌గా మారుస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా హామి ఇచ్చిందని, అది ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదని, ఎప్పటిలోగా ఓల్డ్‌పెన్షన్ స్కీమును అమలు చేస్తారో చెప్పాలని హరీష్ అడిగారు. గత రెండేళ్లుగా సీపీఎస్ కింద రాష్ట్రప్రభుత్వం కట్టాల్సిన కాంట్రీబ్యూషన్ డబ్బులు కూడా కట్టకుండా వాటిని దారి మళ్లిస్తున్నారని, సీపీఎస్ కట్టకుండా, ఓపీఎస్ అమలు చేయకపోవడంతో రెండు లక్షల మంది సీపీఎస్ ఉద్యోగుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, దయచేసి సీపీఎస్ కాంట్రిబ్యూషన్ కట్టమని, ఓపీఎస్‌ను త్వరగా అమలు చేయాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు హరీష్ అన్నారు.

# సాయిబాబా దేవుడు కాదంటూ ప్రచారం

### సినీనటి మాధవీలతకు బిగ్ షాక్ ● సరూర్‌నగర్ పోలీసుల కేసు నమోదు

**హైదరాబాద్, డిసెంబర్ 29:** ప్రముఖ సినీనటి మాధవీలతకు బిగ్ షాక్ తగిలింది. ఆమెపై సరూర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. సోషల్ మీడియాలో సాయిబాబా దేవుడు కాదని తప్పుడు ప్రచారాలు, వ్యాప్తి చేసినందుకు మాధవీలతపై కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. నటి మాధవీలతతో పాటు, ఈ ప్రచారానికి పాల్పడిన పలువురు యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లపై కూడా ఈ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వారు పెట్టిన పోస్టు వల్ల ప్రజల భావోద్వేగాలకు నష్టం జరిగిందని ఎఫ్ఐఆర్‌లో ప్రస్తావించారు. మంగళవారం ఉదయం 10 గంటలకు మాధవీలతతో పాటు మిగతా యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో హాజరుకావాలని తెలిపారు.

### జనవరి 2కు

# అసెంబ్లీ వాయిదా

### అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభం..



### తొలి రోజు వాడీవేడిగా చర్చలు

- హాజరైన సీఎం రేవంత్, విపక్షనేత కేసీఆర్
- వచ్చిన 3 నిమిషాలకే సభ నుంచి వెళ్లిపోయిన కేసీఆర్
- ముందుగా దివంగత నేతలకు సంతాప తీర్మానాలు
- కేసీఆర్‌కు నమస్కరించి ఆరోగ్యంపై సీఎం వాకబు
- అసెంబ్లీ ముట్టడిని అడ్డుకున్న పోలీసులు

> తెలంగాణ శాసనమండలి వాయిదా పడింది. వచ్చే ఏడాది జనవరి 2వ తేదీ వరకు వాయిదా పడింది. అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో భాగంగా సోమవారం 10.30 గంటలకు తొలిరోజు మండలి సమావేశాలు ప్రారంభమయ్యాయి. అనంతరం సంతాప తీర్మానం ప్రకటించి, మాధవరం జగపతిరావు, అహ్మద్ పీర్ షబ్బీర్‌లకు మండలి నివాళులర్పించి సంతాపం తెలిపింది. సమావేశాల్లో భాగంగా పలు ఆర్డినెన్స్‌లు, డాక్యుమెంట్లను మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు మండలిలో ప్రవేశపెట్టారు. అనంతరం మండలి సమావేశాలను జనవరి 2వ తేదీకి వాయిదా వేశారు.

**హైదరాబాద్, డిసెంబర్ 29:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారం భమయ్యాయి. ఈ సందర్భంగా ముందుగా సంతాప తీర్మానాలు ప్రవేశపె ట్టారు. దివంగత నేత రాంరెడ్డి, దామోదర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మారెడ్డికి సభ సంతాపం ప్రకటించింది. మరోవైపు పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ మాజీ సర్పంచ్‌లు అసెంబ్లీ ముట్టడికి యత్నించారు. వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అసెంబ్లీ ముట్టడికి మాజీ సర్పంచ్‌లు ముట్టడిస్తారనే సమాచారంతో ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా బీఆ ర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టులు చేశారు. అలాగే అసెంబ్లీ పరిసర ప్రాంతాల్లో మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. దాదాపు వెయ్యి మంది సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. ఈ సమావేశాలకు సీఎం రేవంత్‌రెడ్డి, ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. కేసీఆర్ వద్దకు రేవంత్‌రెడ్డి వెళ్లి బాగున్నారా అని పలక రించారు. ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. మంత్రులు ఉత్తమ్, కోమ టిరెడ్డి, శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, ఎమ్మెల్యే నవీన్‌యాదవ్ ఆయనకు పలకరించి అభివాదం చేశారు. సంతాప తీర్మానాల అనంతరం కేసీఆర్ సభ నుంచి వెళ్లిపోయారు. జీహెచ్ఎంసీలో ఓఆర్ఆర్ పరిధిలోని మున్సిపాలిటీల విలీనం, జీహెచ్ఎంసీ పరిధి పెరిగినందున వార్డుల సంఖ్య 150 నుంచి 300కి పెంపు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన తొలగింపు, తెలంగాణ జీఎస్టీ సవరణ, ఉద్యోగుల హేతుబద్ధీకరణ తదితర అంశాలకు చట్టబద్ధత కల్పించనున్నారు. తొలిరోజు సభ వాయిదా అనంతరం బీఏసీ సమావేశం నిర్వహించనున్నారు. శాసనసభ, మండలి ఎన్నిరోజులపాటు నిర్వహించాలనేదానిపై నిర్ణయం తీసుకోనున్నారు. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారు. సభ ప్రారంభమైన ఐదు నిమిషాల్లోనే బీఆర్ఎస్ అధినేత తిరుగుపయనం అయ్యారు. సంతాప తీర్మానాలు ముగిసిన వెంటనే కేసీఆర్ అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారు. కాగా.. కేసీఆర్ సోమవారం ఉదయం నందినగర్‌లోని నివాసం నుంచి అసెంబ్లీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సీఎంకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. ఆపై కేసీఆర్‌ను ఎమ్మెల్యేలు సభలోకి తీసుకెళ్లారు. కేసీఆర్ వెళ్లిన కాసేపటికే తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. మిగతా సభ్యులు అందరికంటే ముందుగానే కేసీఆర్ వెళ్లి తన చైర్‌లో కూర్చున్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ హాల్లోకి రాగానే కేసీఆర్ దగ్గరికి వెళ్లి కరచాలనం చేశారు. అలాగే సీఎం తర్వాత మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా కేసీఆర్ దగ్గరికి వెళ్లి కరచాలనం చేశారు. ఆపై సభ ప్రారంభం కాగానే కొద్దిసేపు మాత్రమే సభలో ఉన్నారు కేసీఆర్. తర్వాత మాజీ మంత్రి హరీష్ రావుతో పాటు బయటికి వచ్చారు. అనంతరం అసెంబ్లీ నుంచి తిరిగి నందినగర్ నివాసానికి గులాబీ బాస్ వెళ్లిపోయారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా కేసీఆర్ దగ్గరకు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ దగ్గరికి వెళ్ళి బాగున్నారా అని సీఎం పలకరించగా.. తిరిగి బాగున్నాను అంటూ రేవంత్‌కు కేసీఆర్ సమాధానం ఇచ్చారు. అలాగే కేసీఆర్‌ను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్‌లు బీర్ల ఐలయ్య, ఆది శ్రీనివాస్ పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, సీపీఐ ఎమ్మెల్యే కునమనేని సాంబశివరావు కలిసి కరచాలనం చేశారు. దక్షిణ తెలంగాణకు జీవనాడి అయిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు గురించి అసెంబ్లీలో ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని, అవసరమైతే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలని ప్రధాన ప్రతిపక్షం డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో అధికార పక్షం అప్రమత్తమైనట్టు తెలిసింది. సాగునీటిపై షార్ట్ డిస్కషన్‌ను అనుమతించి సాధ్యమైనంత వరకు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరణతోనే నెట్టుకురావాలని నిర్ణయించినట్టు తెలిసింది. అసెంబ్లీ సమావేశాలను ఎక్కువ రోజులు సాగదీయకుండా రెండు, మూడు రోజుల్లోనే ముగించాలనే నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. ఇదిలా ఉండగా, అసెంబ్లీ చరిత్రలో మొదటిసారిగా జ్యుడీషియరీ క్యాడర్ నుంచి వచ్చిన అధికారి ఆర్ తిరుపతి అసెంబ్లీ కార్యదర్శి హోదాలో శాసనసభను నడిపించబోవడం విశేషం. ఇప్పటి వరకు అసెంబ్లీ క్యాడర్ అధికారులే ఈ బాధ్యత నిర్వర్తించేవారు.

# పాలమూరుకు బీఆర్ఎస్ హయాంలో తీరని అన్యాయం

- పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో నిర్లక్ష్యం
- డీపీఆర్ ఆమోదం పొందకముందే రూ. 20,641 కోట్లు ఖర్చు
- పైగా 90శాతం పనులు పూర్తయ్యాయనే దుష్ప్రచారం
- సాగునీటి జలాలపై చర్చలో మండిపడ్డ మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్, డిసెంబర్ 29:** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన తీరుపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు బీఆర్ఎస్ హయాంలో తీరని అన్యాయం జరిగిందని, ఇప్పుడు తమ ప్రభుత్వంపై బురద జల్లడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సాగునీటి జలాలపై చర్చ జరిగింది. చర్చలో భాగంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. ప్రాజెక్టు నిర్మాణంలో బీఆర్ఎస్ ప్రభుత్వ చేతకానితనాన్ని మంత్రి ఎండగట్టారు. 2015లో ఈ ప్రాజెక్టు కోసం జీవో జారీ చేసినప్పటికీ, కేంద్ర జల సంఘానికి డీపీఆర్ సమర్పించడానికి నాటి ప్రభుత్వానికి ఏడేళ్ల మూడు నెలల సమయం పట్టిందని ఎద్దేవా చేశారు. ఆశ్చర్యకరంగా, డీపీఆర్ ఆమోదం పొందకముందే రూ. 20,641 కోట్లు ఖర్చు చేశారని, ఇది వారి పాలనలోని అస్తవ్యస్త విధానాలకు నిదర్శనమని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం లక్ష కోట్లు ఖర్చు పెట్టి, దాని సామర్థ్యాన్ని 2 టీఎంసీల నుంచి 3 టీఎంసీలకు పెంచిన కేసీఆర్.. పాలమూరు రంగారెడ్డి విషయంలో మాత్రం వివక్ష చూపారని ఉత్తమ్ ఆరోపించారు. పాలమూరు సామర్థ్యాన్ని 2 టీఎంసీల నుంచి 1 టీఎంసీకి తగ్గించారని దుయ్యబట్టారు. అంతేకాకుండా, ప్రాజెక్టు పనులను ఉద్దేశపూర్వకంగానే నెమ్మదిగా చేయాలని నాటి రాజకీయ పెద్దలు అధికారులకు ఆదేశాలు ఇచ్చారని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయే నాటికి 90 శాతం పనులు పూర్తయ్యాయని ఆ పార్టీ నేతలు చేస్తున్న ప్రచారాన్ని మంత్రి ఖండించారు. అసలు ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 70,000 కోట్లకు పైగా ఉంటే, బీఆర్ఎస్ హయాంలో జరిగింది కేవలం రూ. 27,000 కోట్ల పనులు మాత్రమే. ఇది 90 శాతం ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. పెండింగ్ ప్రాజెక్టులైన కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా వంటి వాటిని కూడా తొమ్మిదిన్నరేళ్లలో పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. బీఆర్ఎస్ ఎన్ని ఆటంకాలు సృష్టించినా, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును తమ ప్రభుత్వం 90 టీఎంసీల సామర్థ్యంతోనే పూర్తి చేసి తీరుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటి వరకు తాము అధికారంలోకి వచ్చాక 11 పంపుల ఇన్‌స్టాలేషన్ పూర్తి చేశామని, ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసేందుకు కృతనిశ్చయంతో ఉన్నామని వెల్లడించారు. ఈ నేపథ్యంలో మాజీమంత్రి హరీశ్‌రావుపై మంత్రి ఉత్తమ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్‌రావు దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఇరిగేషన్‌లో తానే మాస్టర్‌నని ఆయన అనుకుంటున్నారని విమర్శించారు. హరీశ్‌రావుకు అంత అహంకారం ఎందుకని ప్రశ్నించారు. ఎవరి హయాంలో ఏం జరిగిందో అంతా బయటపెడతామని స్పష్టం చేశారు. కృష్ణా జలాల్లో తాము 90టీఎంసీలు డిమాండ్ చేశామని చెప్పుకొచ్చారు. తాము 45 టీఎంసీలు మాత్రమే అడిగామని హరీశ్‌రావు దుష్ప్రచారం చేశారన్ని ÷ర్ అయ్యారు. అబద్దాల పునాదులపై బీఆర్ఎస్ బతుకుతోందని ఎద్దేవా చేశారు. ఒక అబద్దాన్ని పదే పదే చెబుతూ.. అదే నిజం అవుతుందనుకుంటున్నారని మండిడ్డారు. సీడబ్ల్యూకి రాసిన లేఖలో ఓ పేరాగ్రాఫ్‌ను అవుటాఫ్ కాంటెక్స్ట్ తీసుకొస్తున్నారని చెప్పుకొచ్చారు. తెలంగాణకు అన్యాయం జరిగేలా తానెందుకు లేఖ రాస్తానని ప్రశ్నించారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్‌లో డోర్స్ క్లోజ్



- సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ
- అందుకే ఎంపీటీసీ, జడ్పీటీసీలపై వెనకడుగు
- తెలంగాణ తెచ్చిన నేతగా కేసీఆర్‌ను గౌరవించాలి
- మీడియా చిట్‌చాట్‌లో కేటీఆర్

**హైదరాబాద్, డిసెంబర్ 29:** అసెంబ్లీ శీతాకాల సమావేశాల వేళ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఎటూ కాకుండా పోయారని విమర్శించారు. వారు ఏ పార్టీలో ఉన్నారో కూడా చెప్పుకోలేకపోతున్నారని అన్నారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్‌లో డోర్స్ క్లోజ్ అయ్యాయని స్పష్టం చేశారు. ఫిరాయించిన ఎమ్మెల్యేల స్థానంలో కొత్తవారికి అవకాశమిస్తామని కేటీఆర్ తెలిపారు. గ్రౌండ్‌లో బీఆర్ఎస్‌కు మంచి పట్టు ఉందని అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలిందని పేర్కొన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు 40 శాతం ఫలితాలు వచ్చాయని గుర్తుచేశారు. పాలమూరు-రంగారెడ్డి విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి రంధ్రాన్వేషణ వల్ల రాష్ట్రానికే నష్టమని కేటీఆర్ అన్నారు. అనుమతులు దృష్టిలో ఉంచుకుని తాగునీటి పేరుతో పనులు చేశామని చెప్పారు. కేసీఆర్ చిత్తశుద్ధిని కాళేశ్వరం విషయంలో చూడాలన్నారు. మీడియాతో ఇష్టాగోష్ఠిలో కేటీఆర్ మాట్లాడారు. రేవంత్‌రెడ్డి దోపిడీని అడుగడుగునా అడ్డుకుంటున్నందుకే దూషిస్తున్నారు. ఆయన తిట్లు నాకు దీవెనలు. నన్ను తిడితే పడతాను కానీ.. కేసీఆర్‌ను అంటే ఊరుకునేది లేదు. ఆయనకు మంచి పేరు వస్తుందనే పాలమూరు-రంగారెడ్డి పనులు చేయట్లేదు. కాల్వల కోసం పిలిచిన టెండర్లను రేవంత్ ప్రభుత్వం రద్దు చేసింది. గోదావరిలో నీటి హక్కుల కోసమే కాళేశ్వరం అదనపు టీఎంసీ పనులను కేసీఆర్ చేపట్టారని కేటీఆర్ అన్నారు. పార్టీని వదిలి వెళ్లిన నేతలను మళ్లీ తీసుకోవాల్సిన అవసరం లేదన్నది తన అభిప్రాయమని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఆర్ఎస్‌ను కాదని భాజపాలోకి వెళ్లిన నేతల నియోజకవర్గాల్లో ఎన్ని సర్పంచ్ స్థానాలు గెలిచారో చూశాం కదా! నేతల బలం లేకున్నా మా కార్యకర్తలు సర్పంచ్‌లను గెలిపించుకున్నారు. 10మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారని న్యాయస్థానంలో పోరాడుతున్నాం.. వారితో మాకేం సంబంధం?వారి విషయంలో సీఎం మాటలు విడ్డూరంగా ఉన్నాయి. అసెంబ్లీ ఎన్నికల నాటికి, సర్పంచ్ ఎన్నికల నాటికి పరిస్థితులు చాలా మారాయి. అందుకే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టడం లేదు. ఫైనాన్స్ కమిషన్ నిధుల కోసమే తప్పనిసరి పరిస్థితుల్లో మున్సిపల్ ఎన్నికలు అంటున్నారు. ప్రజల్లో ప్రభుత్వ పరిస్థితి బాగోలేదు. కడియం నా గురించి ఏం మాట్లాడతారు? వాస్తవాలు దాచలేరు కదా! పోచారం ఈ వయసులో ఏం సాధించారు? గౌరవం నిలబెట్టుకోవాలి కదా అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. మాజీ సీఎం కేసీఆర్‌ను రేవంత్ రెడ్డి అసెంబ్లీలో పలకరించడంపై కేటీఆర్ స్పందించారు. తెలంగాణ తెచ్చిన నాయకుడిగా కేసీఆర్ పట్ల తెలంగాణలో ఉన్న ప్రతి ఒక్కరికి గౌరవం ఉంది. ముఖ్యమంత్రి సభలో కేసీఆర్‌ను కలిసేంత సంస్కారం ఉంటే చాలు. ఇదే సంస్కారం బయట మాటల్లో ఉంటే బాగుంటుంది. రాజకీయ ప్రత్యర్థులు ఒకరినొకరు పలకరించుకునేంత సానుకుల వాతావరణం ఉంటే మంచిదేనని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# యువ ఫిల్మ్ మేకర్ల చేతుల్లో సంక్షేమ పథకాలు

- ప్రతి గడపకు చేరేలా బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్'
- అవార్డుల ప్రదానోత్సవంలో మంత్రి కోమటిరెడ్డి



**హైదరాబాద్, డిసెంబర్ 29:** ఇవాళ తెలంగాణ గర్వించదగ్గ రోజు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'ప్రజా ప్రభుత్వం' దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఒక అద్భుతమైన ప్రయోగానికి శ్రీకారం చుట్టిందని సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ ఎలా చేరుతున్నాయో ప్రపంచానికి చాటిచెప్పే బాధ్యతను మన యువ ఫిల్మ్ మేకర్ల చేతుల్లో పెట్టాం అన్నారు. తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నిర్వహించిన ఈ 'బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్' కేవలం ఒక పోటీ మాత్రమే కాదు.. ఇది మన యువత మేధస్సుకు, సృజనాత్మకతకు ఒక గొప్ప వేదికన్నారు. రాష్ట్రం నలుమూలల నుండి, ముఖ్యంగా మారుమూల గ్రామాల నుండి వచ్చిన ఎంట్రీలను చూస్తుంటే నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్' అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం సోమవారం రవీంద్ర భారతిలో అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి... రాష్ట్ర టూరిజం, కల్చరర్,ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై విజేతలను ప్రకటించి,అవార్డులు ప్రదానం చేశారు. మొదటి బహుమతి 3లక్షలు,రెండో బహుమతి 2లక్షలు,మూడో బహుమతి 1లక్ష.. షార్ట్ ఫిల్మ్,బతుకమ్మ వీడియో విభాగాలకు వేరు వేరుగా నగదు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ మీరంతా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య ఒక చైతన్యవంతమైన వారధిలా నిలిచారు. పల్లెల్లో ఉన్న అపారమైన ప్రతిభను ఈ వేదిక ద్వారా ప్రపంచానికి పరిచయం చేయడం సినిమాటోగ్రఫీ మంత్రిగా నాకు ఎంతో గర్వకారణం. ఈ పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్క యంగ్ ఫిల్మ్ మేకర్ కు నా హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నాను. గెలుపొందిన విజేతలకు నా ప్రత్యేక శుభాకాంక్షలు. మీ ప్రయాణం ఇక్కడితో ఆగిపోకూడదు.. తెలంగాణ భవిష్యత్తును మీ కళాత్మక దృష్టితో మరింత గొప్పగా తీర్చిదిద్దాలని కోరుకుంటున్నానని మంత్రి పేర్కొన్నారు. తాను గతంలో దిల్ రాజు నిర్మించిన బలగం సినిమా చూసాను.. ఇటీవల వచ్చిన 'దండోరా' సినిమా చూసాను..సమాజానికి మంచి మెసేజ్ ఇచ్చేలా,హృదయానికి దగ్గరయ్యే విధంగా ఉన్నాయి అని అన్నారు. అదేవిధంగా తెలంగాణలో సినిమాలు తీసుకోవడానికి లోకేషన్స్ పరంగా కూడా టూరిజం డెవలప్మెంట్ చేస్తున్నామని, దక్షిణకాశీగా పేరుగాంచిన శ్రీశైలం మల్లన్న దర్శనానికి ఘాట్ రోడ్డు,అటవీ మార్గాన వెళ్లే బాధలు తప్పించేందుకు 8వేల కోట్లతో మన్ననూర్ - శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తున్నాం. ఇది సినిమా, షార్ట్ ఫిలిమ్స్ కు మంచి లొకేషన్ అవుతుంది' అని అన్నారు. కార్యక్రమంలో ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు, :ఎఫ్‌డిసి ఛైర్మన్ సీహెచ్.ప్రియాంక,దర్శకులు హరీష్ శంకర్,తనికెళ్ళ భరణి,దశరథ్,రాహుల్ సిప్లిగంజ్,అశోక్ కుమార్,శ్రీలక్ష్మి,పీ.జీ. విందా,మంగ్లీ,సంగీత దర్శకుడు చరణ్ అర్జున్ తోపాటు పెద్ద సంఖ్యలో యువ దర్శకులు, కళాకారులు, సినీ ప్రముఖులు, అధికారులు పాల్గొన్నారు.

# దారితప్పిన వాళ్లకు అఖండ-2 కనువిప్పు కావాలి

## బోయపాటితో కలసి మూవీని వీక్షించిన బండి సంజయ్




**హైదరాబాద్,డిసెంబర్ 29:** ప్రతి ఒక్క హిందువుతోపాటు ప్రతీ భారతీయుడు తప్పకుండా చూడాల్సిన సినిమా నందమూరి బాలకృష్ణ నటించిన అఖండ-2 అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ధర్మాన్ని దారి తప్పిన వాళ్లకు ఈ సినిమా ఓ గుణపాఠమని పేర్కొన్నారు. సనాతన ధర్మాన్ని రక్షించే యోధుడు నరేంద్రమోదీ ఈ దేశాన్ని పాలిస్తున్నారు కాబట్టే కరోనా వంటి మహమ్మారికి విరుగుడుగా వ్యాక్సిన్‌ను కనుగొని ప్రపంచానికి అందించగలిగామని తెలిపారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ ప్రసాద్ ల్యాబ్స్‌లో ప్రముఖ దర్శకుడు బోయపాటి శ్రీనుతో కలిసి 'అఖండ 2 -తాండవం' సినిమాను బండి సంజయ్ సోమవారం వీక్షించారు. 'అఖండ- 2 సినిమా చూడటం చాలా సంతోషంగా ఉంది. సంచలనాలకు మారుపేరు బోయపాటి శ్రీను. సమాజానికి ఉపయోగపడే సినిమాలు తీస్తున్నారు. పరమేశ్వరుడు ఆవహించడంతో ఈ సినిమా చేసినట్లు ఉన్నారు. కమర్షియల్ హంగులకు అద్భుతమైన సందేశాన్ని ఇస్తూ తీసిన సినిమా. సనాతన ధర్మం గురించి సినిమా చేయాలంటే చాలా ధైర్యం ఉండాలి. ఈ దేశంపైన, సనాతన ధర్మం, సంస్కృతి, సాంప్రదాయాలపై దాడులు జరుగుతున్నా తట్టుకుని నిలబడిదంటే... దానికి కారణం మనం నమ్ముకున్న సనాతన ధర్మమే. ఆ నిరంతర చరిత్రను అద్భుతంగా చూపించిన సినిమా అఖండ- 2. దేశ సరిహద్దులను సైనికులు రక్షిస్తే... ధర్మాన్ని సమాజం రక్షించుకోవాలి. అన్యాయం జరుగుతుంటే మౌనంగా ఉండటం కూడా తప్పే. అన్యాయాన్ని ఎదురించి సమాజాన్ని రక్షించేవారే గొప్ప. సనాతన ధర్మం గొప్పతనం వినడం కంటే అఖండ -2 తాండవం సినిమా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క హిందువుపై, భారతీయుడుపై ఉంది. మిగిలిన ఈ జీవితాన్ని ధర్మం, దేశం కోసం అర్పించాలని అఖండ-2 చెబుతోంది' అని బండి సంజయ్ ప్రశంసించారు. 'భారత్ ఎప్పటికీ ప్రపంచంలోనే శక్తివంతమైన దేశం. కోవిడ్ తరుణంలో ప్రపంచమంతా దిక్కులు చూస్తుంటే.... సనాతన ధర్మాన్ని రక్షించే యోధుడు ఈ దేశాన్ని పాలిస్తున్న సందర్భంలో కోవిడ్ వస్తే.. ఏ విధంగా ఎదుర్కొన్నారో, ప్రపంచానికి వ్యాక్సిన్ అందించిన దృశ్యాలను మనం కళ్లారా చూశాం. అంతటి యోధుడు నరేంద్రుడు భారత్‌ను పరిపాలిస్తున్నారు కాబట్టే వ్యాక్సిన్‌ను అందించగలిగాం. సైంటిస్టులను ప్రోత్సహించాం. కరోనా వ్యాక్సిన్ అందించిన భారత్ బయోటెక్ హైదరాబాద్‌లో ఉంది. ప్రధాని మోదీ స్వయంగా ఇక్కడికి వచ్చి వ్యాక్సిన్‌ను పరీక్షించారు' అని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. 'అఖండ -2 తాండవం సినిమాను ప్రతి హిందువు, భారతీయుడు తప్పకుండా చూడాల్సిన సినిమా అన్నారు. 'సనాతన ధర్మాన్ని కాపాడేలా మరిన్ని సినిమాలు రావాలని బండి సంజయ్ సూచించారు.

# 14 ఏండ్ల తర్వాత హంతకుడికి మరణ శిక్ష

## మహిళా హత్య కేసులో కూకట్‌పల్లి కోర్టు తీర్పు

**హైదరాబాద్, డిసెంబర్ 29:** సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భరత్‌నగర్‌లో 2011లో చోటుచేసుకున్న దారుణ హత్యకేసులో కూకట్‌పల్లి కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. ఈ కేసులో నిందితుడు కరణ్ సింగ్ అలియాస్ కమ్మ సింగ్‌కి కోర్టు మరణశిక్ష విధించింది. మూడో అదనపు డిస్ట్రిక్ట్ జడ్జ్ మండా వెంకటేశ్వరరావు ఈ కేసులో తుది తీర్పు ఇచ్చారు. మహిళను కత్తితో దారుణంగా పొడిచి హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. అక్రమ సంబంధం కారణంగా హత్య జరిగినట్లు విచారణలో తేలింది. అప్పటి సనత్‌నగర్ పోలీస్ కానిస్టేబుల్ కప్పరి రాము ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఈ దర్యాప్తు సమయంలో పటిష్టమైన ఆధారాలతో చార్జ్‌షీట్ దాఖలైంది. నిందితుడికి మరణ శిక్ష విధించడంతో 14 ఏళ్ల తర్వాత బాధితురాలికి న్యాయం జరిగిందని పోలీసులు తెలిపారు. సీపీ అవినాశ్ మొహంతి ఈ కేసు దర్యాప్తులో పాల్గొన్న అధికారులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ తీర్పుతో మహిళలపై జరిగే హింస ఘటనలపై చట్టపరమైన దృఢమైన సందేశమని పోలీసులు వ్యాఖ్యానించారు.





# సైబర్ కేసుతో కోటి 95 లక్షల 75 వేల లూటీ

## మహిళ ఫిర్యాదుతో ఇద్దరు కేటుగాళ్ల అరెస్ట్

## అప్రమత్తంగా ఉండాలని పోలీసుల హెచ్చరిక

**హైదరాబాద్, డిసెంబర్ 29 :** సైబర్ మోసాలపై పోలీసులు నిరంతరం అవగాహన కల్పిస్తున్నా, తరచూ హెచ్చరికలు చేస్తున్నా... ఎక్కడో ఒక చోట అమాయకులు సైబర్ కేటుగాళ్ల బారిన పడుతునే ఉన్నారు. తాజాగా ఓ బాధితురాలికి సైబర్ మోసగాళ్లు బురిడీ కొట్టించి భారీగా నగదు దోచుకున్నారు. ఈ సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఓ బాధితురాలని డిజిటల్ అరెస్ట్ పేరుతో కోటి 95 లక్షల 75 వేల రూపాయల మోసం చేశారు. ఈ క్రమంలోనే హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులను ఆమె ఆశ్రయించింది. బాధితురాలు ఫిర్యాదు చేయడంతో పోలీసులు రంగంలోకి దిగి కేటుగాళ్ల ఆట కట్టించారు. ఈ కేసులో గుజరాత్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. డిసెంబర్ 13వ తేదీన డిజిటల్ అరెస్టుకు గురైనట్లు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో కేటుగాళ్ల కదలికలపై పోలీసులు దృష్టి సారించారు. ఈ క్రమంలోనే నిందితులు భావ్‌నగర్‌కు చెందిన సయ్యద్ సోయబ్, బెలీం అనాస్‌లను అరెస్ట్ చేశారు. ప్రభుత్వ అధికారులుగా నటించి మహిళను భయపెట్టారు మోసగాళ్లు. భర్తపై కేసు ఉందని అంటూ బెదిరింపులు, నకిలీ కాల్స్ చేశారు నేరస్తులు. కరెన్సీ వెరిఫికేషన్ పేరుతో డబ్బు బదిలీలు చేశారు. మ్యూల్ బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బు విత్‌డ్రా చేసుకున్నారు. ఆ తర్వాత దుబాయ్‌కు హవాలా మార్గంలో నగదు బదిలీ చేశారు. మొత్తం 22 సైబర్ కేసుల్లో నిందితులు ఇద్దరు బ్యాంక్ ఖాతాలు వాడినట్లు పోలీసులు గుర్తించారు. నిందితులు సుమారుగా రూ.3.5 కోట్ల లావాదేవీలు చేసినట్లు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు గుర్తించారు. నిందితుల దగ్గరి నుంచి రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. సైబర్ మోసాలపై జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచించారు. అపరిచిత వ్యక్తులు పంపించే మెయిల్స్‌ను క్లిక్ చేయొద్దని కోరారు. అమాయకులను మోసగించే సైబర్ క్రిమినల్స్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సైబర్ క్రిమినల్స్ అధునాతన సాంకేతికతను ఉపయోగించి అమాయకులను మోసం చేస్తున్నారని.. వీటిపై జాగ్రత్తగా ఉండాలని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు సూచించారు.

# కమ్యూనిస్టులను లేకుండా చేసే కుట్ర

## కేంద్రం తీరుపై మండిపడ్డ కూనంనేని



**హైదరాబాద్, డిసెంబర్ 29:** కమ్యూనిస్టులు లేకుండా చేయాలనే కుట్రతో కేంద్రంలోని పాలకులు యోచిస్తున్నారని, అందుకే మావోయిస్టులను సైతం డెడ్‌లైన్ పెట్టి మరీ చంపుతున్నారని సీపీఐ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మండిపడ్డారు. ప్రకృతి సంపదను కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టడం దుర్మార్గంమైన చర్యని, కేంద్రంలోని మోదీ సర్కార్ ప్రజల కోసమా అదానీ, అంబానీలాంటి కుబేరుల కోసమా తేల్చాలని కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆపరేషన్ల పేరుతో సాగిస్తున్న నిర్బంధాలపై ప్రజా తిరుగుబాటు ఉద్యమాలు తప్పవన్నారు. మతాలు, కులాల పేరుతో కాషాయం పార్టీ దేశంలో భయానక వాతావరణాన్ని సృష్టిస్తూ ప్రజల మాన, ప్రాణాలతో చెలగాటం ఆడుతోందన్నారు. అడవుల్లో నిక్షిప్తమైన అపార ఖనిజ సంపదను కాజేసేందుకు, అధికారాన్ని అడ్డుపెట్టుకుని బూటకపు ఎన్‌కౌంటర్లు చేస్తూ మావోయిస్టు నేతలను హతమార్చడం సరైంది కాదన్నారు. శాంతి చర్చలకు సిద్ధమని చెబుతున్నప్పటికీ ఈ మారణ హోమానికి తెగబడటం పైచాచికమని, మావోయిస్టుల హత్యలపై న్యాయ విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రాణాంతకంగా చైనా మాంజా

## చైనా మాంజా తగిలి యువకుడి గొంతుకు గాయం

**హైదరాబాద్, డిసెంబర్ 29:** హైదరాబాద్ నగరంలో చైనా మాంజా ఆందోళన కలిగిస్తోంది. చైనా మాంజాలు ప్రాణాలు తీస్తున్నాయనే కారణంతో దాని వాడకంపై ప్రభుత్వం నిషేధం విధించింది. అయినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం, నిఘా లేకపోవడం వల్ల దానిని అందరూ యథేచ్ఛగా వినియోగిస్తున్నారు. చాలా తక్కువ ధరకే దొరుకుతుండడంతో అందరూ పతంగులు ఎగరేయడానికి చైనా మాంజానే వినియోగిస్తున్నారు. అయితే ఇది చాలా మంది ప్రాణాలు తీస్తోంది. ఇప్పటికే హైదరాబాద్‌లో ఒక వ్యక్తి చైనా మాంజా వల్ల గొంతు కోసుకుపోవడంతో ప్రాణాలు కోల్పోయాడు. తాజాగా మరో వ్యక్తి చైనా మాంజా వల్ల తీవ్ర గాయాలపాలయ్యాడు. హైదరాబాద్ పాతబస్తీ నవాబ్ సాబ్ కుంటకు చెందిన జమీల్ అనే యువకుడు చార్మినార్ వైపు బైక్ వెళుతున్నాడు. శంషీర్ గంజ్ ప్రాంతంలో చైనా మాంజా అతడి గొంతుకు తగిలి కోసుకు పోయింది. దీంతో అతడు తీవ్ర గాయాలపాలయ్యాడు. స్థానికులు వెంటనే అతడిని హాస్పిటల్‌కు తరలించారు. ప్రస్తుతం అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం.

# మావోయిస్టుల రిమాండ్ పొడిగింపు

**విజయవాడ, డిసెంబర్ 29:** ఇటీవల పట్టుడబడ్డ మావోయిస్టులకు రిమాండ్ పొడిగించారు. పటమట, పెనమలూరు పోలీసులకు చిక్కిన మావోయిస్టు నిందితుల రిమాండ్ సోమవారం ముగియాల్సి ఉంది. అయితే, మావోయిస్టులను మరింత సమగ్రంగా విచారించాలని పోలీసులు భావించారు. ఈక్రమంలో మావోల రిమాండ్ పొడిగింపు నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో వీరిని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా న్యాయాధికారి ఎదుట పోలీసులు హాజరు పరిచారు . ఈ నేపథ్యంలో మావోయిస్టులకు 12వ తేదీ వరకు రిమాండ్ పొడిగించారు న్యాయాధికారి. ప్రస్తుతం నెల్లూరులోని కేంద్ర కారాగారంలో, రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీలుగా మావోయిస్టులు ఉన్నారు. వీరిని రిమాండ్‌లోకి తీసుకుని సమగ్ర దర్యాప్తు జరపాలని పోలీసులు అనుకున్నారు. మావోయిస్టులను విచారిస్తే మరికొన్ని అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంటుందని పోలీసులు చెబుతున్నారు.

# మియాపూర్ ఫ్లై ఓవర్ శంకుస్థాపనకు రండి

- సీఎం రేవంత్‌కు ఎమ్మెల్యే గాంధీ ఆహ్వానం
- నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించండి
- నాలాల విస్తరణలో జాప్యంపై అధికారులను నిలదీయండి
- సీఎంను కోరిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, డిసెంబర్ 29 (మనసులో మాట):**

రాబోయే కొత్త సంవత్సరంలో ప్రతిష్టాత్మక మియాపూర్ చౌరస్తా ఫ్లై ఓవర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసేందుకు ముఖ్యఅతిథిగా విచ్చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఆహ్వానించారు. అసెంబ్లీ శీతాకాల సమావేశాల సందర్భంగా సీఎం ఛాంబర్‌లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌తో కలిసి గాంధీ సోమవారం ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమస్యలు, అభివృద్ధి పనులపై సీఎంకు వినతిపత్రం అందజేశారు. జనవరి మాసంలో మియాపూర్ చౌరస్తా వద్ద నిర్మించతలపెట్టిన ఫ్లై ఓవర్ పనులకు శంకుస్థాపన చేయాలని సీఎంను కోరారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని, పెండింగ్‌లో ఉన్న పనులతో పాటు, కొత్తగా ప్రతిపాదించిన పనులకు అధిక మొత్తంలో నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

### అధికారుల తీరుపై ఫిర్యాదు

ఇరిగేషన్, ఎస్ఎన్‌డిపి అధికారుల మధ్య సమన్వయ లోపం కారణంగా నియోజకవర్గంలో చెరువుల సుందరీకరణ పనులు నిలిచిపోయాయని ఎమ్మెల్యే గాంధీ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. గతంలో శంకుస్థాపన చేసిన నాలాల విస్తరణ పనులను 8 మీటర్ల వరకు నిర్మించారని, ఇప్పుడు హఠాత్తుగా 20 నుంచి 40 మీటర్ల వరకు పొడిగించాలని అధికారులు కాలయాపన చేస్తున్నారని వివరించారు. ఈ అనిశ్చితి కారణంగా పనులు పూర్తి కావడం లేదని, మంజూరైన నిధులు కూడా మురిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఇరిగేషన్, ఎస్ఎన్‌డిపి అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, వారి మధ్య సమన్వయం కుదిరేలా చూడాలని సీఎంను కోరారు. అసంపూర్తిగా మిగిలిపోయిన నాలాల విస్తరణ పనులను వేగవంతం చేసేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సీఎం సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.

## ఉపాధి పనులపై సామాజిక తనిఖీ



**రాయికల్, డిసెంబర్ 29 (మనసులో మాట):**

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలో ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక తనిఖీ (సోషల్ ఆడిట్) కొనసాగుతోంది. ఇందులో భాగంగా సోమవారం కిష్టంపేట గ్రామంలో ఆడిట్ బృందం పర్యటించి, రైతు తిరుమల శంకర్ డ్రాగన్ ఫ్రూట్ తోటతో పాటు పలు పనులను పరిశీలించింది. క్షేత్రస్థాయిలో పనుల కొలతలను రికార్డులతో సరిచూశారు. కార్యక్రమంలో డిఆర్పీలు జైపాల్, అంజలి, సాహితి, పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్, మేట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆవాలతో ముక్కోటి ఏకాదశి చిత్రం




**గజ్వేల్, డిసెంబర్ 29 (మనసులో మాట):**

ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని గజ్వేల్ పట్టణానికి చెందిన ప్రముఖ కళాకారుడు, శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపకుడు రామకోటి రామరాజు ఆవాలతో అద్భుత చిత్రాన్ని రూపొందించారు. శంకు, చక్రం, నామం, దేవాలయం ఆకృతులను ఆవాలతో తీర్చిదిద్ది సోమవారం రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించారు. గత 30 ఏళ్లుగా దైవ కార్యాల్లో భాగంగా ఇలాంటి చిత్రాలు వేస్తున్నట్లు రామరాజు తెలిపారు. ఈ చిత్రాన్ని చూసేందుకు భక్తులు ఆసక్తి చూపారు.

## బుర్ర రాములు కుటుంబానికి పరామర్శ



**గొల్లపెల్లి, డిసెంబర్ 29 (మనసులో మాట):**

పెగడపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు తల్లి మరణించడంతో, గొల్లపెల్లి మండల కాంగ్రెస్ నాయకులు నంచర్ల గ్రామానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కుని శాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్, సర్పంచ్ అరవింద్ గౌడ్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ గౌడ్ తదితరులు మృతురాలికి నివాళులర్పించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## గజ్వేల్ ఎమ్మెల్యేగా కేసీఆర్.. ప్రజల దురదృష్టం

### సమస్యలను గాలికి వదిలేశారు

### వెంటనే రాజీనామా చేయాలి ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ డిమాండ్



**గజ్వేల్, డిసెంబర్ 29 (మనసులో మాట):**

గజ్వేల్ ఎమ్మెల్యేగా కేసీఆర్ ఉండటం ఈ ప్రాంత ప్రజల దురదృష్టమని, క్యాబినెట్ హోదా అనుభవిస్తున్న ఆయన వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ డిమాండ్ చేశారు. సోమవారం గజ్వేల్ లో ఆయన విలేకరులతో మాట్లాడారు. అసెంబ్లీకి వచ్చి కేవలం హాజరు పట్టికలో సంతకం పెట్టి వెళ్తున్నారని, మల్లన్న సాగర్, కొండపోచమ్మ నిర్వాసితుల గోసను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. నియోజకవర్గానికి నయా పైసా తేలేని కేసీఆర్.. ప్రజల సొమ్మును వృథా చేస్తున్నారని, ఎమ్మెల్యేగా కొనసాగే నైతిక హక్కు ఆయనకు లేదని విమర్శించారు. దమ్ముంటే బీఆర్ఎస్ నేతలు ఫామ్‌హౌస్‌కు వెళ్లి కేసీఆర్‌ను నిలదీయాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, నక్క రాములు గౌడ్, సమీర్, ఉడేం శ్రీనివాస్ రెడ్డి, జంగం రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారి విస్తరణ పనుల్లో వేగం పెంచాలి

- కార్పొరేటర్ శ్రీకాంత్
- బీకే ఎన్‌క్లేవ్ నుంచి బొల్లారం చౌరస్తా వరకు పనుల పరిశీలన
- ట్రాఫిక్ కష్టాలకు చెక్.. నాణ్యత ముఖ్యం




**శేరిలింగంపల్లి, డిసెంబర్ 29(మనసులో మాట):**

మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రజల ట్రాఫిక్ కష్టాలు తీర్చేందుకు చేపట్టిన ప్రధాన రహదారి విస్తరణ పనులను వెంటనే వేగవంతం చేయాలని మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అధికారులను ఆదేశించారు. సోమవారం బీకే ఎన్‌క్లేవ్ కాలనీ నుండి మియాపూర్ బొల్లారం చౌరస్తా వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను హెచ్ఎండీఏ అధికారులతో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. బీకే ఎన్‌క్లేవ్ నుండి బొల్లారం చౌరస్తా వెళ్లే మార్గంలో నిత్యం ట్రాఫిక్ జామ్‌లతో వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతోనే రోడ్డు విస్తరణ పనులు చేపట్టామన్నారు. పనుల్లో జాప్యం లేకుండా వేగం పెంచాలి. రోడ్డు డివైడర్ (విభాగిని) పనులు, ఇతర నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలి. ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో మియాపూర్ డివిజన్‌ను అన్ని హంగులతో అభివృద్ధి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండీఏ అధికారులు దీప్తి, ఏఈ అశుతోష్ తదితరులు పాల్గొన్నారు.

## గొర్రె, మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ



**జగదేవపూర్, డిసెంబర్ 29 (మనసులో మాట):**

జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో సోమవారం గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. పెంపకదారులు తమ జీవాలకు తప్పనిసరిగా మందులు వేయించాలని సర్పంచ్ రజిత, పశువైద్యాధికారి శ్వేత సూచించారు. ఈ నెల 31 వరకు మందుల పంపిణీ ఉంటుందని, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, బండారి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓటమి ఎరుగని నేత

### ఆరుసార్లు వార్డు సభ్యుడిగా గెలుపు



**జగదేవపూర్, డిసెంబర్ 29 (మనసులో మాట):**

తిగుల్ గ్రామానికి చెందిన కిష్టాపురం ఆంజనేయులు వరుసగా ఆరుసార్లు వార్డు సభ్యుడిగా గెలిచి 'డబుల్ హ్యాట్రిక్' సాధించారు. ఈ సందర్భంగా సోమవారం గ్రామ పంచాయతీలో సర్పంచ్ రజిత, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఆయనను ఘనంగా సత్కరించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆంజనేయులు అందరికీ ఆదర్శమని సర్పంచ్ కొనియాడారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు శ్రీరామ్ రెడ్డి, అశోక్, రాజు, వెంకటేశం, పద్మ, నీరజ, అశ్విని, లక్ష్మి, రాధ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా

### మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి



**చిన్నశంకరంపేట, డిసెంబర్ 29 (మనసులో మాట):**

గ్రామాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హామీ ఇచ్చారు. సోమవారం చిన్నశంకరంపేట మండలం జంగరాయి, ఎర్రకుంట తండా సర్పంచులు గోపాల్ రెడ్డి, మంజుల స్వామి నాయక్ హైదరాబాద్‌లో ఆయనను కలిసి నిధులు కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మైనంపల్లి.. వెంటనే పనుల అంచనాలు రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం నూతన సర్పంచులను సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖాజాపూర్‌లో పారిశుధ్య పనులు ప్రారంభం



**చిన్నశంకరంపేట, డిసెంబర్ 29 (మనసులో మాట):**

చిన్నశంకరంపేట మండలం ఖాజాపూర్‌లో సోమవారం సర్పంచ్ బాలస్వామి పారిశుధ్య పనులను ప్రారంభించారు. గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని, ఇందుకు ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ వార్డుల విభజన అశాస్త్రీయం

**గజ్వేల్, డిసెంబర్ 29 (మనసులో మాట):**

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో వార్డుల పునర్విభజన ఏకపక్షంగా, అశాస్త్రీయంగా జరిగిందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బండ్ల స్వామి విమర్శించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. సుమారు 15 వేల మంది ఆర్ అండ్ ఆర్ కాలనీ ఓటర్లను, గజ్వేల్ పట్టణ ఓటర్లతో కలిపి చేసిన విభజన ప్రజలకు సౌకర్యవంతంగా లేదన్నారు. నివాసాలు మారిన వారి ఓట్లు ఆయా వార్డుల్లోకి మార్చడంలో అధికారులు విఫలమయ్యారని, దరఖాస్తు చేసినా మార్పులు జరగలేదని ఆరోపించారు. వెంటనే దీనిపై రీ-సర్వే జరిపి, ప్రజాభిప్రాయం మేరకు శాస్త్రీయ పద్ధతిలో వార్డుల విభజన చేపట్టాలని డిమాండ్ చేశారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# ప్రజలకు చేరువగా పోలీస్ సేవలు

- శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యం
- ఎస్పీ నీతికా పంత్
- కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా వార్షిక నేర నివేదిక విడుదల



**ఆసిఫాబాద్, (మనసులో మాట)::** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ శాఖ సాధించిన పురోగతి, నేరాల నియంత్రణకు చేపట్టిన చర్యలను వివరిస్తూ జిల్లా ఎస్పీ నీతికా పంత్ 2025 సంవత్సరానికి సంబంధించిన వార్షిక నేర నివేదికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తున్నామని, పోలీస్ వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా పని చేస్తున్నామని తెలిపారు. నేర గణాంకాలను పరిశీలిస్తే గత ఏడాదితో పోలిస్తే కేసుల నమోదులో స్వల్ప పెరుగుదల కనిపించిందన్నారు. ముఖ్యంగా పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, నకిలీ విత్తనాలపై కఠిన చర్యలు తీసుకోవడంతో మోసం సంబంధిత కేసులు పెరిగాయని వివరించారు. ఆస్తి సంబంధిత నేరాల్లో రికవరీపై ప్రత్యేక దృష్టి సారించామని, 83 ఇసుక అక్రమ రవాణా కేసులు నమోదు చేయడం వల్ల ఆస్తి నేరాల సంఖ్య పెరిగినట్లు గణాంకాల్లో కనిపించినప్పటికీ, నిందితులను పట్టుకునే విషయంలో 68.57 శాతం సక్సెస్ రేటు సాధించామని చెప్పారు. సుమారు 23 లక్షల రూపాయల విలువైన ఆస్తిని రికవరీ చేసి బాధితులకు అందజేశామని వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీ బాధితులకు న్యాయం అందించడంలో జిల్లా పోలీస్ శాఖ చురుకైన పాత్ర పోషించిందని ఎస్పీ తెలిపారు. ఈ ఏడాది నమోదైన 38 కేసుల్లో బాధితులకు పరిహారం అందేలా జిల్లా కలెక్టర్ ద్వారా చర్యలు చేపట్టామని, రెండు దశల్లో కలిపి సుమారు 33 లక్షల రూపాయలకుపైగా పరిహార నిధులు మంజూరయ్యాయని పేర్కొన్నారు. మహిళల భద్రత కోసం ఏర్పాటు చేసిన 'భరోసా' కేంద్రం ద్వారా పోక్సో, అత్యాచార బాధితులకు కౌన్సెలింగ్ అందించడంతో పాటు, ఎఫ్ఐఆర్ మరియు చార్జ్‌షీట్ దశల్లోనే ప్రభుత్వ పరిహారం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

### నిరంతరం నిఘా.. ప్రజలకు అవగాహన

అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా కొనసాగిస్తున్నామని, జిల్లావ్యాప్తంగా 126 కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు (సీఏఎస్‌వో) నిర్వహించి గ్రామాల్లో తనిఖీలు చేపట్టామని ఎస్పీ చెప్పారు. ఈ తనిఖీల్లో గంజాయి మొక్కలు, భారీగా బెల్లం, నాటు సారాయిని ధ్వంసం చేసినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు 'డయల్ 100' సేవలు సమర్థవంతంగా అమలవుతున్నాయని, సగటున 6 నిమిషాల్లోనే పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుంటున్నారని వివరించారు. ఏడాది కాలంలో మొత్తం 10,662 కాల్స్ స్వీకరించి బాధితులకు సహాయం అందించామని స్పష్టం చేశారు. అలాగే కలాబృందం ద్వారా జిల్లావ్యాప్తంగా 151 అవగాహన ప్రదర్శనలు నిర్వహించి మూఢనమ్మకాలు, సైబర్ మోసాలు, బాల్య వివాహాలపై ప్రజలను చైతన్యపరిచామని తెలిపారు. వచ్చే ఏడాదిలో కూడా అదే ఉత్సాహంతో సాంకేతికతను వినియోగించి ప్రజల భద్రత కోసం మరింత మెరుగైన సేవలు అందిస్తామని జిల్లా ఎస్పీ నీతికా పంత్ హామీ ఇచ్చారు.



# ఇసుక అనుమతులకు వినతి

**తాండూర్, (మనసులో మాట):** తాండూర్ మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుక రవాణాకు అనుమతి మంజూరు చేయాలని కోరుతూ తాండూర్ మండల నాయకులు, ట్రాక్టర్ యజమానులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సోమవారం తాండూర్ తహసిల్దార్ జ్యోత్స్నకు వినతిపత్రం అందజేశారు. హాజీపూర్ మండలం ముల్కాల ఇసుక రిచ్ నుండి తాండూర్ మండలానికి ఇసుక రవాణా చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నెన్నెల మండలం కర్జి ఇసుక రిచ్ నుంచి ఇసుక అనుమతులు నిలిపివేయడంతో తాండూర్ మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు గృహ నిర్మాణాలు చేపట్టడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అంతేకాకుండా నెన్నెల మండలానికి చెందిన కొంతమంది గ్రామవాసులు, ట్రాక్టర్ యజమానులు తాండూర్ మండలం ట్రాక్టర్లు ఇసుక రిచ్‌కు రావద్దంటూ అడ్డుకోవడంతో పాటు డ్రైవర్లను బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇసుక అనుమతులు ఇవ్వవద్దంటూ నెన్నెల మండల తహసిల్దార్‌కు ఫిర్యాదులు చేయడంతో పరిస్థితి మరింత క్లిష్టంగా మారిందని పేర్కొన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో తాండూర్ మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తిగా నిలిచిపోయాయని, లబ్ధిదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని హాజీపూర్ మండలం ముల్కాల ఇసుక రిచ్ నుండి ఇసుక రవాణాకు తక్షణమే అనుమతులు మంజూరు చేయాలని తహసిల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మండల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, ట్రాక్టర్ యజమానులు, తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి. ఈసా, మాజీ ఎంపీపీ ఎస్. శంకర్, తాండూర్ సర్పంచ్ ముడిమడుగుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ ఉద్యోగుల సేవలు ప్రశంసనీయం

## టీజీఆర్ఎస్ఏ డైరీ ఆవిష్కరణలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్, (మనసులో మాట):** తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (టీజీఆర్ఎస్ఏ) ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర డైరీని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం హైదరాబాద్‌లో ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం రెవెన్యూ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వీ లచ్చిరెడ్డి నేతృత్వంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, రెవెన్యూ శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత కీలకమైన విభాగమని పేర్కొన్నారు. భూ సమస్యలు, ప్రజావాణి దరఖాస్తులు, సంక్షేమ పథకాల అమలు వంటి అనేక అంశాల్లో రెవెన్యూ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. ప్రజల సమస్యలను సమయానుకూలంగా పరిష్కరించేందుకు పారదర్శకత, బాధ్యతాయుత సేవలు అత్యంత అవసరమని సూచించారు. రెవెన్యూ ఉద్యోగుల సమిష్టి కృషి ద్వారా శాఖకు మరింత గౌరవం, ప్రతిష్ఠ లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేసిన మంత్రి, ప్రభుత్వ లక్ష్యాల సాధనలో ఉద్యోగులు భాగస్వాములై పనిచేయాలని కోరారు. ప్రజలకు న్యాయం చేయడమే ధ్యేయంగా పని చేస్తే ప్రభుత్వంపై ప్రజల నమ్మకం మరింత పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు బాణాల రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి వీ భిక్షం, మహిళా విభాగం అధ్యక్షురాలు సుజాత చౌహాన్‌తో పాటు డీసీఏ, టీజీటీఏ, టీజీఆర్ఎస్ఏ నాయకులు కే రామకృష్ణ, ఎస్ రాములు, ఎం రాధ, పూల్‌సింగ్ చౌహాన్, రమేష్ పాక, జయశ్రీ, రాంబాబు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఇండోర్ బ్యాడ్మింటన్ కోర్టుకు రూ.2లక్షల నిధులు

**నేరడిగొండ, (మనసులో మాట):** ఇచ్చోడ పట్టణ కేంద్రంలోని ఇండోర్ బ్యాడ్మింటన్ కోర్టు అభివృద్ధికి రూ.2 లక్షల నిధులను మంజూరు చేసినట్లు కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్ తెలిపారు. క్రీడాకారులు కోరిన వెంటనే స్పందించి నిధులకు సంబంధించిన ప్రొసీడింగ్‌ను అందజేసి ఇచ్చోడ నూతన సర్పంచ్ జలైజాతో కలిసి పనులకు ప్రారంభించారు. నిధులు మంజూరు చేసినందుకు గాను ఆడే గజేందర్ ను క్రీడాకారులు శాలువాతో సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆడే గజేందర్ మాట్లాడుతూ క్రీడలతో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. క్రీడల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా యువతకు ఉపయోగపడే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోథ్ బ్లాక్ ఆత్మ ఛైర్మన్ గొర్ల రాజు యాదవ్, ఇచ్చోడ మండల అధ్యక్షుడు కళ్ళెం నారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి




**ఆదిలాబాద్, (మనసులో మాట):** వినియోగదారులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా వినియోగదారుల కమిషన్ జడ్జి నారాయణరెడ్డి అన్నారు. జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జిల్లా పౌర సరఫరాల శాఖ, ఆదిలాబాద్ జిల్లా వినియోగదారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినియోగదారుల చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల హక్కులను కాలరాసే పెద్ద సంస్థలపై కూడా చట్టం కఠినంగా అమలవుతుందని తెలిపారు. అమెజాన్ వంటి సంస్థలు కోర్టు ఆదేశాలను పాటించకపోతే నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ చేయడం, జైలు శిక్ష విధించడం వంటి చర్యలు తీసుకున్న సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. ఏ వస్తువు కొనుగోలు చేసినా నాణ్యత లోపాలు, ధరల మోసాలు, సేవ లోపాలతో వినియోగదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రైతులు విత్తనాల్లో నాణ్యత లోపాలు, కల్తీ పురుగుల మందులు, బ్యాంకు చెక్కులు, బీమా సొమ్ము పొందడంలో సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎల్లుల సంతోష్ కుమార్, డీఎస్ఓ నందిని, అధ్యక్షులు బోరేకర్ గంగారాం, ప్రధాన కార్యదర్శి క్యాతం వెంకట్ రెడ్డి, జిల్లా వినియోగదారుల ఫోరం ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆడేపు మధు, పట్టణ అధ్యక్షులు అజ్జు ఖాన్, బోథ్ డివిజన్ అధ్యక్షులు మెంగని నరసయ్య, కళాశాల ఇన్‌చార్జ్ కుమ్మరి వెంకటేశ్వర్లు, పసుపుల విజయ్, అలుగొంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ సహజమే



**వాంకిడి, (మనసులో మాట):** ప్రభుత్వ ఉద్యోగులకు ఉద్యోగ విరమణ సహజమేనని జిల్లా వైద్యాధికారి సీతారాం అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పబ్లిక్ హెల్త్ నర్స్ గా పనిచేసిన క్రిస్టియానా ఉద్యోగ విరమణ సభకు ముఖ్యతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమెను శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్పత్రికి వచ్చే ప్రజలకు చికిత్సలు అందించడంలో ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. క్రిస్టియానా చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు వినోద్, వెంకటేష్, ప్రసాద్, వినయ్, అలాగే కుటుంబ సభ్యులు కేపీ విల్సన్, వినీత్, విమల్ మరియు ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# రాజన్న మొక్కులు భీమన్నకు!





# వేములవాడకు పోటెత్తిన భక్తులు

**వేములవాడ, (మనసులో మాట):** ప్రముఖ పుణ్యక్షేత్రం వేములవాడలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. మేడారం సమ్మక్క సారక్క జాతరకు వెళ్లడానికి ముందు రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకునే ఆనవాయితీలో భాగంగా వేలాదిమంది భక్తులు వేములవాడకు తరలివస్తున్నారు. అభివృద్ధి, విస్తరణ పనుల కారణంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో దర్శనాలు నిలిపివేయడంతో భక్తులు భీమేశ్వర స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. రాజన్నకు ఎంతో ప్రీతిపాత్రమైన కోడె మొక్కును శ్రీ భీమేశ్వర స్వామి వారి సన్నిధిలో సమర్పించుకున్నారు. స్వామి వారి అభిషేకం, అన్నపూజ, నిత్య కళ్యాణం తదితర ఆర్జిత సేవలలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఆనవాయితీ ప్రకారం భక్తులు కళ్యాణ కట్టలో తలనీలాలు సమర్పించారు. భక్తుల రద్దీ కారణంగా ఆదివారం రాత్రి అంతా భీమేశ్వరాలయాన్ని అధికారులు తెరిచి ఉంచారు. ఫలితంగా సోమవారం నాడు రద్దీ తగ్గడంతో భక్తులకు శ్రీ స్వామివారి దర్శనం త్వరగా లభించింది. రాజన్న అనుబంధ ఆలయమైన బద్దీ పోచమ్మ దేవాలయంలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని బోనం సమర్పించారు.

## వేములవాడలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

**వేములవాడ, (మనసులో మాట):** ప్రముఖ పుణ్యక్షేత్రం వేములవాడలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. మేడారం సమ్మక్క సారక్క జాతరకు వెళ్లడానికి ముందు శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకునే ఆనవాయితీలో భాగంగా వేలాదిమంది భక్తులు వేములవాడకు తరలివస్తున్నారు. అభివృద్ధి, విస్తరణ పనుల కారణంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో దర్శనాలు నిలిపివేయడంతో భక్తులు శ్రీ భీమేశ్వర స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. రాజన్నకు ఎంతో ప్రీతిపాత్రమైన కోడె మొక్కును శ్రీ భీమేశ్వర స్వామి వారి సన్నిధిలో సమర్పించుకున్నారు. శ్రీ స్వామి వారి అభిషేకం, అన్నపూజ, నిత్య కళ్యాణం తదితర ఆర్జిత సేవలలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఆనవాయితీ ప్రకారం భక్తులు కళ్యాణ కట్టలో తలనీలాలు సమర్పించారు. భక్తుల రద్దీ కారణంగా ఆదివారం రాత్రి అంతా భీమేశ్వరాలయాన్ని అధికారులు తెరిచి ఉంచారు. ఫలితంగా సోమవారం నాడు రద్దీ తగ్గడంతో భక్తులకు శ్రీ స్వామివారి దర్శనం త్వరగా లభించింది. అనుబంధ ఆలయమైన బద్ది పోచమ్మ దేవాలయంలో భక్తుల రద్దీ కొనసాగింది. వేలాదిమంది భక్తులు భక్తిశ్రద్ధలతో బద్ది పోచమ్మ అమ్మవారిని దర్శించుకుని బోనం మొక్కు సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు.




# అర్జీలను సకాలంలో పరిష్కరించాలి

- ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ప్రజావాణికి146 ఫిర్యాదులు



**సిరిసిల్ల, (మనసులో మాట):** ప్రజావాణి అర్జీలు సకాలంలో పరిష్క రించాలని ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సిరిసిల్ల సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి, త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. మొత్తం దరఖాస్తులు 146 వచ్చాయి. ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించి 69, జిల్లా పంచాయతీ అధికారి, గృహ నిర్మాణ శాఖకు 13 చొప్పున, ఉపాధి కల్పన అధికా రికి 9, ఎండీ సెస్ 8, జిల్లా సంక్షేమ శాఖ అధికారి, ము న్సిపల్ కమిషనర్ సిరిసిల్లకు 4 చొప్పున, జీజీహెచ్ సూప రింటెండెంట్, డీసీఎస్ఓ డీఈఓ, నీటి పారుదల శాఖకు 2 చొప్పున, సీపీఓ, డీఏఓ, ఈఈ పీఆర్, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, ఎంపీడీఓ ముస్తాబాద్, వేములవాడ, ఎల్లారెడ్డిపేట, డీఆర్డీఓ, డీఎస్ సీడీఓ, డీటీఓ, డీవైఎస్ఓ, లీడ్ బ్యాంక్ మేనేజర్, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, ఎస్పీ, జడ్పీ ఆఫీస్, ఎస్డీసీకి ఒకటి చొప్పున ఫిర్యాదులు వచ్చాయి. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# గల్ఫ్ కార్మికుల సంక్షేమంపై శాసనసభలో విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ, (మనసులో మాట):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ రాష్ట్ర శాసనసభలో గల్ఫ్ కార్మికుల సంక్షేమ అంశాలపై కీలకంగా మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక సలహా మండలి ఏర్పాటు చేయడంతో పాటు, గల్ఫ్ దేశాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాన్ని అమలు చేస్తోందని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా 2026ఉ27 బడ్జెట్‌లో గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించి, వారికి సమగ్ర సహాయం అందించే విధంగా ప్రణాళిక రూపొందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలాగే సీఎం ప్రవాసి ప్రజావాణి ఫిర్యాదు కేంద్రంలో గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేస్తే మరింత ఉపయోగకరంగా ఉంటుందని సూచించారు. గల్ఫ్ కార్మికుల పిల్లల విద్యకు పెద్దపీట వేయాలని, సుమారు 10 లక్షల మంది గల్ఫ్ కార్మికుల పిల్లలు ఉన్న నేపథ్యంలో, 2026ఉ27 విద్యా సంవత్సరానికి గురుకులాల్లో వారికి ప్రత్యేకంగా సీట్లు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆసుపత్రిలో ప్రతి నెల సుమారు 100 ప్రసవాలు జరుగుతున్నాయని ప్రస్తుతం ఉన్న మాత శిశు సంరక్షణ(ఎంసీహెచ్) ను 50 పడకలకు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కోరారు..

# 42శాతం బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో స్పష్టత ఇవ్వాలి

## బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి డిమాండ్

**కరీంనగర్, (మనసులో మాట):** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించి, చట్టబద్ధత కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ డిమాండ్ చేశారు. బీసీల పట్ల ప్రభుత్వం ఇప్పటికైనా స్పష్టమైన వైఖరితో ముందుకు రావాలని వారు సూచించారు. సోమవారం కరీంనగర్ నగరంలోని జ్యోతి నగర్‌లో ఉన్న బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ, బీసీలు రాష్ట్ర జనాభాలో అధిక శాతం ఉన్నప్పటికీ నేటికీ సరైన న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ దిశగా స్పష్టమైన చర్యలు చేపట్టకపోవడం విచారకరమని విమర్శించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి వాయుల రాజకుమార్, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి దేవరకొండ సంతోషి లక్ష్మి, మానకొండూరు మండలం మహిళా అధ్యక్షురాలు వీరగోని వరలక్ష్మి, మానకొండూరు మండలం ప్రధాన కార్యదర్శి పూరెళ్ళ చంద్ర మౌళి గౌడ్, యువజన సంఘం అధికార ప్రతినిధి పొన్నం ఆశిష్ గౌడ్, పురుషోత్తం, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ గుంజపడుగు మహేందర్, దోనికెన మహేష్, బోనం రాజేశం తదితరులతో పాటు బీసీ సంక్షేమ సంఘం, అనుబంధ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఇన్‌చార్జి కలెక్టర్ అభినందన

**సిరిసిల్ల, (మనసులో మాట):** జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన విద్యార్థులను ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అభినందించారు. రాజస్థాన్ లో ఇటీవల జరిగిన 49 వ జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించిన వివిధ జిల్లాల నుంచి ఎస్ఏటీజీ రాజన్న సిరిసిల్ల వాలీబాల్ అకాడమీ నుంచి ఐదుగురు పోటీల్లో పాల్గొని, ప్రతిభ చూపారు. జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రదర్శన చేసినందుకు విద్యార్థులను ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అభినందించారు. కోచ్ సంపత్ గౌడ్, అసిస్టెంట్ కోచ్ జగన్ మోహన్ జిల్లా యువజన అధికారి రాందాస్ ఉన్నారు.

# ఓపెన్ జిమ్‌లకు మరమ్మతు చేయండి

## ప్రజావాణిలో మున్సిపల్ కమిషనర్ కు వినతి



**కరీంనగర్, (మనసులో మాట):** కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌లను మరమత్తు చేయాలని సోమవారం ప్రజావాణి లో నగర పాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ కి కాంగ్రెస్ నాయకులు అనంతుల రమేష్ వినతి పత్రం అందచేశారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో రూ.3.60 కోట్లతో నగరంలో పలుచోట్ల యుద్ధ ప్రాతిపాదికన 30 జిమ్‌లు ఏర్పాటు చేసారని.. ఒక్కో ఓపెన్ జిమ్‌కు రూ. 12 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసి వాటి నిర్వహణ మాత్రం గాలికి వదిలేశారు రమేష్ మండిపడ్డారు. చలికాలం కావడంతో ఎక్కడ చూసినా ఓపెన్ జిమ్‌లు కిటకిటలాడుతున్నాయని వ్యాయామం చేసే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుందన్నారు. ఓపెన్ జిమ్‌ల వద్ద పరికరాలు చెడిపోయి ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే ఓపెన్ జిమ్‌లు చెడిపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఎన్నిసార్లు నగరపాలక సంస్థ అధికారులకు నిర్వహణ విషయం తెలియజేసిన పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు.

# కూచిపూడిలో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్

## సర్టిఫికెట్ సాధించిన విద్యా భారతి విద్యార్థిని

**తాండూర్, (మనసులో మాట):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో భారత్ ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో 2025 డిసెంబర్ 27న హైదరాబాద్‌లో నిర్వహించిన భారీ కూచిపూడి నాట్య ప్రదర్శన గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకుంది. నాట్య కళా రత్న శ్రీ వెంకటేశ్వర శర్మ పర్యవేక్షణలో గచ్చిబౌలి మైదానంలో జరిగిన ఈ కార్యక్రమంలో దేశ, విదేశాల నుంచి వచ్చిన సుమారు 5,700 మంది కూచిపూడి కళాకారులు ఒకే వేదికపై నృత్య ప్రదర్శన ఇచ్చి చరిత్ర సృష్టించారు. ఈ ప్రదర్శనకు “కూచిపూడి కళావైభవం–2”గా గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు గుర్తింపు లభించింది. ఈ గిన్నిస్ రికార్డ్‌లో తాండూర్ మండలం కిష్టంపేట్ గ్రామానికి చెందిన విద్యా భారతి హై స్కూల్ నాలుగో తరగతి విద్యార్థిని బద్దిపెల్లి లతిక కూడా భాగస్వామ్యమైంది. బద్దిపెల్లి శృతి – రమేష్ దంపతుల కుమార్తె అయిన లతిక, చదువుతో పాటు కళలపై ఆసక్తి పెంచుకుంటూ బెల్లంపల్లి నటరాజ అకాడమీలో కూచిపూడి కళాకారిణి అర్చన వద్ద నాట్య శిక్షణ పొందుతోంది. ఈ క్రమంలో గచ్చిబౌలి మైదానంలో జరిగిన మహత్తర నాట్య ప్రదర్శనలో పాల్గొని గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ సర్టిఫికెట్‌ను సొంతం చేసుకుంది. ఈ సందర్భంగా విద్యార్థిని బద్దిపెల్లి లతికను పాఠశాల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు. చిన్న వయసులోనే అంతర్జాతీయ గుర్తింపు పొందడం గర్వకారణమని ప్రశంసించారు. చదువుతో పాటు నృత్యం వంటి కళా రంగాల్లో పిల్లలు రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని గ్రామస్తులు ఆకాంక్షించారు.

# జిల్లా కాంగ్రెస్ కొత్త కార్యవర్గానికి దరఖాస్తుల స్వీకరణ

**ఆదిలాబాద్, (మనసులో మాట):** ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యవర్గం నూతన కమిటీ ఏర్పాటు ప్రక్రియలో భాగంగా వివిధ హోదాలకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని సోమవారం జిల్లా డీసీసీ కార్యాలయంలో నిర్వహించారు. టీపీసీసీ తెలంగాణ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ మార్గదర్శకత్వంలో, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగింది. ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్, టీపీసీసీ ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో, డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ నరేష్ జాదవ నాయకత్వంలో జిల్లా కాంగ్రెస్ నాయకుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పార్టీలో నిబద్ధతతో పనిచేసిన వారికే తగిన గుర్తింపు దక్కుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్, మాజీ డీసీసీబీ డైరెక్టర్ ముడుపు దామోదర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపెల్లి నగేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ దిగంబరావ్ పాటిల్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలూరి గోవర్ధన్ రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి శాంతన్ రావు, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అర్ఫాత్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# మౌన వ్రతం చేయండి మహాప్రభో!

## జనసేన పార్టీలోనే కాదు సోషల్ మీడియాలో ఇప్పుడు.. ఆయన గురించే చర్చ

### ఆ నాయకుడు నోరు విప్పితే రచ్చ రచ్చే

### ఎవరా నాయకుడు... ఏమా కథ



నోరు మంచిదైతే..ఊరు మంచిదవుతుందనే సామెత అందరికీ తెలిసిందే. ఇప్పుడు జన సైనికులు..జనసేన పార్టీలో ఆ కీలక నేతను ఉద్దేశించి.. ఆపండి మహా ప్రభూ..మీ నోటిని అదుపులో పెట్టుకోండి అని ప్రాథేయపడుతున్నారు. ఇంకొందరైతే ఈయన గారిని జనసేన పార్టీకి ఎంత దూరం పెడితే అంత బెటర్ అని అభిప్రాయపడుతున్నారు. ఈ నాయకుడి వల్ల పార్టీకి నష్టమే కానీ ఎటువంటి ఉపయోగం లేదు..ఇలాంటి నాయకులు మన పార్టీకి అవసరమా..అని జన సైనికులు నెత్తీ నోరూ బాదుకుంటున్నారు.

---

ఎవరయ్యా బాబూ..ఆయనెవరో చెప్పకుండా ఈ రొద ఏంటని అనుకుంటున్నారా?..ఇది రొద కాదు. జన సైనికులు వేదన. ఆవేదన. జనసేనాధిపతి పవన్ కళ్యాణ్ అంటే చొక్కాలు చింపుకొనే వీరాభిమానుల గుండె లోతుల్లో నుంచి వచ్చే బాధ. పవన్ అభిమానులే కాదు. రాష్ట్రంలోని జనసైనికుల్లో 80-90 శాతం మంది అభిప్రాయమూ ఇదే. దీనిని బట్టే తెలుస్తుంది.. అతగాడు జనసేన పార్టీకి ఎంతలా నష్టం తెస్తున్నాడో.

ఇక్కడ ఆ నాయకుడి పేరు ప్రస్తావించడం కూడా అనవసరమే. ఎందుకంటే జన సైనికులందరికీ పెద్ద ఎలర్జీ అట. సోమవారం సామాజిక మాధ్యమాలలో 'గుండె పగిలిన ఒక మెగా అభిమాని (జన సైనికుడు)' పేరుతో వ్యక్తం చేసిన ఆవేదన..హల్ చల్ అయింది. ఎంతలా అంటే..జన సైనికులు 'మా అభిప్రాయం కూడా అదే' అన్నంతగా. ఒకరికొకరు షేర్ చేసుకుని జన సైనికులు 'భలేగా ఉంది కదా..నిజమే కదా..అతగాడు నోరు మూసుకోకుంటే పార్టీ దుంప నాశనమే' అని తమ తమ అభిప్రాయాలను ఒకరొకరు వ్యక్తం చేస్తున్నారు.

గతంలో ప్రజారాజ్యం పార్టీనీ భ్రష్టు పట్టించాడు. చిరంజీవి, పవన్ కళ్యాణ్ పరువు తీయడమే ఇతగాడి అంతిమ లక్ష్యమేమో అన్న కామెంట్లూ వినవస్తున్నాయి. ఎంకి పెళ్ళి సుబ్బి చావుకు వచ్చినట్టు.. ఈయనగారి నోటి దురుసుతనం (ఆ అభిమాని లేఖలో అయితే బూతులే) జనసేన పార్టీకి ఇబ్బందులు తెచ్చిపెడుతోందని జనసైనికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గాలికి పోయే కంప గుడ్డకి కొట్టుకోవటం ఎందుకు..తరువాత లబోదిబోమని మొత్తుకోవడం ఎందుకని ఓ అభిమాని సూటిగానే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను ఉద్దేశించి సున్నితంగా హెచ్చరించాడు. అంతే కాకుండా అర్హతకు మించి అవకాశం ఇస్తే ఇలాగే ఉంటుందని తమ అభిమాన నాయకుడు పవన్ కు హితబోధ చేయడానికి ప్రయత్నించాడు. "అయ్యా మహానుభావా..తమరి మీద ఎంత వ్యతిరేకత ఉందో సర్వే చేయించుకుంటే..మీ నోటు దురుసుతనం వల్ల ఇంతమందికి బాధ కలిగిందా' అని అనుకోకుండా ఉండలేరు. నమ్ముతారో లేదో 98 శాతం వ్యతిరేకత. ఇది ప్రపంచ రికార్డు సార్ అంటూ ఆ వీరాభిమాని చాలా వ్యంగ్యంగా ఆ లేఖలో పేర్కొన్నాడు.

***"మేము మెగా ఫ్యామిలీకి బానిసలం. చిరంజీవి అంటే మాకు ప్రాణం. పవన్ కళ్యాణ్ మా దేవుడు. కోట్లాది మందిలో ఒకడిగా ఈ లేఖ రాస్తున్నాను. ఇది విమర్శ కాదు. మా గుండెల్లో రగులుతున్న ఆవేదన.." అంటూ..ఆ లేఖలో సదరు నాయకుడిని కసిగా, కట్టలు తెగిన కోపంతో ఏకి పారేశాడు.***

హీరో శివాజీ అన్న మాటల విషయంలో మీరు స్పందించిన తీరును దేశంలో 98 శాతం మంది వ్యతిరేకించారు.. అదైనా తెలుసా అని సదరు నాయకుడిని ఉద్దేశించి ప్రశ్నించాడు. ఇది మామూలు విషయం కాదు సార్. బహుశా 2025లో ఇంత ఘోరమైన "పబ్లిక్ రిజక్షన్" ఏ ఇతర అంశానికీ వచ్చి ఉండదు. మీ వీడియో కింద కామెంట్స్ బాక్స్ చూస్తేనే అర్థమవుతుంది... జనం మిమ్మల్ని ఎంతలా తప్పుబడుతున్నారో. ఆ భయంతో కామెంట్స్ ఆఫ్ చేసుకునే పరిస్థితి వచ్చిందంటేనే మీరు చేసిన తప్పు ఎంత పెద్దదో అర్థం చేసుకోవాలి అని హెచ్చరించాడు. అసలు ఆ ఇష్యూతో మీకేం సంబంధం? "తగుదునమ్మా" అని మధ్యలో ఎందుకు సార్? మీరు అనవసరమైన విషయాల్లో తలదూర్చి మాట్లాడటం వల్ల..మన ప్రతిపక్ష వైసీపీ వాళ్ళు వేడుక చూస్తున్నారు. మనలో మనం గొడవ పడుతుంటే వాళ్ళు పండగ చేసుకుంటున్నారు. పవన్ కళ్యాణ్ ఎంతో హుందాగా రాజకీయం చేస్తుంటే, మీ "నోటి దురుసు" వల్ల పార్టీకి ఎంత డ్యామేజ్ జరుగుతోందో మీకు అర్థం కావడం లేదా?..అని సూటిగా ఆ జనసైనికుడు ప్రశ్నించాడు. మీ వల్ల తలదించుకుంటున్నది మేము!

మిమ్మల్ని ఎవరు ఒక్క మాట అన్నా మా ప్రాణం విలవిల్లాడుతుంది. కానీ, ఈ రోజు మీ ప్రవర్తన వల్ల పరాయి వాళ్ళు మిమ్మల్ని తిడుతుంటే... తిరిగి సమాధానం చెప్పుకోలేక మేము తలదించుకోవాల్సి వస్తోంది. మిమ్మల్ని చూసి గర్వపడేలా చేయాలి కానీ, ఇలా సిగ్గుపడేలా చేయడం భావ్యమా?.. ఆడవాళ్ళు సైతం "మీరు మాట్లాడింది తప్పు" అని ముఖం మీదే చెపుతున్నారు. మొత్తం ప్రజలు , కూటమి సభ్యులు, మెగా అభిమానులు అందరూ ముక్తకంఠంతో ఖండించారు.

***అయ్యా..మా విన్నపం ఒక్కటే "మౌన వ్రతం" పాటించండి. దయచేసి పవన్ కళ్యాణ్ కి భారం కాకండి. మీరు మాట్లాడే ప్రతి మాట జనసేన పార్టీకి గుదిబండలా మారుతోంది. మీకు చేతులెత్తి మొక్కుతున్నాం... సోషల్ మీడియాలో వచ్చే ప్రతి చెత్తా చెదారం మీద వీడియోలు చేయడం మీ స్థాయి కాదు. దయచేసి "మౌన వ్రతం" చేయండి. మౌనంగా ఉండి పవన్ కళ్యాణ్ కి బలాన్ని ఇవ్వండి తప్ప, బలహీనతగా మారకండి. దయచేసి ఇప్పటికైనా రియలైజ్ అవ్వండి సార్..గుండె పగిలిన ఒక మెగా అభిమాని, జనసైనికుడు..అంటూ ఆ లేఖ ముగించాడు.***

ఇప్పుడు జనసేన పార్టీ లోనే కాదు..అన్ని రాజకీయ పార్టీ శ్రేణులలో ఇదే హాట్ టాపిక్. మరి ఈ విషయంలో సదరు నాయకుడు తన తీరు మార్చుకుంటారా?..లేక ఇదే నా బాణీ, మారను గాక మారను అన్నట్టు వ్యవహరిస్తారో చూడాలి

# మహేందర్‌రెడ్డికి ప్రొటోకాల్ పోస్ట్ ఇవ్వాలి



## గాంధీభవన్‌లో టీపీసీసీ ఉపాధ్యక్షుడు కుమార్‌రావుకు కాంగ్రెస్ నాయకుల వినతి

**గంభీరావుపేట, (మనసులో మాట):** సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డికి ప్రోటోకాల్ పోస్ట్ ఇవ్వాలని కోరుతూ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం హైదరాబాద్ గాంధీభవన్‌లో వినతి పత్రం సమర్పించారు. 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో సేవలందిస్తున్న కేకే మహేందర్ రెడ్డికి తగిన గుర్తింపు కల్పించాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు. ఈ క్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ను కలిసేందుకు నాయకులు గాంధీభవన్‌కు వెళ్లగా, ఆయన నిజామాబాద్‌కు వెళ్లడంతో గాంధీభవన్ ఇన్చార్జి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు కుమార్‌రావును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గాంధీభవన్ ఎదుట జరిగిన కార్యక్రమంలో సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ పరిధిలోని తంగళ్లపల్లి, సిరిసిల్ల, ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, ముస్తాబాద్, వీర్నపల్లి మండలాలకు చెందిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా-ఉరాష్ట్ర కమిటీ నాయకులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, పాలకవర్గ సభ్యులు, నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా గత రెండు దశాబ్దాలుగా పార్టీ కోసం నిరంతరం పనిచేస్తున్నామని అన్నారు. సిరిసిల్లలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్‌కు ధీటుగా పోటీ చేయగల నాయకుడు కేకే మహేందర్ రెడ్డేనని తెలిపారు. ఆయనకు ప్రోటోకాల్ పోస్ట్ కల్పిస్తే సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని, రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపిస్తామని స్పష్టం చేశారు. అలాగే గత పదేళ్లుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల స్థాయి నాయకులపై అక్రమ కేసులు బనాయించారని, వాటి కారణంగా నాయకులు కోర్టుల చుట్టూ తిరిగి ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. ఆ కేసులపై న్యాయ సలహా తీసుకుని రద్దు చేయాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చక్రధర్ రెడ్డి, జిల్లా నాయకులు, ఏఎంసీ చైర్మన్లు, మార్కెట్ కమిటీ ప్రతినిధులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, పట్టణ నాయకులు, సీనియర్ నాయకులు సహా సుమారు 400 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి మురళీమోహన్ గౌడ్ చేయూత

**ఎల్లారెడ్డిపేట, (మనసులో మాట):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన ఎరుకల కులానికి చెందిన హనుమ రాజు ఇటీవల ఆకస్మికంగా మృతి చెందడంతో ఆయన కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. కుటుంబ పెద్ద దిక్కు కోల్పోవడంతో భార్య హనుమ సుజాత తన ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడితో కలిసి కటిక పేదరికంలో జీవనం సాగిస్తోంది. పూరి గుడిసెలో నివసిస్తూ, కనీస బాత్రూమ్ సదుపాయం కూడా లేక దయనీయ పరిస్థితుల్లో రోజులు గడుపుతోంది. ఈ విషయం తెలుసుకున్న సామాజిక సేవా కార్యకర్త, అమ్మ ఫౌండేషన్ చైర్మెన్ ఆకుల మురళీమోహన్ గౌడ్ స్పందించి మానవత్వంతో ముందుకు వచ్చారు. ఆయన తన వంతుగా కుటుంబానికి 50 కిలోల నాణ్యమైన బియ్యం, కుటుంబ సభ్యులకు అవసరమైన బట్టలను సహాయంగా అందజేశారు. అదేవిధంగా ఎడ్ల సందీప్ గారు నిత్యావరాల సరుకులను అందించి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఆకుల మురళీమోహన్ గౌడ్ మాట్లాడుతూ, ఇలాంటి నిరుపేద కుటుంబాలను ప్రభుత్వం వెంటనే గుర్తించి సహాయం అందించాలని కోరారు. బాధిత కుటుంబానికి డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు లేదా శాశ్వత నివాస సదుపాయం మంజూరు చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కోనేటి నరేష్, రమేశ్, ఆకుల సాయికుమార్, మురళి, జీడి శ్రీనివాస్, అశోక్, కనకరాజ్ పాల్గొన్నారు.



# కెప్టెన్‌గా మళ్లీ రోహిత్‌శర్మ..?

టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ తిరిగి వన్డే సారథ్య బాధ్యతలు చేపట్టబోతున్నాడా? టీ20 జట్టు నుంచి తప్పించిన శుభ్‌మన్ గిల్ వన్డే కెప్టెన్సీపై వేటు పడనుందా? అంటే సోషల్ మీడియాలో అవుననే సమాధానం వినిపిస్తోంది. ఈ ఏడాదే కెప్టెన్‌గా రోహిత్ శర్మ ప్రయాణానికి తెరదించుతూ.. కొత్త కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్‌ను బీసీసీఐ నియమించిన సంగతి తెలిసిందే. ఆస్ట్రేలియా పర్యటనతో శుభ్‌మన్ గిల్ వన్డే కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టాడు. వన్డే ప్రపంచకప్ 2027 నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నామని అప్పట్లో సెలెక్టర్లు వివరణ ఇచ్చారు. వన్డే ప్రపంచకప్ 2027 వరకు కోహ్లీ, రోహిత్ జట్టులో కొనసాగడంపై సందేహాలు వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే కొత్త సారథిని సిద్ధం చేయాలనుకున్నామని చెప్పారు. శుభ్‌మన్ గిల్‌కు వన్డే సారథ్య బాధ్యతలు అప్పగించారు. అయితే శుభ్‌మన్ గిల్ ఇటీవల పేలవ ఫామ్‌తో పాటు ఫిట్‌నెస్ సమస్యలతో బాధపడుతున్నాడు. దాంతో అతను టీ20 ప్రపంచకప్ 2026 ఎంపిక చేయలేదు. టీమ్ కాంబినేషన్‌లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నామని చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ స్పష్టం చేశాడు. ముఖ్యంగా మిడిలార్డర్‌ను బలోపేతం చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పాడు. ఈ క్రమంలో ఓ సోషల్ మీడియా పోస్ట్ నెటిజన్లలో గందరగోళం సృష్టించింది. రోహిత్ శర్మను తిరిగి భారత వన్డే సారథిగా నియమించేందుకు బీసీసీఐ సిద్ధమైందని, ఇప్పటికే ఈ విషయమై రోహిత్ శర్మతో మాట్లాడిందని ఆ పోస్ట్‌లో పేర్కొన్నారు. వన్డే ప్రపంచకప్ 2027లో టీమిండియాను రోహిత్ శర్మనే నడిపించబోతున్నాడని పేర్కొన్నారు. 'కెప్టెన్ రోహిత్ శర్మ ఈజ్ బ్యాక్. సెలెక్టర్లు అతనితో మాట్లాడుతున్నారు. ప్రపంచకప్ నేపథ్యంలో వన్డే సారథ్య బాధ్యతలు చేపట్టాలని కోరుతున్నారు.'అని ఆ పోస్ట్‌లో తెలిపారు.

### 50 రికార్డులు నెలకొల్పిన రోహిత్ శర్మ

రోహిత్ శర్మకు 2025 సంవత్సరం అద్భుతంగా కలిసొచ్చింది. అతడి కెప్టెన్సీలో భారత్‌కు ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్‌ను అందించాడు. ఫైనల్‌లో న్యూజిలాండ్‌పై రోహిత్ 76 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. అందుకుగానూ అతనికి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. రోహిత్ శర్మ ఈ ఏడాది షాహిద్ అఫ్రిది పేరిట ఉన్న ఒక పెద్ద రికార్డును బద్దలు కొట్టాడు. పాకిస్థాన్ బ్యాట్స్‌మెన్ గత 10 సంవత్సరాలుగా ఆధిపత్యం చెలాయిస్తున్నాడు. వన్డేల్లో అత్యధిక సిక్స్‌లు కొట్టిన బ్యాట్స్‌మెన్‌గా రోహిత్ నిలిచాడు. రోహిత్ ఖాతాలో ప్రస్తుతం 355 వన్డే సిక్స్‌లు ఉన్నాయి. అఫ్రిది 351 సిక్స్‌లు కొట్టాడు. రోహిత్ శర్మ సేనా దేశాలలో (దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా) అత్యధిక సెంచరీలు చేసిన బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. అతను మొత్తం 14 వన్డే సెంచరీలు సాధించాడు. భారత్ తరపున అత్యధిక పరుగులు చేసిన ఓపెనర్ (15,933). ఓపెనర్‌గా భారత్ తరపున సంయుక్తంగా అత్యధిక సెంచరీలు (45). సచిన్ సైతం ఓపెనర్‌గా ఇదే రికార్డ్.





# అండర్- 19 వరల్డ్‌కప్ కెప్టెన్‌గా ఆయూశ్ మాత్రే

### అండర్- 19 వరల్డ్‌కప్ భారత్ జట్టు ప్రకటన

2026 అండర్ 19 వరల్డ్‌కప్ టోర్నమెంట్‌కు భారత జట్టును బీసీసీఐ తాజాగా ప్రకటించింది. 15 మందితో కూడిన జట్టును బోర్డు శనివారం అనౌన్స్ చేసింది. ఈ జట్టుకు ఆయూశ్ మాత్రే కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. విహాన్ మల్హోత్ర వైస్ కెప్టెన్‌గా ఎంపికైయ్యాడు. ఈ జట్టులో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ కూడా ఉన్నాడు. అయితే వరల్డ్‌కప్ కంటే ముందు యంగ్ టీమ్‌ఇండియా, సౌతాఫ్రికాతో వన్డే సిరీస్‌లో ఆడనుంది. ఆ సిరీస్‌కు కూడా ఇదే జట్టుతో భారత్ బరిలోకి దిగనుంది. కాగా, ఈ వరల్డ్‌కప్ టోర్నమెంట్ జనవరి 15న ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 06న ఫైనల్‌తో ముగుస్తుంది. ఈ ప్రతిష్ఠాత్మక టోర్నీకి జింబాబ్వే, నమీబియా సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్నాయి. 5సార్లు ఛాంపియన్ అయిన టీమ్‌ఇండియా ఈ టోర్నీలో టైటిల్ ఫేవరెట్‌గా బరిలోకి దిగనుంది. భారత్ గ్రూప్ బీలో ఉంది. భారత్‌తోపాటు ఈ గ్రూప్‌లో న్యూజిలాండ్, యుఎస్ఏ మరియు బంగ్లాదేశ్ ఉన్నాయి. ఈ టోర్నమెంట్‌లో భారత్ సహా 16 జట్లు పాల్గొననున్నాయి. ఈ జట్లను నాలుగు గ్రూపులుగా విభజించారు. ముందుగా గ్రూప్ మ్యాచ్‌లు నిర్వహిస్తారు. తర్వాత ఆ తర్వాత సూపర్ సిక్స్ దశ మ్యాచ్‌లు ఉంటాయి. ఆ తర్వాత సెమీ-ఫైనల్స్, ఫైనల్ మ్యాచ్‌లు జరుగుతాయి. ఫైనల్ మ్యాచ్‌లు హరారే ఆతిథ్యమివ్వనుంది. ఈ వరల్డ్‌కప్‌లో భారత్ తన తొలి మ్యాచ్ %ఖూరా%తో ఆడనుంది. జనవరి 15న బులావాయోలోని క్వీన్స్ స్పోర్ట్స్ క్లబ్‌లో ఈ మ్యాచ్ ఆడనుంది. ఆ తర్వాత కూడా అదే వేదికపై 17న బంగ్లాదేశ్‌తో, జనవరి 24న న్యూజిలాండ్‌తో టీమ్‌ఇండియా గ్రూప్ మ్యాచ్‌లు ఆడనుంది. కాగా, అండర్ 19 వరల్డ్‌కప్‌లో టీమ్‌ఇండియా ఇప్పటిదాకా ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచింది. 2000, 2008, 2012, 2018, 2022 ఎడిషన్లలో భారత్ టైటిళ్లు నెగ్గింది. నాలుగుసార్లు రన్నరప్‌గా నిలిచింది. ఆయుశ్ మత్రే, విహాన్ మల్హోత్ర ఇద్దరు ఆటగాళ్లు మణికట్టు గాయాలకు గురయ్యారు. దీంతో దక్షిణాఫ్రికా పర్యటనకు ఈ ఇద్దరూ దూరం కానున్నారు. దీంతో ఈ సిరీస్‌కు వైభవ్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఇక ఆయూశ్, విహాన్ బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో కొన్ని రోజులు ఉండి చికిత్స తీసుకుంటారు. అయితే అండర్- 19 ప్రపంచ కప్ సమయానికి మళ్లీ ఈ ఇద్దరూ జట్టులో చేరతారు. భారత్‌కు ఇప్పటికాదా ఐదుగురు కెప్టెన్లు అండర్ - 19 టైటిల్ అందించారు. గతంలో మహ్మద్ కైఫ్ (2000), విరాట్ కోహ్లీ (2008), ఉన్ముక్త్ చంద్ (2012), పృథ్వీ షా (2018), యష్ దుల్ (2022) టీమ్‌ఇండియాను ఛాంపియన్‌గా నిలిపారు. ఇప్పుడు ఈ లిస్ట్‌లో ఆయూశ్ మాత్రే కూడా చేరాలని టీమ్‌ఇండియా ఫ్యాన్స్ భావిస్తున్నారు.

భారత యు19 జట్టు : ఆయుశ్ మాత్రే (కెప్టెన్), విహాన్ మల్హోత్రా (వైస్ కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ, ఆరోన్ జార్జ్, వేదాంత్ త్రివేది, అభిజ్ఞాన్ కుందు (వికెట్ కీపర్), హర్వాన్ష్ సింగ్ (వికెట్ కీపర్), అంబరీష్, కనిష్క్ చౌహాన్, ఖిలాన్ ఎ. పటేల్, మహ్మద్ ఈనాన్, హెనిల్ పటేల్, డి. దీపేష్, కిషన్ కుమార్ సింగ్, ఉదవ్ మోహన్

# నెహ్రూ స్టేడియం కూల్చివేతకు గ్రీన్ సిగ్నల్



అసోం క్రీడా చరిత్రలో ఒక శకం ముగియబోతోంది. దాదాపు 60 ఏళ్ల పాటు ఎన్నో అద్భుత ఘట్టాలకు వేదికగా నిలిచిన గువాహటిలోని నెహ్రూ స్టేడియం త్వరలోనే కనుమరుగు కానుంది. అసోం క్రీడలకు ఒక గుండెలా నిలిచిన ఈ స్టేడియాన్ని పూర్తిగా కూల్చివేసి, దాని స్థానంలో అత్యాధునిక హంగులతో కొత్త స్టేడియాన్ని నిర్మించడానికి ప్రభుత్వం సిద్ధమైంది. ఈ భారీ మార్పుకు అసోం క్యాబినెట్ తాజాగా ఆమోదం తెలిపింది. పాత జ్ఞాపకాలను చెరిపేసి సరికొత్త ప్రపంచ స్థాయి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌గా దీన్ని మార్చబోతున్నారు. ప్రస్తుతం ఉన్న పాత నిర్మాణాలను పూర్తిగా తొలగించి, ఫిఫా అలాగే ఒలింపిక్ ప్రమాణాలకు తగ్గట్లుగా ఈ కొత్త స్టేడియాన్ని తీర్చిదిద్దనున్నారు. ఇందుకోసం అసోం ప్రభుత్వం ఏకంగా రూ. 765 కోట్లు కేటాయించింది. ఈ రీడెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ పనులను ప్రముఖ నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టి దక్కించుకుంది. పాత స్టేడియం స్థానంలో ఫుట్ బాల్ గ్రౌండ్, ప్రాక్టీస్ ఫీల్డ్స్, ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్ వంటి ఆధునిక సౌకర్యాలు రాబోతున్నాయి. అయితే కొత్త స్టేడియానికి పేరు మార్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. అసలు ఈ స్టేడియం కథ 1962లో మొదలైంది. 1962 జూలై 16న అప్పటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పేరు మీద దీన్ని ప్రారంభించారు. దాదాపు 20 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన ఈ స్టేడియం అప్పట్లో ఈశాన్య భారతంలోనే అతిపెద్ద ఔట్ డోర్ స్టేడియంగా పేరు తెచ్చుకుంది. అసోం క్రికెట్ అసోసియేషన్‌కు, అక్కడి క్రీడాకారులకు ఇది ఎంతోకాలం ప్రధాన కేంద్రంగా సేవలు అందించింది. రాధా గోవింద బారువా వంటి ప్రముఖులు దీని నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. క్రికెట్ అభిమానులకు ఈ స్టేడియంతో విడదీయరాని అనుబంధం ఉంది. 1983లో ఇక్కడ భారత్, వెస్టిండీస్ మధ్య తొలి వన్డే మ్యాచ్ జరిగింది. మొత్తంగా 14 అంతర్జాతీయ వన్డేలకు ఈ మైదానం ఆతిథ్యం ఇచ్చింది. సచిన్ తెందూల్కర్, కపిల్ దేవ్, సునీల్ గావస్కర్, వివియన్ రిచర్డ్స్, సౌరభ్ గంగూలీ వంటి దిగ్గజాలు ఇక్కడ ఆడారు. చివరిసారిగా 2010లో భారత్- న్యూజిలాండ్ మధ్య ఇక్కడ మ్యాచ్ జరిగింది. కేవలం క్రికెట్ మాత్రమే కాకుండా ఫుట్ బాల్ చరిత్ర కూడా ఈ స్టేడియానికి ఉంది. కేవలం క్రికెట్, ఫుట్‌బాల్ మాత్రమే కాకుండా బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, హాకీ, జూడో వంటి అనేక క్రీడలకు ఇది ప్రధాన వేదికగా నిలిచింది. అసోం స్పోర్టింగ్ లైఫ్‌కు ఇది సెంటర్ పాయింట్ అని చెప్పవచ్చు. క్రీడలతో పాటు లతా మంగేష్కర్, మహమ్మద్ రఫీ వంటి గాయకుల కచేరీలు, రాజకీయ సభలు కూడా ఇక్కడ జరిగాయి. గత ఆరు దశాబ్దాలుగా అసోం ప్రజల సామాజిక జీవితంలో ఈ నెహ్రూ స్టేడియం ఒక భాగమైపోయింది. ఇప్పుడు పునర్నిర్మాణ పనుల కోసం డిసెంబర్ 25 లోపు స్టేడియం కాంప్లెక్స్‌లోని ఆఫీసులన్నీ ఖాళీ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. కొత్తగా రాబోయే స్టేడియంలో సుమారు 25 వేల మంది కూర్చునే సామర్థ్యం ఉంటుంది. ఆడిటోరియం, స్పోర్ట్స్ హాస్టల్, కమర్షియల్ స్పేస్ లు కూడా ఇందులో ఉంటాయి. పాత స్టేడియం కూలిపోయినా, అది మిగిల్చిన క్రీడా జ్ఞాపకాలు మాత్రం చరిత్ర పుటల్లో ఎప్పటికీ నిలిచి ఉంటాయి.

# సొంత బోర్డుపై దావా వేసిన సౌతాఫ్రికా క్రికెటర్!



సౌతాఫ్రికా క్రికెట్ బోర్డు (సీఎస్ఏ) పై ఆ జట్టు సీనియర్ ప్లేయర్ తబ్రైజ్ షమ్సీ దావా వేసాడు. ఈ న్యాయ పోరాటంలో అతనికి అనుకూలంగా తీర్పు రావడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. అంతర్జాతీయ క్రికెట్‌లో ఒక ఆటగాడు తమ సొంత బోర్డుపై న్యాయ పోరాటం చేసి ఊరట పొందడం ఇదే తొలిసారి. యూఏఈ వేదికగా జరుగుతున్న ఐఎల్‌టీ20లో ఆడేందుకు నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ (ఎన్‌ఓసీ) గడువును పెంచాలని కోరుతూ షమ్సీ దాఖలు చేసిన పిటిషన్‌పై జోహన్నెస్‌బర్గ్ హైకోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. షమ్సీ ఈ ఏడాది ఆరంభంలోనే సౌతాఫ్రికా20 ఫ్రాంచైజీ ముంబై ఇండియన్స్ కేప్‌టౌన్‌తో ఉన్న ఒప్పందాన్ని రద్దు చేసుకున్నాడు. ఆ తర్వాత ఆయన గల్ఫ్ జెయింట్స్ తరపున ఐఎల్‌టీ20 ఆడేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. అయితే ఐఎల్‌టీ20 ఆడేందుకు సౌతాఫ్రికా క్రికెట్ బోర్డు ఎన్‌ఓసీ జారీ చేసింది. కానీ డిసెంబర్ 19 వరకే ఇచ్చింది. జనవరి 4న జరిగే ఐఎల్‌టీ20 ఫైనల్ వరకు ఆడేందుకు అతనికి అనుమతి నిరాకరించింది. సౌతాఫ్రికా క్రికెట్ బోర్డుతో షంసీ జరపిన చర్చలు సఫలం కాకపోవడంతో అతను హైకోర్టును ఆశ్రయించాడు. అతని పిటిషన్‌ను విచారించిన కోర్టు జనవరి 4 వరకు ఎన్‌ఓసీని పొడిగించడమే కాకుండా.. షమ్సీకి అయిన లీగల్ ఖర్చులను కూడా చెల్లించాలని సౌతాఫ్రికా క్రికెట్ బోర్డును ఆదేశించింది. ఈ తీర్పుపై షమ్సీ తీవ్ర భావోద్వేగానికి గురయ్యాడు. 'కోర్టు నా పరిస్థితిని అర్థం చేసుకుని ఊరటనిచ్చినందుకు కృతజ్ఞతలు. బోర్డుపై కేసు వేయడం నాకు ఇష్టం లేదు. కానీ నా కెరీర్, కుటుంబ భవిష్యత్తు దృష్ట్యా ఈ నిర్ణయం తప్పలేదు. ఇది కేవలం డబ్బు కోసం చేస్తున్న పని కాదు. నా వృత్తిపరమైన బాధ్యతలను నెరవేర్చుకోవడం కోసమే. నేను ఇప్పటికీ సౌతాఫ్రికా జట్టుకు ఆడేందుకు సిద్ధంగానే ఉన్నాను.'అని షంసీ తెలిపాడు. షమ్సీ ILT20 ముగిసిన వెంటనే ఆస్ట్రేలియాలో బిగ్ బాష్ లీగ్ (బీబీఎల్)లో పాల్గొనేందుకు కూడా బోర్డు నుంచి ప్రత్యేక అనుమతి పొందాడు.

# రవి సింగ్ రికార్డు ఇన్నింగ్స్

విజయ్ హజారే ట్రోఫీలో సిక్సర్ల సునామీ కొనసాగుతోంది. ఐపీఎల్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీని సైతం వెనక్కి నెట్టి రైల్వేస్ వికెట్ కీపర్ బ్యాటర్ రవి సింగ్ కొత్త సిక్సర్ కింగ్‌గా అవతరించాడు. కేవలం మూడు ఇన్నింగ్స్‌ల్లోనే ఏకంగా 19 భారీ సిక్సర్లు బాది అందరినీ ఆశ్చర్యపరిచాడు. లెఫ్ట్ హ్యాండ్ కలిగిన ఈ పవర్‌ఫుల్ బ్యాటర్ తన వినాశకరమైన బ్యాటింగ్‌తో ప్రత్యర్థి బౌలర్లకు పీడకలలా మారాడు. ఈ సీజన్ విజయ్ హజారే ట్రోఫీలో రవి సింగ్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోతున్నాడు. సర్వీసెస్ జట్టుతో జరిగిన తాజా మ్యాచ్‌లో కేవలం 46 బంతుల్లోనే 88 పరుగులు సాధించాడు. ఇందులో ఏకంగా 7 సిక్సర్లు ఉన్నాయి. అంతకుముందు వైభవ్ సూర్యవంశీ 16 సిక్సర్లతో టాప్‌లో ఉండగా, ఇప్పుడు రవి సింగ్ ఆ రికార్డును దాటి 19 సిక్సర్లతో అగ్రస్థానానికి చేరుకున్నాడు. కేవలం మూడు ఇన్నింగ్స్‌ల్లోనే 273 పరుగులు చేసిన రవి సింగ్ సగటు 136.5గా ఉండటం విశేషం. అతని స్ట్రైక్ రేట్ 138కి పైగా ఉండటం చూస్తుంటే, వన్డే మ్యాచ్‌ను కూడా టీ20లా మార్చేస్తున్నాడని అర్థమవుతోంది. రవి సింగ్ ఫామ్ చూస్తుంటే ఎవరూ అతడిని ఆపలేకపోతున్నారు. హర్యానాతో జరిగిన మ్యాచ్‌లో 81 బంతుల్లోనే అజేయమైన 109 పరుగుల సెంచరీతో రైల్వేస్ జట్టును గెలిపించాడు. ఆ తర్వాత బలమైన ఆంధ్రప్రదేశ్ జట్టుపై 70 బంతుల్లో 76 పరుగులు చేసి తన నిలకడను చాటుకున్నాడు. తాజాగా సర్వీసెస్‌పై 46 బంతుల్లోనే 88 పరుగులు బాది తన విధ్వంసకర ఇన్నింగ్స్‌ల పరంపరను కొనసాగించాడు. ఈ మూడు మ్యాచ్‌ల్లోనూ రవి సింగ్ 50కి పైగా పరుగులు సాధించడం విశేషం. ఇటీవల జరిగిన ఐపీఎల్ వేలంలో రాజస్థాన్ రాయల్స్ జట్టు రవి సింగ్ ప్రతిభను గుర్తించి 95 లక్షల రూపాయలకు కొనుగోలు చేసింది. యూపీ టీ20 లీగ్‌లో కూడా రవి తన పవర్ హిట్టింగ్‌తో ఆకట్టుకున్నాడు. వికెట్ కీపింగ్‌తో పాటు మ్యాచ్‌ను ఫినిష్ చేయగల సత్తా ఉండటంతో ఐపీఎల్ 2026 సీజన్లో అతడు రాజస్థాన్ జట్టులో కీలక ఆటగాడిగా మారే అవకాశం ఉంది. రియాన్ పరాగ్, సంజూ శాంసన్ వంటి ఆటగాళ్లతో కలిసి రవి సింగ్ ఐపీఎల్ గ్రౌండ్లలో సిక్సర్ల వర్షం కురిపిస్తాడని ఫ్యాన్స్ ఆశగా ఎదురుచూస్తున్నారు. రవి సింగ్ ఇన్నింగ్స్‌లు రాజస్థాన్ రాయల్స్ మేనేజ్‌మెంట్‌ను ఫుల్ ఖుషీ చేస్తున్నాయి. ఈ స్థాయి ఫామ్‌ను కొనసాగిస్తే త్వరలోనే టీమ్ ఇండియా తలుపులు తట్టడం ఖాయం.


# టీమిండియా స్టార్ ఓపెనర్ అభిషేక్‌శర్మ విధ్వంసం



టీమిండియా స్టార్ ఓపెనర్ అభిషేక్ శర్మ విధ్వంసం సృష్టించాడు. జైపూర్ వేదికగా జరిగిన ప్రాక్టీస్ సెషన్‌లో ఈ వరల్డ్ నెంబర్ వన్ టీ20 బ్యాటర్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. కేవలం 60 నిమిషాల వ్యవధిలో ఏకంగా 45 సిక్సర్లు బాది ప్రత్యర్థి బౌలర్లకు ముందస్తు హెచ్చరికలు పంపాడు. విజయ్ హజారే ట్రోఫీలో పంజాబ్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న అభిషేక్ శర్మ.. ఆదివారం ఉదయం జైపూర్ శివార్లలోని క్రికెట్ గ్రౌండ్‌లో ప్రాక్టీస్ చేశాడు. ఈ ప్రాక్టీస్ సెషన్‌లో అభిషేక్ శర్మ సిక్సర్ల సునామీ సృష్టించాడు. బౌలర్లపై 'రుద్ర తాండవం' చేశాడు. ఈ ప్రాక్టీస్ సెషన్‌లో అభిషేక్ శర్మ హిట్టింగ్‌పైనే దృష్టి సారించాడు. సుమారు గంట పాటు బ్యాటింగ్ ప్రాక్టీస్ చేసిన అభిషేక్ శర్మ.. ఒక్క బంతిని కూడా డిఫెండ్ చేయలేదు. ఆఫ్-స్పిన్, లెగ్-స్పిన్ అని తేడా లేకుండా బౌలర్లు వేసిన బంతులని స్టాండ్స్‌లోకి పంపాడు. అభిషేక్ శర్మ సిక్సర్ల ధాటికి కనీసం 5 బంతులు మైదానానికి ఆనుకుని ఉన్న అపార్ట్‌మెంట్స్‌లో పడ్డాయి. ముఖ్యంగా 'ఎక్స్‌ట్రా కవర్' దిశగా అభిషేక్ ఆడిన ఇన్ సైడ్-ఔట్ షాట్లు చూపరులను మంత్రముగ్ధులను చేశాయి. అభిషేక్ పూర్తిగా ఎక్స్‌ట్రా కవర్ మీదుగా సిక్సర్లు బాదడంతో పంజాబ్ హెడ్ కోచ్ సందీప్ శర్మ పంజాబీలో సరదాగా స్పందించాడు. 'ఏంటి అభిషేక్.. ఎక్స్‌ట్రా కవర్ సిక్సర్లతోనే సెంచరీ చేస్తావా?'అని చమత్కరించగా.. అభిషేక్ తనదైన శైలిలో నవ్వుతూ మరో సిక్సర్‌తో బదులిచ్చాడు. ప్రాక్టీస్ మొదలైన 10 నిమిషాలకే అభిషేక్ తన హిట్టింగ్ మొదలుపెట్టాడు. సహచర ఆటగాడు గౌరవ్ చౌదరిని "ఫీల్డింగ్ సెటప్ ఎలా ఉంది?" అని ఒక ఊహాత్మక ప్రశ్న అడిగి, దానికి అనుగుణంగా బంతిని స్టాండ్‌కు తరలించాడు. ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే.. ఈ గంట సేపట్లో ఆయన కేవలం 3 లేదా 4 సార్లు మాత్రమే ఔట్ అయ్యారు. అది కూడా డిఫెన్స్ ఆడటానికి ప్రయత్నించినప్పుడే కావడం గమనార్హం. 25 ఏళ్ల అభిషేక్ శర్మ చూపించిన ఈ విధ్వంసం రాబోయే అంతర్జాతీయ మ్యాచుల్లో టీమిండియా పవర్ ప్లేలో ఏ రేంజ్‌లో చెలరేగబోతుందో చెప్పడానికి సంకేతం. న్యూజిలాండ్‌తో జరగబోయే అప్‌కమింగ్ టీ20 సిరీస్‌లో అభిషేక్ శర్మ ఈ దూకుడు కొనసాగించాలని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

# రాజాసాబ్‌పై భారీ అంచనాలు

## రాజాసాబ్ నుంచి మరో ట్రైలర్ విడుదల



యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ నటించిన తాజా చిత్రం 'ది రాజా సాబ్' సంక్రాంతి కానుకగా జనవరి 9న థియేటర్లలోకి రానుంది. ఇప్పటికే ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొనగా, ఇటీవల గ్రాండ్‌గా నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్ అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది. 'బాహుబలి', 'సలార్', 'కల్కి' లాంటి భారీ పాన్ ఇండియా చిత్రాలతో ప్రభాస్ స్టార్‌డమ్ మరో స్థాయికి చేరిన సంగతి తెలిసిందే. అయితే ప్రభాస్‌లోని కామెడీ టైమింగ్‌ను వెండితెరపై చూసి చాలా కాలమే గడిచిపోయింది. చివరిసారిగా 'డార్లింగ్' చిత్రంలో ప్రభాస్ తన ఫన్ యాంగిల్‌తో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించాడు. దాదాపు 15 ఏళ్ల తర్వాత, మళ్లీ అదే స్థాయిలో కామెడీ ఎంటర్‌టైన్‌మెంట్‌తో ప్రభాస్ కనిపించనున్నాడనే టాక్‌తో 'రాజా సాబ్'పై అంచనాలు భారీగా పెరిగాయి. పండగ సీజన్‌లో విడుదల కావడంతో ఈ సినిమా ఓ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా నిలవనుందని అభిమానులు ఆశిస్తున్నారు. ఇదిలా ఉండగా, 'రాజా సాబ్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో జరిగిన ఓ ఆసక్తికర ఘటన ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్న మారుతి కుమార్తె హియా దాసరి, ఈవెంట్‌లో ప్రభాస్‌ను పలకరిస్తున్న వీడియో నెట్టింట హల్‌చల్ చేస్తోంది. ప్రభాస్ కూర్చుని ఉండగా వెనుక నుంచి వచ్చిన హియాను ఆయన ఎంతో ఆప్యాయంగా రిసీవ్ చేసుకుని మాట్లాడిన తీరు అభిమానుల మనసులను గెలుచుకుంది. ఈ మధురమైన క్షణాలను హియా స్వయంగా తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ, 'హీరో గారు? మీరు నిజంగా ఎంతో మంచి వ్యక్తిత్వం ఉన్న మనిషి' అంటూ ఎమోషనల్ పోస్ట్ చేసింది. దీనిపై దర్శకుడు మారుతి కూడా లవ్ ఎమోజీలతో రియాక్ట్ అయ్యారు. అంతేకాదు, ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్న నిధి అగర్వాల్ కూడా ఈ పోస్ట్‌పై స్పందించడం విశేషం. 'రాజా సాబ్' చిత్రంలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఫన్, రొమాన్స్, కమర్షియల్ ఎలిమెంట్స్‌తో రూపొందుతున్న ఈ చిత్రం, ప్రభాస్ అభిమానులకు నిజమైన పండగ కానుక అవుతుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇప్పుడు ప్రశ్న ఒక్కటే? 'డార్లింగ్' తర్వాత ప్రభాస్ కామెడీ మ్యాజిక్‌ను 'రాజా సాబ్' ఎంత స్థాయిలో రిపీట్ చేస్తాడనేది చూడాలి.

# పొట్టి డ్రెస్‌లో నభా అందాలు

ఒకప్పుడు భాషతో సంబంధం లేకుండా వరస చిత్రాలలో అవకాశాలు అందుకొని.. సడన్గా అవకాశాలు తగ్గిపోయి మళ్లీ ఇప్పుడు అవకాశాల కోసం ఎదురుచూస్తున్న హీరోయిన్స్ లో నభా నటేష్ కూడా ఒకరు. ముఖ్యంగా అవకాశాల కోసం ఎదురుచూడడంలో భాగంగానే సోషల్ మీడియా వేదికగా అందాలు వలకబోస్తూ అభిమానులను అటు దర్శక నిర్మాతలను ఆకర్షించే ప్రయత్నం చేస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా బ్లాక్ కలర్ పొట్టి డ్రెస్ ధరించి.. అందాలు ఆరబోస్తూ అభిమానులను అలరించే ప్రయత్నం చేసింది ఈ ముద్దుగుమ్మ. బ్లాక్ కలర్ మినీ టాప్ అండ్ షార్ట్ తో నడుము అందాలను హైలెట్ చేస్తూ షేర్ చేసిన ఫోటోలు ఇంస్టాగ్రామ్ లో మంట రాజేస్తున్నాయి. మొత్తానికైతే ఈ మధ్యకాలంలో గ్లామర్ వలకబోస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న నభా నటేష్ మరోసారి తన అందాలతో మెస్మరైజ్ చేస్తోంది. ప్రస్తుతం ఈమె ఇంస్టాగ్రామ్ వేదికగా షేర్ చేసిన ఫోటోలకు అభిమానులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఇప్పటికైనా నభాకి అవకాశాలు వస్తాయేమో చూడాలి. నన్ను దోచుకుందువటే అనే సినిమా ద్వారా హీరోయిన్గా తెలుగు తెరకు పరిచయమయ్యింది ఈ ముద్దుగుమ్మ.. సుధీర్ బాబు హీరో గా వచ్చిన ఈ సినిమా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకోలేదు. 2018లో వచ్చిన ఈ సినిమా కంటే ముందే కొన్ని కన్నడ సినిమాలలో కూడా నటించింది. ఇక పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో రామ్ పోతినేని హీరోగా నటించిన ఇస్మార్ట్ శంకర్ సినిమాలో హీరోయిన్ గా నటించి తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరయింది. ఇందులో తన అందంతో నటనతో మరింత పాపులారిటీ సొంతం చేసుకుంది. ముఖ్యంగా ఈ సినిమాలో గ్లామర్ తో ఆకట్టుకోవడంతో ఆ తర్వాత కొన్ని సినిమాలలో అవకాశాలు లభించాయి. అలా డిస్కో రాజా, అదుగో, అల్లుడు అదుర్స్, సోలో బ్రతుకే సో బెటర్, మాస్ట్రో ఇలా తదితర సినిమాలలో నటించి అభినయంతో మంచి మార్కులు వేయించుకుంది.



# మార్చి 6న అల్లు శిరీష్ వివాహం



నటుడు అల్లు శిరీష్ త్వరలో వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్న విషయం తెలిసిందే. తన ప్రియురాలు నయనికతో అక్టోబర్‌లో నిశ్చితార్థం ఘనంగా జరిగింది. తాజాగా శిరీష్ తన పెళ్లి తేదీని వెల్లడించారు. వచ్చే ఏడాది మార్చి 6న వివాహం జరగనున్నట్లు తెలిపారు. ఇన్‌స్టాలో ట్రెండ్ అవుతోన్న ఓ పాటతో అల్లు అయాన్, అర్హలతో రీల్ చేస్తూ అధికారికంగా చెప్పారు. 'బాబాయ్ సంగీత్ ఎప్పుడు ఉంటుంది' అని వాళ్లు అడగ్గా.. 'మనం దక్షిణాది వాళ్లం.. అలాంటివి చేసుకోం' అని శిరీష్ అన్నారు. అయితే, పెళ్లి ఎక్కడ జరుగుతుంది అనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. ఇక అల్లు అర్జున్ - స్నేహారెడ్డి వివాహం కూడా 2011లో మార్చి 6నే జరగడం విశేషం. శిరీష్-నయనికల ప్రేమ ప్రయాణం వరుణ్- లావణ్యల పెళ్లి సమయంలో ప్రారంభమైంది. వీరి పెళ్లికి నటుడు నితిన్ సతీమణి షాలినితో కలిసి హాజరయ్యారు. షాలినితో ఆమె స్నేహితురాలు నయనిక కూడా వచ్చారు. తొలిసారి ఆమెను అప్పుడే చూసినట్లు శిరీష్ తెలిపారు. ఆ పరిచయం స్నేహంగా మారి ఇద్దరి మధ్య ప్రేమ చిగురించినట్లు ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. 'మా పరిచయం ఎలా మొదలైందంటూ ఏదోఒక రోజు మా పిల్లలు అడిగితే ఇదే చెబుతా. నన్ను తమ సర్కిల్‌లో చేర్చుకున్న నయనిక స్నేహితులందరికీ థాంక్స్' అని చెప్పారు.



# బడ్జెట్ పెరగడంతోనే టిక్కెట్ల రేట్లు పెరుగుదల

## నిర్మాత నాగవంశీ వెల్లడి



సినిమా బడ్జెట్ ఆధారంగానే టికెట్ ధరలు పెంచుతున్నామని ఎవరినీ దోచేయడానికి కాదని నిర్మాత నాగవంశీ చెప్పారు. తాము బతికేదే ఇండస్ట్రీ మీద అని అలాంటప్పుడు టికెట్ ధరలు పెంచి ప్రేక్షకులు థియేటర్‌లకు రాకుండా ఎందుకు చేస్తామని అన్నారు. ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారిన టికెట్ ధరల గురించి ఆయన ఒక ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇటీవల కొన్ని సినిమాలకు టికెట్ ధర రూ.99 నిర్ణయించారు. ఆ చిత్రాలు చిన్నవి కాబట్టి వాటికి ఆ ధర పెట్టినా కూడా బ్జడెట్‌కు సరిపడా ఓపెనింగ్స్ వచ్చేస్తాయి. అలాగే రూ.100కోట్లు, రూ.500కోట్లు ఖర్చుపెట్టి తీస్తున్నప్పుడు దాని ప్రకారం టికెట్ రేట్లు పెంచుతాం. అంత భారీ చిత్రాలకు కూడా రూ.99 ఉంటే సంవత్సరం ఆడితేగానీ రికవరీ అవ్వదు. ఇది సింపుల్ టాపిక్ దాన్ని చాలా పెద్దది చేసి మాట్లాడుతున్నారు. జనాలను దోచేయాలని నిర్మాతలెవరూ అనుకోరు. బ్జడెట్ ఎక్కువ ఉన్నవాటికి మాత్రమే ధరలు పెంచుతున్నామని అందరూ అర్థం చేసుకోవాలని అన్నారు. సినిమా ప్రచారాల గురించి నాగవంశీ మాట్లాడుతూ.. 'సానుభూతి చూపిస్తే హిట్ అవుతుందనే అబద్ధం. అలాంటి జిమిక్కుల వల్ల ఒకటి, రెండు సినిమాలు హిట్ అవుతాయేమో కానీ ప్రతి దానికి అవి పనిచేయవు. ప్రచారంలో మాట్లాడిన మాటలు చూసి వచ్చేలా జనాలు లేరు. కథ బాగుంటే ప్రేక్షకులు ఎలాగైనా చూస్తారు. 'లిటిల్ హార్ట్స్' చిన్న చిత్రమే అయినా పెద్ద విజయం సాధించింది కదా.. ఒక మూవీని తొక్కేస్తున్నారు అనేది కూడా వాస్తవం కాదు. హిట్ చేయాలా లేదా అనేది పూర్తిగా ప్రేక్షకుల చేతుల్లోనే ఉంటుంది' అని నాగవంశీ చెప్పారు.

# గ్లామర్ డోస్ పెంచేసిన జూ.సమంత

ఆషు రెడ్డి.. టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో జూనియర్ సమంతగా తనకంటూ ఒక పేరును సొంతం చేసుకుంది. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటూ గ్లామర్ వలకబోస్తూ ఫోటోలు షేర్ చేసే ఈమె.. తాజాగా మరో ఫోటోషూట్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ముఖ్యంగా బ్లేజర్ ను తలపించేలా గోల్డెన్ కలర్ డ్రెస్ ధరించిన ఈమె.. అందులో తన అందాలు చూపిస్తూ బ్లాస్ట్ చేసింది. ముఖ్యంగా అందాలే హైలెట్ గా షేర్ చేసిన ఈ ఫోటోలకు కుర్రకారు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. నిజానికి ఈ మధ్యకాలంలో ఎక్కువగా ఇలా గ్లామర్ షో చేస్తూ ఫాలోవర్స్ ను పెంచుకునే ప్రయత్నం చేస్తోంది ఆషు రెడ్డి. దీనికి తోడు ఇప్పుడు మరొకసారి అందాలు ఆరబోస్తూ షేర్ చేసిన ఈ ఫోటోలు నెట్టింట హాట్ టాపిక్ గా మారాయని చెప్పవచ్చు. ప్రస్తుతం ఈ అమ్మడు అందాలతోనే అభిమానులను ఆకట్టుకుంటోంది.ఆషు రెడ్డి తెలుగు నటి మాత్రమే కాదు సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ గా కూడా భారీ పాపులారిటీ అందుకుంది. ముఖ్యంగా బిగ్ బాస్ తెలుగు సీజన్ 3 తో పాటు బిగ్ బాస్ ఓటీటీ నాన్ స్టాప్ లలో కూడా పాల్గొని మరింత పాపులారిటీ సొంతం చేసుకుంది.

అందం , ఫ్యాషన్, టాలెంట్ తో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంటూ పలు ఇంటర్వ్యూలు , ఫోటోషూట్లతో పాటు సినిమాలలో కూడా నటిస్తూ మరింత బిజీగా మారిపోయింది.ఇంస్టాగ్రామ్ వేదికగా మిలియన్ల కొద్ది ఫాలోవర్స్ ను కలిగి ఉన్న ఈమె ఆ సంఖ్యను మరింత పెంచుకోవడానికి తరచూ ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ నిత్యం ట్రెండింగ్ లో నిలుస్తోంది.

CHIEF EDITOR BY **KANCHARLA ATCHUTA RAO** PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY **CHAITANYAVARADHI** PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861